సంపుటి
నెం:

27 డిసెంబరు, 1993,
సోమవారము;
(శక సం. 1915,
పుష్య - 6)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయసూచిక

		పేజి.నెం.
1.	ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు:	.. 1
2.	స్వల్పవ్యవధి ప్రశ్న	.. 24
3.	సభా కార్యక్రమము.	37
4.	ప్రకటనలు:	.. 56
	(1) ఉప సభాపతి ఎన్నిక గురించి.	.. 56
	(2) ప్రభుత్వ లెక్కల సమితి, ప్రభుత్వరంగ సంస్థల సమితిలలో సభ్యుల నియామకాల గురించి.	.. 56
5.	సభా సమక్షంలో ఉంచిన పత్రాలు:	.. 57
6.	ప్రభుత్వ బిల్లులు:	.. 60
	1. 1993, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)	.. 60
	2. 1993, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు. (ప్రతిపాదించబడినది)	.. 60
	3. 1993, వైజాగ్ నగర పాలక సంస్థల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)	.. 60

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, వైజాగ్‌నందు ముద్రించబడినది.
1993.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీపాదరావు
ఉప సభాపతి	:	
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	డాక్టర్ బి. వెంకయ్య
	:	శ్రీ బి. వేద వ్యాస్
	:	శ్రీమతి మేరీ రవీంద్రనాథ్
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ మహమ్మద్ రజబ్ అలీ
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎ. పద్మనాభన్
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తి
	:	శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఎన్. స్వామి
	:	శ్రీ ఎం. శ్రీరామమూర్తి
	:	శ్రీ బి. సుబ్బారావు
	:	శ్రీ పెచ్. మణిభూషణాచారి
	:	కుమారి ఓ. ఇందిరాదేవి
	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
	:	శ్రీ సి. విద్యాసాగర్
	:	శ్రీ బి.వి. శర్మ
	:	శ్రీ ఎమ్.పెచ్. కేశవరావు
	:	శ్రీ కె. తులాజానంద్ సింగ్
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ

పేజీ.నెం.

4. 1993, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు. .. 61
(ప్రతిపాదించబడినది)

5. 1993, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంస్థల బిల్లు. .. 61
(ప్రతిపాదించబడినది)

6. 1993, ఆంధ్రప్రదేశ్ సముద్రంలో చేపల పట్టుట (క్రమబద్ధీకరణ) బిల్లు. .. 61
(ప్రతిపాదించబడినది)

ప్రభుత్వం దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రాధాన్యం గల విషయము – ..
సాగునీటినిమిత్తం దరిదాపులలోని చెఱువులను, కుంటలను నింపు నిమిత్తం నల్గొండ జిల్లా వలిగొండ మండలంలో భీమలింగం ఆనకట్ట కాలువ వెడల్పును గూర్చి.

సభా కార్యక్రమము. .. 66

రూలు 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చిన విషయం – .. 67
"కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలలో శ్రీశైలం ప్రాజెక్టుకు సేకరించిన భూములకు నష్టపరిహారాన్ని గురించి"

ప్రభుత్వ బిల్లులు:

1. 1993, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు (1993 సం॥పు 19 నం. ఎల్.ఏ. బిల్లు) .. 89
(ఆమోదించబడినది)

(తరువాయి 4వ కలరులో

పేజీ. నెం..

2. 1993, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి. సుంకం (సవరణ) బిల్లు (1993, సం॥పు 4వ నెం.ఎల్.ఎ. బిల్లు) .. 108

(ఆమోదించబడినది)

3. 1993, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) బిల్లు (1993, సం॥పు 15 నం.ఎల్.ఎ. బిల్లు) .. 112

(ఆమోదించబడినది)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీపాదరావు
ఉప సభాపతి	:	
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	డాక్టర్ బి. వెంకయ్య
	:	శ్రీ బి. వేద వ్యాస్
	:	శ్రీమతి మేరీ రవీంద్రనాథ్
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ మహమ్మద్ రజబ్ అలీ
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎ. పద్మనాభన్
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తి
	:	శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఎన్. స్వామిదాస్
	:	శ్రీ ఎం. శ్రీరామమూర్తి
	:	శ్రీ బి. సుబ్బారావు
	:	శ్రీ పాపిష్. మణిభూషణాచారి
	:	కుమారి ఓ. ఇందిరాదేవి
	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
	:	శ్రీ సి. విద్యాసాగర్
	:	శ్రీ బి.వి. శర్మ
	:	శ్రీ ఎమ్.పాపిష్. కేశవరావు
	:	శ్రీ కె. తులానంద్ సింగ్
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ

పేజీ నెం.

0. లఘుచర్చ:
నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి. 207-224

1. సభా కార్యక్రమము. 225

2. లఘుచర్చ:
నిత్యావసర వస్తువులపై ధరల పెరుగుదల గురించి 225-260

3. ప్రభుత్వ బిల్లులు: 260-261
(1) 1993, భారతీయ భాగస్వామ్య ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు.
(ప్రతిపాదించబడినది)
(2) 1993, ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల బిల్లు (1993 సంపు.26వ నెం.ఎల్.ఎ.బిల్లు)
(పరిశీలన కోసం ప్రతిపాదించబడినది)

4. లఘుచర్చ: 262-289
నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీ పాదరావు
ఉప సభాపతి	:	శ్రీ బి. వేదవ్యాస్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	డా।। బి. వెంకయ్య
	:	శ్రీమతి ఫ్లోరీ రషీంద్రనాథ్
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ మహమ్మద్ రజబ్ అలీ
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.కె. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎ. పద్మనాభన్
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తి
	:	శ్రీ ఎ.డి. బాస్కరరెడ్డి
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఎస్. స్మెలస్
	:	శ్రీ ఎం. శ్రీరామమూర్తి
	:	శ్రీ బి. సుబ్బారావు
	:	శ్రీ వెంక్. మణిభూషణాచారి
	:	కుమారి ఓ. ఇందిరాదేవి
	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
	:	శ్రీ సి. విద్యాసాగర్
	:	శ్రీ బి.వి. శర్మ
	:	శ్రీ ఎమ్.వెంక్. క్లేశవరావు
	:	శ్రీ కె. తుల్జానంద్ సింగ్
అధికార రిపోర్టరు	:	శ్రీ బి.వి. సత్యనారాయణ

8. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొచ్చిన విషయం: 390

(1) పట్టుగూళ్ల రేటు తగ్గుదల మరియు మరియు మల్బరిర్నెతుల సమస్యల గురించి.

(2) నాగార్జునసాగర్ కుడి ఎడమ కాలువల .. 393
మరమత్తుల గురించి.

9. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు. .. 399

0. 304 నియమం క్రింద ప్రభుత్వ దృష్టికి 401
తీసుకొచ్చిన విషయం.

హైదరాబాద్ ఆల్విన్ కార్మికుల జీతాలు మరియు బోనస్ గురించి.

11. ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా 407
ప్రాముఖ్యం గల విషయములు:

(1) ఆంధ్రప్రదేశ్ స్కీల్స్, ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ మూసివేత గురించి

(2) విజయనగరం, నెల్లిమర్ల జూట్‌మిల్లు 412
లాకౌట్ గురించి

2. 1993, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ బిల్లు 416
(సెలక్షన్ కమిటీకి పంపబడినది)

13. 1993, ఆంధ్రప్రదేశ్ మతపరమైన భవనములు, 437
స్థలముల బిల్లు (ప్రవేశపెట్టబడినది)

14. 1993, ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్ టాక్స్ (రెండవ సవరణ) బిల్లు 437
(1993 సం. 20 సం.ఎల్.ఎ.బిల్లు)
(ఆమోదించబడినది)

15. 1993, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి 446
(సవరణ బిల్లు) 1993 సం. 22 సం. ఎస్.ఎ. బిల్లు
(ఆమోదించబడినది.)

16. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూముల పన్ను నిర్ధారణ 447
(సవరణ) బిల్లు (1993 సం. పు. 21 సం. ఎల్.ఎ.బిల్లు)
(ఆమోదించబడినది)

(తరువాయి 4వ కవరులో)

సభాకార్యక్రమము 451

ప్రకటనలు:

(1) స్త్రీ మరియు శిశు సంక్షేమ కమిటీ నియామకం 460

(2) ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ బిల్లు 1993 పైన సెలక్షన్ కమిటీ నియామకం 460

(3) ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థ బిల్లు 1993. 461
సం. పు 26వ నెం.ఎల్.ఎ. బిల్లు
మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక
శాసనాల (3వ సవరణ) బిల్లు,
(1993 సం. పు. 25 నెం. ఎల్.ఎ. బిల్లు)
సెలక్షన్ కమిటీ నియామకం గురించి:

(4) సభాపతి రూలింగు – 462
ప్రతిపక్ష నాయకుడు గైరుహాజరు గురించి.

(5) డిశంబరు 20 నుండి 29 వరకు జరిగిన పదకొండవ సమావేశపు గణాంక వివరములు 463

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	: శ్రీ డి. శ్రీ పాదరావు
ఉప సభాపతి	: శ్రీ బి. వేదవ్యాస్
అధ్యక్షుల పేర్ల పట్టిక	: డా।। టి. వెంకయ్య
	: శ్రీమతి షేరీ రషీందర్‌నాథ్
	: శ్రీమతి కె. ప్రతిభా భారతి
	: శ్రీ మహమ్మద్ రజబ్ అలీ
	: శ్రీ కె. ఎర్రన్నాయుడు
కార్యదర్శి	: శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	: శ్రీ ఎ. పద్మనాభన్
	: శ్రీ డి. సుబ్రహ్మణ్యం
ఉప కార్యదర్శులు	: శ్రీ ఎ. సత్యనారాయణ మూ
	: శ్రీ ఎ.డి. బాస్కరరెడ్డి
	: శ్రీ టి.ఎస్. రామచంద్రరా
సహాయ కార్యదర్శులు	: శ్రీ ఎస్. స్మెలస్
	: శ్రీ ఎం. శ్రీరామమూర్తి
	: శ్రీ బి. సుబ్బారావు
	: శ్రీ పాష్. మణిభూషణాచారి
	: కుమారి ఓ. ఇందిరాదేవి
	: శ్రీ ఎస్.డి. కమలాకర్
	: శ్రీ సి. విద్యాసాగర్
	: శ్రీ బి.వి. శర్మ
	: శ్రీ ఎమ్. పాష్. క్లేశవరావు
	: శ్రీ కె. తుల్సానంద్ సింగ్
షీఫ్ రిపోర్టరు	: శ్రీ బి.వి. సత్యనారాయణ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదకొండవ సమావేశము : ఐదవ రోజు)

సోమవారము, 27 డిసెంబరు, 1993

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమ్మైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

జమాబంధీలో లెక్కలను ఎప్పటికప్పుడు తయారు చేయుట

41—

*8790—(కె)— సర్వశ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కికల్), బి· వెంకటేశ్వరరావు (మధిర), పి· రామయ్య (నిడుమోలు), కె· రాములు (ఇబ్రహీంపట్నం):— రెవిన్యూశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) దాదాపు అన్ని డిల్లాలలోను, జమా బంది సందర్భంగా డిమాండు వసూళ్ల నిల్వల లెక్కలను ఎప్పటికప్పుడు తయారు చేయని విషయం, పి·ఏ·జి·లు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో కుమ్మక్కయి వసూళ్ల దుర్వినియోగానికి పాల్పడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయమ్మై విచారణ ఏడ్నైనా జరుపబడిందా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ కె· రామిరెడ్డి):— (ఆ) లేదండి· అయినప్పటికీ, దుర్వినియోగానికి సంబంధించిన కేసులలో జిల్లాస్థాయిలో సత్వరము చర్య తీసుకొని పరిష్కరించడమవుతున్నది· ఉన్నతస్థాయి అధికారులతో నిర్దిష్టంగా కుమ్మక్కయిన కేసులు ఏవీ ప్రభుత్వ దృష్టికి రాలేదు·

(ఆ) అవునండీ; దుర్వినియోగం కేసులను కనుగొన్నప్పుడు రెవిన్యూ డివిజనులు అధికారుల స్థాయిలో క్రమబద్ధమ్మైన శాఖీయ విచారణలను నిర్వహిస్తున్నారు;

(ఇ) ఈ వివరాలను జిల్లాల నుండి సేకరించి, సభా సమక్షంలో వుంచడమవుతుంది;

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు లేదండీ అని సమాధానం చెప్పారు. ఉన్నతాధికారులతో కొల్యూడ్ లేకపోవచ్చు. ఉన్నత అంటే వారి పై అధికారులు అనేది కూడా ఈ ప్రశ్న ఉద్దేశ్యం. ఆ విధంగా ఎం.ఆర్.ఓ.లు డివిజనల్ ఆఫీసర్లతోటి ఈ అవకతవకలు డిమాండ్ బ్యాలెన్సీస్ కలెక్షన్ చేసిన సెటిల్‌మెంట్స్ ఎన్ని వచ్చాయి? వాటిపైన తీసుకున్న చర్యలు ఏమిటి? అలాగే ఈ జమా బందీ గత రెండు, మూడు సంవత్సరాలుగా ఆపి వేశారు. దానికి కారణాలు ఏమిటి? ఆంధ్రాప్రాంతంలో రిజిష్టర్ కాగానే లేక భూముల మార్పు ఏది జరిగినా వెంటనే అక్కడ మార్పు చేస్తారు. మరి తెలంగాణాలో ఆ పద్ధతి ఎందుకు లేదు? ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చినా అమలుజరపనందుకు గల కారణాలు ఏమిటి?

శ్రీ కె. రామిరెడ్డి:- మొత్తం జమాబంది క్రమబద్ధం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. త్వరలో చేస్తాము. ఆంధ్రా ఏరియా, తెలంగాణా ఏరియాలలో వ్యత్యాసం వున్న మాట వాస్తవమే. దానిని ఇంటిగ్రేటెడ్ లిస్ట్‌గా తయారు చేసి అకౌంట్స్ తయారు చేయాలనే ఉద్దేశ్యంతో ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం పూర్తి అయ్యే అవకాశాలు వున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పటికి అవకతవకలు జరిగి, ఆర్.డి.ఓ.లు. కలెక్టర్లు తప్పుడు లెక్కలు ఇచ్చినందున ప్రభుత్వ దృష్టికి వచ్చిన కేసులు ఎన్ని?

శ్రీ కె. రామిరెడ్డి:- ప్రభుత్వ దృష్టికి వచ్చినవి ముందు ఆర్.డి.ఓ. లెవల్‌లో కేసులు అవుతాయి. తరువాత కలెక్టర్‌కు అప్పీలు అవుతాయి. తరువాత సి.ఎల్.ఆర్.కు వస్తాయి. ఇప్పటి వరకు చాలా వరకు వుంటాయి కానీ ప్రభుత్వ దృష్టికి వచ్చినవి మాత్రం సి.ఎల్.ఆర్. లెవల్‌లో తొమ్మిది కేసులు రావడం జరిగింది. వెస్ట్ గోదావరిలో రెండు కేసులు వచ్చాయి. ఇద్దరిని సస్పెండ్ చేయడం జరిగింది. ఈస్ట్ గోదావరిలో రెండు కేసులు వచ్చాయి. వారిద్దరిని సస్పెండ్ చేయడం జరిగింది. కృష్ణా జిల్లాలో నాలుగు కేసులు వస్తే ఒకరిని డిస్‌మిస్ చేయడం, ముగ్గురిని సస్పెండ్ చేయడం జరిగింది. గుంటూరులో ఒకరిని సస్పెండ్ చేయడం జరిగింది.

శ్రీ కె. రాములు:- అధ్యక్షా, జమాబంది ప్రతి సంవత్సరం క్రమబద్ధీకరణ జరుగుతుందా? జమాబందీ జరిగే సందర్భంలో జిల్లావారిగా గజెట్‌లో ముద్రణ జరగడానికి వ్యవధి ఇచ్చి జరుపుతున్నారా? ఇప్పటి వరకు తొమ్మిది కేసులు మాత్రమే వచ్చాయని మంత్రిగారు చెప్పారు. సుమారు మూడు, నాలుగు నెలల క్రితమే చిత్తూరు జిల్లాలో రేణిగుంట, కాళహస్తి, తిరుపతి ఈ మధ్య ప్రక్కల పట్టాలలో రు. 200 కోట్ల విలువ గల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం జరిగినట్లు, జాయింట్ కలెక్టర్ విచారణ జరిపి తేల్చిన విషయం వాస్తవమేనా? విచారణ జరిపినందుకు ఆయనను అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేసిన విషయం వాస్తవమేనా?

శ్రీ కె. రామిరెడ్డి:- జమాబందీ సామాన్యంగా జూన్ మాసంలో పూర్తి చేసుకోవాలి. కానీ ఈ సంవత్సరం చిత్తూరు, కర్నూల్, కరీంనగర్ జిల్లాల నుంచి 31-12-1993 వరకు

సమయం అడగడంతో వారికి సమయం యివ్వడం జరిగింది. స్పెసిఫిక్‌గా ప్రభుత్వం నోటీసుకు వచ్చిన వాటి విషయంలో చర్య తీసుకున్నాము. ఇంకా ఏమయినా కేసులు వారు చెప్పినట్లయితే తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– గత అసెంబ్లీ సమావేశంలో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసిన కూడా గ్రామీణ ప్రాంతాలలో ఆరు నెలలుగా బ్యాంక్‌కు నీరు యివ్వకున్నా దాని క్రింద వున్న భూములకు శిస్తు వసూలు చేయడమే గాకుండా కుంటలు, చెరువుల క్రింద వున్న భూములకు మూడు సంవత్సరాల శిస్తు చట్ట విరుద్ధంగా వసూలు చేయడం జరుగుతున్నది. దానిని ఆపడానికి ఏమి చర్యలు ఏమి తీసుకున్నారు? ఎందుకంటే చట్ట విరుద్ధంగా వసూలు చేసినది దుర్వినియోగం క్రిందకు వస్తాయా, రావా?

శ్రీ కె. రామిరెడ్డి:– అధ్యక్షా, కుంటలకు నీరు ఇవ్వకుండా సెస్సు వసూలు చేసినట్లు మా దృష్టికి వచ్చిన వాటి విషయంలో చర్య తీసుకున్నాము. కలెక్టర్‌గారికి ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇచ్చాము. ఇంకా అలాంటివి ఏమయినా వుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకోడానికి కావలసిన ఏర్పాట్లు చేస్తాము.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):– అధ్యక్షా, జమాబందీ సక్రమంగా జరగడం లేదనేది మా ఆరోపణ. ప్రతి గ్రామంలో వందలాది మంది రైతులు వసిలోతూ వున్నా విరాసత్ చేయడం లేదు. దరఖాస్తులు పెట్టుకున్నా చేయడం లేదు. అందుచేత ప్రభుత్వమే స్వయంగా డ్రైవ్ తీసుకుని – ప్రతి సంవత్సరం ఏ గ్రామంలో ఎంత మంది పట్టేదారులు చనిపోయారు, వారి వారసులు ధరఖాస్తులు పెట్టుకున్నారా, పెట్టుకోలేదా, పెట్టుకోకపోతే ఒక డ్రైవ్ తీసుకుని దరఖాస్తులు పెట్టించి వాళ్లకు విరాసత్ చేయాలి. విరాసత్ చేసిన తరువాత జమాబందీ వసూలు చేస్తే బాగుంటుంది. విరాసత్ చేయడానికి ప్రభుత్వం డ్రైవ్ తీసుకోవాలని సూచన చేస్తున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:– తప్పక సాయిరెడ్డిగారు చేసిన సూచన విషయంలో ఆలోచన చేస్తాము.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):– మొత్తం రాష్ట్రంలో డిపార్ట్‌మెంట్ అంచనా ప్రకారం డిమాండ్ ఎంత? ఎంత వసూలు చేశారు? బ్యాలెన్స్ ఇంక ఎంత వసూలు చేయాలి? ఈ అవకతవకలను అరికట్టాలంటే మండల్ స్థాయిలో కాన్, ఆర్.డి.ఓ. స్థాయిలో కాని అన్నీ రాజకీయ పార్టీల ప్రాతినిధ్యం నుంచే ఒక్కొక్కరిని ఈ కమిటీలో సభ్యులుగా చేయడానికి ప్రభుత్వానికి ఏమయినా అభ్యంతరమా? అవకతవకలు జరుగుతూ వున్నాయి. కంప్లయింట్స్ చేస్తూ వున్నా ఎవరు పట్టించుకోవడం లేదు.

శ్రీ కె. రామిరెడ్డి:– అధ్యక్షా, డిమాండ్ 1984–85వ సంవత్సరం నుంచి 1992–93వ సంవత్సరం వరకు చూస్తే రు. 958 కోట్ల మేరకు వున్నది. అయితే రు. 513 కోట్ల మేరకు కలెక్ట్ చేయడం జరిగింది. విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు అవన్నీ

సరిగ్గా వెరిఫై చేసిన తరువాత వసూలు చేయమని ముఖ్యమంత్రిగారు చెప్పిన మేరకు ఇన్‌స్ట్రక్షన్స్ పంపడం జరిగింది. ఇక రాజగోపాల్‌గారు చెప్పినట్లు కమిటీ వేయడం సాధ్యం కాదు. కాస్ట్ రీయింబర్స్‌మెన్ట్ చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిచ్చంద్రాపురం):– అధ్యక్షా, ఈ ప్రశ్న రాష్ట్రంలో వుంటే క్షేతాంగం అందరికి సంబంధించినది. ముఖ్యంగా నేను కోరేది ఏమిటంటే జమీబంధీ ప్రతి సంవత్సరం స్పష్టంగా తయారు చేయమని ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చింది కాని అది అమలుజరగడం లేదు. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తే రైతులు శిస్తు కట్టడానికి తయారుగా వున్నారు. నీరు యివ్వడం లేదు. అంత కన్‌ఫ్యూజన్‌గా వున్నది. కాబట్టి సిస్టమాటిక్‌గా ఎలక్ట్రిసిటీ బిల్స్ రెగ్యులర్‌గా ఎలా పేమెంట్ జరుగుతున్నాయో ఆ విధంగా అన్ని హంగులు వున్నా ఎందుకు చేయలేకపోతున్నారు?

శ్రీ కె. రామిరెడ్డి:– విలేజ్ అడ్మినిస్ట్రేషన్ అస్తవ్యస్థంగా తయారు అయిన విషయం వారికి తెలుసు. 1992వ సంవత్సరంలో మేము వచ్చిన తరువాత విలేజ్ అడ్మినిస్ట్రేషన్ సెటప్‌లో వి.ఒ.లను అప్పాయింట్ చేశాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మూడు, నాలుగు సంవత్సరాలుగా శిస్తు వసూలు చేయలేదు. ఏ చెరువు క్రింద వున్న వాటికి నీరు పారిందో, ఏ చేరువు క్రింద వున్న వాటికి నీరు పారలేదో రికార్డులు లేవు. ఇప్పుడు వాళ్ళ ఇష్టం వచ్చినట్లు నాలుగు సంవత్సరాల క్రింద నీరు పారింది అని ఒకరు, నాలుగు సంవత్సరాల క్రింద నా పొలానికి పారలేదని, చెరువులోకే నీరు రాలేదని అంటారు. 5 నెలలకు పైన నీరు పారే భూమికి శిస్తు వేయాలని వున్నది. అది ప్రభుత్వం ఇంతవరకు ప్రకటించలేదు. 5 నెలలు ఏ చెరువు క్రింద నీరు పారదో వాటికి శిస్తు లేదనేది ప్రభుత్వం చెప్పింది. ఆ 5 నెలలు పైబడిన వాటికి ఎందుకు డిక్లేర్ చేయలేదు? ఎప్పుడు చేస్తారు?

శ్రీ కె. రామిరెడ్డి:– వారికి అన్నీ తెలుసు. 5 నెలలు పారిందా, పారలేదా అనేది రికార్డు వున్నది. వి.ఒ.లు లేని సంవత్సరాలలో అస్తవ్యస్థంగా వున్న మాట వాస్తవం. అందుకే ఇప్పుడు వి.ఒ.లు వచ్చిన తరువాత రికార్డులు కరెక్ట్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ మేరకు జరుగుతున్నాయి. అదే విధంగా 5 నెలలు ఏ చెరువు క్రింద నీరు పారదో ఆ పొలాలకు శిస్తు విషయంలో మాఫీ ఇవ్వవలసిందిగా ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది.

శ్రీ పి. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):– వెస్ట్ గోదావరిలో ఎర్ర కాలువ ప్రాజెక్ట్ కట్టిన తరువాత 1986వ సంవత్సరం నుంచీ నాలుగు మండలాల్లో నల్లజెర్ల, తాడేపల్లిగూడెం, దేవరపల్లి, నిడదవోలు మండలాలకు నీరు అందజేయడం లేదు. కాని రెవెన్యూ వారు పన్ను కట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. దానిని రెట్టాఫ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:– నీరు యివ్వకపోతే మాఫీ ఇస్తారు, ఒకవేళ అలాంటిది ఏదయినా స్పెసిఫిక్‌గా వుంటే మాకు పంపిస్తే పరిశీలిస్తాము·

ఖాదీ కమిషన్‌కే నిధుల విడుదల

*8964–శ్రీ కె·వి· నర్సిరెడ్డి (గురజాల):– ఖాదీ, గ్రామ పరిశ్రమలు, ముద్రణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖాదీ కమిషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తాన్ని గ్రాంటు చేసినదా;

(ఆ) అయినచో, 1993–94 సంవత్సరానికి మన రాష్ట్రానికి ఎంత మొత్తాన్ని గ్రాంటు చేశారు;

(ఇ) ఈ పథకం క్రింద ఎంత మంది లబ్ధి పొందుతారు; అందులో మహిళా లబ్ధిదారుల సంఖ్య ఎంత;

(ఈ) ఈ పథకాల అమలుకై ప్రభుత్వం జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసిందా; అయినచో, గుంటూరు జిల్లాకు కమిటీ సభ్యులెవరు?

ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు ముద్రణ శాఖామంత్రి(శ్రీ డి· నరసింగరావు):– (అ), (ఆ) అవునండీ· భారత ప్రభుత్వ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమీషన్ 1993–94 సంవత్సరానికి మన రాష్ట్రంలోని ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డుకు రూ· 849·72 లక్షల మొత్తాన్ని కేటాయించింది·

(ఇ) 1993–94 సంవత్సరంలో సుమారు 9905 మంది వ్యక్తులకు, 97 సంస్థలకు సహాయం చేయాలని బోర్డు లక్ష్యంగా నిర్ణయించింది· మొత్తం ప్రయోజనదారులలో 30 శాతం మహిళలు ఉండేటట్లు చూడడం జరుగుతుంది·

(ఈ) అవునండీ·

గుంటూరు జిల్లా స్థాయి సంఘంలో ఈ క్రింది సభ్యులు ఉన్నారు

1·	జిల్లా కలెక్టరు, గుంటూరు·	చెయిర్మెన్·
2·	జనరల్ మేనేజరు, జిల్లా పరిశ్రమల కేంద్రం·	సభ్యుడు·
3·	ప్రొజెక్టు డైరెక్టరు, డి·ఆర్·డి·ఏ·	సభ్యుడు·
4·	శ్రీ జి· వీరాంజనేయులు, మంగళగిరి శాసనసభ్యులు·	సభ్యుడు·

5. శ్రీ జి. వెంకటరెడ్డి, దుగ్గిరాల శాసనసభ్యులు; సభ్యుడు.

6. శ్రీ తోట వెంకటేశ్వరుఁ, రఘురాంనగర్, నగరపాలెం, గుంటూరు సభ్యుడు;

7. అభివృద్ధి అధికారి, ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు, గుంటూరు జిల్లా; కన్వీనరు.

శ్రీ బి. సీతారాం (ఆముదాలవలస):– అధ్యక్షా, ఖాదీ కమీషన్ బోర్డులు ప్రతి జిల్లాలో వున్నాయి. కాని అది ఎలా పని చేస్తున్నదో కూడా శాసనసభ్యులకు ఎలాంటి సమాచారం లేదు. దీని వలన బలహీన వర్గాల వారికి సహాయం చేసే అవకాశం వున్నది. అయితే దీని మీద మానిటరింగ్ ఎవరు చేస్తున్నారనేది స్పష్టంగా మాకు తెలియడం లేదు. జిల్లాల వారీగా కమిటీని వేసేటప్పుడు ఏ ప్రాతిపదిక మీద వేస్తున్నారు? నాన్ అఫీషియల్స్‌ను సభ్యులుగా చేస్తున్నారా, లేదా? నాన్ అఫీషియల్స్‌ను సభ్యులుగా పెట్టేటప్పుడు అక్కడున్న ఎం.ఎల్.ఎ. లను సభ్యులుగా పెడుతున్నారా, లేదా? అసలు ఈ కార్యక్రమం శాసనసభ్యుల దృష్టికే రావడం లేదు. కనీసం ఈ కమిటీ ఈ సభ్యులచే పారమ్ వేశామనేది ఆ జిల్లాలో వున్న శాసనసభ్యులకు సమాచారం లేదు. కాబట్టి దీని మీద జిల్లాల వారీగా కమిటీలువేస్తున్నారా? కమిటీలో శాసనసభ్యులను సభ్యులుగా పెడుతున్నారా, లేదా? కమిటీని వేసేప్పుడు శాసన సభ్యులకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. నరసింగరావు:– జిల్లా స్థాయి కమిటీలో కలెక్టర్‌గారు, నాన్ అఫీషియల్‌గా ఇద్దరు ఎం.ఎల్.ఎ.లు, ఒక సోషల్ వర్కర్ వుంటారు. కనుక ఆ కమిటీని వేసినట్లుగా కలెక్టర్ ద్వారా తెలుసుకోవచ్చు. దీని ప్రకారం సభ్యులు లోను కావాలన్నా, జిల్లా ద్వారా రెకమండ్ చేసి ఖాదీ బోర్డుకు పంపితే ఖాదీ బోర్డు ద్వారా నిర్ణయం తీసుకోవడం జరుగుతున్నది. సమాచారం కావాలంటే మేము కూడా పంపడం జరగుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి (థోన్నూర్):– అధ్యక్షా, ఖాదీ కమీషన్ బోర్డు చేస్తున్న ఆర్థిక సహాయం సర్వేన పద్ధతిలో వినియోగం కాని సంగతి మంత్రిగారికి తెలుసు. ఈ రోజు చాలా బోగస్ సంస్థలు వచ్చి రుణాలు తీసుకున్న తరువాత మూసి వేసినవి రాష్ట్రంలో చాలా వున్నాయి. అసలు ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన రుణాల మొత్తం ఎంత? ఎన్ని సంస్థలు మూతపడ్డాయి? ఎన్ని సద్వినియోగం అయ్యాయి? 1993–94వ సంవత్సరానికి రు. 849.72 లక్షలు రిలీజ్ చేశామన్నారు. ఏ, ఏ జిల్లాలకు ఎంతెంత రిలీజ్ చేశారు? మోసం చేసిన ఈ సంస్థల మీద కానీ, వ్యక్తుల మీద కానీ చర్య తీసుకోబోతున్నారో?

శ్రీ డి. నరసింగరావు:– గౌరవసభ్యులు మాధవరెడ్డిగారు చెప్పినట్లుగా గాకుండా మేము వచ్చిన తరువాత ఖాదీబోర్డు సక్రమంగా పని చేస్తున్నది. సొసైటీ లబ్దిదారులకు డబ్బు సక్రమంగా ఇచ్చేటట్లు ప్రయత్నాలు చేస్తున్నాము. ఖాదీ సంస్థలో ఇదివరకు ఎవ్వరయినా తప్పు చేసినట్లు అయితే తప్పకుండా విచారణ చేసి వాళ్ల మీద చర్య తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తాము. ఖాదీ బోర్డ్ యొక్క పని తీరును గ్రామీణ ప్రాంతాలలో వినియోగించడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మంత్రిగారు తప్పు చెప్పవద్దు. ప్రభుత్వం ఉంది, మొదటి నుంచీ ఇచ్చిన దానిలో ఎంత సద్వినియోగం అయింది? 1993-94లో ఏ ఏ జిల్లాకు ఎంతెంత రిలీజ్ చేశారు అన్నది చెప్పకపోతే ఎట్లా? *** సరైన సమాధానాలు ఇప్పించాలి. సరిగ్గా ప్రిపేర్ అయి రమ్మని చెప్పండి; వాస్తవం చెబుతున్నాను;

(ఇంటరప్షన్స్)

అడిగిన ప్రశ్నేమిటి? ఇచ్చిన సమాధానమేమిటి? ఇట్లా అయితే ఎట్లా? ఎందుకు అడిగామండీ ప్రశ్న?

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, *** అన్న మాట వారు విత్‌డ్రా చేసుకోవాలి. లేదా మీరు రికార్డు నుంచి తీసేయాలి. వార్నింగ్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- *** రికార్డులోకి పోదు. మంత్రులకు బ్రీఫింగ్ ఏమిటి? మాధవరెడ్డిగారూ గతంలో మీరు మంత్రిగా ఉండి కూడా తెలియకపోతే ఎట్లా? అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పమని అడగండి. మీకు కూడా *** సమాధానం చెప్పమని అడగాలి అంతే; కూర్చోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సమాధానం ఇప్పించండి. గతంలో నుంచి ఎన్ని ఎన్ని సంస్థలు ఎన్ని కేసులకు చేశారు? గతంలో రిలీజ్ చేసిన డబ్బెంత? ఎంత దుర్వినియోగం అయింది? చెప్పాలి. 1993-94లో ఏ జిల్లాకు ఎంతెంత డబ్బు రిలీజ్ చేశారు చెప్పమనండి;

మిస్టర్ స్పీకర్:- సమాచారం పెంబనే లేకపోతే తరువాత తెప్పించి చెబుతారు;

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మంత్రులను వెనకేసుకుని వస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- మిమ్మల్ని వెనకేసుకుని వస్తాను; కూర్చోండి.

శ్రీ డి. వినమల్లయ్య:- మంత్రిగారు చెప్పారు. జిల్లావారీగా కమిటీలు వేశారు. కరీంనగర్‌కు కూడా వేశారు. సాయిరెడ్డిగారు దానిలో మెంబర్. ఇప్పటివరకూ ఒక్క సమావేశం కూడ జరగలేదు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? భూగర్భ బోర్లు కేటాయింపులు ఏ జిల్లాలో కూడా మెట్ట ప్రాంతాలకు సక్రమంగా లేవన్నది వాస్తవమేనా? అందులో కరీంనగర్‌లో ఇందుర్తి, సిరిసిల్లా, మంథెని ప్రాంతాలలో కేటాయింపులు సరిగ్గా చెయ్యని మాట వాస్తవమేనా? ఇందుర్తిలో రెండు సంవత్సరాలలో ఒక్కసారి కూడా కేటాయించని మాట వాస్తవమేనా? వాస్తవమయితే ఏం చర్య తీసుకుంటారు?

శ్రీ డి. నరసింగరావు:- ప్రతి జిల్లాలో కమిటీలున్నాయి. కాబట్టి కమిటీ దృష్టికి తెస్తే కమిటీ వారు ఎవరెవరికి ఇవ్వాలి అని అలోచించి జిల్లా స్థాయి నుంచి రికమెండ్ చేసి,

*** Expunged as ordered by the chair.

బోర్డుకు వస్తే బోర్డు నిర్ణయం తీసుకుంటుంది· కొన్ని ప్రాంతాలలో రాలేదన్నారు· జిల్లా కమిటీ నుంచి వస్తే తప్పకుండా పరిశీలిస్తాము·

(ఇంటరప్షన్స్)

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, మమ్మల్ని మీదే రక్షించండి· ప్రశ్నకు సమాధానం రాలేదు·····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– రెండు ప్రశ్నల కంటే ఎక్కువ సమాధానం కాకుండా కక్ష తీర్చుకుంటున్నట్టుంది· కూర్చోండి·

శ్రీ డి· నరసింగరావు:– ఏదయినా ఉంటే నా వద్దకు వస్తే తప్పకుండా చెబుతాను·

శ్రీ కె· సాయిరెడ్డి:– అధ్యక్షా,·····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మీకు కూడా క్వొయినింగ్ ఇవ్వాలి· కూర్చోండి·

శ్రీ బి· సత్యనారాయణ మూర్తి (పరవడ):– తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను· కేటాయించిన నిధులు అన్ని జిల్లాలలోని అన్ని నియోజకవర్గాలకు సమానంగా కేటాయించే విధంగా చేస్తారా? ఖాదీ బోర్డులో మంత్రిగారికి కోటా ఉంది· జిల్లాలలో కమిటీలున్నాయి· శాసనసభ్యులకు కూడా కొంత నిధి మంజూరు చేసి కేటాయింపు చేస్తారా?

శ్రీ డి· నరసింగరావు:– నియోజకవర్గానికి ప్రతి ఎం·ఎల్·ఏ·కు కొంత కోటా ఉంది కనుక అక్కడ నుంచి అప్లికేషన్స్ వస్తే·····

(ఇంటరప్షన్స్)

శ్రీ బి· సీతారాం:– ఇవ్వడం లేదు·

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి· మంత్రిగారిని చెప్పనివ్వండి·

శ్రీ డి· నరసింగరావు:– జిల్లావారీగా ఎం·ఎల్·ఎ·ల నుండి ప్రపోజల్స్ వస్తే పరిశీలిస్తాను·

శ్రీ కె· సాయిరెడ్డి:– అధ్యక్ష

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి·

శ్రీ బి· సత్యనారాయణ మూర్తి:– నియోజకవర్గాలన్నిటికి సమానంగా కేటాయిస్తారా?

శ్రీ కె· సాయిరెడ్డి:– చినమల్లయ్యగారు చెప్పారు· మూర్తిగారు అడిగితే ఎం·ఎల్·ఎ·లకు కోటా ఉంటుందన్నారు· ఇదెంత అపవాదు? ఇదివరకున్న కోటాలకోసే పచ్చిపోతున్నాము· ఇంతవరకూ ఒక్క మీటింగ్ జరగలేదు·

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి· ఇట్ విల్ నాట్ గో ఆన్ రికార్డ్·

శ్రీ కె· సాయిరెడ్డి:– ఒక ప్రాతిపదిక లేకుండా ఉంది·

మిస్టర్ స్పీకర్:– రెండు సంవత్సరాలయినా కమిటీ వేసి, సమావేశం జరపలేదని మిమ్మల్ని అడగాలి·

శ్రీ డి· నరసింగరావు:– తప్పకుండా ఏ ప్రాంతంలో జరగలేదో చూస్తాము· ఎం·ఎల్·ఎ·లకు కోటా ఉంది·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· విద్యాధరరావు (చింతలపూడి):– ఖాదీ బోర్డులో గతంలో నేను కూడా డైరెక్టరుగా పని చేశాను· మంత్రిగారు ఒక విషయం గమనించాలి· ఇంతవరకు ఖాదీ బోర్డు ఎకౌంట్స్ తయారు కాలేదు· జిల్లావారీగా రావలసిన బకాయిలెన్ని? ఎవరెవరికి ఎంతెంత ఇచ్చారు? ఎకౌంట్స్‌ను ఏ జిల్లాలో కూడా డి·సి·బి·లు తయారుచెయ్యలేదు· గతంలో కూడా ఇట్లా వేస్తే, డిసిప్లినరీ యాక్షన్ తీసుకున్నాము· కడపకు వేసిన డెవలప్‌మెంట్ ఆఫీసర్, హైదరాబాదులో ఉంటారు· మహబూబ్‌నగర్ జిల్లాలో వేసిన వ్యక్తి హైదరాబాద్‌లో ఉంటారు· Is the Government prepared to take action in a stipulated time to see that DCBs for preparing in every districts regarding the Khadi loans given? and to insist all the officers to reside in their own districts?

శ్రీ డి· నరసింగరావు:– గౌరవసభ్యులు చెప్పినట్లు తప్పకుండా చర్య తీసుకుంటాము·

ఇంటనగరాలలోని భూగర్భ మార్గాలను శుభ్రము చేయుట

45–

*8738–సర్వశ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి), బద్దం బాల్ రెడ్డి (కార్వాన్), ఎ· నరేందర్ (హిమాయత్‌నగర్), టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట), వి· జయపాల్ (పరకాల), ఆర్· రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేస్తారా:

(అ) హైదరాబాదు నగరంలోని చార్మినార్ క్రాస్ రోడ్స్, కోఠిలలో గల భూగర్భ మార్గాలకు క్రమబద్ధీకరణ చేయని విషయము వాస్తవమేనా;

(ఆ) ఆ మార్గాల ప్రవేశ ద్వారములను హోకర్లు, చిక్కడపల్లి నివాసం నిమిత్తం ఆక్రమించుకున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, వారిని తొలగించుటకు, పరిశుభ్రముగా ఉంచుటకు తీసుకున్న చర్యలేవి; వాటి నిర్వహణకు బాధ్యులెవరు?

పురపాలక శాఖామంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):– (అ) కాదండీ.

(ఆ) కాదండీ;

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

9.00 ఉ. శ్రీ ఎ. నరేంద్ర:– ఈ సమాధానం చూసిన తరువాత కళ్ళుండి కూడా చూడలేని ప్రభుత్వం అనిపిస్తుంది. సబ్‌వేస్ మొత్తం కూడా చిన్న చిన్న వ్యాపారులకు గోడవున్నగా తయారయినాయి; సరిగ్గా క్లీన్ చెయ్యడం లేదు; ఈ రోజు మంత్రిగారిని రమ్మనండి. వాస్తవం తెలుస్తుంది. ఈ విధంగా తప్పుడు సమాచారం ఇవ్వడం మంచిది కాదు. ఒకసారి తిరిగి ఇన్‌స్పెక్ట్ చేయించి, సరైన సమాధానం సభకు చెప్పమనండి. సభకు వేగ్‌గా సమాధానం ఇవ్వడం, అధికారులు చెప్పిందే చెప్పడం న్యాయం కాదు. సబ్‌వేస్‌కు ఎంత వ్యయం ఎంతయింది? ఎన్ని వర్కింగ్‌లో ఉన్నాయి అన్న దానికి ఖచ్చితంగా సమాధానం కావాలి?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– 'హ్యుడ్కో' అంటే హైదరాబాద్ ఏరియా ట్రాన్స్‌పోర్ట్ స్టడీ–రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీ, వరంగల్‌తో రిపోర్టు తయారు చేయించడం జరిగింది. ఆ విధంగా నాలుగు సబ్‌వేస్ చెయ్యాలి; పెడస్ట్రియన్ ట్రాఫిక్ కంజెషన్ కోసం వారు ఈ ప్రపోజల్ ఇచ్చారు; కోఠి, ఆర్.టి.సి. ఎక్స్‌రోడ్స్, హరిద్వార్ మరియు అబిడ్స్ వద్ద పెట్టాలన్నారు; హరిద్వార్, అబిడ్స్ వద్ద ట్రాఫిక్ ఇదివరకే చాలా ఎక్కువగా ఉంది. పని చెయ్యడానికి వీలు కాదని, కోఠి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ వద్ద రూ. 89 లక్షల అంచనాతో సబ్‌వేస్ కట్టడం జరిగింది. ఆర్.టి.సి. వద్ద రూ. 20 లక్షల వ్యయంతో సెంట్రల్ పోర్షన్ రెండు ఆర్మ్ కట్టాము. మొత్తం నాలుగు ఆర్మ్‌లలో రెండు కట్టలేదు. రెండు కట్టాము. రూ. 20 లక్షలు ఖర్చయింది; కోఠిలో సబ్ వే లో రూ. 33.5 లక్షల ఖర్చుతో రెండు ఆర్మ్స్ కట్టాము. మరొక రెండు కట్టాలి. దాని కోసం టెండర్స్ పిలిచాము. సింగిల్ టెండర్ వచ్చింది. టెండర్ రేటు అధికంగా వచ్చినందువల్ల మళ్ళీ ఎస్టిమేంట్ రేటును రివైజ్ చేసుకుని, త్వరలోనే టెండర్ పిలిచే ప్రయత్నం చేస్తాము; సభ్యులు తప్పుడు సమాచారం అన్నారు. నాకు ఆ అలవాటు లేదు; మరొక విషయం, ఈ సబ్‌వేస్ వద్ద ఇద్దరు చొప్పున వాచ్‌మెన్‌లను పెట్టాము; ఉదయం, సాయంత్రం ఊడ్చే పని ఇచ్చాము. కోఠి వద్ద సబ్ వే గురించి సర్కిల్ – 6 వారు చూస్తారు; క్రాస్‌రోడ్స్ వద్ద

ర్కిల్-3 వారు చూస్తారు· ఇంజనీర్స్ సెక్షన్ వారు రెగ్యులర్‌గా ఆ ఏరియాలను క్లీన్ యిస్తారు; పర్మనెంట్‌గా రెండు చోట్ల ఇద్దరు వాచ్‌మెన్‌లుంటారు; అక్కడ దుకాణాలు, కానీ బెగ్గర్స్ ఉండడం కానీ ఏమీ లేదు· ఎవరయినా వచ్చి కూర్చుంటే తొలగించవచ్చు; పర్మనెంట్‌గా దుకాణాలుండడం, మిస్‌యూజ్ కావడం యదార్థం కాదు· నరేంద్రగారు ఇంకా ఎక్కువ శ్రద్ధ కావాలని, తరచుగా ఇన్‌స్పెక్ట్ చేయించాలనే ఉద్దేశంతో చెప్పారు కనుక చేయిస్తాను·

శ్రీ ఎ· నరేంద్ర:– రూ· 89 లక్షలు ఖర్చు ఉంది, ఇంత వరకు రూ· 57 లక్షల వరకూ ఖర్చయిందన్నారు· స్పెసిఫిక్‌గా ఎలిగేషన్ చేస్తున్నాను; వాస్తవంగా అక్కడ కోడవున్స్ ఉన్నాయా లేదా చూడమనండి; ఫుట్‌పాత్‌ల మీద పెట్టుకునే సామానంతా పెడుకున్నారు· వాచ్‌మెన్ నామమాత్రంగా ఉన్నారు· మేము 24 గంటలూ అక్కడ తిరుగుతూనే ఉంటాము·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– రేపు నరేంద్రగారితో వెడతాను మూడ్దాము; అటువంటివి ఉంటే సరిచేద్దాము·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సబ్‌వేస్ విషయంలో మంత్రిగారు వివరంగా చెప్పారు· వీటికి ఎప్పుడు టెండర్స్ పిలిచారు? కాలపరిమితి ఎంత? ఎప్పుడు రెండు సబ్‌వేస్‌ను పూర్తి చేశారు? పాదచారులకు ట్రాఫిక్ రద్దీ తగ్గించడానికి, యాక్సిడెంట్స్ కాకుండా సబ్‌వేస్ నిర్మాణం చేయాలనే ప్రతిపాదనలు వచ్చాయి· ఆబిడ్స్, కోఠీలలో రద్దీ ఎక్కువగా ఉంటుంది ఆబిడ్స్‌లో ఎందుకు కట్టలేదు; హరిద్వార్ వద్ద రద్దీ వల్ల కట్టలేదన్నారు· కార్పొరేషన్ యుద్ధప్రాతిపదిక మీద సబ్‌వేస్ నిర్మాణం తలపెట్టుకోవడం నిర్లక్ష్యం వల్ల, ఇంజనీర్స్ పని చేతకాని దద్దమ్మల్లాగా తయారయినందువల్ల కాదు; షెడ్యూల్ ట్రైం ప్రకారం పని కాకపోతే వారి మీద ఏం చర్య తీసుకున్నారు?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– షెడ్యూల్ టైంలో కాలేదు· ల్యాండ్ ఎక్విజీషన్ క్లియర్ అయిన తరువాత మొదలు పెట్టాము; 16;2;92, 15;2;92న ఓపెన్ చేశాము ట్రాఫిక్ కోసం· మా అనుభవంలో ఎక్కువ రద్దీ లేదు· వాటిని పాదచారులు తక్కువగా వాడుకున్నారు· ఆబిడ్స్, హరిద్వార్‌ల వద్ద మరొక రెండు సబ్‌వేస్ గురించి అడుగుతున్నారు· ప్రపోజల్స్ ఉన్నాయి· ఎస్టిమేట్స్ అయి ఉన్నాయి; కట్టిన వాటినే ఎక్కువగా వాడడం లేదు కనుక తాత్కాలం చెయ్యడం జరిగింది· కట్టినా వాడతారో లేదో అనేది ఉంది· కట్టడానికి ఎటువంటి అభ్యంతరం లేదు·

శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):– చార్మినార్ షోరూమ్స్‌లో గల సబ్ వే నా నియోజకవర్గంలో ఉంది; దానిని ఓపెన్ చేశారు కానీ నిర్వహణలో కొంత లోపం ఉంది; ముఖ్యంగా ఇక్కడ చాలా రద్దీ ఉంటుంది· సాయంత్రం గం· 7·30 వరకూ ఓపెన్‌గా ఉండేలా అధికారులను ఆదేశించాలి· లోపల లైట్స్ సక్రమంగా పెట్టాలి; పరిశుభ్రంగా

ఉంటాలి· వాకర్స్ ప్రవేశ ద్వారం వద్ద దుకాణాలు పెట్టారు; పంక్చర్ షేప్ వారు, గాలి కొట్టే వారు ఉంటున్నారు· తగిన సూచనలు ఇవ్వవలసిన అవసరం ఉంది·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– తప్పకుండా వారి సజెషన్స్‌ను దృష్టిలో పెట్టుకుంటాను· రేపు వెళ్లి చూస్తాను;

అభ్రకం గనుల మూసివేత

44–

8849–సర్వ శ్రీ పి· అశోక గజపతిరాజు (విజయనగరం), వై· రామకృష్ణుడు (తుని):– పిన్నతరహా పరిశ్రమలు, గనులు, భూవిజ్ఞానశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో మూసివేయబడిన అభ్రకం గనుల సంఖ్య ఎంత;

(ఆ) అట్టి గనులను తిరిగి తెరిపించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

గనులు, పిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ సిహెచ్· వి· హరిరామ జోగయ్య):– (అ) ఇటీవల ఏ అభ్రకం గనిని శాశ్వతంగా మూసివేయడం జరగలేదు· అయితే, పనులు జరగని గనుల సంఖ్య పెరిగింది;

(ఆ) పనులు జరగని గనులను పునరుద్ధరించేందుకు సాధ్యమయిన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతున్నది·

9·10 ఉ· Sri P. Ashoka Gajapathi Raju:– Sir, to question No. (a), the Minister has replied that no mica mine was permanently closed down in the recent years. However, there is an increase in number of non-working mines. Why is this hair splitting, Sir? The reason for asking this question is that a large number of mica mines are not working in the State throwing the labour force out of work. I would like to know from the Minister clearly, whether he calls them non-working mines or whatever terminology he may chose, how many of the mica mines are closed? How much of the labour force is displaced?

(Interruptions)

Does the Government have a programme of reopening these mines within a time frame, commence production and see that the

interest of the labour force is safeguarded? Will the Minister kindly enlighten us on these points?

శ్రీ సిహెచ్·వి·, హరరామకోటయ్య:– అధ్యక్షా, ఏ మైన్స్‌ను అయినా పర్మనెంట్‌గా క్లోజ్ చేయడమంటే, ఆ గనులను లీజుదార్లు మళ్లీ ప్రభుత్వానికి సరెండర్ చేసినప్పుడే పర్మనెంట్‌గా క్లోజ్ చేయడం జరుగుతుంది· మన రాష్ట్రంలో మొత్తం 154 లీజెస్ ఉండగా, అందులో ఇంచుమించు 94 మైన్స్ సరిగా పనిచేయడం లేదు· వాటిని నాన్–వర్కింగ్ మైన్స్‌గానే చెప్పడం జరుగుతున్నది· దీనికి ముఖ్యకారణం మనదేశంలో మైకా మార్కెటింగ్ ఎక్కడా లేదు· ఇతర దేశాల్లోనే ఉంది· గతంలో యు·ఎస్·ఎస్·ఆర్·లో మార్కెటింగ్ ఎక్కువగా ఉండేది· కాని ఈ మధ్య కాలంలో రష్యాలో వచ్చిన అనేక మార్పుల వల్ల, వాళ్లు ఇంపోర్ట్ చేసుకోవడం తగ్గింది· ఇతర దేశాలల్లో కూడ డిమాండ్ తగ్గింది· ఇంపోర్ట్ డిమాండ్ ఇతర దేశాలల్లో తగ్గిపోవడానికి ముఖ్యకారణం–మైకాను సాధారణంగా ఎలక్ట్రికల్ ఇన్సులేటర్స్‌గా ఉపయోగిస్తారు· అయితే ఈ ఇన్సులేటర్సుకు సబ్‌స్టిట్యూట్స్ రావడం వల్ల మైకా ఉపయోగం తగ్గింది· దాని వల్ల వాళ్లు ఇంపోర్ట్ చేసుకోవడం తగ్గిపోయింది; ఆ కారణంగా మైకా గనులు సరిగా పనిచేయక, ఇంచుమించు మూతపడే స్టేజ్‌లో ఉన్నాయి· ఈ సమస్యను పరిష్కరించే దిశలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ మధ్య కాలంలో మూడు కమిటీలు వేసి, మైకా ఇండస్ట్రీస్ విషయమై రీకమెండేషన్లు చేయవలసిందిగా సూచించడం జరిగింది; ఈ మూడు కమిటీలల్లో ఒక కమిటీకి స్వామినాథం, రెండవ కమిటీకి భార్గవ మరియు మూడవ కమిటీకి చంద్రశేఖర్‌లను వేయడం జరిగింది; వారు కొన్ని రికమెండషన్లు చేయడం జరిగింది· వారు ఇచ్చిన సలహాల్లో ముఖ్యమైన ఇంటెన్సివ్ ఎక్స్‌ప్లోరేషన్ చేయాలని వారు అన్నారు· అట్లా, ఇన్‌ఫీరియర్ గ్రేడ్‌ను సాధ్యమైనంత మేరకు ఉపయోగించుకోవడానికి గల అవకాశాలను గురించి పరిశీలించడం, ఈ దేశంలో మైకా బేస్డ్ ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేసే ఉద్దేశ్యంతో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రయత్నాలు చేయాలని వారు అన్నారు· అదే విధంగా, గనులు ఆపరేషన్‌కు కావలసిన ఆర్థిక వనరులను ఎక్కువగా అందుబాటులో ఉంచే విధంగా ప్రయత్నం చేయాలని కూడ వారు ప్రభుత్వానికి రికమెండ్ చేయడం జరిగింది· ఇటీవల, మన రాష్ట్రంలో జీయాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు "ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్" అనే కార్యక్రమాన్ని టేకప్ చేయడం జరిగింది· ఈ ఎక్స్‌ప్లోరేషన్‌లో కూడ సర్వేన రిజల్ట్స్ రాలేదు; మైకా చిన్న చిన్న గనుల్లో దొరుకుతుంది కాబట్టి, ఎక్స్‌ప్లోరేషన్ చేసినా సర్వేన సాయిల్స్‌లో దొరకకపోవడం వల్ల లీడ్‌హోల్డర్స్ ఇబ్బంది పడుతున్నారు· కేంద్ర ప్రభుత్వ నూతన పారిశ్రామిక విధానం ప్రకారం ఆర్థిక సహాయం ఇచ్చే విషయంలో గాని, మైకా బేస్డ్ ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేసే విషయంలో గాని అవకాశం కల్గితే, ఏడ్నైనా ఇంప్రూవ్ కావడానికి అవకాశం ఉంటుందని నేను మనవిచేస్తున్నాను·

శ్రీ వై· రామకృష్ణుడు (తుని):– అధ్యక్షా, మినిస్టర్‌గారు చాలా సెడ్ న్యూస్ ఇచ్చారు; అయితే మేము అడిగిన ప్రశ్నకు వారు సమాధానం చెప్పలేదు· నాన్–ఫంక్షనింగ్ ఆఫ్ మైన్స్ వల్ల, అందులో పనిచేసే చాలా మంది కార్మికులు నష్టపోతారు కాబట్టి, వారికి

'ధ్ సెక్యురిటీ ఏ విధంగా ఇస్తారు, వారికి జీతాలు ఏ విధంగా చెల్లిస్తారో స్పష్టంగా ప్పాలి·

శ్రీ సివెచ్·వి· హరిరామజోగయ్య:– మ్మెకా గనుల ఆపరేషన్ అంతా ప్రయివేట్ క్టారులో జరుగుతున్నాయి· పబ్లిక్ సెక్టార్‌లో జరిగితే ప్రభుత్వం తప్పనిసరిగా ఆ షయమ్మె ఆలోచించడానికి అవకాశం ఉంటుంది· ఇకషోతే జాబ్ సెక్యూరిటీకి సంబంధించిన శ్న నాకు సంబంధించిన శాఖ క్రిందకు రాదు, కార్మిక శాఖ క్రిందకు వస్తుంది· బట్టి దీనికి సమాధానం కార్మిక శాఖామంత్రిగారు తగిన సమాధానం చెప్పగలరు·

వేటి మీటర్లను పరిరక్షించుట

5–

*8766–శ్రీ ఎం·ఓంకార్ (నర్సంపేట):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ ంది విషయములు తెలియపరా:

(అ) హైదరాబాదు మెట్రో నీటి సరఫరా మరియు మురికినీటి పారుదల మండలి రు వివిధ పరిమాణాల నీటిమీటర్లను పరీక్షించుటకు రేట్లను మార్చిన విషయం వాస్తవమేనా, అయినచో, పాతరేట్లవి, క్రొత్తరేట్లవి, ఏ ఆధారంతో, రేట్లను పెంచుట ఆవశ్యకమని తలచి ఇప్పటిరేట్లను నిర్ణయించినారు;

(ఆ) హైదరాబాదు, సికింద్రాబాదులలో మీటర్లను పరీక్షించు రేట్లలోను, టర్లను పరీక్షించుటకు అనుమతిని పొందు పద్ధతిలోను వ్యత్యాసమున్నదా; అయినచో, ందుకు కారణాలేవి?

(ఇ) 1989 సంవత్సరం నుండి ప్లంబింగ్ లైసెన్సులను నిలిపి వేసిన విషయము, మండలి అధికారేతర ఉద్యోగులు వారి దైనందిన విధులతో పాటు మీటర్లను పరీక్షించుటకు రహస్యముగా వేపట్టుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, 1989 సంవత్సరానికి ముందున్న ప్లంబింగ్ లైసెన్సు లెన్ని, దుపరి జారీ చేసిన మరియు పునరుద్ధరించిన లైసెన్సులు ఎన్నెన్ని?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– (అ) లేదండీ, 1987లో రూ· 50/ల చొప్పున ప్రభుత్వం నిర్ణయించినటి మీటరు పరీక్ష ఛార్జీలతో ఎటువంటి సవరణ చేయలేదు·

(ఆ) లేదండీ·

(ఇ) లేదండీ·

(ఈ) 1989కి పూర్వం 76 ప్లంబింగ్ లైసెన్సులు ఉన్నాయి· అట్టి నిబంధన 6 ప్లంబింగ్ లైసెన్సులను జారీ చేయడమయింది·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, ఫీజులు పెంచినందుకు నేను బాధవ్యక్తం చేయడం లేదు కాని, పెంచిన ఫీజుల మేరకు ప్రజలకు సదుపాయాలు కలుగజేయడం లేదనే నా బాధ· 1987 సంవత్సరానికి పూర్వం అంటే, సివరేజ్ బోర్డు ఏర్పాటు కాకముందు, మీటర్లు టెస్టింగ్‌కు 10 రూ·లు మాత్రమే వసూలు చేసేవారు· ఇప్పుడు 50 రూ·లు వసూలు చేస్తున్నారు· అది అంతటితో ఆగడం లేదు· మంత్రిగారు బీ·సి· ప్రశ్నలకు చెప్పిన సమాధానాలు వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయి· గోషామహల్ టెస్టింగ్ ప్రాంతంలో, హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పేర్లు మీద 1/2 డయామీటర్ నుండి 12 ఇంచుల డయామీటర్ వ్యాసం గల మైటర్ల టెస్టింగ్ కొరకు 50 రూ·లు ఛార్జ్ చేస్తున్నప్పటికీ అన్‌అఫీషియల్‌గా అంతకంటె ఇంకా ఎక్కువగా వసూలు చేస్తున్నారు· గోషామహల్ ప్రాంతంలో 1/2 డయామీటర్‌కు 5 రూ·లు, అంతకన్నా ఎక్కువ ఉన్న వాటికి 10 నుండి 15 రూ·లు అన్‌అఫీషయల్‌గా కలెక్టు చేస్తున్నారు; సికింద్రాబాద్ ఏరియాలో 50 రూ·లకు కోడుగా, 1/2 డయామీటర్ నుండి 2 డయామీటర్ల వరకు 25 రూ;లు, 2 డయామీటర్లు వున్న వాటికి 50 రూ·లు వసూలు చేస్తున్నారు· మూడు డయామీటర్లు వ్యాసం ఉన్న మైటర్లకు 150 రూ;లు, 6 డయామీటర్లు ఉన్న వాటికి 300 రూ·లు, 8 డయామీటర్లు ఉన్న వాటికి 500 రూ·లు, 12 డయామీటర్లు ఉన్న వాటికి 600 రూ·లు వరకు వసూలు చేస్తున్నారు; ఈ విషయాలేమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చాయా? అధ్యక్షా, తరువాత, ప్లంబర్సును 1989 నుంచి రెన్యువల్ చేయడం మానివేశారు· మిగిలిన 4వ తరగతి ఉద్యోగులు ఈ ప్లంబింగ్ పనిచేస్తున్నారు· వాళ్లు డబ్బులు వసూలు చేసుకుంటున్నారు· దీనివల్ల ప్రజలకు చాలా అసౌకర్యం కలుగుతోంది· ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా? దీనికి సంబంధించి నోట్ పంపిస్తున్నాను· దీని ప్రకారం చర్య తీసుకుంటారా?

శ్రీ ఎం; నరసింహారెడ్డి:– హైదరాబాదు మెట్రోవాటర్ సివరేజ్ బోర్డు ఎగ్జిస్టెన్సు లోకి వచ్చేక ఎలాంటి మార్పులు చేయలేదు· ఈ 50/– మాత్రమే మీటరు టెస్టింగ్ చార్జీలుగా యిప్పటివరకూ వసూలు చేస్తున్నాం· ఇది పూర్వం రూ· 10/– ఉండేది· ఇప్పుడు ప్లంబరు మీదనే ఆధారపడాలని లేదు; లైసెన్సు ప్లంబరుకే వున్న డైరెక్టుగా మీటరు టెస్టింగ్ కోసం బోర్డుకి అప్లై చేసుకోవచ్చును; If you find any inconvenience, you can directly apply to the Board for testing the metre and the Board will itself do. డైరెక్టుకి ఫిటింగ్సు ప్లంబరు ద్వారా చేసుకుంటాము· ఫిటింగ్సు బాగా చేశారని, సంతృప్తి కల్గారని, సిద్ధంగా వుండని, కనెక్షను యివ్వడానికి ఎనీ అబ్జక్షన్ సర్టిఫికెట్ ప్లంబరు యిస్తాడు కాబట్టి మీటరు టెస్టింగు లైసెన్సు అతడికి యివ్వడం జరిగింది· ప్లంబరు ద్వారానే చేయాలని లేదు· It is not incumbent. You can directly apply to the Board and the Bill will do. ప్రతి సంవత్సరం ప్లంబింగు లైసెన్సు రెన్యూ చేసే పద్ధతి యిప్పటికీ వుంది·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, వారు చట్టం ఎట్లా వుందో వివరించారు· నేను చెప్పేది, గోషామహల్ వంటి ప్రాంతాలలో రూ· 5/–కి రూ; 15/–, సికింద్రాబాదులో రూ; 10/– నుంచి రూ·600/– వరకూ వసూలు చేస్తున్నారు· ఇది బహిరంగ రహస్యం·

ఐ·ఎ·ఎస్· ఆఫీసర్ల మీటర్లకూ యిది తప్పడం లేదు· ఈ విషయాలన్నీ దృష్టిలోవుంచుకుని తగు చర్యలు తీసుకుంటారా? కాగితం పంపిస్తున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఈ బోర్డు ఏర్పడిన తర్వాత చేపట్టిన చర్యల గురించి మంత్రిగారు వివరించలేదు· ప్లంబర్సుకు లైసెన్సు యిచ్చే సిస్టం రద్దు చేశారా? కొత్త వాళ్లకు యిచ్చామని చెబుతున్నారు· ప్లంబర్లతో ప్రమేయం లేకుండా వాటర్ వర్క్సు శాఖ ఉద్యోగులు కొందరు అనధికారికంగా, అధికార దుర్వినియోగం చేస్తూ మీటర్ బెస్టింగు చేస్తున్నారు· వాళ్లు రూ· 50/– నుంచి రూ· 100/–, యింకా రూ· 100/– నుంచి రూ· 1000/– దాకా లంచం వసూలు చేస్తున్నారు· ఇది మీ దృష్టికి వచ్చిందా? ప్రభుత్వం దీనిని అరికడుతుందా? ప్లంబర్సును రెన్యువెల్ చేస్తున్నారా? కొత్తవాళ్లకు అవకాశం యిస్తున్నారా?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– కొంత కాలం నుంచి నేను ఈ బోర్డుఫోలియోలో కొన సాగుతున్నాను· మహంతిగారు ఎం·డి·గా· వచ్చేక ఘన సభ్యుల నుంచే కొన్ని కంప్లయింట్సు వచ్చాయి, ప్లంబర్సును ఎబాలిష్ చేయమని· అప్పుడు బోర్డు రెగ్యులేషన్సు ప్రకారం – The Chief General Manager has the authority to appoint or to grant licence to a private engineer or plumber or enter into an agreement. In case he is an Engineer, he shall possess a degree in civil or mechanical engineering. In case of a firm, licence can be granted if the firm employs a full time licensed engineer. అయితే బోర్డు రెగ్యులేషన్సులో వున్నాయి· ప్లంబర్సు బాగా డీల్ చేస్తున్నారు· We have added this provision. ప్లంబరుతో పని లేకుండా డైరెక్టుగా బోర్డుకు అప్లై చేసుకోవచ్చును· తర్వాత బాగా కాంప్లికేషన్సు వస్తున్నాయని, when we wanted to abolish these plumbers.....

Mr. Speaker:– If such a thing is found, action should be taken immediately.

Sri M. Narasimha Reddy:– Right, Sir.

ఆప్కోలో నష్టాలు

46–

*9061–శ్రీ డి· కిరణ్ కుమార్ (అచ్చంపేట):–చేనేత, జౌళిశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) 1993 జూన్ 30వ తేదీ నాటికి ఆప్కోకు వచ్చిన లాభం లేదా నష్టం ఎంత;

(ఆ) నష్టం వచ్చినచో, అందుకు గల కారణాలెవ్వి?

చేనేత, జౌళి శాఖ మంత్రి (శ్రీ పి· వేరన్న):– (అ) ఆర్థిక సంవత్సరం 31·3·93 నేదీ నాటికో ముగుస్తుంది· నమూనా బ్యాలెన్సుషీటు ప్రకారం ఈ సంవత్సరం లాభం రూ· 64·61 లక్షలు· 31–3–93 నాటికి మొత్తం మీద ఆర్జించిన లాభం రూ· 88·10 లక్షలుగా ఉంది·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

బెల్లంపల్లిలోని ఎస్సీ బాలికల వసతి గృహం పై సభా సంఘం కనుగొన్న అంశాలపై చర్య

47–

*1774–శ్రీ ఎం· కోదండరెడ్డి:– సాంఘిక సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అదిలాబాద్ జిల్లా, బెల్లంపల్లిలోని షెడ్యూలు కులాల బాలికల వసతి గృహా కార్యకలాపాలు, దుర్వర్తనల పై సభా సంఘం కనుగొన్న అంశాలు ఏమిటి;
సంరక్షకురాలి (మ్యాట్రన్) చట్టవ్యతిరేక కార్యకలాపాలు, దుర్వర్తనల పై సభ సంఘం కనుగొన్న అంశాలు ఏమిటి?

(ఆ) రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో అటువంటి కార్యకలాపాలను నిరోధించేందుకు సభా సంఘం చేసిన సిఫారసులపై తీసుకున్న చర్య లేవి;

(ఇ) భవిష్యత్తులో అటువంటి సంఘటనలు జరగకుండా నివారించడానికి తీసుకో దలచిన చర్యలేవి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె; రంగారావు):– (అ) వివరణ సభా సమక్షంలో ఉంచడమయింది·

(ఆ, ఇ) రాష్ట్రమంతటా ఉన్న వసతి గృహాలలో అట్టి కార్యకలాపాలను అరి కట్టేందుకు తగిన చర్య తీసుకోవలసిందిగా హైదరాబాదులోని సాంఘిక సంక్షేమ శాఖ కమీషనరు 13–10–1990 తేదీగల సరుక్యులరు నెం· ఎం·2/6045/89 లో రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టర్లకు/షెడ్యూలు కులాల సంక్షేమం, వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖకు చెందిన జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు సవివరమైన ఆదేశాలు జారీ చేశారు· ఈ ఆదేశాల ప్రతులను జిల్లా కలెక్టర్లకు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కమీషనరుకు, గిరిజన సంక్షేమ శాఖ కమీషనరుకు కూడా పంపించారు·

శ్రీ ఎం; కోదండరెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు తమ సమాధానంలో ఒక రిపోర్టు కూడ సభ ముందు పెట్టారు; ఈ రిపోర్టులో There is a clear

indication that after the incident the officials of the Social Welfare Department took very long time to get the information regarding the incident. అందువల్ల తమ ద్వారా మంత్రిగారిని కోరేది, యిట్లాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి, జిల్లా స్థాయిలో అయా జిల్లాలలో వున్న హాస్టళ్లపైన చర్యలు తీసుకోవడానికి అయా కలెక్టర్లకు, అధికారాలు యిస్తూ ఏర్పాటు చేసే ఆలోచన వుందా?

శ్రీ కె· రంగారావు:– కలెక్టర్లకు ప్రత్యేకించి అధికారాలిచ్చే ఆలోచన ఏమీలేదు· మా శాఖకు సంబంధించిన అధికారులకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి ఆదేశాలు యివ్వడం జరిగింది· దీనికి కొన్ని సూత్రాలు కూడా నిర్దేశించడం జరిగింది· ప్రత్యేకంగా వేరే ఆలోచనలు చేయాల్సిన అవసరం లేదు· మాకు పిజిలెన్సు సెల్ వుంది· దానిని కట్టుదిట్టం చేసి యిలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మేము ప్రత్యేకంగా చూశాం· బాలికల హాస్టళ్లకు కాంపౌండ్లు కూడా లేవు· దీనివలన ఎవరుబడితే వాళ్లు వచ్చి పోవడానికి అవకాశం ఉంటుంది· ఇటువంటిచోట కాంపౌండ్‌వాల్ కట్టించడమేకాకుండా బయటకు వెళ్లడానికి లోపలకు పోవడానికి గేటువద్ద ఒక మనిషిని కాపలాపెట్టి ఒక రిజిష్టరు మెయిన్‌టెయిన్ చేస్తే తప్ప ఫలితం ఉండదు· అందువలన అటువంటి కట్టుదిట్టమయిన చర్యలు తీసుకుంటారా? ఆ విధంగా చేసినవాళ్లమీద ఏమి చర్యలు తీసుకుంటారు? రెండవది బోగస్ బోర్డర్లను హాస్టల్స్‌లో తీసుకొని వార్డెన్లు చాలా అక్రమాలు చేస్తున్నారు· నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం హాస్టల్స్‌లో 2 వేలమంది బోగస్ విద్యార్థులు ఉన్నారని లెక్క తేల్చారు· కొంత మంది సిజాయితీ గల అధికారులు కలక్టరుగారి ఆధ్వర్యంలో చెక్ చేసి తేల్చిన విషయం ఇది· తప్పుడు పేరు రాసి ఈ విధమయినా అక్రమాలు చేస్తున్న వార్డెన్లమీద ఎటువంటి చర్య తీసుకుంటారు? బోగస్ వాళ్లను తీసివేయడం వలన పోయిన సంవత్సరం 70 లక్షలు మిగిలింది· ఇంత డబ్బు ఒక్క నల్గొండ జిల్లాలో మిగిలింది అంటే ఎంత డబ్బు వేస్ట్ అవుతోంది· దీనిని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటారు·

శ్రీ కె· రంగారావు:– అధ్యక్షా, ప్రభుత్వం నిర్మాణం చేసిన బాలికల హాస్టల్ భవనాలు అన్నింటికీ కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేస్తున్నారు· క్రొన్ని స్క్రైవేటు భవనాలకు మాత్రం కాంపౌండ్‌వాల్స్ లేనికారణంగా ;;;;;

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మేము ఎస్టిమేట్స్ కమిటీతో వెళ్లి చూశాము· విశాఖపట్టణం దగ్గర భీమిలీలోను ఇక్కడ చౌటుప్పల్‌లోనూ లేదు·

శ్రీ కె· రంగారావు:– కొన్ని చోట్ల లేకపోతే తప్పకుండా అటువంటి ఏర్పాటు చేస్తాము· చేస్తాము· బోగస్ బోర్డరు విషయంలో డబ్బు క్రొట్టిన విషయాన్ని గురించి చెప్పాలంటే బోగస్ స్కాలర్‌షిప్స్ డ్రా చేస్తున్నారు· అది వాస్తవమే కాని ప్రత్యేకమయిన ప్రశ్నవేస్తే దానికి సంబంధించిన సమాధానం చెబుతాను· మేము దీనినితప్పకుండా అరికట్టడానికి

ప్రయత్నం చేస్తున్నాము; ఈ విషయం రాఘవరెడ్డిగారికి కూడా తెలుసు. నల్గొండ జిల్లాలో చాలామంది అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. తప్పకుండా ఈ విషయంలో కట్టుదిట్టమయిన చర్యలు తీసుకుంటాము. అధికారులు వేటన్నింటినో తనిఖీ చేసి వాటి మంచి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈ హాస్టల్స్ నిర్వహణలో విస్తృతమయిన చర్యలు తీసుకోవడానికి హౌస్ కమిటీలు చేయడం తమకు తెలుసు. స్కాలర్‌షిప్స్ దుర్వినియోగం విషయంలో రెండు మూడు హౌస్ కమిటీలు నియమించిన తరువాత నిస్పృతంగా రాష్ట్రం అంతటా అవి పర్యటించి రిపోర్టులు ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు ఆ రిపోర్టులు పరిశీలించి ప్రభుత్వం నుండి చర్యలు తీసుకోలేదు; ఆ రిపోర్టులు పరిశీలించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? రెండవది ఈ రాష్ట్రంలో కొన్ని కోట్ల రూపాయలు సోషల్ వెల్ఫేర్ మీద వెచ్చిస్తున్నాము కాబట్టి జిల్లా సోషల్ వెల్ఫేర్‌ను ఒక ఐఏఎస్ అధికారి కంట్రోల్‌లోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి దానిని అప్పటినుంచి అమలు చేస్తారు? అన్ని జిల్లాలలోనూ డెప్యూటీ డైరెక్టర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. ప్రభుత్వం వీటిని ఎప్పుడు భర్తీచేస్తుంది?

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, ఈ టోగస్ స్కాలర్‌షిప్స్ విషయం బయటపడిన తరువాత కాలేజీలకు కాకుండా డైరెక్టుగా విద్యార్థులకు చెక్కు రూపంగా పంపే విధానాన్ని రూపొందించడం జరిగింది. రెండవది ఈ టోగస్ స్కాలర్‌షిప్స్ డ్రా చేయడం కొనసాగించే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను. మన నాయుడుగారు అడిగారు ఏమి చర్యలు తీసుకున్నారని. హౌస్‌కమిటీ వారు చాలా రిపోర్టులు సమర్పించారు వాటిననుసరించి భవిష్యత్తులో చాలామంచి నిర్ణయాలు చేయాలని అనుకొంటున్నాము. ఇటు వంటి సంఘటనలు జరగకుండా చూస్తానని తమ ద్వారా మనవిచేస్తున్నాను. మూడవది ఇది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దీనిని అమలు చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):– మా రాఘవరెడ్డిగారు మా జిల్లాకు సంబంధించి అడిగారు. గౌరవనీయులైన మంత్రిగారు ఒకమాట చెప్పారు. ఎడ్యుకేషన్ జరిగిన తరువాత కూడా ఇప్పటివరకు ఖాళీలు ఎక్కడా చూపించరు. 100 నుండి బోర్డర్సు ఉంటే 60, 70 మాత్రమే హాజరు వుంటారు. రిజిస్టర్‌లో మాత్రం మొత్తం ఉంటారు. బాలికల హాస్టల్స్‌ను ఆశ్రమపాఠశాలలుగా మార్చారు. సంతోషం. అక్కడ స్టేట్ వాచ్‌మ్యాన్స్ లేకుండా ఇష్టం వచ్చినట్లు పిల్లలు బయటకు వెళ్లడం, లోపలికి రావడం జరుగుతోంది. ఇంతేకాకుండా ఎవరన్నా బయటనుండి రావచ్చు, పోవచ్చు. మంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, తప్పనిసరిగా గార్డును నియమించాలి. కాంపౌండ్ వాల్ కట్టించాలి. అటెండరును అక్కడ నియమించినంత మాత్రాన ఉపయోగం లేదు. గార్డు నియామకం జరగాలి, కాంపౌండ్ వాల్ నియామకం జరగాలనే కోరుతున్నాము.

శ్రీ కె. రంగారావు:– గూర్ఖాను నియమించడం అంటే, గవర్నమెంట్ ఎంప్లాయ్ మెంట్ రూల్స్ పర్మిట్ చేస్తే గూర్ఖాను నియమించడానికి ప్రయత్నం చేస్తానని తమ ద్వారా మనవిచేస్తున్నాను; ప్రస్తుతం వాచ్‌మ్యాన్స్ వున్నారు. రిక్రూట్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న నెం. 8300 (48) క్లోస్‌పోన్ చేయబడింది.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఈ ప్రశ్నకు డైరెక్ట్‌గా సంబంధం లేకపోయినప్పటికీ ఎస్.సి.ఎస్.టి. గరల్స్ హాస్టళ్ గురించి ప్రశ్న వచ్చింది కాబట్టి అడుగుతున్నాను వారికి రోజుకు రూ. 5 చొప్పున ఆహారానికి మంజూరు చేస్తున్నారు; అదే బోస్టన్ విద్యార్థులకయితే రూ. 7 యిస్తున్నారు. మరి అక్కడ రూ. 7 యిస్తే ఇక్కడ స్టాఫ్ ఖర్చు కూడా కలుపుకొని రూ. 5 మాత్రమే యిస్తున్నారు; ఆహారం సరిపోదు కాబట్టి పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, ఈ ప్రశ్నకు దీనికి సంబంధం లేదు కాబట్టి విద్యాధరరావుగారు సపరేట్‌గా ప్రశ్నిస్తే సమాధానం చెబుతాను; ప్రస్తుతం ఆ సమాధానం ఇక్కడ లేదు.

మిస్టర్ స్పీకర్:– సెపరేటు క్వశ్చను, సమాధానం యిస్తారా అని వారు ముందే అడిగారు కదా.

శ్రీ కె. విద్యాధరరావు:– కనీసం పరిగణనలోకి తీసుకుంటామని చెప్పండి.

శ్రీ కె. రంగారావు:– ఈ విషయం పరిశీలనలో ఉంది. తప్పకుండా ఆలోచన చేస్తాము తప్పకుండా పెంచతాముగానే టెర్మ్ పడుతుంది.

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల):– గూర్ఖాలను వేసేదానికి ప్రభుత్వానికి, మంత్రిగారికి ఇబ్బందిగా వుంటే కాంట్రాక్టు బుల్స్‌ను వేస్తే బాగుంటుంది; ఎందుకు చెబుతున్నానంటే మేట్రన్‌కు ఫ్యామిలీ క్వార్టరు అక్కడనే కట్టి యిస్తున్నారు. ఆమెతో ఆమె ఫ్యామిలీ కూడా ఉంటుంది. అక్కడ వున్నటువంటి ఆమె భర్త, మిగిలిన వాళ్లతో సమస్యలు వస్తున్నాయి. కామారెడ్డిలో జరిగింది. మినిస్టర్‌గారికి కూడా తెలుసు, ఇటువంటి సమస్యలను వైస్ చేస్తున్నారు కాబట్టి, అక్కడ కాంట్రాక్టు బుల్స్‌ను వేస్తే, ఆ ప్రాబ్లం లేకుండా ఉంటుంది; మంత్రిగారిని దయచేసి సమాధానం చెప్పమనండి.

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, మా హాస్టళ్లను కాంట్రాక్టు బుల్స్‌కూ, గూర్ఖాలకు అప్పగించదలచుకోలేదు, మాకు ఆ విశ్వాసం ఏమీ లేదు వారిపైన; మేము నిర్దిష్టంగా ఎంపిక చేసి, మేము నియమించిన వారి ద్వారానే మా పిల్లలను రక్షించే ఏర్పాటు తప్పకుండా చేస్తాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– (ప్రతిపక్ష సభ్యుల వైపు చూస్తూ) క్వశ్చన్ పోస్ట్‌పోన్‌మెంట్‌కు సప్లిమెంటరీ కూడా లేదు. ఒకే ఒక సప్లిమెంటరీ.

(అంతరాయం)

Sri K. Vidyadhara Rao:- Before this Session adjourns please see it comes. When once a question is put the subject matter comes up before the House. మీరు ఈ సెషన్‌లోనే వేస్తారు అంటే మాకు అభ్యంతరం ఏమీ లేదు.

(అంతరాయం)

Mr. Speaker:- No clarification regarding this. I have gone to the next question. I am not going to hear on this question.

నాయుడుపేటలో రిజిస్టర్ చేయని మహిళా శిశు సామాజిక సంఘం

49–

*8951–శ్రీ కె.వి. నర్సిరెడ్డి:– మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు జిల్లా, నాయుడుపేట పట్టణంలో రిజిస్టర్ చేయని మహిళా, శిశు సంక్షేమ సామాజిక సంఘంను శ్రీమతి సంధ్యమ్మ నడుపుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ శరణాలయం కోసం ఆమె పెద్ద మొత్తంలో విదేశాల నుంచి విరాళాలను పొందుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఆమె, ఆమె భర్త, ఆమె కుమారుడు విదేశీయులకు పిల్లల్ని అమ్ముతున్నారని ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందినవా;

(ఈ) అయినచో, ఈ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం. వరలక్ష్మి):– (అ) నాయుడుపేటలో మహిళా, శిశుసంక్షేమ సాంఘిక సేవా సంఘం అనే సంస్థకు శ్రీమతి సంధ్యమ్మ అనే వ్యక్తి వ్యవస్థాపకురాలుగా ఉన్నట్లు తెలిసింది. ఈ సంస్థ సంఘాల రిజిస్ట్రేషను చట్టం క్రింద రిజిస్టరు అయింది.

(ఆ) ఈ సంస్థ విదేశీ ఎజెన్సీల నుండి సహాయం పొందుతున్న మాట నిజమే.

(ఇ) పై సంస్థ అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్నట్లు వార్తపత్రికలలో ప్రచురించారు.

(ఈ) శ్రీమతి సంధ్యమ్మ, ఆమె సహచరులు నడుపుతున్న ఈ సంస్థ కార్యకలాపాల గురించి గూడూరు సబ్ కలెక్టరు విచారణ జరిపారు. దర్యాప్తు నిమిత్తం ఈ విషయాన్ని సి.బి.సి.ఐ.డి.కి నిర్దేశించడమయింది.

శ్రీ కె.వి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఇలాంటి బోగస్ సంస్థలను స్థాపించి, ప్రజలను వంచిస్తున్నటువంటి కొంతమంది వ్యక్తులపై ప్రభుత్వం కఠినంగా చర్య తీసుకోవాలి. నెల్లూరు జిల్లాలోని నాయుడుపేటలో ఉన్న ఈ సంస్థకు సంబంధించిన వ్యక్తులపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి, సి.బి.సి.ఐ.డి. వారిచేత త్వరలో విచారణ పూర్తి చేయించి, ఇలాంటి తప్పుడు సంస్థలు రాష్ట్రంలో తలెత్తకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీమతి ఎం. వరలక్ష్మి:– అధ్యక్షా, ఆ రిపోర్టు రాగానే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

వసతి గృహ పదుపాయాల నిలిపివేత

50–

*9011–సర్వశ్రీ డి. చిన్న మల్లయ్య (ఇందుర్తి), పి. నాగేశ్వరరావు (ఖమ్మం), కె. బిక్షం (బూర్గంపహాడ్), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్), కె.వి. నర్సిరెడ్డి:– సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బలహీన వర్గాల, హరిజన, గిరిజన బాల బాలికలకు కొత్త వసతి గృహ సదుపాయాలను కల్పించుటను నిలిపివేసి, కొత్త వసతి గృహాలకు మారుగా ఆశ్రమ పాఠశాలలను నిర్మించుటకు ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) క్రమక్రమంగా పాత వసతి గృహాలను కూడా ఆశ్రమ పాఠశాలలుగా మార్చుటానికి ప్రభుత్వం యోచిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఏ పద్ధతిని అనుసరిస్తున్నారు;

(ఈ) ఏటేటా ఆశ్రమ పాఠశాలలుగా మార్చే వసతి గృహాల జిల్లాల వారీ సంఖ్య ఎంత?

శ్రీ కె. రంగారావు:– (అ, ఆ) ప్రభుత్వ హాస్టళ్ల నిర్వహణను ప్రభుత్వం 1993, జూన్‌లో సమీక్షించింది. వెనుకబడిన ప్రాంతాల అవసరాలను తీర్చడానికి ఎంపిక చేసిన

ప్రాంతాలలో పరిమిత సంఖ్యలో కొత్త హాస్టళ్లను ప్రారంభించాలని నిర్ణయించడమైంది· బలహీనవర్గాలవారి పిల్లలకు మంచి భవిష్యత్తును అందించే ఉద్దేశంలో హాస్టళ్లను నైవాసిక పాఠశాలలుగా మార్చే విధానాన్ని కొనసాగించాలని కూడా నిర్ణయించడమైంది· అంతేకాకుండా సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజెన్సీ ప్రాంతాలలో కూడా దశల వారీగా హాస్టళ్లను ఆశ్రమ పాఠశాలలుగా మార్చాలని నిర్ణయించడమైంది·

(ఇ) నైవాసిక పాఠశాలలుగా మార్చడానికిగాను ఒకే భవన సముదాయంలో 3 లేదా అంతకంటె ఎక్కువ హాస్టలు భవనాలు ఉన్న సందర్భాలను సూచించవలసిందిగా కలెక్టర్ల నుండి ప్రతిపాదనలను కోరడమయింది· నిధుల లభ్యతను బట్టి ఈ మార్పులను చేపట్టడం జరుగుతుంది·

(ఈ) 1992–93 సంవత్సరంలో హైదరాబాదులో మినహా, ప్రతి జిల్లాలోను ఒక్కొక్కరి చొప్పున హాస్టల్లను మారుస్తూ, 22 నైవాసిక పాఠశాలలను ప్రారంభించడం జరిగింది· అయితే, అన్ని హాస్టళ్లను నైవాసిక పాఠశాలలుగా మార్పు చేసే విషయంలో స్పష్టమైన కార్యవరణ ప్రణాళికను దేనిని ఖారారు చేయలేదు·

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, ప్రభుత్వం సరియైన విషయాన్ని గుర్తించింది· గుర్తించినటువంటి దానిని అమలు చేయడానికి ప్రభుత్వం చాలా వెనుకా ముందూ చూసుకుంటూ జంకుతోంది· ఎందుకంటే ఆశ్రమ పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయనేది ప్రభుత్వం గమనించింది అనే మాట వాస్తవం· అటువంటప్పుడు 3, లేదా 4 లేక అంతకంటె ఎక్కువ భవనాలు ఉన్న చోటనే ఏర్పాటు చేస్తామనేటువంటిది, వారు అంగీకరించిన విషయానికి విరుద్ధంగా పోతుంది· కాబట్టి మొత్తం ఆ హాస్టళ్లు అన్నిటినీ కూడా ఆశ్రమ పాఠశాలలుగా మార్చడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుందా?

ఇక రెండో విషయం ఏమిటంటే, మత్స్య, యాదవ, వడ్డర, కూర్మ వగ్గైరా జాతుల వారి బిడ్డలకు ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ వాగ్దానాన్ని నెరవేర్చడానికి ఈ సంవత్సరం నుంచి పనులు ప్రారంభిస్తారా?

శ్రీ కె· రంగారావు:– అధ్యక్షా, ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి అని గౌరవ సభ్యులు చెప్పినదానితో నేను అంగీకరిస్తున్నాను· ఇది అందరికీ తెలుసు· ఇవి అన్నీ మార్చాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం· అయితే, వెంటనే మార్చడానికి తగిన నిధులు కూడా కావాలి· ఒక్కొక్క హాస్టల్ నిర్వహణ భేయాల్, వాటికి బిల్డింగ్స్ కట్టాలి అంటే, మొత్తం రూ· 2 కోట్ల 25 లక్షలు అవుతుంది· మరి నిధులు చూసుకోవలసిన అవసరం ఉంది· అందుచేత ప్రభుత్వం మాత్రం దశలవారీగా తప్పకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఉద్దేశ్యంతో ఉంది· తప్పకుండా ఆ విధమైన మార్పు చేస్తామని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఇందాక సభ్యులు శ్రీమతి ప్రతిభా భారతి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి "పోలీసుల మీద విశ్వాసం లేదు" అని, "వారిని పెట్టము" అని చెప్పారు. ఆ ప్రతిపాదన లేదని చెప్పండి కాని విశ్వాసం లేదు అంటే ఎలా?

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, నేను ఒకటే చెప్పాను. పోలీసులను లేక గూర్ఖాలను పెట్టను, మా అధికారులపై మాకు విశ్వాసం ఉంది. మేము నియమించుకొన్న అధికారుల ద్వారా వాస్తవాన్ని రక్షిస్తానని చెప్పాను, అంతే కాని, పోలీసుల మీద విశ్వాసం లేదు అనే మాట అనలేదు.

మిస్టర్ స్పీకర్:– ఒక వేళ అటువంటిది అన్నా, ఆయన అనలేదు అన్న తరువాత అది అననట్లే.

ఎ.పి.డి.డి.సి.ఎఫ్‌కే పాల సరఫరాదారులకు బకాయిల చెల్లింపు

50–ఎ

నె. 9164(ఎన్)–సర్వశ్రీ డి. రాజగోపాల్, ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వర రావు, పి. రామయ్య, ఎ. మోహన్‌రెడ్డి (మదనపల్లి), శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి), పి. నరసింహారెడ్డి (జహీరాబాద్), రాయచోటి రామయ్య (ఆదోని), శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంటెరి), కె.కె. రెడ్డి (నెల్లూరు), ఎం. మహేంద్ర రెడ్డి (కందుకూరు), పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి (పీలేరు), బి. శేషశయన రెడ్డి (నందికొట్కూరు), వి. శివ రామకృష్ణారావు (బద్వేలు):– పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపగలరా:

(అ) రాష్ట్రంలోని పాల సరఫరాదారులకు ఎ.పి.డి.డి.సి.ఎఫ్. కోట్లాది రూపాయల మేరకు బకాయిలను చెల్లించాల్సి ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఎ.పి.డి.డి.సి.ఎఫ్. వద్ద పాల ఉత్పత్తుల నిల్వలు పెద్ద ఎత్తున ఉన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈనాటి వరకూ సరఫరాదారులకు చెల్లించాల్సిన మొత్తాలు ఎంత; పాల ఉత్పత్తుల నిల్వలు ఎంత; బకాయిల చెల్లింపుకు, నిల్వల అమ్మకానికి తీసుకున్న చర్య ఏమి?

పశు సంవర్ధక పాడి పరిశ్రమశాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):– (అ) అవునండి. కొన్ని జిల్లా సహకార పాల సంఘాలు, పాల ఉత్పత్తిదారులకు బాకాయిలను చెల్లించాల్సి వుంది. ప్రస్తుతం బాకాయి ఉన్న మొత్తం సుమారు రూ. 18.00 కోట్లు.

(ఆ) అవునండీ. జిల్లా పాల సంఘాల వద్ద రూ. 18.15 కోట్ల విలువ గల 4560 మెట్రిక్ టన్నుల పాలపొడి, రూ. 7.00 కోట్ల విలువ గల 1145 మెట్రిక్ టన్నుల నెయ్యి నిల్వ వున్నది.

(ఇ) ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సంఘాల సమాఖ్య ఆ నిల్వలను పరిసమాప్తం చేసేందుకు వాటిని ఎగుమతి చేయటంతోసహా పాల ఉత్పత్తిదారులకు పెండింగులో ఉన్న బకాయిలను చెల్లించేందుకు అనేక చర్యలను ప్రారంభించింది.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద రూ. 18 కోట్లు బకాయి ఉన్నారు, ఈ పాల సంఘాలో, పాల ఉత్పత్తిదార్లకు రాష్ట్రం మొత్తం మీదా ఏ ఏ జిల్లాల్లో ఎంత బాకీలు ఉన్నాయి, ఈ విషయాన్ని జిల్లాల వారీగా తెలపాలను కోరుతున్నాను. ఏ జిల్లాలో ఎంత బాకీ చెల్లించవలసి ఉంది? రెండవది ఇక్కడ బకాయిలు చెల్లించే చర్యలు తీసుకుంటాము అన్నారు, ఆ చర్యలు ప్రారంభించాము అన్నారు. ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఆ బకాయిలు చెల్లించడానికి నాబార్డ్ నుండి లోన్ అడిగారా? ఎవరయినా ఇచ్చారా? జిల్లాల్లో పాల ఉత్పత్తి సంఘాలు మూత పడినవి ఉన్నాయి. ఛైర్మన్ గేదెల మీద ఆధారపడినవారూ ఉన్నారు. వారికి మరల పాల సంఘాలు తెరిపించే విధంగా ఏ చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, గోదావరి యూనియన్‌లో ఈనాటివరకు రూ. 1 కోటి 20 లక్షలు, ప్రకాశం యూనియన్ రూ. 3 కోట్లు, విశాఖ యూనియన్‌లో రు. 12 కోట్లు, కడప యూనియన్‌లో రూ. 85 లక్షలు, కర్నూలు యూనియన్‌లో రూ. 30 లక్షలు బకాయి ఉంది. ఇప్పుడున్న నిల్వలను ఖర్చు చేయడానికి తీసుకొన్న చర్యలు ఈ రోజు ఒక కోటి రూపాయలు ఉన్నటువంటి ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్స్ ద్వారా ఈ రోజు పిల్లలకు, పోషకాహారానికి ఈ పాల పొడిని ఇవ్వడం ద్వారా దాదాపు నెలకు 100 టన్నుల పాల పొడిని తద్వారా ఖర్చు చేయడానికి అవకాశం ఉందనే, ఇటీవలనే ఆ శాఖకు చెందిన మంత్రిగారు, వివిధ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడే 12 గంటలకు మళ్ళీ ఫైనల్‌గా ఒక సమావేశం ఉంది. దానిలో నిర్ణయం తీసుకోవడం ద్వారా నెలకు 100 టన్నుల పాల పొడిని వీరికి సప్లై చేయడం జరుగుతుంది, అదే విధంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో కూడా ఈ పాల పొడిని లేక పాలను సరఫరా చేయాలనే ఆలోచన కూడా ఉంది. దీనికి సంబంధించి ఇదివరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అయితే త్వరలోనే ఆ సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, బ్యాక్‌వర్డ్ వెల్ఫేర్, షెడ్యూల్డ్ వెల్ఫేర్ మంత్రులతో చర్చలు జరిపి అక్కడ హాస్టళ్లలో కూడా ఈ ఉత్పత్తులను ఖర్చు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది, అంతేగాకుండా, ఈ రోజు రాష్ట్రంలో ఉన్న అన్ని ఆస్పత్రులలో ఈ పాలు లేక పాల పొడి అమ్మడం ద్వారా ఈ పాల ఉత్పత్తులు ఖర్చు చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము. ఇంతేకాకుండా ఈ రోజు రాష్ట్రంలో ఉన్న అనేకమయిన పట్టణాలలో లిక్విడ్ పాలు నేరుగా సరఫరా చేసే కార్యక్రమాలు మెండుగా ఉన్నాయి. ఈ ప్రాంతాలలో ఈ లిక్విడ్ పాలు ఎక్కువగా ఖర్చు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఈ విధంగా పట్టణాలలో ప్రారంభించడం జరిగింది.

సభ దృష్టికి తేసుకువస్తున్నాను. అంతేకాకుండా ఇటీవలనే మారుషియస్ ప్రధాన మంత్రి పుట్టపర్తికి వచ్చినప్పుడు వారితో కూడా మాట్లాడడం జరిగింది. ఈ రోజు అక్కడ 12 లక్షల జనాభా ఉంటే నూటికి నూరు పాళ్లూ పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారు. చాలా మంది భారతదేశం నుండి అక్కడికి వెళ్లారు, అటువంటివారు అక్కడ ఎక్కువగా ఉన్నారు, ఈ విషయమ్మె ప్రధాన మంత్రితో మాట్లాడడం జరిగింది, వారు కూడా స్పందించారు, దానికి సంబంధించి మన ముఖ్యమంత్రిగారు ఉత్తరం వ్రాయడం జరిగింది, భారత ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రిగారికి ఉత్తరం వ్రాస్తామని మాట ఇచ్చారు. అతి త్వరలోనే మా శాఖకు సంబంధించిన అధికారులను అక్కడకు పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం తీసుకోవడం ద్వారా ఈ ఉత్పత్తులను ఖర్చు చేయడం ద్వారా ఆ బకాయిలను చెల్లించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని సభ దృష్టికి తేసుకువస్తున్నాను;

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– మంత్రిగారు పాల పౌడికి ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. రూ. 18 కోట్లు రైతులకు బాకీ ఉన్నారు, 18 కోట్ల 15 లక్షల పాల పౌడి నిలువ ఉంది, 7 కోట్ల నెయ్యి నిలువ ఉంది. ఈ నెయ్యిని ఏమీ చేస్తున్నారు? ఈ పాల పౌడి నెయ్యి రెండూ కూడా నిలువ చేసుకొని బ్యాంక్‌లో అప్పు ఇప్పే ఏర్పాటు ఏమయినా చేస్తారా? ఎందుకంటే ఉత్పత్తిదారులకు వెంటనే చెల్లించకపోతే అసలు బ్రతుకుతెరువుకు ఇది అక్కరకు వస్తుందని వారు మానుకుంటే, వీరు మాత్రం 6 నెలల వరకూ బిల్లు ఇవ్వక పోతే వారు ఏమవుతారు? వీటిని నిలువ ఉంచుకొని వారికి లోన్ ఇప్పే పద్ధతి ఏర్పాటు చేస్తారా? ఈ నెయ్యి వీరి దగ్గర ఉన్నదాన్ని తిరుపతి, ఇతర దేవస్థానాలకు అవసరమయిన దానికి ఉపయోగిస్తారా? ఆ విధంగా కొంతవరకూ చేసినది ఉంటే ఇంతవరకూ జరిగిన ప్రయత్నం ఏమి? నెయ్యి 1145 టన్నులు ఉంది, రూ. 7 కోట్ల విలువ ఉన్నది, ఏమీ చేస్తారు?

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, పాల పౌడి కాదు, నేను స్పష్టంగా చెప్పడానికి కారణం, ఇంతవరకూ పాల ఉత్పత్తులు తయారుచేసే ప్రక్రియలో ఈ రోజు పాల పౌడి తయారుచేసే ఫ్యాక్టరీలు ఎక్కువగా ఏర్పాటు చేయడం జరిగింది. అందుకోసం దీని గురించి ఎక్కువగా ప్రస్తావించాను. ఈ రోజు నెయ్యి అంత పెద్ద సమస్యగా లేదు;

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– నేనూ రెండిటి గురించి చెప్పాను. పాల పౌడి నెయ్యి రెండు మీరు చేసుకొన్నవి లోన్ వాటికి ఇప్పే పద్ధతి ఏర్పాటు చేయకపోతే ఉత్పత్తిదార్లకు డబ్బు అందదు. ఏర్పాటు ఏమయినా చేస్తారా?

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:– ఈ రోజు దురదృష్టకరమయిన పరిస్థితి ఏమంటే, వెస్ట్ జి.డి.పి. దాదు గత పంచవత్సరం వరకూ వర్కింగ్ క్యాపిటల్ ఇస్తూవారు. కానీ ఈ రోజు వర్కింగ్ క్యాపిటల్ మొత్తంగా వారు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు, వారు 11 శాతం వడ్డీతో వర్కింగ్ క్యాపిటల్ ఇస్తున్నారు. ఈ రోజు వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వడానికి వీలుకల్పించే నప్పటికీ ప్రభుత్వాలు [illegible] బ్యాంక్‌లతోనూ, [illegible]

కో-ఆపరేటివ్ బ్యాంక్‌లతో మాట్లాడడం జరిగింది. వివరకు ఆంధ్రప్రదేశ్ – కో-ఆపరేటివ్ బ్యాంక్ వారు రూ. 20 కోట్లు అప్పు ఇవ్వడానికి వారు సిద్ధమయి ఇచ్చారు. దీనిక ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వడం జరిగింది. ఈ వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వాలి అన్నప్పుడు శ్రీ కొరియన్‌గారూ వచ్చారు. ముఖ్యమంత్రితో సమావేశం అయ్యింది. నేను కూడా ఆయన దగ్గరకు వెళ్లాలనే ప్రయత్నం చేస్తున్నాను. నెయ్యి విషయానికి వస్తే, టి.టి.డి. వారు అది తీసుకుంటామన్నారు. ఇతర దేవస్థానాలలో, లోకల్ సేల్స్ ద్వారా ఎక్స్‌పోర్ట్‌కి మంచి అవకాశం ఉంది. మొన్ననే కేంద్రప్రభుత్వం నిబంధనలు సడలించింది. తద్వారా నెయ్యి అమ్మకంలో ఎటువంటి ఇబ్బంది ఉండదు. అతి త్వరలోనే ఈ నెయ్యిని పూర్తిగా రిక్విడేట్ చేయడం జరుగుతుందని సభదృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, 18 కోట్ల రూపాయలు పాల ఉత్పత్తి దారులకు బకాయి ఉన్నట్లు మంత్రిగారు ఒప్పుకొన్నారు అంటే ఉత్పత్తి దారులకు డబ్బు సకాలంలో మనము పే చేయడం లేదని మనవిచేస్తున్నాను. దానికి సంబంధించి ఈ నిల్వలు ఉన్నాయని చెపుతున్నాను. ఈ నిల్వలు పేరుకు పోవడానికి అధికారుల సెల్యూట్ అని చెప్తున్నాను. మిల్క్ ప్రొక్యూర్ ఎక్కువగా చేసి సేల్స్ చేయకపోవడం వల్ల పౌడర్ తయారు చేస్తున్నారు. మొబైల్ వ్యాన్స్ ద్వారా రూరల్ ఏరియాలకు పాలు ఎందుకు పంపడం లేదు? మీరు మిల్క్ సేవ్ చేసి పౌడర్ చేసి కోట్ల రూపాయలు పేరుకు పోయే బదులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయడం లేదు? ఈ రోజు నెయ్యి, దేవాలయాలలో కొనవచ్చు, కార్పొరేషన్స్ కొనవచ్చు, హాస్టల్స్ వారు కొనవచ్చు. అది ఏది చేయడం లేదు. పూర్తి వ్యవస్థ అంతా చిన్నాభిన్నంగా ఉంది. దీనిపై మీరు స్కీమ్ ప్లాన్ చేయాలి. లేకపోతే మొత్తం పాలి పరిశ్రమ ఈ రాష్ట్రంలో కుప్పకూలిపోతుందని హెచ్చరిస్తున్నాము. మొబైల్ వ్యాన్స్ జిల్లాకి రెండు పెట్టండి. మారు మూల ప్రాంతాలకు నెయ్యి, పాలు పంపించితే బాగుంటుందని నా సలహాగా తెలియజేస్తున్నాను. దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు మంచి సలహా ఇచ్చారు. ఈ రోజు మార్కెటింగ్ కొంత పిలల్లేని మాట వాస్తవమే. ఈ మార్కెట్ లో పటిష్టంగా పనిచేయడానికి అనేకమైన పద్ధతులు తీసుకొన్నాము. లిక్విడ్ మిల్క్ అమ్మడం ద్వారా ఈ రోజు నష్టాలను పూడ్చుకుంటున్నాము. లిక్విడ్ మిల్క్ ఎక్కువగా అమ్మడానికి అవసరమైన పద్ధతులు తీసుకొంటున్నాము. లిక్విడ్ మిల్క్ ఎక్కువగా అమ్మడం ద్వారా తోలిపని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె. శ్రీనివాసరాయుడు:– మీరు డిల్లీలో ఎందుకు మార్కెటింగ్ ఏర్పాట్లు చేయలేదు? ఎక్కడ ఎలా చేస్తున్నారు?

కొంటున్నాము, వాటిని కోని ఎక్కడ వేస్తే అక్కడ మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ ఉన్న ప్రతి చోట వేస్తే యింకా అదనంగా శాటిలైట్ మిషన్స్ ఉపయోగించి అక్కడ పాల ప్యాకెట్స్ తయారు చేసి వీటిని అమ్మే ప్రయత్నం చేస్తున్నాము· మొన్న నేను అనంతపురంలో మాట్లాడుతూ చెప్పాను· సారా వ్యతిరేక ఉద్యమం ప్రారంభమైనప్పటినుంచి ఈ సారా ప్యాకెట్ల రూపాయిలు ఏడు నుంచి ఎనిమిది వరకు పెరుగుతూ ఉంటే, ఆ సారా త్యాగే వారికి నేను ఇచ్చే సలహా ఏమంటే 90 ఎం·ఎల్· సారా ప్యాకెట్లుకి బదులు 100 ఎం·ఎల్· పాల ప్యాకెట్లు ఈ రోజు ఒక్క రూపాయికి అమ్మడానికి సిద్ధంగా ఉన్నామని త్యాగే వారు ఎంతమంది ఉన్నా అమ్మడానికి సిద్ధంగా ఉన్నాము· దయచేసి మీరు అందరూ సహకరించాలని కోరుతున్నాము·

(శ్రీ బి· వేదవ్యాస్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ ఎ· మోహనరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇచ్చారు, చాలా సంతోషం, ఇదే శాసనసభలో చాలా సార్లు ఈ పాల ఉత్పత్తిదారుల రైతుల బకాయిల గురించి ప్రస్తావించడం జరిగింది· లక్షలాది మంది సన్నకారు, చిన్నకారు రైతులు ఈ పాల ఉత్పత్తి పైన ఆధారపడి బ్రతికేవారు ఉన్నారు, కోట్ల రూపాయలు నెలల తరబడి బకాయిలు ఉన్నారు, ప్రభుత్వం కానీ, డైరీ వారు కానీ ఇదే సమాధానం చెపుతున్నారు· మేము బకాయిలు చెల్లించడానికి ప్రయత్నం చేస్తామని, రెండు, మూడు నెలలలో చెల్లిస్తామని అంటున్నారు· అధ్యక్షా, ఇది ఈ రోజు ఉత్పన్నమైన సమస్య కాదు· 18 కోట్ల రూపాయలు రైతులకు బకాయి ఉంటే, మా చిత్తూరు జిల్లాలో దాదాపు 12 కోట్ల రూపాయలు బకాయి ఉన్నారు· అక్కడ దాదాపు లక్ష మంది రైతులు పాల ఉత్పత్తి వల్ల బ్రతికే వారు బజారు పాలౌతున్నారు· ఈ పరిస్థితి మేము ప్రస్థావిస్తే మేము చర్య తప్పకుండా తీసుకొంటామని బాకీలు చెల్లిస్తామని అంటున్నారు, ఒక ప్రక్క పాలు ఎక్స్‌పోర్టు చేస్తున్నాం అంటున్నారు, ఒక ప్రక్క స్కిమ్డ్ మిల్క్ యూరోపియన్ దేశాల నుంచి దిగుమతి చేసుకొంటున్నారు, ఈ రకమైన పరిస్థితులు ఉంటే పాల ఉత్పత్తి దారులకు, పాడి పశువులు అభివృద్ధి చేయాలని ఇస్తా, ఒక ప్రక్క ఎంకరేజ్ చేస్తూన్నా వాళ్ళందరూ దాన్ని కూడా పెట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది· కాబట్టి, మీరు బకాయిలు తీర్చడానికి సత్వర చర్యలు తీసుకొంటామని హామీ ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, గతంలో కూడా ఇప్పుడు చెప్పిన సమాధానాలే చెప్పారు, అధ్యక్షా, ఇందాక రాఘవరెడ్డిగారు చెప్పినట్లు నాబార్డ్ వారితో మాట్లాడి మధ్య బ్యాంకులకు దానిని తనఖా పెట్టుకొని అప్పులు ఇచ్చే అవకాశం ఉందా? దానికి సమాధానం చెప్పలేదు· అది ఒకటి· అధ్యక్షా, ఇందాక "సిల్క్" కి సమాధానం చెప్తూ "సిల్వలను పరిసమాప్తం చేసేందుకు" అంటే చాలా అనుమానాలు వస్తాయి, పరిసమాప్తం అంటే మాకు అర్థం కాలేదు· దానిని ఖర్చు పెట్టడానికి మరొక రకంగానా? నేను అట్లా అనుకోవడం లేదు కానీ ఇక్కడ సమస్య ఏమంటే 25 కోట్ల రూపాయలు దాదాపు నెయ్యి గానీ పాల పాకెట్స్ నిల్వ ఉందని చెపుతున్నారు· ఇక్కడ టి·టి·డి· వారు వారికి అవసరమైన నేతిని తమిళనాడు నుంచి దిగుమతి చేసుకొంటున్నారన్న మాట వినవస్తోంది, ఇదీ వాస్తవమా?

మన దగ్గర నిలువ ఉంటే తమిళనాడు నుంచి వేసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది? దయచేసి మన దగ్గర ఉన్న దేవాలయాలకు మన దగ్గరే కొనేటట్లు ఇతర చోట్ల నుంచి దిగిమతి వేసుకోకుండా తిరుమల తిరుపతి దేవస్థానం వారితో మాట్లాడి ఏర్పాటు చేసు కొంటారా? వీటికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, అన్నిటికి సమాధానం ఒకేపారి చెప్పాలంటే మంత్రిగారు సమాధానాలు మింగేస్తారు. అధ్యక్షా, దురదృష్టం ఏమంటే ఈ ప్రభుత్వానికి ఒక సిద్ధాంతం అన్నది కనబడడం లేదు. ప్రతి సెషన్‌కి పోర్ట్‌ఫోలియోలు మారడం కొత్త మంత్రిరావడం మళ్ళీ కొత్త పింఛెనస్సమాధానం చెప్పడంజరుగుతోంది. శ్రీ జగన్నాయక్‌గారు సమాధానం చెపుతూ అప్పుడు గోదావరి రీజియన్‌కి నాలుగు కోట్ల రూపాయలు బకాయి ఉన్న మాట వాస్తవమేనని, ఆనాడు 18 కోట్లు అన్నారు, ఈ మంత్రిగారేమో ఒక కోటి రూపాయలు అన్నారు, ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఇటువంటి బకాయిలు చెల్లించడం లేదు. అంతేకాకుండా "అప్‌కాస్ట్" ద్వారా బిల్లులు ఇప్పించి ఈ బకాయిలు చెల్లించుతామని స్పష్టంగా హామీ ఇచ్చారు ఆ మంత్రిగారు ఇప్పుడు ఆయన సభలో ఉన్నారు, మరి ఈ మంత్రిగారు వచ్చి పరిష్కారం చేయడానికి చూస్తామని చెల్లించడానికి ప్రయత్నం చేస్తామని అంటున్నారు. అధ్యక్షా, అనాడు ఇచ్చిన హామీ 'మే' నెలలో ఇచ్చారు, కో–ఆపరేటివ్ ద్వారా ఈ బకాయిలు మిల్క్ యూనియన్స్‌కి ఇప్పించి బకాయిలు వేల్చేస్తామని చెప్పి ఆరు మాసములు అయినా ఒక్క రూపాయి చెల్లించలేదు. మీ ప్రభుత్వం చెప్పే మాటలు నిజాలని ప్రజలు ఏ విధంగా నమ్ముతారు? రెండవది, ఇప్పుడు చెప్పారు, మిల్క్ షెడర్ నిల్వలు ఉన్నాయని, హోస్పల్స్‌కి, అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి మీరు విక్రయించే నిధులు తెస్తామని అన్నారు కానీ, టి.టి.డి. వారు తమిళనాడు నుండి కొంటూ ఉంటే ప్రభుత్వం కళ్ళు మూసుకుందా అని అడుగుతున్నాను. ఒక ప్రక్క బకాయి నిల్వలు పెరుగుతూ ఉంటే, టి.టి.డి. వారు తమిళనాడు నుండి కొంటూ వుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది. టోటల్ డెవలప్‌మెంట్‌లో మీకు అక్యుములేటెడ్ అయిన లాసెస్ ఎంత? ఈ రోజు మీ దగ్గర వున్న నిల్వలు ఎంత? రైతులకు టైముబౌండు ప్రోగ్రాం ప్రకారంగా రుణాలు చెల్లిస్తారా? లోగడ మంత్రిగారు హామీ యిచ్చారు. అది వాస్తవమేనా? దానికి మీరు తేసుకునే చర్యలేమిటి? లేకపోతే వచ్చే సెషనుకు మహామభావుడు బడ్జెట్‌లో రఘువీరారెడ్డి మారి యింకో మంత్రిగారు వస్తే యింకో సమాధానం వస్తుంది. ఇప్పుడు కోఆపరేటివ్ వేసిన కన్నాలక్ష్మీనారాయణ పోయి వెంగారెడ్డి వచ్చారు. కొత్త సమాధానం వచ్చింది. జగన్నాయక్ పోయి, రఘువీరారెడ్డి వచ్చారు. కొత్త సమాధానం వస్తుంది. నేననేది ఏమిటంటే ఈ ప్రభుత్వం తీరు రెడ్డి వచ్చె మళ్ళీ కథ మొదలు అన్నట్లు వుంది. ఆయనకు ఓపిక వుంది. ఉత్తుత్తి వంతులు వెంటవెంటనే సమాధానం చెప్పమనండి. వోట్ వేసుకుని చెప్పడం కాదు.

ఛైర్మన్:– ఆయన నోట్ వేసుకుంటున్నారు. సమాధానం చెపుతారు.

శ్రీమతి జి. అరుణ:– అధ్యక్షా, ఇంతవరకు గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ ఇష్యూ తీసుకువచ్చాము. మంత్రిగారిని అడిగాము. ఈ సంవత్సరం ఆగస్టు రెండు కంపుల

ప్రకారం డిశెంబరు వరకు 10 కంతులు ఆపేశా: కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారు· మొత్తానికి ఈ డైరీ ఇండస్ట్రీ వేడీ ఇండస్ట్రీ; ముఖ్యంగా చిత్తూరు కిల్లాలో స్త్రీలు డైరీ డెవలప్‌మెంట్ పెట్టుకుని రోజువారి జీవనం సాగిస్తున్నారు· గ్రామ జీవనం సాగించలేక, ఎరువుల ధరలు ఎక్కువై, కూటీలు ఎక్కువై, రైతులు మొగ్గ వారందరూ టౌన్స్‌కు వలసవెళుతూ వుంటే, లేడీస్ డైరీ డెవలప్‌మెంట్ పెట్టుకుని నడుం కట్టి, శ్రద్ధతో, ఈ పనిచేస్తున్నారు· కనుకనే ఈ రోజు గ్రామాలలో జనులుంటున్నారు అంటే అతిశయోక్తికాదు· ఆడవారే ఈ పరిశ్రమను డెవలప్‌చేశారు· అయితే అవు షోషణకు దాడా పెట్టుకునే పరిస్థితులు కూడా లేదు· అది శోచనీయమైన విషయం· రాష్ట్రం మొత్తం మీద 18 కోట్ల రూపాయలు వుంటే, చిత్తూరు జిల్లాలోనే 12 కోట్ల రూపాయలు బకాయి వుంది· ఇది చాలా శోచనీయమైన విషయం· కనుక దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలి· చర్యతీసుకుంటారా? ఎప్పుడు బకాయిలు చెల్లిస్తారు? ఈ విషయాలను మంత్రిగారు సభాముఖంగా తెలుపవలసింది· అంతేకాదు డీనికి తప్పనిసరిగా హోమీ యివ్వండి· పోయిన సారి బకాయిలు పెట్టారు· వాటిలో యిప్పుడు 3 కోట్ల రూపాయలు చెల్లించారు· యిప్పుడు బకాయిలు 12 కోట్ల రూపాయలంటున్నారు· ఇది చాలా దయనీయమైన పరిస్థితి· ఈ పరిస్థితిలో బకాయిలు ఎప్పుడు చెల్లించేది ఖచ్చితంగా చెపుతూ ఒక హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ పి· రామయ్య:– అధ్యక్షా, తమరు గమనించాలి· పాడిపరిశ్రమ పట్ల ప్రభుత్వం సవితితల్లి ప్రేమ అవలంబిస్తున్నది· ఎందువల్ల నంటే ఇప్పటివరకూ 18 కోట్ల రూపాయల దాకా సరఫరాదారులకు యివ్వకుండా వుంది అంటే ప్రభుత్వం ఏమీ చేస్తున్నట్లు? ఈ మధ్యకాలంలో ప్రభుత్వం సూచించిన సిఫారసులెమిటి? వాళ్లకు యిచ్చిన సలహాలు ఏమిటి? ప్రభుత్వం ఇప్పటికి అయినా ఆ పాడిపరిశ్రమకు రక్షణ కల్పించదలచుకుంటే అడ్వాన్స్ చేయవలసిన అవసరం వుంది· ప్రభుత్వం అడ్వాన్స్ చేయడానికి ముందుకు వస్తుందా? లేదా?

శ్రీ ఎన్· కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు):– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో స్పష్టంగా వుంది· 12 కోట్ల రూపాయలు కేవలం చిత్తూరు జిల్లాకే బకాయి యివ్వాలని ఉంది ఒకసారి తేడీ నోట్ చేసుకోండి· 16·7·1993 నుంచీ బకాయిల చెల్లించాల్సి వుంది· యూనియన్ వారు 16·8·1993 నుంచీ లీటరుకు 50 పైసల తగ్గించి యింతవరకూ చెల్లించలేదు· అంటే 10 బిల్లులు వారు చెల్లించాలి· ఒక ప్రక్క బిల్లులు చెల్లించకుండా, రెండో ప్రక్క పాల ధర 50 పైసలు తగ్గించారు· అదేవిధంగా సబ్సిడీ ఫీడ్ 25 శాతం యిస్తాం అన్నారు· అది తీసివేశారు· నేను మంత్రిగారిని మీరు పాలను ఎప్పటి మాదిరిగానే 5·02 పైసలు చెల్లించమని స్పష్టంగా కోరుతున్నాను· ఇ స్టాక్ విషయం చెప్పారు· డైరీవారు ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి, ఎటువంటి మార్పుల లేకుండా ఉదాహరణకు విజయ ఫీడ్, మిగతా ఇటమ్స్ పొందడానికు పోవాలని కోరుతున్నాను· ఖచ్చితంగా బకాయిలను ఎప్పుడు చెల్లించేది మాకు ఒక హామీ యివ్వాలని కోరుతున్నాను·

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, సరఫరాదారులకు బకాయిలు చెల్లించాలని స్పష్టమైంది. బకాయిలు చెల్లించే పరిస్థితి మీకు వుందా? రానున్న రోజులలో అసలు పాలు లభ్యం కాని పరిస్థితి వుంది. ఎందుకంటే పాలిచ్చేటువంటి పశువులను బలియిచ్చే మహమ్మారిగా, ఒక బ్రహ్మరాక్షసిగా అల్ కబీర్ అల్లానా పశువధశాల యాంత్రిక పశువధ శాల వచ్చింది. దాని వల్ల పశువులన్నీ కూడా సర్వనాశనం అవుతున్నాయి; ఒక్క పశువు కూడా మిగిలే అవకాశం లేదు; రెతాంగం దీని మూలంగా అనేక యిబ్బందులకు గురి అవుతోంది; పాలు యిక ముందు దొరికే అవకాశం లేదు. పాలు లభ్యంకాక మనమంతా పౌడర్ పాలనే తీసుకోవలసి వస్తుంది; ఈ పరిస్థితుల్లో పాలకు చెల్లించవలసిన బకాయిలు చెల్లిస్తారా? కనుక పాలు లభ్యంకాని పరిస్థితులు ఏర్పడకుండా కనీసం యిప్పటికైనా రెతాంగానికి మేలు చేయాలన్నా, సత్వర చర్యలు చేపట్టాలి. ముందుగా ఈ యాంత్రిక పశువధ శాలను మూయించాలి. కనుక దీని విషయమ్మై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో తెలుపండి. దానిని మూసి వేయించినప్పుడే బాగా పాలు సరఫరా అయి, ఆదాయం బాగా వచ్చి బకాయిలు చెల్లించగలుగుతారు. కనుక వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి జి. కుమారమ్మ:– అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు కిరణ్‌కుమార్ రెడ్డిగారు 16.7.1993లో చిత్తూరు జిల్లాకు 7 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలని ప్లానింగ్ బోర్డు సమావేశంలో పేర్కొన్నారు. అది యిప్పుడు 12వ నెలకు 12 కోట్ల రూపాయలు అయింది. అంటే ఒక నెలకు ఒక కోటి రూపాయలు బకాయి పడుతున్నారు. మరి అప్పుడు ప్లానింగు బోర్డు వారి దృష్టికి మేము తీసుకువచ్చాము. మరి ఈ విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయా లేదన్నది మాకు అనుమానంగా వుంది; ఈ విధంగా నెలకు ఒక కోటి రూపాయలు బకాయి పడితే, మహిళలు చేసే పరిశ్రమ ఏ విధంగా ఉత్పత్తులను పెంచగలుగుతుంది? వారికి, ఆ సంస్థకు ఏ విధంగా సహాయం చేసిన వాళ్ళం అవుతామన్నది ప్రశ్న. మరి ఈ విషయాలపై ప్రభుత్వం చేపట్టే చర్యలు, బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారన్న విషయాలపై మాకు హామీ కావాలి. ఇంకో విషయం ఫ్రీడక్ట్‌ను వున్న బోఐ ఫ్రీక్యూర్ చేసే వాళ్ళు వుండటం లేదని మా దృష్టికి వచ్చింది. మరి ఆ విషయంపై మీరు ఏమి చర్య తీసుకుంటారు? చిత్తూరు జిల్లాలో సుమారు 12 కోట్ల రూపాయలు సరుకు నిల్వ వుందని, మంత్రివర్యులు లెక్కచెప్పారు. చిత్తూరు జిల్లాలో 12 కోట్ల రూపాయలు ఉంది. ఆ విధంగా ఉన్నప్పుడు ప్రైవేటు సంస్థలకు కూడా ఇస్తారా? మరి జిల్లాలోనే అధికంగా ఉత్పత్తి అయి స్టాకు నిల్వ ఉన్నప్పుడు ప్రైవేటు సంస్థలకు ఎందుకు ఇస్తారు అనే ప్రశ్న మిగిలింది. దాని మీద ప్రభుత్వం ద్వారా సమాధానం ఇమ్మిస్తారని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీమతి పి. శమంతకమణి:– అధ్యక్షా, ఇంటినగరాలలో పాల బూతులు 24 గంటలు సప్లై చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటారు. జిల్లాలో పాల ఉత్పత్తిదారులు ఎక్కువగా ఉన్నారు. కాని డిపార్టుమెంటులో పాల ఫ్రీక్యూరుమెంటు ఫీలులేకుండా ఉన్నది ఎక్కువగా మిల్కు రూటు తీసుకోడానికి తగిన చర్యలు తీసుకొంటారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి. దినమల్లయ్య:– అధ్యక్షా! తెలంగాణాలో అందులో ప్రధానంగా మెట్ట ప్రాంతాలు అయినటువంటి ప్రాంతాలో పాడి పరిశ్రమ ఎంతైనా అవసరం. పాడి పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవలసినటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవడంలేదు. బకాయిలు వెల్లించడానికి విఫలం అవుతుంది. ఇటీవల ఇచ్చినటువంటి పాడి ఆవులు గేదలను కాపాడుకోడానికి వాటికి కావలసినటువంటి ఆహారం సరఫరా మందుల సరఫరాకు విఫలం అయింది. అంతే కాదు చనిపోయిన పశువులకు ఎల్ఐసి డబ్బు ఇప్పి రెండవ అవు ఇప్పించే ఏర్పాటు వుండాలి. కరీంనగర్‌లో ఇటువంటి వైఫల్యాలు బాగా ఉన్నాయి వాటిని అరికట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, నాబార్డు ద్వారా డబ్బు తెచ్చే ప్రయత్నం చేస్తారా అన్నారు. ఈ బకాయిలు వెల్లించే మాట చెప్పారు. ఇదివరలో చెప్పాను అప్‌కాబ్ ద్వారా 20 కోట్ల రూపాయలు తీసుకోవడం జరిగిందనీ. గతంలో ఉన్నటువంటి మంత్రిగారు హామీ ఇచ్చారని వీటిని చెల్లించడానికి చర్యలు తీసుకొంటామని అనాటి నుంచి ఈనాటి వరకు ఒక్క రూపాయి కూడ చెల్లించలేదని మరి వెస్ట్ గోదావరి జిల్లా శాసన సభ్యులు నుంచి సమాధానం చెప్పడం అంటే నాకు బాధాకరం అది సరైనటువంటిది కాదు. దాదాపు 3·5 కోట్ల రూపాయలు పెండెన్సీ ఉంటే 1·2 కోట్ల రూపాయలు చెల్లించాము తద్వారా సమాధానం వస్తుంది. మంత్రి మారడం అనేది ఇక్కడే కాదు ప్రతి చోట ఉంది.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, షీస్ మీల్‌గా చెల్లించారా నాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, వాళ్ల జిల్లాలో 3·5 కోట్ల రూపాయలకు 1·2 కోట్ల ప్రభుత్వం నేరుగా యూనిట్ డబ్బు ఇప్పి బకాయిలు వెల్లించిన మాట వాస్తవమే. కాకపోతే ఈ రోజు రాష్ట్రంలో కాదు దేశంలోనే పాల ఉత్పత్తి పెరిగింది. అందువల్ల గట్టు అనేది పెరిగింది. ఇది ఇక్కడే కాదు ప్రతిచోట ఉన్నటువంటి అనేక ఉత్పత్తులు పెరిగాయి. తాత్కాలికంగా కొంత ఇబ్బంది వచ్చింది. మార్కెటింగు విధానాన్ని పరిపుష్టి చేయడం ద్వారా ఈ చర్యలు ద్వారా లిక్విడేట్‌కు ప్రయత్నం చేస్తామని. మరి టిటిడిలో నెయ్యి విషయం మాట చెప్పారు. ఇది వరలో ప్రభుత్వం జి.ఓ. ఇస్యూ చేయడం జరిగింది. టిటిడి వాళ్లు తప్పనిసరిగా డైరీ ఫెడరేషన్ ద్వారా కొనుగోలు చేయాలనేటువంటి విషయాన్ని ఇదివరలో జి.ఓ. జారీ చేయడం జరిగింది. చిత్తూరు జిల్లా శాసనసభ్యులు మాట్లాడారు. మరి అక్కడ దాదాపు 5 నెలలుగా డ్యూస్ మాట ప్రభుత్వానికి చాలా బాధకర మైనటువంటిది అందులో 12 కోట్ల రూపాయలు. అదే నష్టాలకు కొన్ని కారణాలు లేక పోలేదు. మొత్తం ఉన్నటువంటి మిల్క్ పౌడర్ యూనిట్స్ ఉన్నాయి. నేరే యూనిట్స్ లేవు. మిల్క్ పౌడర్ కన్‌వర్షన్ అనేటటువంటిది జరగడానికి మిల్క్ పౌడర్ లిక్విడేషన్ చేయడం జరిగింది. అదే విధంగా ధర తగ్గించారు అనే మాట చెప్పారు. ఫెడరేషన్ ఆ నిర్ణయం తీసుకోవడం అనేది వాస్తవమే. 1–11–93 నుంచి ధరలు తగ్గించారు కాని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది ఇవ్వడానికి సిద్ధంగా లేదు. ఎంత నష్టం వచ్చినా దానిని

భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి ఎటువంటి పరిస్థితిలో కూడా, 1989లో కిలో ఫ్యాటు ధర 58 రూపాయలు ఉంటే అదే ఈ రోజు 100 రూపాయలు చేయడం జరిగింది. ఇదివరకలోనే వాళ్లకు అదేశాలు జారిచేయడం జరిగింది. ఎటువంటి పరిస్థితిలోను ధర తగ్గించడానికి వీలులేదు. ఆందోళన చెందవలసిన పని లేదు. మరి ధానా రేటు పెరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రిగారితో మాట్లాడం జరిగింది. అధికారులతో మాట్లాడం జరిగింది. మొలాసిస్ ధర 200 రూపాయలు నుంచి 3 వేల రూపాయలకు పెరగడం జరిగింది. అంతే కాకుండా మరి మొలాసిస్ రైతుకు ఉపయోగకరమైనటువంటి దానికోసం ప్రత్యేకంగా తక్కువరేటుకు కేటాయించాలనేటటువంటి మాట మాట్లాడడం జరిగింది. అతి త్వరలో ఒక నిర్ణయం తీసుకోవలసిన ఉన్నదని మనవిచేస్తున్నాను. శ్రీ కిరణ్ కుమార్‌రెడ్డిగారు ఒక మంచి సలహా ఇచ్చారు. పాల ఉత్పత్తిలో ఏమైతే అమ్మకం జరుగుతుందో అదే కనపరుచుకోవాలి. మరి డిమాండు ఉన్నటువంటి చీజ్ లాంటివి ఎందుకు ప్రయత్నం చేయరని అన్నారు. చిత్తూరులో కాని అనంతపూర్‌లో కాని చీజ్ ప్లాంట్స్ కొత్తగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకొంటున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను; ఆల్ కటీరు గురించి మేపర్లో చూస్తున్నాము. మరి నాకు చాలా మంది శాసనసభ్యుల ద్వారా ఉత్తరాలు కూడా వచ్చినాయి. బాగా పాలు ఇచ్చే ఆవులను గేదెలను వధశాలకు పంపుతున్నారని, దీనిని ప్రభుత్వం ఇదివరకే చర్య తీసుకుంది చక్కదిద్దడానికి చెక్‌పోస్ట్‌లు వధశాలల వద్ద. పశు సంవర్ధక శాఖ ద్వారా ఏర్పాటు చేసి అవి పాలు ఇంకా ఇవ్వగల్గినా కాదా నిర్ణయించి పూర్తిగా నిరుపయోగంగా ఉన్నటువంటివి అయితే మాత్రమే వాటిని వధశాలకు తీసుకుపోయే విధంగా చెక్ పెట్టడానికి కొన్ని ఆలోచనలు చేస్తున్నాము. తద్వారా ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. వ్యాక్సినేషన్ అన్ని ప్రాంతాలలో కూడా చేయడంలేదు; అక్కడ రైతులు ఉత్పత్తిచేస్తున్నారు. వివిద ప్రాంతాలలో వ్యాక్సినేషన్ చేయండి అని సలహా ఇచ్చారు; తప్పకుండా ఏ ప్రాంతాలలో అయితే ఉన్నాయో నా దృష్టికి తీసుకొని వస్తే ఖచ్చితంగా కుగ్రామాలు అయినా సరే వాళ్లపాలు వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందనే మాట మీ ద్వారా మనవిచేస్తున్నాను; మరి జంట నగరాలలో 24 గంటలకు పాలు లభ్యం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఖచ్చితంగా చర్యలు తీసుకొంటామని అన్ని బూతులు కాకపోయినా కొన్ని బూతుల్లో అయినా లభ్యం అయ్యేటట్లు చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, మొత్తం ఎక్యూమ్‌బెటడ్ అనే దానికి సమాధానం చెప్పలేదు. బౌండు రిపేమెంటు ఆఫ్ డ్యూస్ దానికి సమాధానం లేదు; ముఖ్యంగా స్టాక్ పెరుగుతుంది అన్న దానికి టిటిడికి తమిళనాడు నుంచి వస్తోంది అన్నదానికి సమాధానం లేదు. మీరు స్టాండర్డు విజయ డైరీ ప్రాజెక్టు. మొత్తం పాలు సేకరణ చేసే మూడ్ ఉంటే సమాధానం చెప్పండి. ఇప్పుడు ఇంకా 18 కోట్ల రూపాయలు బకాయిలు ఉంటే within how many days are you going to pay these dues?

శ్రీ జి. అరుణ:– అధ్యక్షా, బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా చెప్పాను. టిటిడి వాళ్లకు జి.ఓ ఇష్యూ చేయడం జరిగింది. డైరీ డెవలప్‌మెంటు ద్వారా కొనుగోలు చేయాలని

అదే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి దేవస్థానం ఎవి డెవలప్‌మెంటు ఫెడరేషన్ ద్వారా కొనుగోలు చేయాలని దేవో ఎల్లాండో ఆదేశాలను జారీ చేస్తాము· అంతేగాకుండా,
10·30 యీ డ్యూస్‌ను ఎప్పుడు చెల్లిస్తారనే మాట, గౌరవ సభ్యులకు ఎంత ఆందోళన వుందో యీ
ప్రభుత్వానికి, నాకు కూడ అంతే ఆందోళన వుంది· లిక్విడేట్ చేయడం వల్ల వీలైనంత త్వరలో అందులో వుండే 25 కోట్ల నిల్వలను, వెంటనే అమ్మించడానికి అనేకమైనటువంటి చర్యలు తీసుకొని, వారికి వెంటనే చెల్లించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను;

శ్రీమతి జి· అరుణ:– మంత్రిగారు, వీలైనంత త్వరలో అంటున్నారు, ఎంత త్వరలో అనేది డేట్ చెప్పడం లేదు·

శ్రీ కె· విద్యాధరరావు:– ఎక్యూములేటెడ్ లాసెస్ ఎంతో మంత్రిగారు చెప్పలేదు·

శ్రీ ఎస్· రఘువీరారెడ్డి:– ఎక్యూములేటెడ్ లాసెస్ యీనాటికి 57 కోట్లు ఉన్నవి, ఇదివరలో కొరియన్‌గారితో – ఎన్‌డిడిపి గారితో – మాట్లాడడం జరిగింది· వారు 50 పర్సంటు వేష్ చేయడానికి సిద్ధంగా వున్నామనే మాట చెప్పారు· వారితో మేము ఉత్తర ప్రత్యుత్తరాలు చేస్తున్నాము· 50 పర్సంటు ఎన్‌డిడిపి వారు వేష్ చేయడానికి సిద్ధంగా వుంది గాబట్టి యీ రాష్ట్ర ప్రభుత్వం మిగతా 50 పర్సంటు వేష్ చేయడానికి అంటే 57 కోట్లలో సగం భరించడానికి సిద్ధంగా వుంది· ఎన్‌డిడిపి, వారితో మాట్లాడి, వారు ఎప్పుడు తమ సమ్మతి తెలిపితే, మిగతాది యీ ప్రభుత్వం భరించడానికి సిద్ధంగా వుంది·

శ్రీమతి జి· అరుణ:– మంత్రిగారి సమాధానం సంతృప్తికరంగా లేదు· బకాయిలు ఎప్పుడు తీరుస్తారనేది చెప్పడం లేదు· నెగోషియేషన్సు ఎప్పుడూ వుంటాయి· బకాయిలు ఎప్పుడు తీరుస్తారనేది డేట్ చెప్పమనండి· తేదీ నిర్ణయం చేసి చెప్పాలి· నిజంగా అడ్వాన్సిక్ చాలా కష్టంగా వుంది· నెగోషియేషన్సు యిదివరలో చేశారు, యిప్పుడు చేస్తున్నారు·మేము యీ రోజు జీల్లాలకు వెళ్లే పరిస్థితి లేదు· తప్పనిసరిగా ఎప్పుడు చెల్లిస్తారనేది మంత్రిగారు చెప్పాలి·

హోంశాఖామంత్రి (శ్రీ ఎ· ధర్మారావు):– అధ్యక్షా, ఈ ప్రశ్నకు అరగంట కంటే ఎక్కువ సమయాన్ని ఉపయోగించారు రిలవెంట్ సప్లిమెంటరీస్‌కు గాని యిర్రెలవంట్ సప్లిమెంటరీస్‌కు గాని మంత్రిగారు థరోగా అన్సర్ చెప్పారు; ఇంకా ఓసి మీద ఎక్కువ సమయం తీసుకోవడం సబబు కాదు·

ఒక గౌరవ సభ్యులు:– వారు చెల్లించే రేట్ చెప్పాలి·

శ్రీ ఎస్· రఘువీరారెడ్డి:– నేను చాలా స్పష్టంగా తెలియజేశాను రేటు గురించి; 1989 లో గేదె పాలు యావరేజ్ రూ· 3–88 లు యిస్తూ ఉంటే యిప్పుడు యీ ప్రభుత్వం రూ· 6–75 లు వర్ లీటర్ యావరేజ్ – గేదె పాలు – యిస్తున్నది· అవు పాలు – 1989లో·

యావరేజ్ లేబరు రు. 3-25 లు యిస్తుంటే యీ రోజు రూ. 5-62 లు యివ్వడం జరుగుతోంది. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది – తగ్గించిన పాల ధరను – తగ్గించడం జరుగదు.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

తగ్గించి యిప్పుడు యిస్తున్న ధర యధా ప్రకారం యివ్వడం జరుగుతుందని స్పష్టంగా చెప్పాను.

శ్రీమతి జి. అరుణ:– బకాయిలు చెల్లిస్తామని మంత్రిగారు చెప్పారు. కాని ఆనాడు అడిగిన దానికి మాత్రము మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఆడవారు అష్టకష్టాలు పడుతున్నారు. మేము తిల్లంకు పోయే పరిస్థితి లేదు. అందుకనే ఎన్నాడు యిస్తారనేది తప్పనిసరిగా సభలో వేయి యివ్వాలి.

శ్రీ ఎ. మోహన్ రెడ్డి:– అధ్యక్షా, ఆరు నెలల క్రితము యిచ్చిన సమాధానమే మంత్రిగారు యీ రోజు కూడా చెబుతున్నారు. అప్పుడు ఇదే సమాధానం వచ్చింది. ఇప్పుడు ఇదే సమాధానం. ఖచ్చితంగా ప్రభుత్వం ఎప్పటి లోపుకొని డెయిరీ బకాయిలు చెల్లిస్తున్నారా? చెల్లించడం లేదు. కోట్ల రూపాయల బాకీ వుంటే సన్న చిన్నకారు రైతులు ఏమి తిని బ్రతుకుతారు? వాళ్ళే యిచ్చే దానికి బదులు, నష్ట తీసుకుంటాము. మేము సంప్రదింపులు చేస్తాము. మీటింగులు పెడుతామని అంటున్నారు. కాని పిత్తూరులో ఎంత దారుణమైనటువంటి పరిస్థితి వుందో వారికి తెలియదు. పాడి పరిశ్రమ రైతులు ఎంతో బాధ పడుతున్నారు... 8 కోట్లు వున్న బాకీ యీ రోజు 18 కోట్లు అయింది. బకాయిలు ఎప్పుడు తీరుస్తారనేది మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

మిస్పర్ స్పీకర్:– మీకు అవకాశం యిస్తే కంటిన్యూస్‌గా చెబుతూనే వుంటారు – బెల్...

శ్రీ సివాన్. రామచంద్రారావు:– అధ్యక్షా, పాల సంఘాలకు 18 కోట్ల బకాయి వున్నదని మంత్రిగారు చెప్పారు. అనేక పాల సంఘాలు క్లోజ్ అయి ఉన్నవి. రైతుల ప్రయోజనం దృష్ట్యా ఏర్పడిన ఆ సంఘాలలో ఎన్ని సంఘాలు క్లోజ్ అయినవి. రాష్ట్రములో, బకాయాలను త్వరలో చెల్లిస్తామని మంత్రిగారు చెప్పారు. ఆ మాటనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత, ప్రతిసారి చెబుతున్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా, మా ప్రభుత్వం చెల్లిస్తుందని అంటారు. కాని ఎప్పుడు? నిర్దిష్టంగా చెప్పండి. త్వరలో అంటే ఖచ్చితంగా చెప్పండి – నెలాఖరులోగానా? 10 రోజుల్లోనా 15 రోజుల్లోనా, ఎప్పుడు చెల్లిస్తారనే దానికి సమాధానం లేదు. అది చెప్పండి. ఏ ఏ సంఘాలు అయితే క్లోజ్ అయినవో వాటిని వెంటనే తెరిపించడానికి ఏమైనా ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీమతి జి. కుతూహలమ్మ:– అధ్యక్షా, యూనియన్స్ వున్నవి, ఆ యూనియన్స్ వల్ల అవకతవకలు జరిగినట్లు మాకు తెలుస్తున్నది. అటువంటి అవకతవకలను ఎదుర్కొడానికి చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– మూడు నెలల్లో బకాయిలు చెల్లిస్తామని చెప్పమనండి.

శ్రీమతి జి. అరుణ:– తప్పనిసరిగా ఫలానా టైములో బకాయిలు చెల్లిస్తామని మంత్రిగారు యీ సభలో మాకు యివ్వాలి, డేట్ చెప్పాలి. మేము జిల్లాకు పోయే పరిస్థితి లేదు. మంత్రిగారిని సమాధానం చెప్పమండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి.

డాక్టర్ పి. శివరామకృష్ణా రావు:– అధ్యక్షా, మా కడప జిల్లా, పొద్దుటూరు పరిస్థితి కూడ అదే విధంగా వుంది – మిల్క్ ఫ్యాక్టరీస్ పరిస్థితి – అందువల్లనే మేము ప్రశ్న వేశాము. ఇది ఏదో ఒకరికి సంబంధించింది కాదు, మాకు ఛాన్సు యివ్వకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న వేయండి.

డాక్టర్ పి. శివరామకృష్ణారావు:– అధ్యక్షా, తమరు మంత్రిగారిని సపోర్టు చేస్తున్నారు, ప్రజల గురించి మా గురించి పట్టించుకోవడం లేదు. పొద్దుటూరులో వున్న మిల్క్ ఫ్యాక్టరీస్ రెండు మూడు యిన్‌స్టాల్‌మెంట్స్ బాకీ వున్నవి. కొన్ని లక్షల రూపాయలు యివ్వాలి. రైతుల నుండి అందోళన వుంది. ఇప్పటివరకు ఏ చర్య ప్రభుత్వం నుండి తీసుకున్నట్లు లేదు. రెండు కోట్ల రూపాయలు సెంట్రల్ బ్యాంకు నుండి కనీసం క్యాష్ – క్రిడిట్ లోన్ – యిచ్చే దానికి చర్య తీసుకోకపోతే ఆ సంస్థ బ్రతకడానికి లేదు, దయచేసి మంత్రిగారు కనీసం ఆ కర్యాక్రమం అయినా వేపట్టి రైతులకు – సకాలములో లోన్స్ యిప్పించడానికి, పేమెంటు యిప్పించడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– అధ్యక్షా, యీ యూనియన్ కాన్సెప్ట్ అనేది – వారు – అవి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు – అక్కడే నిర్ణయాలు తీసుకుంటారు, అక్కడే కొంటారు వారు – కొనడం, అమ్మడం ప్రక్రియ అక్కడే జరుగుతుంది – అవి అన్ని జరుగుతాయి. కొన్ని చోట్ల యినెఫిషియన్సీ వల్ల యిది జరిగినటువంటిది వాస్తవం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మీరు సౌలభ్యమైన పరిష్కారం చెప్పవమ్మా. నీలవ చేసుకొని బ్యాంకులు అప్పు ఇస్తే మీమీద ఉండేటటువంటి బాధ్యత పోతుంది. వారి దగ్గర రూ. 25 కోట్ల వెలువగల సరుకు ఉంది. రూ. 18 కోట్లు బాకీ ఉన్నారు. అది గ్లేరింగ్‌గా కనిపిస్తున్నది కదా?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– గౌరవసభ్యులు బాగా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ స్థాక్పు మీద రూ· 20 కోట్లు అప్పు ఆప్కాబ్ నుంచి తీసుకున్నామనే విషయం చెప్పాను· దయచేసి అర్థం చేసుకోండి· ఇది కేవలం యూనియన్లు బాధ్యత అని తెలిసినా ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది· వీలైనంత త్వరలో ఈ బకాయిలను చెల్లించడం జరగుతుంది·

శ్రీమతి జి· అరుణ:– అధ్యక్షా, మంత్రిగారు సరైన సమాధానం చెప్పడం లేదు· అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:– అది మంచి పద్ధతి కాదు, కూర్చోండి· మీరు చాలా సీనియర్ సభ్యులు· నేను కూర్చోమని అన్నప్పుడు కూర్చోవాలి, దయచేసి కూర్చోండి·

సభా కార్యక్రమము

శ్రీ ఎమ్· ఓంకార్:– అధ్యక్షా, ఇది ఎన్విరాన్మెంటు, పొల్యూషన్ కంట్రోల్, స్మెల్లు అండ్ టెక్నాలజీ మినిష్టరుగారికి సంబంధించింది· ఇప్పుడు వారు ఇక్కడ లేరు· దయచేసి శ్రీ కుడుపూడి ప్రభాకరరావుగారు అయినా నోట్ చేసుకొని వారికి చెప్పవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను· వరంగల్ జిల్లా మంగపేట మండలంలో కమలాపురం దగ్గర, ఏటూరునాగారం సమీపంలో గోదావరి తీరంలో శ్రీ ఎల్·ఎమ్· ఠాపర్‌గారు ఎ·పి· రేయాన్లు ఫ్యాక్టరీని స్థాపించారు· అయితే మొదట చేసినటువంటి వాగ్దానం ప్రకారంగా కాలుష్య నివారణ కోసం తీసుకోవలసిన చర్యలు ఏమీ తీసుకోలేదు· అక్కడ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదు, ఆ ఇబ్బందులు వేరే ఉన్నాయి· సల్ఫూరికామ్లం, కాస్టిక్‌సోడా, వి·పౌడర్ లిక్కర్, బ్లాక్ లిక్కర్, సల్ఫూరికాసిడ్, హైడ్రోజన్ పేరాక్సయిడ్ లాంటి రసాయనిక పదార్థాలు వాడి కర్ర నుంచి గుజ్జును వేరు చేసిన తరువాత – ఈ రసాయనిక పదార్థాలను మళ్లీ శుభ్రపరచకుండా వాగుల ద్వారా, డ్రైయిన్లు ద్వారా గోదావరిలో కలుపుతున్నారు· వెంటనే బెటకు ఎక్స్‌పోజ్ అవుతున్నాయి· అక్కడ గేమ్లు శాంక్చురీ ప్రాంతం ఉంది· దీనివల్ల ఆ వణ్యమృగాలకు నష్టం వస్తున్నది· దానికన్నా ఎక్కువగా మనుషుల, పశువుల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి· ఒకే రోజున 12 పశువులు మనిషోవడం జరిగింది· దానితో బాటు దీనికి రోజుకు 100 టన్నుల బొగ్గును ఇంధనంగా ఉపయోగిస్తున్నారు· ఇంధనంగా ఉపయోగించిన బొగ్గును ఎక్కడిది అక్కడ పడవేయడం వల్ల పంటలు దెబ్బ తింటున్నాయి· వాతావరణం కాలుష్యం అవుతున్నది· అనేక రకాల జబ్బులు వస్తున్నాయి· కంపెనీలో ఉన్నటువంటి బాయిలర్లు, రికవరీ బాయిలర్లు, పొగ గొట్టాలు ఎంత ఎత్తు అయితే ఉండాలో అంత ఎత్తు లేకుండా ఉండడంవల్ల అవి వదిలే విషవాయువులు నేరుగా వీరిమీదే పడుతున్నాయి· కనుక ఎన్విరాన్మెంట్ పొల్యూషను కంట్రోలు నిబంధనల ప్రకారం పారిశుద్ధ్యం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము· ఈ కాలుష్య ప్రమాదంనుంచి తమరినీ తప్పించాలని వారు కోరుతున్నారు· వారు మూడు మెమోరాండాలు పంపించారు· అధ్యక్షా, ఒకటి మీకు, ఒకటి చీఫ్ మినిష్టరుగారికి పంపించడం జరుగుతున్నది·

శ్రీమతి జి· వరుణ:- అధ్యక్షా, చంద్రగిరి దగ్గర కొటాల హరిజన వాడలో ఉండే ఒక హరిజన విద్యార్థి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు· అతను 10వ తరగతి ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యాడు· అతను వస్తూ ఉంటే చంద్రగిరి పోలీసు స్టేషను ఎదురుగా 25వ తేదీన లారీ యాక్సిడెంటు అయింది· అప్పుడు అక్కడున్నటువంటి ఒక లెక్చరర్, ఇంకా కొంతమంది కలిసి ఆ విద్యార్థిని రూయా హాస్పిటలుకు తీసుకొని వెళ్ళారు· అప్పుడు క్యాజువాలిటీలో డాక్టర్ భాస్కర్ అనే డాక్టరు ఉన్నారు· ఆ విద్యార్థినీ తీసుకొని వెళ్ళి చూడమని అంటే లోపలకు రండి మాట్లాడుకుందామని ఆ డాక్టరు అన్నారట· లోపలకు వెళితే ఆయన డబ్బు డిమాండు చేసాడట· ఎంత కావాలని అంటే 500 రూపాయలు కావాలని అన్నాడట· సరే ఇస్తాం, ముందు పేషంటును చూడమని వారు అడిగారట· ఈ లోపున అక్కడ హౌస్ సర్జనుగా ఉన్న డాక్టరు పరుగెత్తు కొంటూ వచ్చి సార్, పేషంటు చాలా ప్రమాద పరిస్థితులలో ఉన్నాడు, మీరు లోందరగా వచ్చి చూడాలని అంటే బ్రతకనీయండి, చూద్దామని అన్నాడట· పేషంటు పరిస్థితి సీరియస్‌గా ఉంటే ఆ సీరియస్‌నెస్‌ను గమనించకుండా బ్రతకనీయండి చూద్దామని క్యాజువాలిటీలో ఉండే డాక్టరు అనడం ఏమిటి? హౌస్ సర్జను చేస్తున్నటువంటి డాక్టరు చాలా తంటాలు పడ్డాడట· బ్లీడింగు అవుతూ ఉంటే దానిని ఆపడానికి, సెలైన్ ఇవ్వడానికి ఒక కాలి నరం కోసం వెతకగా నరం దొరకలేదట, ఇంకొక కాలి నరం వెతికి పట్టుకొనేప్పటికి ఎక్కువగా బ్లీడింగు అయి అతను చనిపోయే పరిస్థితి వచ్చినా ఆ డాక్టరు ఏమీ చర్య తీసుకోలేదు· ఈలోగా అక్కడ పేషంటు చనిపోయాడట·· అప్పుడు అక్కడ అన్ని పార్టీలవారు కలిసి ధర్నా చేసారట· పేషంటు దయనీయమైన స్థితిలో ఉన్నప్పుడు బ్రతకనీయండి చూద్దాము అని ఒక డాక్టరు అనడం చాలా బాధాకరంగా ఉంది· ధర్నాచేసిన తరువాత అక్కడ సూపరింటెండెంటు ఉంటే ఆ సూపరింటెండెంటును రమ్మని చెప్పారట· ఆ సూపరింటెండెంటు ఎంక్వయిరీచేసి మా డాక్టరు నెగ్లిజెన్సువల్ల పేషంటు చనిపోయాడని చెప్పారట· తిరుమలకు మెడికల్ ఎడ్యుకేషను డైరెక్టరు శ్రీ శ్యామసుందర్‌రావుగారు వచ్చి ఉంటే ఆయనను తిరుపతికి పిలిపించాలని అక్కడి ప్రజలందరు కోరారట· అప్పుడు వారు తిరిపతి వచ్చారట· అప్పుడు సూపరింటెండెంటు డాక్టరును చెప్పిన మాటలు విని మా డాక్టరును నెగ్లిజెన్సు వల్ల చనిపోలేదని చెప్పారట· మాట మార్చిన సూపరింటెండెంటు అని ప్రెస్‌లో కూడా వచ్చిందట· రూయా హాస్పిటలు గురించి ఎప్పటినుంచి ఇటువంటి రిపోర్టులు వస్తున్నాయి· చనిపోయే పరిస్థితులలో ఉన్నటువంటి పేషంటును బ్రతకనీయండి చూద్దామని ప్రాణాలు రక్షించవలసిన డాక్టరు అంటే ప్రజలకు హాస్పిటల్సు మీద ఎటువంటి నమ్మకం ఉంటుంది? దీనిమీద వైద్య ఆరోగ్య శాఖా మంత్రిగారు చర్య తీసుకోవాలి· ఆ చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి· ఎవరికైనా అధికారిని నియమించి ఎంక్వయిరీ చేయించి ఆ డాక్టరును సస్పెండు చేయాలి· డాక్టరును వెంటనే సస్పెండు చేయాలి· యిది చాలా దారుణమైన విషయం· 10 వ క్లాసులో ఫస్ట్ క్లాస్ వచ్చి ఇంటరు మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థి అతను· అక్కడ ఈ డాక్టరు డబ్బు దాహముతో ఉన్నాడు· అతనే ఈ విద్యార్థిని చేతులారా చంపాడు;;;;·

Sri A. Dharma Rao:- I have noted. I will pass on to the Health Minister and he will take necessary action.

శ్రీ కె·కె· రెడ్డి:– అధ్యక్షా, యిది ఇరిగేషను డిపార్టుమెంటుకు సంబంధించినటు వంటి ఇష్యూ· ప్రభాకరరావుగారు నోట్ చేసుకుంటున్నట్లున్నది· 1991 సంవత్సరములో స్కేంను వచ్చినప్పుడు నెల్లూరు జిల్లాలోని చెరువులు, కుంటలు తెగిపోయినవి· అనాటి మంత్రిగారు తెగిపోయిన చెరువులు, కుంటలు మరమ్మతులు రైతులు ద్వారా చేయించాలని ఆదేశాలు యిచ్చినారు· సుమారు రెండున్నర కోట్ల రూపాయలు పెట్టి అక్కడున్నటువంటి రైతులు నీళ్ళుపోకుండా – పంటలు నష్టము కాకుండా రైతులు మెజారిటీ వర్కు చేశారు· కాని ఆ బాపతు రెండున్నర కోట్ల రూపాయలు బకాయిలు ఇరిగేషను డిపార్టుమెంటు వారికి చెల్లించకుండా అట్లాగే పెట్టి రైతులు మీద భారము వేసినారు· వారు అసలే ఆర్థికంగా చితికిపోయినారు· నేను ఎన్నోసార్లు ఎన్నో మీటింగులలో ఈ విషయము ప్రస్తావనకు తీసుకుని వచ్చాను రైతుల యొక్క అవస్థ గురించి తీసుకుని వచ్చాను కాని స్పందన లేదు· కాబట్టి వెంటనే రైతులకు రెండున్నర కోటి రూపాయలు బకాయిలు ఇరిగేషను డిపార్టుమెంటు ద్వారా డబ్బు రిలీజ్ చేసి నిధులు మంజూరు చేయించి ఈ రైతులను ఆదుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కె· ప్రభాకరరావు):– నేను నోట్ చేసుకున్నాను·

శ్రీ కె·కె· రెడ్డి:– అధ్యక్షా, యిది చాలా జటిలమైన సమస్య·

Mr. Speaker:– He will take action.

(Interruptions)

ఏమి చేయమంటారు?

శ్రీ కె·కె· రెడ్డి:– రైతాంగానికి ఆ రెండున్నర కోట్ల రూపాయలు బకాయిలు యిప్పించేందుకు చర్యలు తీసుకోండి·

మిస్టర్ స్పీకర్:– చర్యలు తీసుకోండి·

Sri K. Prabhakara Rao:– I will pass on this information.

شری ابراہیم بن عبداللہ مستعلی ۔ ہم لوگ ایک تحریک التواء دیئے تھے اسکو آپ نے نامنظور کر دیا ہے۔ لاء اینڈ آرڈر کا مسئلہ اب آنے والا نہیں ہے۔ اسمبلی کا شاید آج ہی آخری دن ہوگا یہ کچھ دنوں کے لئے بڑھ سکتی ہے۔ یہ بات الگ ہے۔ اسپیکر صاحب آپ کی توجہ چاہتا ہوں شہر حیدرآباد کے اندر جو بھی ہاتھ پیر کا سیدھا لڑکا ہوتا ہے اسکو اے سی پی ٹاسک فورس ڈی سی پی ٹاسک فورس کمشنر ٹاسک فورس کے ایس ایس مورتی کے لوگ مسلمانوں کے بچوں کو اٹھا کر لے رہے ہیں۔ کیا ہمیں یہاں پر جینے کا حق نہیں ہے۔ ہمارا جینا حرام کر دیئے ہیں۔ ہوم منسٹر اور کمشنر کو روزآنہ بول رہے ہیں لیکن اس پر کوئی عمل نہیں ہو رہا ہے۔ ایک جگہ کیا ہم کا دھماکہ ہوا ہم لوگوں کو پریشان کیا جا رہا ہے۔ جو بھی مجرم ہے اسکو سزا دیں۔ جبکہ بی جے پی کے گھر میں بم کا

دھاکہ ہوا کسی کو بھی گرفتار نہیں کیا گیا۔ مدینہ بینک اسکول کے پاس جو ایک بم دھاکہ ہوا اس کے بعد سے ہمارے مسلمانوں کے نوجوان بچوں کو پکڑ کر کہاں لے جا رہے ہیں۔ کچھ معلوم نہیں ہو رہا ہے۔ ان لڑکوں کے ماں باپ کو تک علم نہیں ہو رہا ہے کہ لڑکوں کو کہاں لے جا کر مارا پیٹا جا رہا ہے۔ کیا حیدرآباد میں کوئی قانون نہیں ہے کیا یہاں پر جنگل کا قانون ہے۔

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- యిప్పుడు వారు చెప్పినది చాలా స్పష్టముగా ఉన్నది. ఎసిడి. డిసిపి వారికి వ్యతిరేకంగా ఇన్వెస్టిగేషను చేస్తున్నట్లుగా ఉన్నది. ఎవరికి ఎక్కడ అన్యాయం జరిగినా వెంటనే అరెస్ట్ చేయండి. వారువీరు అనిచూడకండి. ఐఎయస్ లను, పాకిస్థాన్ ఏజెంట్లను, వీసాలు అయిన తరువాత అక్రమంగా యిక్కడనే ఉన్నవారిని నిర్దాక్షిణ్యంగా అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టండి.

شری ابراہیم بن عبداللہ مسقطی۔ صاف سیدھی بات ہے کہ حیدرآباد کے اندر جو واقعہ ہوا ہے وہ بدبختانہ ہے لیکن اس میں کتنے بچوں کو گرفتار کیا گیا۔ حیدرآباد سے کتنے مسلمان لڑکوں کو گرفتار کیا گیا ہے۔ ہم کو ضرور پکڑنے کیا ہم کو یہاں پر جینے کا حق نہیں ہے۔ ہر ایک لڑکے کو لے جا کر مسل کس رہے ہیں نوجوانوں لڑکوں کی زندگی کو خراب کیا جا رہا ہے۔ کیا یہاں پر کوئی قانون نہیں ہے۔ کیا یہاں پر جنگل کا قانون ہے۔ اس تعلق سے ہم ہوم منسٹر اور چیف منسٹر صاحب سے کئی بار ملاقات کر کے کہیں ہیں۔ لیکن ہمارے مسائل کو کوئی سننے والا نہیں ہے نہیں تو یہاں پر رمیزہ کا حصہ دہرایا جائیگا۔ ہم ظلم برداشت نہیں کرینگے

వోం మినిష్టరు గారికి చెప్పినాను – ఊరికినే పిల్లల్ని తీసుకుని వోయి అందరిని యిబ్బంది పెడుతున్నారు. వారు డబ్బులు తీసుకుంటున్నారు. వారిని విడిచిపెడుతున్నారు. దినాము యిదే అలవాటు అయినది. తీసుకుని వోయి డబ్బులు తీసుకుని రెండు మూడు దినాలకు విడిచిపెడుతున్నారు.

مسٹر اسپیکر۔ آپ بیٹھ جایئے آپ کے لیڈر کہینگے۔

శ్రీ ఎ. ధర్మారావు:- గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ముస్లింలను, మతానికి వ్యతిరేకంగా చూస్తున్నారనే విషయం వాస్తవం కాదు. సీరియస్ నేరాలు చేసిన వారిని అరెస్ట్ చేస్తున్నారు. డబ్బులు తీసుకుని వదలిపెడుతున్నారనే మాట సరి కాదు. సివియర్ కేసులు ఉంటే అరెస్ట్ చేసి జైళ్లలో పెడుతున్నారు. వారికి ఎటువంటి సంబంధము లేకపోతే వదలిపెడుతున్నారు. ముస్లింలను హరాస్మెంటు చేస్తున్నారు అనేది వాస్తవం కాదు. It is not correct.

شری ابراہیم بن عبداللہ مسقطی۔ یہ جو واقعات ہیں۔ .....

శ్రీ ఎ. ధర్మారావు:- సీరియస్ అఫెన్స్‌లతో సంబంధము ఉన్న వారిని పట్టుకోవల సిందే. శాంతి భద్రతల దృష్ట్యా ఈ చర్యలు తీసుకోక తప్పదు.

مسٹر اسپیکر۔ وہ مسلمان ٹھیک نہیں بول رہے ہیں

شری ابراہیم بن عبداللہ مسقطی۔ آپ سے گذارش ہے کہ ہمارے کتنے لڑکوں کو ایسی دین مورتی اور لوکیدر شٹاسک فورس کے پاس ہیں کیا ہوم منسٹر صاحب بتا سکتے ہیں۔

Mr. Speaker:- Please send the information.

(Interruptions)

మీరు ఫలానా వారికి అన్యాయం జరిగింది అని ఏడ్నెనా సమాచారం ఉంటే పంపిస్తే ఇమీడియెట్‌గా యాక్షను తీసుకుంటారు.

శ్రీ సి. నర్సింరెడ్డి (మక్తల్):– ఈ ఇస్యూ లేబరు మినిష్టరుగారికి సంబంధించినది. ఇండియన్ హ్యూమన్‌లాటికల్ అని ఒకటి నేషనల్ డవలప్‌మెంట్ బోర్డు ఆదీనంలో పని చేస్తున్నది. 9-9-1993 నుంచి ఇన్‌డిఫినెట్ స్ట్రైక్ మీద ఉన్నారు. 100 రోజులు దాటింది. యింకా స్ట్రైకులోనే ఉన్నారు. వేజ్ రివిజను విషయంలో లేబరు కమీషనరుతో మేనేజిమెంటుతో సమావేశాలు జరిగినవి. ఈ రోజుకు కూడా ఒక ఎగ్రిమెంటు జరుగలేదు. యిది యిప్పటికి అపరిష్కృతంగా ఉంది. ఈ విషయాన్ని లేబరు మినిష్టరుగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. లేబరు యూనియన్ సెక్రటరీ, వ్రెసిడెంట్లు జి. కృష్ణ, మల్లారెడ్డిగార్లు ఇన్‌డిఫినెట్ స్ట్రైకు మీద ఉన్నారు. పది రోజులవుతున్నది. దిన దినము వారి ఆరోగ్యము క్షీణిస్తున్నది. ప్రమాదము ఏర్పడే పరిస్థితి నెలకొని వుంది. రాష్ట్ర ప్రభుత్వము ఏ మాత్రము స్పందించలేదు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే ప్రాణాలు పోయే పరిస్థితి వుంది. ఇప్పటికైనా వెంటనే లేబరు మినిష్టరు కల్పించుకొని, మేనెజిమెంటును లేబరు కమీషనర్ ద్వారా పిలిపించుకొని వారి వేజెస్ రివిజన్ విషయంలో తగిన విధంగా సమస్యను పరిష్కరించేదానికి, తగువిధంగా వారికి సహాయపడాలని కోరుతున్నాను.

కార్మిక ఉపాధికల్పన శాఖామంత్రి (శ్రీ కె. లక్ష్మీనారాయణ):– నేను నోట్ చేసుకొన్నాను. చర్యలు తీసుకొంటాను.

శ్రీ టి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వము, మద్రాసు రాష్ట్రానికి మంచి నీరు అందించడానికి మాత్రమే వందలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నది. కానీ మన జంట నగరాలకు నీటి ఎద్దడి శాశ్వతంగా నిర్మూలించడానికి ప్రభుత్వము దశాబ్దాల నుండి పోరాటము సాగిస్తూనే వుంది. జంటనగరాలకు నీరు సప్లయి చేసే విషయంలో సాగర్ నుండి నీరు తీసుకొని రావడానికి 100 కోట్లు ఖర్చు చేయడం లేదు. ఈవాళ జంట నగర ప్రజలకు నీటి ఎద్దడి తీవ్రంగా వుంది రెండు రోజులకొకసారి నీరు అందిస్తున్నామని చెప్పి, మెట్రో వాటర్ వర్క్సు వారు నాలుగు రోజులకొకసారి కూడా ప్రజలకు కడివెడు నీరు సరిగ్గా అందించడం లేదు. హిమయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలు ఎండి పోతున్నాయి. వచ్చే జూన్ నెలలో కూడా నీరు ఇదేమాదిరి అందిస్తామని అంటున్నారు. వచ్చే సంవత్సరం భగవంతుడు కరుణించి వర్షము బాగా కురిపిస్తే ఫర్వాలేదు. కానీ వర్షాలు లేకపోతే వచ్చే ఏడాది ఎడారిగా తయ్యారయ్యే ప్రమాదముందని మనవిచేస్తున్నాము. హైదరాబాదులో అన్ని ప్రాంతాల ప్రజలు, అన్ని రాష్ట్రాల నుండి వచ్చిన వారు నివసిస్తున్నారు. నీరు జంట నగరవాసులకు అందించే బాధ్యత మన ప్రభుత్వము మీదుంది. అయితే మద్రాసుకే నీరు అందించే బాధ్యత వుందా? జంటనగర వాసులకు నీరు అందించే బాధ్యత మన ప్రభుత్వానికి లేదాయని ప్రశ్నిస్తున్నాను? 16-5 జి.ఎం.సి. నీరు 3 దశాబ్దాలలో అందించాలని 130 కోట్ల రూపాయలతో ఒక పథకాన్ని అమలు పరచడానికి గతములో తెలుగుదేశం ప్రభుత్వము 7 సంవత్సరాలు అధికారంలో వున్నప్పుడు, మొదట నీరు కృష్ణా నుండి తీసుకొని రావలెనని ఒక నిర్ణయానికి వచ్చారు. ఇప్పుడు కాంగ్రెసు

ప్రభుత్వము వచ్చి 4 సంవత్సరాలయింది. 1991-92 లో 10 కోట్లు 92-93 లో 15 కోట్లు మొత్తం 25 కోట్లు కేటాయించారు. 640 కోట్లు ఖర్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వము అనుమతి ఇచ్చినప్పుడు, 5.8 టి.ఎం.సి. నీరు మొదటి దశలో ప్రభుత్వము సప్లయి చేయవలసి వుండింది. కానీ 91-92లో 3 దశలలో నీరు సప్లయి చేస్తామన్న ఈ ప్రభుత్వము 5.5 టి.ఎం.సి. నీరుకూడా తీసుకొని రావడం లేదు. జంట నగరవాసులకు 90 మీలియన్ గ్యాలన్ల నీరు సప్లయి చేస్తున్నారు. నిజంగా.....

(ఇంటరప్షన్స్)

ఇది చాలా తీవ్రమైన విషయం. 1951 కి 4 లక్షల జనాభా వుంటే, 45 మీనియన్ల గ్యాలన్ల నీరు సిటీకి అవసరముండె. 1994 కి నాలుగంతలు ప్రజలు పెరిగారు. మొదట 44 లక్షల జనాభాకు 200 మీలియన్ గ్యాలన్ల నీరు అవసరముండే. కానీ 90 మీలియన్ గ్యాలన్ల నీరు మాత్రమే అందిస్తున్నారు. కాంగ్రెసు ప్రభుత్వము జంట నగరాల నీటి ఎద్దడి శాశ్వతంగా నిర్మూలించకపోవడంవల్ల, కేటాయించిన డబ్బులు ఖర్చు పెట్టక పోవడం చాలా అన్యాయం జరుగుచున్నది....

(బెల్)

నేను కోరేది కేంద్ర ప్రభుత్వము అనుమతి ఇచ్చినప్పటికీ, ప్రపంచ బ్యాంకు నుండి రుణాన్ని తీసుకొని యుద్ధ ప్రాతిపదికన 100 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, జంట నగరవాసులకు నీరు అందించే విషయంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా? వుంటే ఎప్పటిలోగా పని ప్రారంభమవుతుందని కోరుతున్నాను. కొన్ని ఏరియాస్‌లో నీరే అందడం లేదు.

Sri M. Narasimha Reddy:- There are two parts in his reference. కొన్ని ఏరియాస్‌లో నీరే అందడం లేదని అన్నారు. ఆ ఏరియాస్ ఏమో నాకు స్పెసిఫిక్‌గా వ్రాయమని వారిని కోరుతున్నాను. రెండవది కృష్ణా నది నుండి నీరు తెచ్చే విషయంలో ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాము. ప్రపంచ బ్యాంకు టీం కూడా వచ్చింది. త్వరలో వారితో మాట్లాడేది వుంది. వారి నుండి 640 కోట్ల రూపాయలు సాధించుటకు నెగోషియేషన్స్ జరుగుచున్నాయి. త్వరలో ప్రారంభమవుతుంది....

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది సీరియస్ ఇస్యూ. వారిని చెప్పనీయండి సార్. వారు చెప్పిన ఆన్సర్ ప్రాపర్‌గా లేదు.

మిస్టర్ స్పీకర్:- ప్రతి యొక్కటి సీరియస్సే.

Sri M. Narasimha Reddy:- It is not a problem which can be solved in a day or two. He has made a reference and we are also aware of the problem. We are doing the maximum.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, మీరు బాగా తెలిసిన వారు. మీకు చెప్పవలసిన అవసరం లేదు. మీరు దయచేసి కూర్చోండి.

Sri Ch. Vidyasagara Rao:- How you are misleading the people?

Sri M. Narasimha Reddy:- There is no question of misleading the people. In what way we are misleading the people?

Mr. Speaker:- You are taking that liberty.....

(Interruptions)

شری ابراہیم بن عبداللہ مسقطی ۔ آپ اندازہ لگائے اس وقت پانی جو مسئلہ ہے ...

مسٹر اسپیکر ۔ اس سوال پر تینوں تینوں بات کریں تو کیا ..

شری ایم نرسمہا ریڈی ۔ ہم عمل کر رہے ہیں ۔ ہم کام کرتے جا رہے ہیں پھر آپ کو کوئی شکایت ہے تو ہم ضرور ہم لوگ کریں گے ۔

Mr. Speaker:- It does not look nice.

(Interruptions)

that is not the subject where I can permit.

Sri Ch. Vidyasagara Rao:- I would like to draw the attention of the Minister.

(Interruptions)

Mr. Speaker:- How can he say?....

(Interruptions)

Sri M. Narasimha Reddy:- Go and discuss with the district Collector. We have taken measures....

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు ప్రాధాన్యతను గుర్తించండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ప్రతీది ప్రాధాన్యత ఉండేదే. You are taking much liberty - it does not look nice - అవసరం అనుకుంటే మీరు నాకు వ్రాసి పంపించండి. సమాధానం చెప్పే అవసరం లేదు, నోట్ చేసుకున్నారు.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- అయన సమాధానం చెప్పారు. ప్రపంచ బ్యాంకు అంటున్నారు. దీనికి బడ్జెట్‌లో పెట్టారు.

శ్రీ కె. రాములు (ఇబ్రహీంపట్నం):- అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం రవాణా శాఖామాత్యులకు సంబంధించినది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్.టి.సి. బస్ డిపోలో 30 డొక్కు బస్సులు ఉన్నాయి. అందువల్ల ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతోంది. గత అసెంబ్లీలో కూడా ఇది ప్రస్తావించినా ఏ విధమైన మార్పు జరగలేదు. కొత్త బస్సులు వేయలేదు. దయచేసి ఈ డొక్కు బస్సులను మార్చి కొత్త బస్సులను వేసి ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా సౌకర్యం కలుగజేయాలి. నా కానిస్టిట్యుయన్సీలో మహేశ్వరం మండలంలోని మంచంపల్లి గ్రామానికి చార్‌మినార్ బస్ డిపో నుంచి బస్ వేయాలని రిప్రజెంట్ చేశాము. దానిని నిర్లక్ష్యం చేస్తున్నారు. అదే విధంగా నాగిరెడ్డిపల్లి నందుపల్లి గ్రామాలు ప్రైవేటు వాహనాలు తిరిగే గ్రామాలు. కొత్తగా ఈ గ్రామాలకు బస్సులు వేయాలి. ఆర్.టి.సి. బస్సులు వేయాలి. ఇబ్రహీంపట్నం బస్ డిపోకు కొత్త బస్సులు వేసి ప్రయాణీకులకు సౌకర్యం కల్పించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

Mr. Speaker:- You have got certain norms.....

Minister for Transport (Dr. M.V. Mysoorareddy):- Sir, I will take note of those things, now itself and try to look into them. ఈ సంవత్సరం ఆర్.టి.సి. 500 బస్సులు తీసుకుంటున్నారు. ఆ డిపోకు కూడా కొన్ని బస్సులు ఇస్తారు.

శ్రీ డి. చినమల్లయ్య:- నేను ప్రస్తావించే విషయం ఎక్సయిజ్ శాఖా మంత్రిగారికి సంబంధించినది. ప్రభుత్వం సారాయి నిషేధించినందులకు మేము, మా పార్టీ వారు మీకు కృతజ్ఞతలు తెలిపాము. అదే సందర్భములో సారాయి వ్యాపారములో పనిచేస్తున్నటువంటి వారు లక్షలాది మంది ఉద్యోగులు వారి యొక్క జీవనభృతి కోల్పోయి బజారులో పడ్డారు. ఈ రోజు కూడా ఒక పది వేల మంది హైదరాబాదు, రాజధాని నగరంలో ఊరేగింపు జరుపుతున్నారు. అందులో అవసరం అనుకున్నటువంటి వారిని, అర్హత ఉన్న వారిని, చదువుకున్నటువంటి వారిని, వేలాది మంది నిరుద్యోగులు అయిన యువకులు వారి కుటుంబాలను ఆదుకోలేక పూర్తిగా బజారులో పడ్డారు. ప్రభుత్వ ఎక్సయిజ్ శాఖలో లక్ష మంది కానిస్టేబుల్స్‌ను తీసుకోబోతున్నారు. అందువల్ల వీరిలో అర్హులైన వారిని, చదువుకొన్న వారిని బజారుపాలు కాకుండా వారిని వాటిల్లో భర్తీచేసి వారికి ఉద్యోగావకాశాలు కల్పించి వారికి ఉపాధి కల్పించవలసిందిగా తమ ద్వారా ఎక్సయిజ్ మినిష్టర్‌గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు వెంటనే దీనికి స్పందించి అన్సర్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె· రామిరెడ్డి:– నోట్ చేసుకున్నాను·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:– అధ్యక్షా·····

మిస్టర్ స్పీకర్:– మీరు ప్రతి దానికి మాట్లాడతారు· మళ్ళీ అవకాశం రాలేదంటారు· You sent it.....

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటులో 5 వేల మందిని రిక్రూట్ చేసుకోబోతున్నారని చెపుతున్నారు· వీరందరిని వాటిల్లో తీసుకోమంటున్నాము· So that they can control the illicit liquor also.

Sri K. Ram Reddy:- Noted Sir.

Mr. Speaker:- Mr. Krishnaiah, on everything and everyday you want to speak. You send it. కృష్ణయ్యగారు, ప్రశ్నలు అడిగే కాలేదనే కదా· అదే కదా మీ గ్రీవెన్స్·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):– మీరు ఆ రకంగా కోపానికి వస్తే మాకు చాలా ఇబ్బంది·

మిస్టర్ స్పీకర్:– నాకు కోపం ఉంటే మంచిగానే ఉండును·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:– నేను మాట్లాడే విషయం లేబర్ శాఖామాత్యులకు సంబంధించినది· విజయనగరములో ఉన్నటువంటి జూట్ మిల్లును జూలై 1, 1993 నుంచి మూసేసారు· దీని మీద అనేక పర్యాయాలు రిప్రజెంట్ చేయడం జరిగింది· అయితే గవర్నమెంటు వెంటనే లే ఆఫ్‌ను ఎత్తివేసి మిల్లును ఓపెన్ చేయమని చెప్పడం జరిగింది· కాని యాజమాన్యం లాకౌట్‌ను ఎత్తివేయకుండా అదే రకంగా కొనసాగిస్తున్నారు· అందులో ఉన్నటువంటి దాదాపు ఆరు వేల్ మంది కార్మికులు, అక్కడ 30 వేల మంది ప్రజలు గత ఆరు నెలలుగా, 180 రోజులుగా ఆకలితో మలమల మాడిపోతున్నారు· ఈ రోజు హైదరాబాదు నగరములో 10 వేల మంది కార్మికులు ప్రదర్శన చేస్తున్నారు· ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చినా యాజమాన్యం దానిని అమలుజరపడం లేదు· ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నదో లేబర్ మినిష్టరుగారు చెప్పాలి·····

మిస్టర్ స్పీకర్:– వారు రిప్రజెంట్ చేయడానికి ఇప్పుడే వస్తున్నారు· Let me look into it. I have given permission to them.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఈ సభ ప్రారంభం అయినప్పటి నుంచి జీరో అవర్‌లో మూడుసార్లు వచ్చింది· వస్తే మంత్రిగారు నోట్ చేసుకొని రేపు చెపుతాము రేపు చెపుతాము అంటున్నారు· ఈ రేపు ఎప్పటిదాకా ఉంటుంది·

Mr. Speaker:- You must respond immediately ఇమ్మీడియేట్‌గా మనము కొడ్నిగా ఫీల్ చేయాలి కదా!

శ్రీ కె లక్ష్మీనారాయణ:- జీరో అవర్‌లో సమాధానం చెప్పే సాంప్రదాయం లేదు కాబట్టి మొన్న శుక్రవారం·····

శ్రీ కె· విద్యాధరరావు:- సాంప్రదాయం లేదు అని అనవద్దు· అనేక పర్యాయాలు వర్క్ జరిగింది· వారు చెప్పాలని చెప్పిన సందర్భాలు ఉన్నాయి· సాంప్రదాయం వరకు ఉంది· అది కొంతమంది పాటించడం లేదు, దురదృష్టం·

శ్రీ కె· లక్ష్మీనారాయణ:- వారందరు పెద్దలు నా ఛాంబర్‌కి వస్తే ప్రభుత్వపరంగా ఏమి చర్యలు తీసుకున్నది నేను చెప్పాను· ఇప్పుడు నోట్ చేసుకున్నాను· ప్రభుత్వపరంగా తీసుకోవలసినటువంటి చర్యలు అన్నీ తీసుకుంటున్నాము·

మిస్టర్ స్పీకర్:- ఏక్షన్ తీసుకొని మళ్ళా నాకు రెస్పాన్స్ ఇవ్వండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు (కుప్పం):- ఇది మీ దృష్టికి తెస్తున్నాను· ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ· ఎందుకంటే ఇది చాలా సార్లు మనము చర్చించుకున్నాము· ఈ రోజున నెల్లూరు జిల్లాలో దూబగుంట మహిళలు ఎవరైతే ఉద్యమం చేశారో దానికి సారా ప్రొహిబిషన్ పెట్టించారు· అది కాంగ్రెస్ పార్టీ వారికి మాత్రం వారి పంట పండినట్లు అయిందని తెలియజేస్తున్నాను· ఎందుకంటే రాష్ట్రం మొత్తం మీద కల్లు సారా, దొంగ సారా విచ్చలవిడిగా ప్రవహిస్తూ ఉంది· ఈ విషయాన్ని ఈ అసెంబ్లీలో అనేక సందర్భాలలో మేము ప్రభుత్వ దృష్టికి తెచ్చాము· అయినా కూడా ఫలితం మాత్రం లేకపోయిందని మీకు తెలియజేస్తున్నాను· నిన్ననే హిందూపూర్‌లో, హిందూపూర్ టౌన్ కాంగ్రెస్-ఐ ప్రెసిడెంట్ అయిన జె· వెంకటస్వామి ఇంటిలో సుమారు లక్ష రూపాయలు విలువ చేసే దొంగ సారాని ఎస్·పి· స్వయముగా రెయిడ్ చేసి పట్టుకున్నారు అని మీకు తెలియజేస్తున్నాను· అయితే లక్ష రూపాయల స్టాక్ పట్టుకుంటే హైదరాబాదు నుంచి పై వారి నుంచి మంత్రులు ఫోన్‌లు చేసి ఈ కేసును ఏ విధంగా అయినా ఎత్తివేయ్యాలని చెప్పి ప్రయత్నం చేస్తున్నారని నేను మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను· ఇది వాస్తవమని చెప్పి తెలియజేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:- మీరు వాస్తవమని చెప్పారు, వారు కనుక్కోవాలి కదా!

శ్రీ కె· రామిరెడ్డి:- వేగిగా ఇలాంటివి ఈ విధంగా చెప్పడం మంచిది కాదు· అది రూల్స్‌లోకి వోయింది· మంత్రులు ఫోన్ చేశారు అంటే ··· It is not at all correct.

మిస్టర్ స్పీకర్:- మంత్రులనే కాదు···

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మీరు పెరిష్ చేయండి· ఈ వెంకటస్వామి అనే అతను ఆ డిల్లా మంత్రికి ఫాలోయర్ అని చెప్పి మీకు తెలియజేస్తున్నాను· దానిని కూడా మీకు తెలియజేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఫాలోయర్ అయితే చేయమని అన్నట్లు కాదు కదా, మంత్రులు···

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వినండి· ఈ రోజు రాష్ట్రములో జరుగుతున్నది ఈ అసెంబ్లీలో చాలాసార్లు చర్చించాము· నిన్ననే మంత్రిగారు చెప్పారు· చిత్తూర్ కొండలోని శశిభూషణ్‌రెడ్డి అనే అతను *** బ్రదర్ అని మేము ఆరోపించాం· కాని మంత్రిగారు మాట్లాడేటప్పుడు ఆయన బ్రదర్ కానేకాదని స్పష్టం చేశారు· మేము ఫాలెండ్ చేస్తున్నాం, ఆయన స్వంత బ్రదర్ అని కూడా మీకు తెలియజేస్తున్నాను· మరొక విషయం ఏమిటంటే రవీంద్రారెడ్డిగారు స్టేట్‌మెంట్ ఇచ్చి నాలుగు రోజులు కూడా కాలేదు· నేను మీ ద్వారా తెలియజేసేది కల్తీసారా, దొంగసారా అమ్మే వారు మా పార్టీలో లేరు, తెలుగు దేశం పార్టీలో ఉన్నారని, దానికి సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ వారి వద్ద ఉందని ముఖ్య మంత్రిగారు అసెంబ్లీలో చెప్పడం జరిగింది· అందువల్ల నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను, ఈ రాష్ట్రంలో ఎవరు దొంగసారా అమ్ముతున్నారో, ఎవరు కల్తీసారా అమ్ముతున్నారో తేల్చవలసిన సమయం ఆసన్నమైంది· మీరు మాట మాట్లాడి పారి పోవడం కాదు, ముఖ్యమంత్రిగారు రావాలి····

శ్రీ కె· లక్ష్మీనారాయణ:– ఏమిటండి ఇది? ···· Let me mention it.

మిస్టర్ స్పీకర్:– చంద్రబాబునాయుడుగారూ, మీరు కూర్చోండి· నేను కూడా చెపుతున్నాను, దీనిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలి· దొంగసారాతో ఏ పార్టీవారికి సంబంధం వున్నా చర్య తీసుకోవలసి వుంటుంది· అయితే ఫలానా మంత్రికి సంబంధం వుందని పేరు పెట్టి – యూ కెనాట్ సే ఇట్· ఎవరు ఉన్నా తప్పక ప్రభుత్వం చర్య తీసుకోవలసి వుంటుంది···

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– తీసుకోవడం లేదు·····

మిస్టర్ స్పీకర్:– తీసుకొంటుంది, You cannot say it. They are saying about it.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ముఖ్యమంత్రిగారిని రమ్మనండి·····

మిస్టర్ స్పీకర్:– ముఖ్యమంత్రిగారిని రమ్మనేది ఎవరికీ వద్దండి, ఆయనకు పని లేదు ఇక్కడ, ఆయన హెడ్‌క్వార్టర్స్‌లో లేరు, నా పర్మిషన్ మీద వెళ్ళారు, మీరు ఇట్లా చేయడం బాగా లేదు· అనుమానపడుతూనే మీకు ఆఖరికి అవకాశం ఇచ్చాను···

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఆయన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ····

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్షా, మద్యపాన నిషేదాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది· పార్టీలతో సంబంధం లేకుండా ఎవర్నైనాసరే ఇల్లీగల్ యాక్టివిటీస్‌లో ఇండల్జ్ అవుతే తప్పకుండా ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకొంటుంది· అంతేతప్ప దీనికి పార్టీ ప్రయోజనాలకు ఉపయోగించుకొనడానికి ఆధారాలు లేని ఆరోపణలు చేయడం న్యాయం కాదు· మంత్రుల నుంచి టెలిఫోన్స్ పోతున్నాయి అనేది రికార్డులోంచి తొలగించాలి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా,···

Mr. Speaker:- The matter is over. Now close it and you must also come to rescue.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):– అధ్యక్షా *** తమ్ముడు అని పేరు పెట్టి చెప్పారు·····

మిస్టర్ స్పీకర్:– *** పేరు చెబితే నేను వారి పేరు రికార్డ్‌లోకి పోకుండా చూస్తాను·

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– చెప్పనివ్వండి సార్ ఆయనను *** ఆయన ఇష్టం వచ్చినట్టు మాట్లాడి మంత్రుల పేర్లు, ఎం·ఎల్·ఏ·ల పేర్లు చెబితే ఎట్లా? ఆయన చెప్పినదానిని రికార్డ్‌లోంచి తీసివేయండి·····

మిస్టర్ స్పీకర్:– ఆయన (శ్రీ శేషురెడ్డి) మాట్లాడితే ఇంతకుముందు ఇటు పేరు (శ్రీ చంద్రబాబునాయుడు) మాట్లాడింది కూడా రికార్డులోకి పోతుంది· అలాకాకుండా నేను రికార్డులోంచి తొలగిస్తానని అన్నాను· రికార్డులోంచి తొలగిస్తాను అంటే మీరు తీసివేయండి అంటున్నారు· తొలగించడం ఇన్నా, తీసివేయడం అన్నా ఒకటే, 'తొలగించడం' అనే పదులు 'తీసివేయడం' అనే పదం వాడాలా? ఇక ఎవరి పేరు ఎత్తకండి· ప్రభుత్వంలో ఎవరు ఉన్నా ఇలాంటివి జరిగితే – ఏ పార్టీకి చెందినవార్నైనా వారిపై చర్య తీసుకోవలసిన ధర్మం ఉంది····· Why do you bother about all those things. I have already said.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– సర్·····

మిస్టర్ స్పీకర్:– ఐ హోప్ ఆల్‌రెడీ సెడ్, దానికన్నా ఎక్కువ పోయేదిలేదు··

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్· వంద్రబాబునాయుడు:– సమారు 600 కోట్ల రూపాయలమేరకు రాష్ట్ర ఆదాయానికి గండిపడింది· వచ్చే ఆదాయం ఎంతా ***

(అధికార పక్షం గౌరవ సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:– *** అనేది రికార్డులోకి పోదు ఏ పార్టీవారు చేసినా చర్య తీసుకోవలసి వుంటుంది····

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– సర్····

మిస్టర్ స్పీకర్:– నేను రికార్డ్లోకి పోదు అన్నాక ఎందుకమ్మా ఇట్లా?···

శ్రీ ఎన్· వంద్రబాబునాయుడు:– అధ్యక్షా·····

మిస్టర్ స్పీకర్:– మీరు లీడర్ ఆవర్ను ఇట్లా పాడుచేస్తున్నారు. నేను ఏమీ చెప్పదలచుకోలేదు····

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, మేము ఏది మాట్లాడినా, కేసు వివరాలతో చెప్పినా మీరు రికార్డులోకి పోదు అంటున్నారు····

మిస్టర్ స్పీకర్:– నేను అనలేదు. మీరు పేర్లు చప్పి జేబులు నిండాయి అన్నా. మంత్రుల పేర్లు తేసినా, జేషిరెడ్డిగారి పేరు తేసినా – ఇలాంటివి రికార్డులోకి పోవు అన్నాను· కాని మీరు చర్య తీసుకొమ్మని అన్నదాని గురించి నేను ఏమీ అనలేదు ఇప్పుడు తక్షణం చర్య తీసుకొని 24 గంటలలో రిపోర్ట్ ఇయమన్నాను·· I have instructed them to produce the information for the action taken within 24 hours.

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి "తెలుగుదేశం వారు దొంగలు" అని అంటే మీరు అదే రూలింగ్ ఎందుకు ఇవ్వలేకపోయారు?·····

మిస్టర్ స్పీకర్:– అలాంటిది ఉంటే నేను రికార్డులోంచి తొలగించడం కాదు, మీరు ఏమన్నారంటే ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత మేము అడిగి తెలుసుకొంటామంటే మీ ఇష్టం అని అన్నాను·····

శ్రీ కె· విద్యాధరరావు:– పేపర్లో వచ్చింది, మీరు రికార్డులో మాడండి ···

మిస్టర్ స్పీకర్:– పేపర్లో వచ్చింది అంటే పేపర్లో వచ్చినాక ఏమి జవాబు చెబుతారు?·····

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, "రికార్డులోకి పోదు" అనే మాటలలో రికార్డు సృష్టించి ఈ సెషన్ ఈ మాటతో గిన్నిస్ బుక్‌లోకి ఎంటర్‌కావడానికి ప్రయత్నం చేయకుండా ఉభయులకూ ఒకే న్యాయం జరగాలి. వారు నిరాధారమైన ఆరోపణలు చేస్తే....

మిస్టర్ స్పీకర్:- ఎవరివి అయినా ఆరోపణలు పోవు.....

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు చేస్తే ఎలా చేశారు.....

మిస్టర్ స్పీకర్:- వారు వచ్చాక అడగండి....

శ్రీ కె. విద్యాధరరావు:- వారు వస్తే కదా అడగడానికి....

మిస్టర్ స్పీకర్:- వారు వస్తారు, ముఖ్యమంత్రిగారు అన్నప్పుడు 160 కార్యక్రమాలు ఉంటాయి, వారు నా పర్మిషన్‌తో వెళ్ళారు....

శ్రీ కె. విద్యాధరరావు:- దీనికి సమాధానం చెప్పవలసివస్తుందని వెళ్ళిపోయారు...

శ్రీ కె. ధర్మారావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిరోజూ వస్తున్నారు, కాని ప్రతిపక్ష నాయకుడే ముహం తప్పించి సభలో లేకుండా పోతున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రతిరోజూ సభకు వస్తున్నారు, హ్యాండిక్యాప్‌లో పాల్గొంటున్నారు వారి ఆరోపణకు ఆధారం లేదు. అన్‌పార్లమెంటరీ, బేస్‌లెస్ ఎలిగేషన్స్ చేసి సభ యొక్క గౌరవాన్ని తగ్గించే రీతిలో సభ్యులు ప్రవర్తించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, తమరు రికార్డులోంచి తొలగించి ఒకవేళ మా నోరు మూయగలరేమో కాని లోకం నోరు ఎట్లా మూయిస్తారు?....

మిస్టర్ స్పీకర్:- అందుకనే ఎంక్వయిరీ వేయమన్నాను ...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఏ జిల్లాలో ఎవరు అమ్ముతున్నారో వారికి తెలుసుకదండీ? వారి సంగతి చెప్పాలి కదా?.....

మిస్టర్ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ, నేను ఒక విషయం చెపుతున్నాను వినండి. ప్రపంచం గుడ్డిది కాదని మనకు తెలుసు. మనం ఏమి మాట్లాడినా, మాట్లాడకున్నా మన విషయం ప్రజలవేతిలో ఉందనేది మీరు ఒప్పుకొంటారు. కనుక రికార్డులోంచి తొలగించినంత మాత్రాన అన్యాయం జరిగే దిక్కుగా ఏ ప్రభుత్వం చేసినా, ఎవరు చేసినా ప్రజలు ఓర్చరు. ప్రజల్ని తెలివితక్కువ అని అనుకోవద్దని చెపుతున్నాను.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రజలు తుది తీర్పు చెపుతారు. మనం ఏమి చెప్పినా.....

మిస్టర్ స్పీకర్:- అందువల్ల మనం విజ్ఞత మీద కూడా పడిచిపోతే సమస్యలు కొన్ని ఉంటాయని మళ్ళీ అంటున్నాను....

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ప్రజల నోరు మూయలేం కదా మనం?·····

మిస్టర్ స్పీకర్:– అందుకనే అంటున్నాను, ఏదీ అవసరం లేదు, నేను చెప్పేది వినండి·····

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తెలుగుదేశం వారిని అంటే····

శ్రీ పి· జెషిరెడ్డి:– అధ్యక్షా,·····

మిస్టర్ స్పీకర్:– మీరు మాట్లాడితే ఇంతకుముందు వారు చెప్పింది కూడా రికార్డ్ లోకి పోతుంది, మళ్ళీ నన్ను అనవద్దు· నేను రికార్డ్‌లోంచి తొలగించాలని చెప్పినా కూడా మళ్ళీ మాట్లాడితే ఏం చేయాలి· నేను రికార్డ్‌లోంచి తొలగించాను· Somebody should explain him. I cannot explain.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ప్రజలు మనను ఎన్నుకొన్నారు, మనం ఏ సమస్యల మీద స్పందిస్తున్నామన్న విషయం కూడా చాలా ప్రధానమ్మంది· మీరు ఎజెండాలో ఒక అంశం పెట్టారు· రిపోర్టు పెట్టారు· చంద్రబాబునాయుడుగారు రాష్ట్రం లోని ఇల్లిసిట్ లిక్కర్ గురించి మాట్లాడారు, నేను దానిలోకి పోవడం లేదు· I am not accusing anybody. With your permission I am mentioning and I am not deviating the facts. There are terms and references. They are on the records.

Mr. Speaker:- You are not doing anything.....

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– దీనిని మీరు కూడా తేలిగ్గా అనుకోనడానికి వీలు లేదు· సారా దుర్ఘటనపై కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ రిపోర్టును శాసనసభలో ఉంచాం· అందులో కడప జిల్లాలోని కొండాపూర్ మండలంలో 27-11-93న జరిగిన సారా దుర్ఘటనలో 10 మంది చనిపోయారు· పి·వి· రంగారెడ్డిగారు చాలా వివరంగా ఇచ్చారు, వారు రెకమండేషన్స్ చేశారు· అయితే అసలు సారా ఎక్కడ తయారవుతుందన్న అంశాన్ని, పోలీసు ఇన్వెస్టిగేషన్ గురించి ఏమీ చెప్పలేదు· మధ్యపాన నిషేధాన్ని పెంచినే అమలు చేయాలని మాత్రం చెప్పారు· రాష్ట్ర ప్రభుత్వం, రోశయ్యగారు, మీగతా మంత్రులు హార్డ్‌గా కట్టుబడి ఉన్నారు, మధ్యపాన నిషేధాన్ని హార్డ్‌గా అమలు చేయడానికి కొన్ని ప్రయత్నాలు చేస్తున్నారు· కాని మేము అనేది రవీంద్రారెడ్డిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు, దాని బర్డన్ ఆఫ్ రెఫరెన్స్·····

మిస్టర్ స్పీకర్:– ఇందాకా రాఘవరెడ్డిగారు చేసినప్పుడు మనకు బుద్ధి చెప్పేవారు ఉన్నారని చెప్పాను· ఇక రెండవది ఏమిటంటే 24 గంటలలోగా క్లారిఫై చేయమని చెపుతున్నాం· మళ్ళీ మీకు ఎందుకు? రాఘవరెడ్డిగారూ, నేను హోం మినిస్టర్‌గారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము కాబట్టి మళ్ళీ మాట్లాడవలసిన పని లేదు·····

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– 24 గంటలలో రిపోర్టు ఇవ్వండి, మేము ఒప్పుకొంటాం. అయితే ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని గురించి చెప్పవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్:– దెవిల్ డు పితిన్ 24 అవర్స్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– చాలా అలిగేషన్స్ ఉన్నాయి.....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– మీకు ఏమి కావాలి?...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రతి రోజు అంటున్నారు ఇు డె యు గొ ఇు ది రిపోర్టు. టొటల్ వొ్రపొబిషన్ చేయాలని చెప్పుతుంటే .. యు ఆర్ నాట్ ఇంప్లిమెంటింగ్.

మిస్టర్ స్పీకర్:– దాని మీద యాక్షన్ తీసుకొమ్మని చెప్పాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– బరమ్స్ ఆఫ్ రిఫరన్సెస్‌లో పేర్చండి....

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– తమ ద్వారా మనవిచేసేది ఏమిటంటే, వ్యక్తుల పేర్లు చెప్పవద్దని, నోటీసు యివ్వకుండా చెప్పకూడదని, యిప్పుడు పార్టీ పేరు చెప్పినా సందర్భంలో కూడా తీసివేయడం సర్దింది కాదు. ఫలానా పార్టీకి చెందింది అని చెప్పడంలో తప్పు ఏమీ లేదు. అంతవరకు రికార్డులో వుంచవలసింది.

మిస్టర్ స్పీకర్:– ఏ పార్టీ వారైనా...

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– వ్యక్తుల పేర్లు వుంచవద్దు;

మిస్టర్ స్పీకర్:– కాంగ్రెస్ పార్టీ వారి పేటులు అని కాదు. కొన్ని పార్టీలు పేర్లు ఎవరు అయినా ఎంక్వయిరీ చేసి చెప్పమన్నాను. సభ్యులు మర్చిపోవద్దు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– మొన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్న సందర్భంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అని అన్నారు. పార్టీకి చెందింది అని అన్నారు. అది ఉంచారా? తీసివేశారా? అది ఉంచినట్లయితే యిది వుంచండి?

మిస్టర్ స్పీకర్:– ర్నెట్ – ర్నెట్ – దట్ మ్యాటర్ యీజ్ ఓవర్.... 24 గంటల్లో చేయమని చెప్పాను. దానికి కూడా అయాం సారీ రెస్పాన్సిబుల్ – నేను ఎట్లా చెప్పాలి? మీరు అడిగిన దానికి స్పందించి చెప్పితే, మళ్ళీ దాన్ని మాట్లాడతామంటె ఎట్లా? మీరు చెప్పిన దానికి చెప్పాను.

శ్రీ ఎ. ధర్మారావు:– వొ్రపొబిషన్ ఇంప్లిమ్యూస్ చేయాలని మహిళలు మరియు అన్ని జాతీయ పార్టీలతోటి మాట్లాడిన తరువాతనే – దాని పర్యవసరాలు కొంచెం జాగ్రత్తగా

పరిశీలించి, యిది పూర్తిగా ... ఏయాలా వద్దా అని ఆలోచించడం జరిగింది; ఎందుకంటె యిదివరకు ఒకసారి వ్యెఫల్యం చెందింది; మళ్ళీ వ్యెఫల్యం చెందకూడదనే భయంతో కొంచెం తటపటాయించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. వ్యాపిటిషన్ ఇంప్లీమ్యూస్ చేయడంలో పర్‌ఫెక్ట్‌గా సక్సెస్ చేయలేమని, హామీ ఇవ్వలేమని, చేయలేకపోవడం అనే భయంతో ఎంత ఆందోళన వచ్చినప్పటికీ కొంత తటపటాయించడం జరిగింది. ఫుల్ సక్సెస్ చేయాలని పూర్తిగా ప్రభుత్వానికి వుంది. సక్సెస్ చేయడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నాము. దాంట్లో వ్యాపిటిషన్ పెట్టాలని ఆందోళన చేసిన పార్టీలు సహకరిస్తే బాగుంటుంది. ఆ రోజున పెట్టాలని ఆందోళన చేసి, యీ రోజు ఫెయిల్ అయితే బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో ఆరోపణలు చేయడం న్యాయం కాదు.

(ఇంటరప్షన్)

కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి యీ వ్యాపిటిషన్‌ను పూర్తిగా అమలు చేయాలనే చిత్తశుద్ధి ఉన్నది. ఆ ప్రయత్నం చేస్తున్నాము. ఎవరు అయినా, వ్యక్తులు ఏ పార్టీకి చెందినా ఎవరు అయినాసరే ఇల్లీగల్‌గా అర్ ఎక్విపిటీస్‌లో వొల్లాంటె తప్పనిసరిగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. దానికి, పేర్లు, ఇంటర్‌ప్రిట్ చేసి బురద చల్లడం, వ్యాపిటిషన్ అదుర్దాతో, హడావిడిగా చేయడం, యీనాడు ఫెయిల్ అయిందని ప్రభుత్వం మీద బురద చల్లడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు; న్యాయం కాదు. సక్సెస్ కావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎవరు అయినా తీసుకొని అయినంటె, బంధువులు, కుల మతములతో నిమిత్తం లేకుండా కఠినమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. ముఖ్యమంత్రిగారు యిదివరకే ప్రకటించారు. యిది సక్సెస్ కావడానికి సభ్యులు సహకరించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మ్యాటర్ యీజ్ ఓవర్– యిప్పుడు ఏది అయితే ఆరోపణలు వచ్చాయో ఏ పార్టీ అయినా, ఎవరు అయినా ఏక్షన్ తీసుకొని చెప్పవలసిన ధర్మం వున్నది. అయాం నాట్ రెస్పాన్సిబుల్ ఇఫ్ ఎనిబడి స్పీక్స్ ఆన్ యిట్. నేను చెప్పిన దాని మీదు 24 గంటల్లో చెప్పలేకుంటే నాకు సంబంధంలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– 24 గంటలు కాదు; 120 గంటలు అయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– యిదే హౌసులో ముఖ్యమంత్రిగారు మాట్లాడే టప్పుడు 'తెలుగుదేశం వారు అంతా కూడా దొంగసారా' అంటే అది మాత్రం రికార్డులో వుంచారు; కాంగ్రెసు వారి పేరు చెప్పితే వోదని ఎక్సపంజ్ చేస్తే యిది న్యాయమా? మీరు సభ్యుల హక్కులను కాపాడవలసిన ధర్మం మీ పై వున్నది.

మిస్టర్ స్పీకర్:– కాపాడుతున్నాను కనుకనే నడుస్తున్నది.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రాష్ట్రం మొత్తం, ప్రజలందరూ ఛాన్స్ యిస్తున్నారు అదే సభానాయకులు మాట్లాడితే, ముఖ్యమంత్రిగారు మాట్లాడితే.....

మిస్టర్ స్పీకర్:– మళ్ళీ మళ్ళీ చెప్పితే అది కూడా ఒప్పుకోను.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము చెప్పితే రికార్డులోకి పోదు. ఏమి న్యాయం?

మిస్టర్ స్పీకర్:– యాక్షన్ తీసుకోవాలని ఇన్స్ట్రక్షన్స్ యిచ్చాను. తరువాత ఇంకా మీరు మాట్లాడకూడదు దాని మీద. మళ్ళీ 24 గంటలు మాట్లాడుతుంటే; నేను రెస్పాన్సిబుల్ కాదు.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అన్ని పార్టీలు కోఆపరేట్ చేయాలని మంత్రిగారు శ్రీ ధర్మారావుగారు చెప్పారు. మేము సిద్ధంగా ఉన్నాం. మంత్రిగారు ఆలోచించాల్సింది యీ రోజు రాష్ట్రంలో మొత్తం దొంగసారా తయారు చేసిన వారు పట్టుబడినవారు మీ పార్టీ వారు అని సెపరేట్ చేయండి. మీకు సిన్సియారిటీ కావాలి, చిత్తశుద్ధి వుండాలి, అది వుంటే టోటల్ ప్రొహిబిషన్ తప్పకుండా నిర్వహించండి. ఇంప్లిమెంటేషన్ చేయగలుగుతామని తెలపండి. రవీంద్రారెడ్డిగారు స్టేట్‌మెంటు యిచ్చి 5 రోజులు అయింది. నేను ముఖ్య మంత్రిగారితో కోరుతున్నాను – లెటర్ పెట్టారో, ఆ లెటర్ కూడా ఎంక్వయిరీలో కూడా బరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో పెట్టండి? మొత్తం వాస్తవాలు బయటకు వస్తాయి. అది చేయాలని డిమాండు చేస్తున్నాను. అది కాకుండా చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– టీరో అవర్....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మూడు రోజుల నుంచి చెప్పుతున్నారు. ముఖ్య మంత్రిగారు వస్తే అడుగుతామన్నారు. ఆయన రావాలని, హౌస్ వాంఛితం, మీ గౌరవం కోసం క్వశ్చన్ అవర్ జరగాలని గమ్మున కూర్చున్నాం. క్వశ్చన్ అవర్ అయి పోయింది. ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోయారు. యిది ఎక్కడి న్యాయం అండి. ***

మిస్టర్ స్పీకర్:– యూట్ డజ్‌నాట్ గో టు రికార్డు. నా పర్మిషన్ తీసుకున్నారు. మీటింగుకు పోయారు.

శ్రీ కె. విద్యాధరరావు:– రూలింగు యివ్వండి.....

మిస్టర్ స్పీకర్:– నేను టీరో అవర్‌లో అంతకన్నా ఎక్కువ పోనిచ్చేప్రశ్న లేదు. మీ యిష్టం వచ్చినట్లు మాట్లాడతామంటే నేను ఒప్పుకునేది లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– గవర్నమెంటుకు సూచన. ప్రొహిబిషన్, సుప్రీం కోర్టు సిటింగు జడ్జితో సెషల్ కోర్టు కాన్స్టిట్యూట్ చేయమనండి. దొంగసార కమీషన్‌కు రెఫర్‌చేసి ఏక్షన్ తీసుకోండి. మొత్తం దొంగసార ఆగిపోతుంది. దీనికి ప్రభుత్వం సిద్ధంగా వుందా అని అడుగుతున్నాను. సిన్సియారిటీ వుందా? నిజాయితీ వుంటే మీరు చేయండి? మేము సహకరిస్తాము.

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎ. ధర్మారావు:– ప్రతిపక్షాలు, యితరులు ఎవరు అయినా గాని డిమాండు చేసినా ముఖ్యమంత్రిగారు యీ సంఘటనపై స్పందించి వివరంగా జుడిషియల్ ఎంక్వయిరికి ఆర్డర్ చేశారు. ఎంక్వయిరీ జరుగుతున్నది. హైకోర్టు, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి అనడం దీనికి అందం లేదు. ఆల్ ఇండియా చీఫ్ మినిష్టర్స్‌తో, చీఫ్ జస్టిస్‌తో ప్రధాన మంత్రిగారు ఒక కాన్ఫరెన్సు కన్వీనచేసినప్పుడు అందులో ఒక తీర్మానం చేశారు సిట్టింగు జడ్జిస్‌ను యీ ఎంక్వయిరీస్‌కు సేవ్ చేయడానికి లేదని అన్నారు. అనవసరంగా వ్యాసి, కరెస్పాండెన్సు చేసి కాలక్షేపం అవుతుందని, త్వరగా ఎంక్వయిరీ జరగవలసి వుండి కాబట్టి, ప్రభుత్వపరంగా ఆలోచించి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రిగారు చర్య తీసుకున్నారు. ఎంక్వయిరీలో టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌స్ ఆలోచించి చేర్చారు. రవీంద్రారెడ్డిగారి విషయం అంటే, ముఖ్యమంత్రిగారు, మా పార్టీ వారు, ఒకరి మీద ఒకరు స్పర్ధల వల్ల ఆరోపణలు చేసుకున్నారు. ఆ ఆరోపణలు ఆధారంగా చేసుకుని వారు రాజకీయం చేస్తామని అనుకుంటె *** పట్టుకుని గోదావరి యీదినట్టే – ఎప్పుడో మునిగిపోతారు గాని. పరిశీలిస్తాము. ఇంతటితో విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఒక నిముషం.

మిస్టర్ స్పీకర్:– నేను ఎలా చేయను. *** అనే పదం నేను ఎలా చెయను.

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, అది అన్‌పార్లమెంటరీ కాదు.

మిస్టర్ స్పీకర్:– అది అన్‌పార్లమెంటరీ కాకపోయినా, ఎవరయినా సభ్యులకు బాధ కలిగించేవిగా వుంటే అటువంటి పదాలను రికార్డుల నుండి తొలగిస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, అందరం సహకరిస్తేనే నిషేదం అమలు జరుగుతుంది. ఏది ఏమీ అయినప్పటికీ ముఖ్యమంత్రిగారు మేము అడగకుండానే చేసేది చేశారు. అందుకు అభినందనలు. మేము సిట్టింగ్ జడ్జి కావాలన్నాము. వారు కుదరదు అంటున్నారు అందులో నుండి కొంతమందిని ముందే ఎగ్జామ్ చేశారు. చీఫ్ మినిష్టరుగారిని ఎప్పుడంటే అప్పుడు. ఎక్కడ పడితే అక్కడ అడిగే హక్కు మాకు వుంది. వదిలిపెట్టేది లేదు. ఫలానా వారికి సంబంధం లేదు అని వారు అనడం న్యాయం కాదు. ప్రొపొబిషన్ సందర్భంలో అయితేనేమి, పరస్పర ఆరోపణల వల్ల అయితేనేమి యిద్దరు మంత్రులను తీసివేశారు. ఎవరయితే ఎంక్వయిరీ వేశారో, వారే ఫలానా వారికి సంబంధం లేదు అనీ చెప్పడం న్యాయం కాదు. టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ తెలుపవలసిందిగా మేము అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్:– ఎన్నిసార్లు సమాధానం యిచ్చినా మీకు తృప్తి లేదు. జీరో అవర్‌లో యింతకంటే సమాధానం రాదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మా అభిప్రాయం కూడా వినండి.

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- సీనియర్ సభ్యుల్నె వుండి మీరు టైమ్ వేస్ట్ చేస్తూ, మరొకవైపు ప్రజలు చూస్తూ వున్నారనడం న్యాయం కాదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, వున్న వాస్తవాన్ని కాదనలేము· ఇక్కడ సమస్య ఏమంటే ఒకరికి సంబంధం వుందని తీసినేశామని వారన్నారు· రెండవ వారు కూడా వున్నారని మేమన్నాము· టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో లెటర్ పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? దాన్ని చేర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము·

Mr. Speaker:- Now the House is adjourned for ten minutes for tea.

(The House then adjourned at 11.43 a.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12·19 గం·లకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రకటనలు

(1) ఉప సభాపతి ఎన్నిక గురించి

Mr. Speaker:- I am to announce to the House that under Rule (8) of the Rules of Procedure & Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the election of the Deputy Speaker will be held at 10.00 A.M. on Wednesday, the 29th December, 1993. The nomination papers shall be delivered to the Secretary at any time between 10.30 a.m. and 5.00 p.m on Tuesday, the 28th December, 1993 either by the Proposer or the candidate nominated.

(2) ప్రభుత్వ లెక్కల సమితి, ప్రభుత్వ రంగ సంస్థల సమితిలో సభ్యుల నియామకాల గురించి

Mr. Speaker:- I am also to announce to the House that today is the last day for the withdrawal of the candidature for the election of Members fell vacant on the Committee of Public Accounts and on the Committee of Public Undertakings with effect from 8.9.93. There is only one nomination of

Madan Mohan Reddy to the Public Accounts Committee and one nomination of Achutha Kumar to the Public Undertakings Committee, received and they are valid. Therefore, they are declared to have been elected unanimously.

సభా సమక్షములో వుంచిన పత్రములు

Mr. Speaker:- Papers that are intended to be laid on the Table of the House are deemed to have been laid on the Table of the House.

1. 31st Annual Report of the A.P. Mineral Dev. Corpn., for the year ended 31.3.1992:

"A copy of the 31st Annual Report on the working and affairs of the Andhra Pradesh Mineral Development Corporation Ltd., Hyderabad for the year ended 31.3.1992 together with the Audit Report with the comments of the Comptroller & Auditor-General of India, thereon, in compliance with Section 619(A) of the Companies Act, 1956."

2. Amendments to A.P. General Sales Tax Rules, 1957:

"Copies of the amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 issued in G.O.Ms.NO. 1001, Rev., dt. 4.11.1993 and G.O.Ms.No. 1165, Rev., dt. 22.11.1993, as required under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957."

3. 37th Annual Report of the A.P. State financial Corpn., for 1992-93:

"A copy of the 37th Annual Report of the Andhra Pradesh State Financial Corporation for the year 1992-93, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956."

4. Audit Report on the Accounts of A.P. State Financial Corpn., for 1991-92:

"A copy of the Audit Report on the Accounts of Andhra Pradesh State Financial Corporation for the year 1991-92, in

compliance with Section 37(2) of the State Financial Corporation Act, 1951."

5. 9th Annual Report of A.P. Electronics Dev. Corpn., for 89-90:

"A copy of the 9th Annual Report of Andhra Pradesh Electronics Development Corporation Ltd., for the Year 1989-90 together with the Audit Report with the comments of the Comptroller and Auditor-General of India, thereon, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956."

6. G.Os issued in respect of Azamabad Industrial Area (Termination and Regulation of Leases) Act, 1992:

"Copies of G.O.Ms.No.240, Ind. & Com. (IF-Cell) Dept., dt. 11.7.1992, G.O.Ms.No. 154, Ind & Com(IF-Cell) Dept., dt. 6.4.1992 issued in respect of the Azamabad Industrial Areas (Termination and Regulation of Leases) Act, 1992, as required under sub-section (8) of Section 21 of the said Act.

7. Amendments to the A.P. Legislative Assembly Members (Free Transit by Railway) Rules, 1975:

"A copy of amendments to the A.P. Legislative Assembly Members (Free Transit by Railways) Rules, 1975 issued in G.O. Ms.No. 406, G.A. (SR) Dept., dt. 24.7.1993 as required under sub-section (3) of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953."

8. G.Os issued in respect of A.P. Essential Services Maintenance Act, 1971:

"Copies of G.O.Ms.No. 435, H.M. & F.W. (L2) Dept., dt. 17.8.1993 and G.O.Ms.No. 436, H.M & F.W (L2) Dept., dt. 17.8.1993, declaring the Medical Shops in the State as essential Services and also prohibiting strikes by Medical Shop Owners in the State for a period of 6 months from 17.8.1993 as required under sub-section (2) of Section 2 of Andhra Pradesh Essential Services Maintenance Act, 1971."

9. G.O.Ms.No. 54, Legislature (MS) Dept., dt. 8.10.1993:

"A copy of G.O.Ms.No. 54, Legislature (MS) Dept., dt. 8.10.1993 as required under sub-section (1) of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953."

10. 55th Annual Report of Nizam Sugars Ltd., for 1993:

"A copy of the 55th Annual Report on the working and affairs of the Nizam Sugars Limited, Hyderabad for the year ended 31.3.1993 and the Audit Report with the comments thereon the Comptroller & Auditor-General of India, in compliance with Section 619(8) of the Companies Act, 1956."

11. Submission of Statements etc., by the Managements of Engineering Colleges:

"A copy of the Rules relating to Accountability of submission of Statement of Balance Sheets and Audit Reports by the Managements of Engineering Colleges issued in G.O.Ms.No. 401, Edn., dt. 28.12.1991, as required under sub-section (3) of Section 99 of the Andhra Pradesh Education Act, 1982."

12. 15th Annual Report of the LIDCAP for 1987-88:

"A copy of the 15th Annual Report of the Leather Industries Development Corporation of Andhra Pradesh Ltd., for the year 1987-88 together with Audit Report, in compliance with Section 619 (A) (3) of the Companies Act, 1956."

13. Report of the Commission of Inquiry into the Liquor Tragedy:

"A copy of the Report of the Commission of Inquiry into the Liquor Tragedy which occured on 27.11.1991 in Kondapuram Mandal, Cuddapah District along with the Memorandum of action taken on the recommendations of the Commission of Inquiry, as required under Section 3 (4) of Commission of Inquiry Act, 1952."

మిస్టర్ స్పీకర్:- మంత్రుల పేరు కాని, వ్యక్తుల పేరు తప్ప పార్టీల వ్యవహారం మాట్లాడుకునే దానిలో ఏ పార్టీకి ఆ పార్టీ సంబంధం అని పత్రికలకెక్కితే ఎలాంటి అభ్యంతరం లేదు· కానీ పర్సనల్‌గా మాత్రం కానీ ఏ పేరు కానీ తెస్తే పత్రికలకు పోవద్దని చెప్పాను·

ప్రభుత్వ బిల్లులు:

(1) 1993, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు·

ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):- అధ్యక్షా, తమ అనుమతితో గౌరవనీయ ముఖ్యమంత్రిగారి తరఫున 1993 ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లును ప్రవేశపెట్టుటకు అనుమతి కోసం ప్రతిపాదిస్తున్నాను·

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1993, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1993."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(3) 1993, హైదరాబాదు నగర పాలక సంస్థల (సవరణ) బిల్లు·

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1993."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

సముద్రంలో చేపలు పట్టుట (క్రమబద్ధీకరణ)
బిల్లు.

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced

(4) 1993, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1993."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(5) 1993, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంస్థల బిల్లు

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Corporations Bill, 1993."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Corporations Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(6) 1993 ఆంధ్రప్రదేశ్ సముద్రంలో చేపలు పట్టుట (క్రమబద్ధీకరణ) బిల్లు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మత్స్య శాఖామంత్రిగారి తరపున "1993, ఆంధ్ర ప్రదేశ్ సముద్రంలో చేపలు పట్టుట (క్రమబద్ధీకరణ) బిల్లును ప్రవేశ పట్టుటకు ప్రతిపాదిస్తున్నాను."

శ్రీ ఏ. నరేందర్:- బిల్లు ప్రవేశ పెట్టేటప్పుడయినా కన్సర్న్డ్ మంత్రిగారు ఉండాలి కదా? సంబంధిత మంత్రిగారు ఎక్కడికి వెళ్ళారు? వారు ప్రవేశ పెట్టడంలో ఉద్దేశ్యం ఏమిటి? సభను అమర్యాదపరచినట్లు కాదా?

మిస్టర్ స్పీకర్:- మూవ్ చేసేందుకే కదా.

శ్రీ ఏ· నరేంద్ర:– మీ అనుమతి తీసుకున్నారా?

శ్రీ కె· రోశయ్య:– దయచేసి నరేంద్రగారు అగ్రహాం తెచ్చుకోవద్దు· స్పీకర్‌గారి అనుమతితోనే వారి తరఫున నేను బిల్లును ప్రవేశ పెడుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– నన్ను అడిగారు·

శ్రీ ఏ· నరేంద్ర:– మంత్రిగారికి ఈ రోజు బిల్లు ప్రవేశ పెట్టాలని తెలియదా? ఏకేమయినా ప్రయారిటీ ఉందా?

శ్రీ కె· రోశయ్య:– ప్రయారిటీ అని కాదు· స్పీకర్‌గారి అనుమతితో ప్రభుత్వ వ్యక్రమం మీద వెళ్ళారు· తమ అందరి అనుమతితో మూవ్ చేస్తాను·

Sri P. Ashoka Gajapathi Raju:– Mr. Speaker, Sir, I am t questioning the right of another Minister to move the ll. But the cocerned Minister should pilot the Bill because is in the introduction stage! If the concerned Minister is : willing and funds something better than moving his own ece of legislation it is uncalled for.

Mr. Speaker.– It is just introduction of the Bill. కన్నా ఇంపార్టెంట్ అని కాదు· చాలా ఇంపార్టెంట్ ఉంటేనే పర్మిషన్ తీసుకుని వెళ్ళారు· ష్ చేయవద్దు అన్నారు· ఇటీడ్ ఓన్లీ ఇంట్రడక్షన్ ఆఫ్ ది బిల్·

Sri P. Ashoka Gajapathi Raju:– Moving for introduction l consideration of the Bill should be piloted by the con- ned Minister, Sir.

Mr. Speaker:– You are correct. Better if it has been e. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh ine Fishing (Regulation) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యత గల విషయం:

సాగునీటి నిమిత్తం దరిదాపులలోని చెరువులను, కుంటలను నింపు నిమిత్తం నల్గొండజిల్లా వెలిగొండ జిల్లాలో భీమలింగం అనకట్ట కాలువ పొడిగింపును గూర్చి.

చిన్న తరహా సాగునీటి శాఖామంత్రి (డా. పి. శంకరరావు):- భీమలింగం అనకట్టను మూసినదిపై నిర్మించారు. ఇది షామీర్‌పేట్ వాగు, మూసీనది సంగమ స్థలానికి చేరువలో దిగువ భాగంలో ఉంది. అనకట్ట నుంచి త్రవ్విన ఫీడరు కాలువ ద్వారా 12 చెరువులకు నీరు అందిస్తున్నారు. మొదట్లో, ఈ కాలువను వెలిగొండ గ్రామంలోని ఐదు చెరువుల వరకు మాత్రమే నిర్మించారు. దరిమిలా ఈ కాలువను పెద్ద చెరువు వెల్వర్తి/ ఆరూరు గ్రామాల వరకు పొడిగించారు.

వెల్వర్తి పెద్ద చెరువు నుండి మరో మూడు చెరువులకు నీరందించడానికి వీలుగా ఈ ఫీడర్ కాలువను వెడల్పు చేసి, పొడిగించవలసిందని కోరుతూ నల్గొండ జిల్లా, మోత్కూరు మండలం పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కంచెర్ల శంకర్ రెడ్డి చేసిన విన్నపాలను పురస్కరించుకొని, అప్పటి ముఖ్యమంత్రిగారు నల్గొండ జిల్లాలో నిర్వహించిన ప్రజా సదస్సు సందర్భంగా చేసిన ప్రకటనమేరకు ఇన్‌వెస్టిగేషన్ పని చేపట్టడమయింది.

ఈ కాలువకు రూ. 8.72 లక్షల వ్యయంతో మరమ్మత్తులు చేశారు. ఈ క్రింది 3 చెరువుల క్రింద సాగునీటి సదుపాయాలు కల్పించడం కోసం మిగిలిన 548 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడానికిగాను రూ. 30.34 లక్షల అంచనాను 1988 లో తయారు చేశారు.

వరుస సంఖ్య	చెరువు పేరు	స్థిరీకరించిన ఆయకట్టు	సగటు సాగునీటి సౌకర్యం	మిగిలిన ఆయకట్టు
1.	పెద్ద చెరువు, పల్వర్ల.	123	21	102
2.	మోగుల్ల చెరువు, కూరెల్ల.	192	23	169
3.	పెద్ద చెరువు, పాలడుగు ప్రయోజనం, ఖర్బుదామాషా సుమారు 1.2 ఉంటుంది	327	50	277
	మొత్తం :	642	94	548

ఈ పథకంవల్ల మూసీనది అనకట్ట వ్యవస్థ క్రింద ప్రస్తుతం ఉన్న ఆయకట్టు దారుల హక్కులకు భంగం కలుగుతుందని తెలిపినందువల్ల ఈ పథకాన్ని 1991 సంవత్సరంలో విరమించుకోవడమయింది.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యత గల విషయం: సాగునీటి నిమిత్తం దరిదాపులలోని చెరువులను, కుంటలను నింపు నిమిత్తం నల్గొండజిల్లా, వెలిగొండ జిల్లాలో భీమలింగం ఆనకట్ట కాలువ వెడిగింపును గూర్చి

ఈ పథకాన్ని చేపట్టేముందు నీటి లభ్యతను, రైతుల హక్కులను గురించి మరోమారు పరిశీలించవలసిందిగా చిన్నతరహా సాగునీటిపారుదల చీఫ్ ఇంజనీర్‌ను కోరడం జరుగుతున్నది.

ఈ పథకం ప్రస్తుత అంచనా రూ. 70.00 లక్షలు.

శ్రీ జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట):– అధ్యక్షా, మొట్టమొదట ఈ సమాధానంలో మంత్రి వర్యులు ఇచ్చినది సమాధానంలో అధికారులు తప్పు సమాచారం ఇచ్చారు. 12 చెరువులకు కాదు. మూడు చెరువులకే నీరు వస్తున్నది. వెలిగొండ పెద్ద చెరువు వెల్వర్తి వెఫల చెరువు ఆరూరు మోదుగుల గండి చెరువు ఈ మూడు చెరువులకే నీరు వస్తున్నది. దీనిని మేము 1986–87 లో ఆనాడున్న గవర్నమెంటు చీఫ్ ఇంజనీర్ హాను మంతరావుగారికి రిప్రజెంట్ చేస్తే వారం రెండుసార్లు వచ్చి సర్వే చేయించారు. యంతుర్కపల్లి చెరువు, పల్లెర్ల పెద్దచెరువు, కూరెల్ల మోగుళ్లచెరువు, పాలడుగు పెద్ద చెరువు దత్తప్పగూడెం ఆనకట్ట, వీరు చెరువు కూడా ఉన్నాయి. మంత్రిగారు ఇచ్చిన సమాచారంలో 4 చెరువులే చెప్పారు. అది తప్పుగా సమాచారం ఇచ్చారు ఇది మొత్తం దాదాపు 1500, 2000 ఎకరాల ఆయకట్టు వస్తుంది. ఇందులో 642 ఎకరాలని చెప్పారు. కాని ఇది చాలా ఇంపార్టెంట్. 5 గ్రామాలకు కొత్తగా స్కీమును వర్తింప చేయాలని ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇస్తే తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు రు. 30 లక్షల 34 వేలు మంజూరు చేశారు. దాని తరువాత ఇది సర్వే అయ్యేవరకు గవర్నమెంటు మారింది. కాబట్టి దానిని మళ్లీ రిజెక్టు చేశారు. తరువాత మేము రిప్రజెంటేషన్ చేస్తే ఇప్పుడు రు. 7 లక్ష లకు ఎస్టిమేషన్ అయింది. ఇంతవరకూ శాంక్షన్ ఇవ్వడం లేదు. ఇప్పుడు కట్ట పెంచితే నీరు తక్కువ వస్తుందని చెప్పారు. కాని అది తప్పుడు సమాచారం. వర్షం వచ్చినప్పుడు మూసీనది ఓవర్‌ఫ్లో అయినప్పుడు ఈ కొత్త కాలువ ఏదయితే సర్వేచేసి అదనంగా 5 గ్రామాలకు చెందిన రెండు వేల ఎకరాలకు నీరు అందించాలని ప్రభుత్వానికి రిప్రజెంట్ చేశాము. దాని వల్ల భీమలింగం కట్టకు నష్టం రాదు. ఈ చెరువు నింపడం వల్ల ఆ గ్రామాలు అనావృష్టికి గురయ్యి నీటి ఎద్దడికి గురయ్యే గ్రామాలకు చాలా ఇబ్బందిగా ఉంది కాబట్టి మీ ద్వారా మంత్రిగారిని మళ్లీ సర్వే చేయింపమని కోరుతున్నాను. ఇప్పుడు సర్వే చేసిన అంచనా ప్రకారం రు. 70 లక్షలు అవుతుందని అధికారులు కూడా మీకు చెప్పారు. దీనికి వెంటనే టెక్నికల్ అబ్జెక్షన్ లేకుండా శాంక్షన్ యిచ్చి, ఐదు గ్రామాలకు యం. తుర్కపల్లి చెరువు, పెల్లెర్ల పెద్ద చెరువు, మారెళ్ల మొగుళ్ల చెరువు. పాలడుగు పెద్ద చెరువు. దత్తపు గూడెం ఆనకట్ట కూడా కాల్వను వెడిగించి సుమారు రెండు వేల ఎకరాల వ్యవసాయ క్షేత్రానికి నీరు పారించి, ఆ గ్రామాల రైతులను ఆదుకోవాలని, అందుకు మంత్రివర్యులు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

డాక్టర్ పి. శంకరరావు:– అధ్యక్షా, 1988 సంవత్సరంలో అప్పుడున్న ముఖ్య మంత్రిగారు నల్గొండ టూర్ చేసినప్పుడు ఒక ప్రజా సదస్సును నిర్వహించారు. లోకల్‌గా

వున్న నాయకులు వారికి రిప్రజెంటేషన్ సమర్పించడం జరిగింది. దాన్ని పురస్కరించుకొని అప్పటున్న ఛీఫ్ ఇంజనీర్ దాన్ని సర్వే చేసి పీజిబిలిటీ రిపోర్టును 29.8.88 తేదీనాడు ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దీనిలో వారు నాన్ ఎక్నెలబిలిటీ ఆఫ్ వాటర్ అనే విషయంలో రిపోర్టు పంపడం జరిగింది. దానితోబాటు రెవెన్యూ రెట్స్‌కు భంగం వాటిల్లుతున్నదంటూ ఆయకట్టుదారుల పెట్టుకున్న పిటీషన్‌ను కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగింది. 1988 అక్టోబరు 11వ తేదీనాడు అప్పటున్న మైనర్ యిరిగేషన్ మినిష్టర్ ఎట్టి పరిస్థితుల్లో అయినా సరే దాన్ని తీసుకోవాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. ఈ రెండు రిపోర్టులను ప్రభుత్వానికి పంపించిన తరువాత 1991వ సంవత్సరంలో ప్రభుత్వం ఈ యొక్క రెండు రిపోర్టులను పరిశీలన చేసి దాన్ని రిజెక్టు చేయడం జరిగింది. ఈ సంవత్సరం మైనర్ యిరిగేషన్ యియర్ అనే సంగతి గౌరవసభ్యులందరికీ తెలిసిందే. రైతుల సంక్షేమం గురించి మా ప్రభుత్వం కట్టుబడిఉన్న చర్యలను తీసుకుంటోంది. వారి సంక్షేమం కొరకు తప్పకుండా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము. ముఖ్యంగా ఛీఫ్ ఇంజనీర్ యిచ్చిన రిపోర్టును దృష్టిలో వుంచుకొని యిద్దరుకంటే ఎక్కువ మంది ఎక్స్‌పర్ట్ కమిటీ ఛీఫ్ ఇంజనీర్స్ అభిప్రాయాన్ని మార్చి 31, 94 లోపల తీసుకోవడం జరుగుతుంది. మార్చి 31 తేదీ లోపల పిజిబిలిటీ రిపోర్టును తెప్పించి వాటర్ ఎవైలబిలిటీ వుంటే తప్పక 1994-95 సంవత్సరంలో చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు చెబుతున్నట్లువంటిది క్యాష్ లేకుండా చెక్ యిస్యూ చేసిన విధంగా వుంది. ఫిజిబిలిటీ రిపోర్టులో నాన్‌ఎవైలబిలిటీ ఆఫ్ వాటర్ అన్న తరువాత కూడా వర్క్ తీసుకోండి అంటే, అలా చేసినట్లయితే డబ్బు వృధా అవుతుంది. రైతుల సంక్షేమం కొరకు, వారికి తోడ్పడాలనే వుద్దేశంతో ఎక్స్‌పర్ట్ కమిటీలో యిద్దరు సభ్యులను వేసి, మూడు నెలల్లో 6 మార్చి 31 లోపల – రిపోర్టు తెప్పించి, ఫిజిబిలిటీ రిపోర్టులో వాటర్ ఎవైలబిలిటీ వున్నట్లుగా వస్తే, తక్షణమే చర్యలు తీసుకొని యింప్లిమెంట్ చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, వాటర్ ఎవైలబిలిటీ వుందనిమేము చెబుతున్నాము ఇంక ఎక్స్‌పర్ట్ కమిటి ఎందుకు? ఛీఫ్ ఇంజనీర్‌ను రేపో, ఎల్లుండో పంపించవమ్మ. ఇది చాలా కాలంగా కొనసాగుతూ వున్న సమస్య: మైనర్ ఇరిగేషన్ సంవత్సరం అని చెబుతున్నారు రూ. 20 లేక రూ. 30 లక్షలు ఖర్చు పెడితే నల్గొండ జిల్లాలో రెండు వేల ఎకరాల భూమికి నీరు యిచ్చే అవకాశం వుంటుంది. రూ. 100 కోట్లు కేటాయించారు కనుక, అందులోనుండి రూ. 20 లక్షలు మంజూరు చేస్తే ఆ ఏరియాలో 2 వేల ఎకరాల భూమి సేద్యం కావడమే కాకుండా మంచినీరు కూడా వస్తుంది. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు రావాలంటే ఆ లోపల పుణ్యకాలం కాస్తా పూర్తి అవుతుంది. మైనర్ యిరిగేషన్ యియర్ కూడా పూర్తి అవుతుంది. వారికి నమ్మకమైన ఇంజనీర్‌ను పంపించమనండి.

డాక్టర్ పి. శంకరరావు:– అధ్యక్షా, ఎక్స్‌పర్ట్ కమిటీ అన్ని నేను అనడం లేదు. ఆల్‌రెడీ ఒక చీఫ్ ఇంజనీర్ రిపోర్టు పంపించారు. అయన నాన్‌ఎక్నలబిలిటీ ఆఫ్ వాటర్ అని చెప్పారు. స్థిరికరించిన ఆయకట్టు 642 ఎకరాలు, సగటు సాగునీటి సౌకర్యం 94 ఎకరాలు, మిగిలిన ఆయకట్టు 548 ఎకరాలు వుంది. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని, టెక్నికల్ కమిటీవారు, ఆయకట్టుదారులు రెయిజ్ చేసిన అబ్జెక్షన్స్‌ను దృష్టిలో వుంచుకొని మేము తప్పక చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు చెప్పాము. ఒక చీఫ్ ఇంజనీర్ టెక్నికల్ ఒపీనియన్ యిచ్చారు. వారు యిచ్చిన రిపోర్టు సరి అయినది కాదని కాదు, అయినప్పటికీ మరొక చీఫ్ యింజనీర్‌ను తోడుగా పంపించి మార్చి నాటికి కాకపోయినా, ఫిబ్రవరి లోపల మినిమం రెండు నెలల్లో వారి అభిప్రాయం సేకరించడం జరుగుతుంది. షెడ్యూల్డ్ ఆయకట్, యాక్చువల్ యిరిగేటెడ్ ఏరియా, వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని గౌరవసభ్యులకు నేను యిచ్చిన సమాధానం యిది. వారు శాటిస్ఫై కావాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం.టి. చౌహాన్:– అధ్యక్షా, మంత్రిగారు మా నాయకుడు అడిగిన దాని పైన మార్చి నుండి ఫిబ్రవరికి, అంటే ఒక నెల వెనక్కి వెళ్ళారు. వారు యిచ్చిన రిజెక్ట్ అన్సర్‌లోనే రూ. 8 లక్షలు ఆల్‌రెడీ ఖర్చు చేసినట్లుగా మాపబడింది; రూ. 8 లక్షలు ఖర్చు చేసిన తరువాత ఎక్స్‌పర్ట్ కమిటీ ఎందుకు? ఫిజిబిలిటీ వుందండీ కాలయాపన చేయకండి. సి.ఇ. భాస్కరరావుగారిని పంపుతే వారం రోజుల్లో అంతా పర్‌ఫెక్ట్‌గా చేసుకొని వస్తారు. ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరం లేదు. దానికి బోలెడు ఖర్చు చేయవలసిన అవసరం కూడా లేదు. మన సి.ఇ. గారిని పంపించండి.

డాక్టర్ పి. శంకరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు 1988లో అప్పటి ముఖ్యమంత్రిగారికి రెండు విన్నపాలు చేశారు ఒకటి – ఫానల్స్ రిపేయిర్స్, రెండు – ఎక్స్‌టెన్షన్. ఫానల్స్ రీపేయిర్స్‌కు రూ. 8 లక్షల 72 వేలు ఖర్చు చేసి రిపెయిర్స్ చేశారు. ఎక్స్‌టెన్షన్ విషయంలో సర్వే చేసి ఫిజిబిలిటీ రిపోర్టు సమర్పించవలసిందిగా కోరగా నాన్ ఎక్నలబిలిటీ ఆఫ్ వాటర్ అని రిపోర్టు వచ్చింది. అతి త్వరలో చర్యలు తీసుకుంటామని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు 304 తీసుకుందాము.

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా, ఒక సబ్‌మిషన్. రాయలసీమ, కోస్తా ఆంధ్రాజిల్లాల లోని లాయర్స్ సమ్మెలో వున్నారు. మేము 304 క్రింద నోటీసు యిచ్చాము. హైకోర్టు బెంచి కావాలని లాయర్లు స్ట్రైయిక్‌లో వున్నారు. కనీసం అడ్మిట్ చేయండి. ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రజలకు యిబ్బందిలో పెడితే ఎట్లా? 304ను అడ్మిట్ చేసి చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– టైమును బట్టి అడ్మిట్ అవుతుంది. 294 మంది మాట్లాడి ప్రతి యింపార్టెంట్ అంటే ఎలా?

శ్రీ జె.కె. రెడ్డి:– రేపయినా అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:– నేను చూడాలి. చూడకుండా చెప్పలేను.

రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయం: కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టుకు సేకరించిన భూములకు నష్టపరిహారం గురించి

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్):– అధ్యక్షా, యిప్పటికైనా శ్రీశైలం నిర్వాసితులకు కాంపెన్‌సేషన్ యివ్వడానికి ప్రభుత్వం ముందుకు రావడాన్ని నేను అభినందిస్తున్నాను. గత 20 సంవత్సరాలుగా యిది కోర్టుల్లోపలా, బయటా నానుతూ వుంది. 20 సంవత్సరాల కాలంలో నిర్వాసితులు పిల్గర్ టు పాస్ దె ఆర్ రన్నింగ్. గత ఇరవై సంవత్సరాల నుండి నిర్వాసితులు పిల్గర్ టు పోస్ట్ రన్ చేసారు. గత ఇరవై సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో 10 మంది ముఖ్యమంత్రులు మారారు. కృష్ణా నదిలో కొన్ని వేల టి.ఎం.సి.ల నీరు ప్రవహించి, శ్రీశైలం ప్రాజెక్టు నిండి, దాని వల్ల రోజుకు 77 మె.వా. విద్యుత్ ఉత్పత్తి అయి, రాష్ట్రానికి ఒకటిన్నర కోట్ల రూ.ల ఆదాయాన్ని సంపాదించి పెట్టించి.....

Mr. Speaker:- We have decided to complete the 304 within 30 minutes.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– సార్ 20 సంవత్సరాల సమస్యను 20 నిముషాలలో ముగించడమంటే కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. అదీ కూడ అన్ని పార్టీలకు కలిపి. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల సుమారుగా 27,884 కుటుంబాలు నిర్వాసితులయ్యారు. ఈనాటికైనా వారిని గురించి, వారికి సహాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు నేను ఒక విధంగా అభినందిస్తూ, ఇంకొక విధంగా వారిని ఆదుకోవడానికి 20 సంవత్సరాల ఆలస్యం చేసినందుకు నేను బాధపడుతున్నాను. ఈ సందర్భంగా నేను కొన్ని విషయాలు చెపుతున్నాను. సెటిల్‌మెంట్ రూపేణా ప్రభుత్వం జారీ చేసిన జి.వో.లు ప్రాపర్‌గా రూపొందించలేదని, కొన్ని ఎత్తి చూపుతూ, వాటన్నింటిని సరిచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ 20 ఏళ్ల కాలంలో శ్రీశైలం ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోయిన పెద్ద రైతులు చిన్న రైతులుగానూ, చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ

రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయము : "కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టుకు సేకరించిన భూములకు నష్టపరిహారం గురించి."

కూలీలుగాను మారిపోయారు. చాల మంది గ్రామాలు వదిలి వేసి, వలస ఎళ్లిపోయారు. అలాగే కొన్ని తరాలు నశించిపోయాయి. తండ్రి ఎవరో, తాత ఎవరో, లీగల్ హెయిర్స్ ఎవరో గుర్తించలేని పరిస్థితి ఈనాడు చాలా గ్రామాల్లో ఉంది. తమ అదృష్టం కొద్దీ తమ జిల్లా నుండి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిలు పోటీచేసి నెగ్గడం వల్ల, ఆనాటి దౌర్భాగ్యులు పిటీషన్లు పెట్టుకోవడంతో ఈ సమస్య ఒక కొలిక్కి వచ్చిందని మాత్రమే నేను భావిస్తున్నాను కాని, ఇది ఏదో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వచ్చి చేసింది కాదని నేను ఘంటాపథంగా చెపుతున్నాను సుమారు 84,755 ఎకరాల పట్టా ల్యాండ్ మునిగి పోవడం జరిగింది. అదే విధంగా 21,037 ప్రయివేటు ఇండ్లు మునిగిపోవడం జరిగింది. దీనివల్ల 27,884 కుటుంబాలు ఎఫెక్ట్ అయ్యాయి 1975వ సం॥ నుండి ల్యాండ్ ఎక్విజీషన్ ఆఫీసర్లు నోటిఫికేషన్లు జారీ చేశారు. 1977 నుండి అవార్డులు పాస్ కావడం జరిగింది. అప్పటి ఎల్.ఏ ఓ లు డ్రై ల్యాండ్ ఎకరానికి 100 రూ.ల నుండి 2250 రూ.ల వరకు మాత్రమే ఇవ్వడం జరిగింది. అది ఎంత ఘోరంగా ఉందో ఒక్కసారి ఆలోచించమనీ కోరుతున్నాను. అదే విధంగా అన్‌ఇరిగేటెడ్ వెట్ ల్యాండ్‌కు 1100 రూ ల నుండి 2540 రూ.లకు మాత్రమే ప్రకటించడం జరిగింది. ఆ విధంగానే అవార్డులు పాస్ చేయడం జరిగింది. అదే విధంగా వెట్ ల్యాండ్‌కు 3500 రూ.ల నుండి 5 వేల రూ.ల వరకు ఇవ్వడం జరిగింది. ఈ విధమైన పద్ధతిలో పాస్ చేసిన డబ్బుతో అప్పటి రైతులు తమ పిల్లల చదువుకొనసాగించడానికి గాని, వయస్సు వచ్చిన తమ ఆడపిల్లల పెళ్లిళ్లు కాని చేయలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికే ఎండమావులుగానే వారి ఆశలు మిగిలిపోయాయి. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాలతో డిస్‌అపాయింట్ అయి, ఎల్.ఎ.ఓ.ల ద్వారా తమకు న్యాయం జరగదని భావించి, ల్యాండ్ అక్విజీషన్ చట్టంలోని 18వ సెక్షన్ ప్రకారం హైకోర్టులకు తమ కేసులను రిఫెర్ చేయవలసిందిగా కోర్టులకు వెళ్లడం జరిగింది. మొత్తం 38,704 కేసులు ఆ విధంగా హైకోర్టుకు రిఫెర్ చేయ బడ్డాయి. అందుల్లో 30,376 డిస్పోజ్ అయ్యాయి. డ్రై ల్యాండ్‌కు 6 వేల నుండి 20 వేల రూ.ల వరకు, అన్‌ఇరిగేటెడ్ వెట్ ల్యాండ్‌కు 8900 నుండి 20 వేల రూ.ల వరకు, వెట్ ల్యాండ్‌కు 7500 రూ.ల నుండి 20 వేల వరకు నష్టపరిహారాన్ని హైకోర్టు రేటు నిర్ణయించగా, దాని మీద కొందరు అప్పీలుకు కూడ వెళ్లడం జరిగింది. అప్పీలులో కూడ 12,371 కేసులు డిస్పోజ్ అయ్యాయి. ప్రభుత్వం డిపాజిట్ చేసింది మాత్రం 48 కోట్ల, 47 లక్షల రూ.లు. ఇంకా తరువాత డిపాజిట్ చేయవలసి పరిస్థితి ఏర్పడింది.

(డాక్టర్ టి. వెంకయ్య అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఎవరెక్కడ డబ్బులు ఖర్చు పెట్టగలిగారో, ఎవరు అయితే డబ్బును డిపాజిట్ చేయించగలిగారో వారికి మాత్రమే నష్టపరిహారం చెల్లించడం జరిగింది. కాని ఎవరిక్కడ ముందు డిక్రీలు పాస్ అయ్యాయో వారికి మాత్రం డబ్బులు రాలేదు. ఇటువంటి పరిస్థితులలో నష్టపరిహారం 48 కోట్లు కాదు, 400 కోట్ల రూపాయల వరకు వెళ్లుతుందని ప్రభుత్వం భావించి, లోక్

అదాలత్‌ల ద్వారా కేసులను పరిష్కరించేందుకు ప్రభుత్వం జి.వో.ఎం.ఎస్. నెంబరు 100 ను 1991 లో జారీ చేసింది. 20 సంవత్సరాల నుండి మీకు డబ్బు రాలేదు, భవిష్యత్తులో కూడ రాదు కనుక ఈ జి.ఓ.ఎం.ఎస్.నెం. 100ను ఒప్పుకోండి అంటూ రైతుల మెడలపై వంచింది. ఆ అవార్డ్‌నకు, ఆ అగ్రిమెంట్‌కు వారు ఒప్పుకోలేదు. దానివల్ల, ప్రభుత్వం ఆ జి.వో.కు కొంత మాడిఫై చేస్తూ ఇప్పుడు జి.ఓ.ఎం.ఎస్.నెం. 234ను జారీ చేసింది. కొంత బ్యాక్‌గ్రౌండ్ చెప్పితే అర్థమవుతుంది. ఇది మూడు నియోజకవర్గాలకు సంబంధించిన సమస్య. మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్, కొల్లాపూర్, కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు నియోజకవర్గాలకు సంబంధించిన సమస్య. ఇందులో 106 గ్రామాలు ఇన్‌వాల్వ్ అయ్యాయి. 106 గ్రామాల ప్రజల సమస్యలను మీ ముందు చెప్పాలనే నా ఉద్దేశ్యం.

డిస్ట్రిక్ట్ లీగల్ ఏయిడ్ సెంటర్స్ వారు గ్రామ గ్రామాలు తిరిగి జి.ఓ. 234 ను ఒప్పుకోవలసిందిగా, లోక్ అదాలత్ ద్వారా అయితేనే డబ్బులు వస్తాయి కనుక ఒప్పుకోవలసిందిగా అంటూ కొన్ని కండిషన్లు పెట్టడం జరిగింది. విధిలేని పరిస్థితులలో రైతులు/క్నెయిమెంట్స్ ఒప్పుకోవడం జరిగింది. ఇప్పటికైనా తమకు డబ్బు వస్తుందని చాల మంది నష్టపరిహారం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే ఇందులో కొన్ని డిస్‌క్రెపెన్సీస్ ఉన్నాయి. దానిని సరిదిద్దవలసిన బాధ్యత మీపై ఉంది. జి.వో. అయితే జారీ చేశారు కానీ దానికి ఇంకా కొన్ని కలిపితే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. చాలా మంది రైతులు బాగుపడుతారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కొరకు త్యాగం చేసిన వారికి కనీసం తిండి, గూడు, గుడ్డ లభించేలా మాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. తమ త్యాగం వల్ల, రైతులు ఒక ప్రక్క నష్టపోతే మరో ప్రక్క దాని వల్ల రాష్ట్రం లాభపడింది. త్యాగం చేసిన వారికి సరైన నష్టపరిహారం చెల్లించవలసి ఉంది. అవార్డ్ అఫ్ సెటిల్‌మెంట్‌లో డ్రై ల్యాండ్‌కు, అన్–అథరైజ్డ్ ల్యాండ్‌కు 7 వేలు, 9 వేలు, 11 వేలు అంటూ రేటు నిర్ణయించారు. దానికి ఎటువంటి అబ్జెక్షన్ లేదు. కళ్ళందొడ్డు విషయంలోనే అబ్జెక్షన్ ఉంది. కళ్ళందొడ్డు విషయంలో ఒక చదరపు అడుగుకు నాలుగు పైసలు చొప్పున ఎల్.ఏ.ఓ. నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. దానిని మీరు త్రీ టైమ్స్ పెంచారు – పౌండ్ సైట్స్ క్రింద లెక్కలోకి తీసుకొంటూ ఆ లెక్కన కాలుక్యులేట్ చేసే, ఎకరానికి రూ. 3630 దాకా వస్తుంది. నేనేమి ఇర్రేషనల్‌గా మాట్లాడం లేదు సార్. దీనిని ఒకసారి పోస్ట్‌పోన్ చేశారు. కొన్ని లక్షల ప్రజలకు సంబంధించిన విషయం. కొన్ని వేల కుటుంబాలకు సంబంధించిన విషయం.

గత 20 సంవత్సరాల నుంచి బాధపడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఒక ఎమెండుమెంటు చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో మాట్లాడుతున్నాను. నేనేమీ యిర్రేషనల్‌గా

రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయము : "కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టుకు సేకరించిన భూములకు నష్టపరిహారం గురించి".

మాట్లాడటం లేదు. చదరపు అడుగుకు 4 పైసల చొప్పున యివ్వడం జరిగింది. ఈనాడు రెండు ప్లస్ ఒకటి మొత్తం 3 రెట్లు యివ్వడానికి మేము సిద్ధంగా వున్నామని చెప్పాం. ఆ లెక్కన చూసుకున్నా 12 పైసలు వస్తుంది. ఆ లెక్క ప్రకారం చూసుకుంటే ఎకరాకు రూ. 3,630/– మాత్రమే వస్తుంది. కనీసం ఒక ఎకరం డ్రై ల్యాండు పిలువ మీ లెక్క ప్రకారం రూ. 22,000/– వస్తుంది. కనీసం ఇళ్ల స్థలాల పిలువ ఎంత వుంటుందో మీకు తెలుసు కదా. ఇళ్ల స్థలం అయితే ఎకరానికి రూ. 3,600/– అయితే ఒక ఎకరం కొనిస్తే బాగుంటుంది. కనుక ఈ కళ్లందొడ్ల విషయంలో హౌస్ సైట్ను కింద లెక్క గట్టి ఒక ఎకరం డ్రై ల్యాండు పిలువ అయినా యివ్వాలని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, కొన్ని 'డిక్రీస్' అయిపోయాయి. డిక్రీస్ అయిన అమౌంట్ను యిప్పుడు లోక్ అదాలత్ ప్రకటించిన రేట్ను కన్నా తక్కువగా తీసుకోవడం జరిగింది. కనుక నష్టపోయారు. అందువల్ల ఆ డిఫరెన్స్ను అయినా ఈ లోక్ అదాలత్ ద్వారా యిప్పించాలని మనవిచేస్తున్నాను. వడ్డీ విషయంలో – ల్యాండు అయితే 14 సంవత్సరాలు, స్ట్రక్చరు అయితే 13 సంవత్సరాలకు వడ్డీ లెక్కలు గట్టి యిస్తామని అంటున్నారు. కాని అవార్డు పాసైన్ అయి 17 నుంచి 19 సంవత్సరాలయింది. మిగతా 4 సంవత్సరాలు ప్రభుత్వం ఎగనామం పెడుతోంది. 1984 భూసేకరణ చట్టం ప్రకారం కనీసం మొదటి సంవత్సరం 9 శాతం.....

శ్రీ ఎ. ధర్మారావు:– మిగతా సంవత్సరాలలో కూడా మా ప్రభుత్వమే వస్తుంది, వాటి అమలు జరుగుతుంది.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అలా హామీ యివ్వమనండి. ల్యాండుకు 14 సంవత్సరాలు, స్ట్రక్చర్సుకు 13 సంవత్సరాలు ఏ ఆధారంతో లెక్క గట్టారు? అవార్డు పాసైన్ అయ్యి 17 సంవత్సరాలయింది. అప్పటినుండి ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంటు వారికి వడ్డీ యివ్వాల్సిన బాధ్యత వుంది. ఇవ్వకుండా 13, 14 సంవత్సరాలని ఆర్బిట్రరీగా వడ్డీ యిస్తామని అంటున్నారు. అదే విధంగా, కొందరు ఆన్ రికార్డ్ అడ్వకేట్సు వున్నారు. కోర్టులకు ఎలా వెళ్లాలి, ఎలా లిటిగేషను తేవాలి అని ఎవరైతే గైడెన్సు యిచ్చారో వాళ్లను కంప్లీట్‌గా బైపాస్ చేయడం జరిగింది. దానివల్ల ఈనాడు ఆ అడ్వకేట్సు హైకోర్టుకెళ్లారు. వారికి ప్రాముఖ్యత యివ్వవలసిన అవసరం వుంది. వాళ్లు హైకోర్టుకు వెళ్లి రిట్ చేశారు. జనవరి 21 నాడో, తర్వాతో వాళ్లు సుప్రీం కోర్టుకు పోయే అవకాశం వుంది. రేపు సే, తెస్తే మీరు ఏ విధంగా పేమెంటు యిస్తారు? పరిస్థితి ఆందోళనకరంగా మారిపోతోంది. గార్డెన్సు విషయంలో ఒక విషయం చెప్పారు. వాటిని 'వెట్ ల్యాండు'గా పరిగణించమని, అంతకు ముందు వున్న చెట్లకు నష్టపరిహారం చెల్లించారు. తర్వాత యిప్పుడు లెక్కలోకి వాటిని తీసుకోలేదు. వెట్ ల్యాండుగా తీసుకుని ఎకరా లెక్కల్లోకి వాటిని తీసుకుంటున్నారు. ఇది అన్యాయం, అక్రమం. వీటన్నింటిని తొలగించి, మరి కొన్నిటిని ఇతరులకు మేలు చేయాలి తప్ప ఎన్నికల స్టంటుగా చేయకూడదు. అదే విధంగా భాండ్సు రూపంలో యిచ్చినవాటి విషయంలో మొదటి ఇన్‌స్టాల్‌మెంటు ఎక్కౌంటు పేయీ

గానూ, రెండవ ఇన్‌స్టాల్‌మెంటు నాన్ సెగోషియబుల్‌గా, నాన్‌ట్రాన్స్‌ఫరబుల్‌గా యిచ్చారు; మంచిదే. కాని వచ్చే ప్రభుత్వం యికప్పు యిస్తుందన్న నమ్మకం ఏమిటి? ఇది ప్రభుత్వం కంటిన్యువస్‌గా చేసే ప్రాసెస్. ఏదైనా లిటిగేషను వేసి యివి యివ్వకుండా చేయవచ్చు. అటువంటి ప్రమాదం వుంది కనుక ఏవైతే 5 ఇన్‌స్టాల్‌మెంట్సు నాన్‌లిటిగేషన్సుగా, 4 ఇన్‌స్టాల్‌మెంట్సు లిటిగేషన్సుగా యివ్వడానికి ప్రయత్నిస్తున్నారో, ఆ మిగతా 3–4 సంవత్సరాలకు కూడా ఇంటరెస్టు యివ్వాలని డిమాండు చేస్తున్నాను. ప్రభుత్వం జి.ఓ. లో వీటిని కూడా పొందుపర్చాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల):– అధ్యక్షా, 1961వ సంవత్సరంలో రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని రాష్ట్రంలో విద్యుదుత్పాదన కొరకు చేపట్టిన శ్రీశైలం ప్రాజెక్టు క్రమేణా బహుళార్థక సాధక ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంది. నాలుగు వేలకు పైగా ఎకరాల భూమి సాగులోకి తెచ్చేలా చేపట్టిన ఈ ప్రాజెక్టువలన రాయలసీమ, తెలంగాణాలకు చెందిన రెండు జిల్లాలలో సుమారుగా 127 గ్రామాలు ముంపుకు గురి అయ్యి, లక్షా యాభై వేల జనాభా జీవితాలలో చీకట్లు కమ్మేయి; వెయ్యి మెగావాట్ల ప్రాజెక్టువల్ల వెయ్యిమెగావాట్ల చీకటి వారి జీవితాలలో చోటు చేసుకుంది. ఏ ప్రాజెక్టు అయినా ప్రజల ప్రయోజనాలను కాపాడాలి, ఏదో వచ్చాం, ఏదో చేశాం అని ప్రభుత్వాలు భావించకుండా ప్రజా సంక్షేమాన్ని విస్మరించకుండా పని చేయాలి; 20 సంవత్సరాల క్రితం మహబూబునగరు, కర్నూలు జిల్లాలు ముంపుకు గురి అయిన, రైతాంగం, మరియు యిళ్ల కోల్పోయిన నిర్వాసితులు రోడ్డును పడి చెట్టుకొకరు, పుట్టకొకరుగా అయ్యారు. నష్టపరిహారం చెల్లించడం కోసం 20 సంవత్సరాలు దాటినా అనేక అంక్షలను విధించి, చట్టాన్ని చేతులలోకి తీసుకుని ఉద్దేశపూర్వకంగా రూ. 471 కోట్ల నష్టపరిహారం చెల్లించకుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వం లోక్‌అదాలత్ రాజకీయంగా వేసి దానిని రూ. 150 కోట్లకు కుదించారని మనవిచేస్తున్నాను; రాయలసీమ, తెలంగాణా జిల్లాలలోని రైతాంగం భూములు కోల్పోయి, 127 గ్రామాలలో వేలాది కుటుంబాలు తమ ఆస్థులను ఈ బహుళార్థసాధక ప్రాజెక్టుకు అందిస్తే, 20 సంవత్సరాలు నానా తిప్పలు పడుతున్నా ముంపుకు గురైన నిర్వాసితుల బాధలు తీరడం లేదు. మహబూబునగరు, కర్నూలు జిల్లాలలో 110 గ్రామాలలో నేను ప్రత్యక్షంగా నిర్వాసితులను కలిశాను. 50 పర్యాయాలు కలెక్టరును కలిసి, రహదారులు నిర్మించించారు. కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ముఖ్య మంత్రి అయిన తర్వాత మేము అనేకసార్లు విజ్ఞాపనపత్రాలు యిచ్చాం. నంద్యాల నుంచి నెగ్గిన ప్రధానమంత్రిగారికి విజ్ఞాపన చేయడం జరిగింది. అయన వెప్పారు 90 రోజులలో పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లిస్తామని. అనగా రూ. 470 కోట్లు. 90 రోజులు పూర్తయినాయి, వెయ్యి రోజులు కూడా అయ్యాయి; "డిబే బాక్స్‌కు" అనలంభిస్తున్నారు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నా ఆ ప్రజల జీవితాలలో వెలుగు

లేదు. కొల్లాపూరు, ఆలంపూరు, నందికొట్కూరులలో ధమారమీ 117 గ్రామాలు ముంపుకు గురయ్యాయి; ఈ రోజు మన్న పరిస్థితి ఏమిటంటే, 117 గ్రామాలు ముంపుకు గురయితే వారికి నష్టపరిహారం చెల్లించడానికి రు. 47 కోట్ల రూపాయలతో ప్రభుత్వం ముందుకు వచ్చింది. 20 సంవత్సరాల నుండి జిల్లా కోర్టులోనూ, హైకోర్టులోనూ ఉండి నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చినా దానిని తప్పుదారిని పట్టిస్తూ, ఆ నిర్వాసితులను దగాచేయడానికి లోక్ అదాలత్‌ను ప్రభుత్వం నియమించింది; ఈ రోజు అనేక గ్రామాలలోలోక్ అదాలత్ నియమించిన ప్రతినిధులు, ఏజెంట్లు నిర్వాసితులయిన అమాయకులను బెదిరిస్తున్నారు; అక్కడ భూములు కోల్పోయి, ఇండ్లు కోల్పోయిన వారికి మార్కెట్ రేటుప్రకారం చెల్లించవలసిన నష్టపరిహారానికి భిన్నంగా లోక్ అదాలత్ గ్రామాలలో పర్యటించి, జిల్లాలలో కమిటీలు ఏర్పాటు చేసి 20 సంవత్సరాల తరువాత నష్టపరిహారం చెల్లించడం చాలా అన్యాయం అని మనవిచేస్తున్నాను; 20 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆ హరిజన, గిరిజన వెనుకబడిన క్షేత్రాంగానికి మానవతా దృక్పథంతో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతమయిన మహబూబ్‌నగర్ జిల్లా క్షేత్రాంగానికి రు; 400 ఇన్ టోటోగా ఇవ్వాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ భాషతో చెప్పాలో, వారు ఇచ్చిన జవాబుకు ఏ విధంగా మందలించాలో ఏ రకంగా విమర్శించాలో అర్థం కావడంలేదు.

(ఇంటరప్షన్)

దొరా నువ్వు ఇక్కడ కూర్చున్నావుగానీ, మీ జిల్లా పాలమూరులో అందరు వూరు వదిలి పెట్టి వెళ్లిపోయిన సంగతి మర్చిపోవద్దు. ప్రభుత్వం ఏ ప్రభుత్వమయినా సరే ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేయాలి గానీ, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ఒక నోటీసును శాసనసభలో పెట్టారు. అందులో ఏమంటారంటే రాష్ట్రప్రభుత్వ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అంటారు. ప్రజల శ్రేయస్సు ప్రభుత్వానికి పట్టదు; అవమానకరమయిన జవాబు నిర్వాసితులకు ఇచ్చారు; రాష్ట్ర ప్రభుత్వ శ్రేయస్సు కోసం నిర్వాసితులు త్యాగం చేయాలి. ఇది ఎక్కడి అన్యాయం. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌వారు చరిత్ర హీనులని అనిపించుకొంటున్నారు. ఎందుకంటే, ఇంతకు మించిన అన్యాయం లేదు. రాష్ట్ర ప్రభుత్వ శ్రేయస్సు కోసం నిర్వాసితులు త్యాగం చేయాలి. ఇండ్లుపోయి, భూములు పోయి 20 సంవత్సరాలు ఎదురుచూసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని త్యాగం చేయాలని నోటీసు యిస్తున్నారు.

నిర్వాసితులకు మీ దయ, దాక్షిణ్యం అవసరం లేదు. మార్కెట్ వ్యాల్యూ ప్రకారం లోక్ అదాలత్ తీర్పు పక్కకు పెట్టి డిస్ట్రిక్ట్ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం నష్టపరిహారం చెల్లించాల్సిందిగా మనవిచేస్తున్నాను. కర్నూలు జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వాసితులు కొందరు కోర్టుకు వెళ్లారు, కొందరు వెళ్లలేదు. వెళ్లినవారికి వెళ్లనివారికి

నష్టపరిహారం సమానంగా యివ్వాలి. లిటిగెంట్స్‌కు కానీ, నాన్ లిటిగెంట్స్‌కు కానీ మార్కెట్ వ్యాల్యూ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వున్న శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డిగారు ఒక్క కర్నూలు జిల్లాకు మాత్రమే ముఖ్యమంత్రి కాదు. మొత్తం రాష్ట్రానికి ముఖ్యమంత్రి. అయితే కర్నూలు జిల్లాలోని లిటిగెంట్స్‌కు ఒక రకంగా, మహబూబ్‌నగర్ జిల్లా లిటింగెంట్స్‌కు మరొకరకంగా నష్టపరిహారం చెల్లిస్తున్నారు ఎక్కడయినా ముంపుకు గురయిన నిర్వాసితులకు ఒక నిర్దిష్టమయిన కార్యక్రమం ప్రకారం, మౌలిక విలువల ననుసరించి, నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను. 20 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిర్వాసితులకు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో, పర్మనెంట్ పే ఎకౌంట్స్ ద్వారా చెల్లిస్తామని అంటున్నారు. రెండవది బ్యాండ్స్ ద్వారా చెల్లిస్తామని అంటున్నారు. ఇప్పటికి 20 సంవత్సరాలు అయింది. కాబట్టి ఈ నిర్దేశాలకు భిన్నంగా నష్టపరిహారం పూర్తిగా ఎకౌంట్ పేయీ క్రింద చెల్లించాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం అనేక సందర్భాలలో దీని విషయంలో కొన్ని సూచనలు చేశారు. స్పష్టమయిన విధంగా చెప్పాలంటే అక్కడవున్న హైకోర్టు, జిల్లాకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలనీ, మార్కెట్ వ్యాల్యూప్రకారం రెండు జిల్లాలవారికీ పక్షపాత ధోరణి లేకుండా సమానంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుక బడిన ప్రాంతం కాబట్టి అక్కడి ప్రజలకు నష్ట వాటిల్లితే నిర్వాసితులు ఉద్యమించడానికి సిద్ధంగా వున్నారు. ఇప్పటికి 15 సార్లు కలెక్టరు కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు చేశారు. వారు ఇంకా ముందుకు పోకుండా మొదటి వాయిదా రు. 45 కోట్ల రూపాయలు కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలకు సమానంగా చెల్లించాలని మనవి చేస్తున్నాను. నిర్వాసితులకు గతంలో ఇండ్లు కోల్పోయిన వారికి, జి.వో. నెం. 97 ప్రకారం విద్యుత్ ప్రాజెక్టులో గానీ, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలలోని నేటి పారుదల ప్రాజెక్టులలో గానీ ఉద్యోగాలు కల్పిస్తామని అన్నప్రకారం వారికి ఉద్యోగాలు యివ్వాలి. ఈ రోజున వున్న నిర్వాసితులకు ఇండ్లు కోల్పోయిన వారికి వేకర్ సెక్షన్స్ హౌసింగ్ ఫ్యాక్టరీ క్రింద ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తున్నాను. హైకోర్టు తీర్పు ఇచ్చిన విధంగా రు. 400 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ సిపాక్ష్ విఠల్‌రెడ్డి:– ఈ బృహత్తర ప్రాజెక్టు 1973 నుండి 1980 వరకు మొత్తం కర్నూలు జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లాకు కలిపి 84,350 ఎకరాలు తీసుకున్నారు 21 వేల గృహాలు కూడా ఎక్వయిర్ చేయడం జరిగింది. ఇప్పటికి సమారు 14 ఏండ్లు అయింది. కోర్టు తీర్పు ప్రకారం ఇవ్వడానికి ముందు ఒప్పుకొన్నా దానికి వ్యతిరేకంగా 38,140 కేసులు హైకోర్టులో ఉన్నాయి. దీని నష్టం సబ్ కలెక్టరుకు రిఫర్ చేయడం జరిగింది. ఇంకా 8,799 కేసులు హైకోర్టులో వున్నాయి. కానీ 16,350 కేసులు వివిధ స్థాయిలలో జరుగుతున్నాయి. అదేవిధంగా 48 కోట్ల 47 లక్షల రూపాయలు ఇంతవరకు

చెల్లించారు. కానీ ఇక్కడ చూస్తే ఈ విధంగా కార్యక్రమం ముగించడం జరుగుతోంది. ఇంకా ఇప్పటికీ 151 కోట్ల 19 లక్షల రూపాయలు చెల్లించాలి. మంజూరు అయింది 47 కోట్ల 77 లక్షలు మాత్రమే ఈ గవర్నమెంట్ మధ్యలో మంజూరు చేసింది. ఈ మధ్యలో జిల్లా న్యాయ సహాయక కమిటీలు వేశారు. గ్రామాలలో పర్యటించి 90 శాతం మందిని ఒప్పించారు. ఇచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం సగం కూడా చెల్లించడం లేదు. మీరు
1-10 ఇప్పుడు విడుదల చేసిన డబ్బు ఏ మూలకు చాలదు. ఇప్పుడు రు. 151 కోట్లు రైతులకు
ము- చెల్లించవలసిన పరిస్థితి ఉంది. కాబట్టి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ మొత్తం సరిపోదు. ఎందుకంటే, వాళ్లకు చెల్లించవలసిన దానిపై వడ్డీలకు వడ్డీలు కలిపి రూ. 180 కోట్ల వరకూ పోయే అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే వీరికి చెల్లించ వలసిన మొత్తం చెల్లించవలసిన అవసరం ఉంది. ఇంక రెండో విషయం ఏమిటంటే ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పారు, ఇక్కడ విచక్షణ చూపిస్తున్నారు. స్టేట్‌మెంట్ ఇచ్చే మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసి ఉంది. ఎందుకంటే, ఇది అనుమానాలకు దారి తీస్తున్నది. గౌరవ నీయులైన ముఖ్యమంత్రిగారు కె. విజయభాస్కరరెడ్డిగారు వచ్చిన తరువాత ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నారు. చాలా సంతోషం. కాని ఒక అనుమానం ప్రజలలో వస్తున్నది. అది ఏమిటంటే, కర్నూలు జిల్లాలో ఉన్నవారికే ముందుగా నష్టపరిహారం చెల్లిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంతంలో ఉన్న వారికి చెల్లించడం లేదని, ఎందుకంటే, కర్నూలు జిల్లాలో పార్లమెంటుకు ఎన్నికలు జరుగబోతున్నాయి అనే ఒక అనుమానం ప్రజలలో వస్తున్నది. ఇది నేను చెప్పేది కాదు, ఆ విధంగా స్టేట్‌మెంట్ ఇచ్చే మంత్రిగారు స్పష్టం చేయవలసిన అవసరం ఉందని నేను మనవిచేస్తున్నాను.

భారీ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ వి. రాంభూపాల్ చౌదరి):– నష్టపరిహారం చెల్లించే నియోజకవర్గం నందికొట్కూరు, పార్లమెంటరీ నియోజకవర్గం నంద్యాల అని పితల్‌రెడ్డిగారు గ్రహించాలి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఇది నేను స్వయంగా చెప్పేది కాదు, ప్రజలలో అనుమానం వస్తున్నది. దీనిని క్లియర్ చేయమని చెబుతున్నాను. మీకే ఇది ఉపయోగపడుతుంది. నేను చెప్పేది మీరు అర్థం చేసుకోండి. కర్నూలు జిల్లా ప్రాంతంలో మీరు నష్ట పరిహారం చెల్లిస్తున్నారు, మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంతంలో చెల్లించడం లేదనే సందేహం ప్రజలలో కలుగుతున్నది కాబట్టి మీరు విచక్షణ చూపించకుండా మీరు చెల్లించేది – అటు కర్నూలు ప్రాంతంలో, ఇటు మహబూబ్‌నగర్ ప్రాంతంలో ముందుకు గుర్నెన వారికి వెంటనే నష్ట పరిహారం చెల్లించండి. దానికి మేము సంతోషపడతాము. కానీ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కరరెడ్డిగారు విచక్షణ చూపించకుండా అన్ని ప్రాంతాల వారిని దృష్టిలో ఉంచుకుని పరిహారం చెల్లిస్తారని వాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది. ఈనాడు ము, 151 కోట్లు నిర్వాసితులకు చెల్లించవలసి ఉండగా 47 కోట్ల రూపాయలు మాత్రమే

మీరు మంజూరు చేశారు. మిగిలిన మొత్తం మీరు ఎన్ని సంవత్సరాలకు చెల్లిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇందువల్ల ఈ బృహత్తర కార్యక్రమానికి అవరోధం ఏర్పడుతుంది. ఇలా కాక, వారు నివసించే గృహాలు, వారి భూములు తీసుకున్ననాడే నష్టపరిహారం చెల్లించినట్లయితే, సుమారు రు. 30, 40 కోట్లతో సరిపోయేది. కాని, సుమారు ఇప్పుడు 14 సంవత్సరాలు అయిన తరువాత వడ్డీ పెరుగుతుంది, ధరలు పెరుగుతాయి, భూములు విలువలు పెరుగుతాయి. అన్నీ పెరుగుతాయి. ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్ని నిధులు కావాలో ఇప్పుడు నష్టపరిహారానికి కూడా అంతే డబ్బు చెల్లించే పరిస్థితులు వస్తున్నాయి. కాబట్టి దీనిని గురించి ప్రత్యేకంగా ఆలోచించమని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రపంచ బ్యాంకు నుంచి మీరు ఎలాగూ అప్పు చేస్తున్నారు. ఆ రుణంలో ఈ నష్టపరిహారాన్ని కూడా చేర్చి, రైతులకు చెల్లించినట్లయితే, ఉపయోగకరంగా ఉంటుందని నేను ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను. విచక్షణ చూపించవద్దని కూడా ప్రత్యేకంగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నా కంటే ముందు మాట్లాడిన మిత్రులు చాలా వివరాలు చెప్పారు. నేను ఆ వివరాలలోకి పోను. ప్రధానంగా ప్రభుత్వం మాపించే విచక్షణ పైనే నేను మాట్లాడదలచుకున్నాను. ఎక్కడ ఎన్ని గ్రామాలు పోయినది లెక్క చెప్పారు, ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో కూడా చెప్పారు. కర్నూలులో 52 గ్రామాలు, మహబూబ్‌నగర్‌లో 65, మొత్తం 117 గ్రామాలు దెబ్బతిన్నాయని చెప్పారు. లక్ష ఎకరాలకు పై చిలుకు పోయాయని చెప్పారు. దురదృష్టం ఏమిటంటే, కొంప, గోడు, సర్వం ఒదులుకొని పోయిన వారికి 18 సంవత్సరాల నుంచి ఈ సమస్యను పరిష్కరించక పోవడం. దీనిని ఆధారంగా తీసుకుని కొందరు కోర్టుకు పోయారు. కోర్టులో అనేకమంది లాయర్లు అనేక సంవత్సరాలుగా వీరిని తిప్పి, వీరి రక్త మాంసాలను షీల్చి పిప్పి చేశారు. చివరకు ఏమి జరిగిందంటే, చాలా తక్కువ నష్టపరిహారం నిర్ణయించారు. కొన్ని కేసులలో రు. 200 నుంచి 2000 దాకా మెట్ట భూమికి నిర్ణయం చేస్తే మాగాణికి రు. 2000 నుంచి 5000 దాకా నిర్ణయించారు. కాని ఆ తరువాత కోర్టుకు వెళితే, రు. 5000 నుంచి 7000 దాకా మెట్ట పొలానికి, రు. 9000 నుంచి రు. 20000 దాకా మాగాణికి, బావులకు, కోర్టు నష్టపరిహారం నిర్ణయించింది. కాని అది కూడా వారికి అందలేదు. ఈ విషయాన్ని అప్పట్లో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వానికి చెప్పుకుంటే, కోర్టు ఇచ్చిన తీర్పును మన్నించి కోర్టు తీర్పు ప్రకారం మేము చెల్లిస్తామని అన్నారు. ఈలోగా తెలుగుదేశం ప్రభుత్వం పడి పోయింది. ఈ రోజు వరకు ఆ విషయాన్ని పట్టించుకున్నవారు లేరు. ఇక్కడ ఇంకొక దురదృష్టం ఏమిటంటే, కోర్టులలో కేసులు పెండింగులో ఉన్నాయ కాబట్టి రాజకీయాలకు ముడి పెట్టడం తప్ప, రైతాంగం పట్ల తమకు ఉన్న బాధ్యతను దృష్టిలో పెట్టుకుని ఆలోచించలేదు. కర్నూలులో ఎన్నికలు వచ్చిన తరువాత, ఆ కర్నూలులో ప్రధాన మంత్రిగారు షోటీ చేసిన సందర్భంలో మళ్ళీ ఈ సమస్య ముందుకు వచ్చింది. ఈసారి

ఓట్లు వేయరనే దృష్టితో ఈ సమస్య వెంటనే పరిష్కారం చేస్తామని ప్రభుత్వం 90 రోజు లలో పరిష్కారం చేస్తుందని మన ముఖ్యమంత్రిగారే ప్రకటించారు. 900 రోజులు అయింది. వారి ఖర్మ కాసిన వారే లేరు. ఇంతవరకు ఆ సమస్య పరిష్కారం కాలేదు. కాకపోగా, చివరకు ఏదో ఒక నిర్ణయానికి రాకపోతే, మళ్ళీ ప్రధాన మంత్రి వచ్చినప్పుడు తెలుగుదేశం, ఇతర పార్టీల వారు ఆందోళన చేసి, గందరగోళం చేస్తామంటే, మళ్ళీ ఎన్నికలలో దెబ్బ తింటామనే దృష్టితో అప్పుడు కదిలారు; ప్రభుత్వం కోర్టులను సంప్ర దించింది. వారు లీగల్‌గా సంప్రదించి ఒక పరిష్కారానికి వచ్చారు; ఆ పరిష్కారం ఎట్లా అంటే, ఈ న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు అయా గ్రామాలు తిరిగి, లోక్ అదాలత్‌లు నిర్ణయించిన ప్రకారం మీరు అంగీకరించినట్లయితే, మేము నష్టపరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇక వారికి గత్యంతరం లేదు. అప్పటికే, పిల్లల పెళ్ళిళ్లు కాక, బోలెలు కట్టుకుని అడుక్కు తిన్నవాళ్లు పోయింది పోగా, డా. రవీంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పినట్లుగా కొంతమంది వారసులు ఎవరో తెలియని పరిస్థితులు వచ్చిన తదుపాత, గత్యంతరం లేని పరిస్థితుల్లో, 90 శాతం మంది ఒప్పుకున్నారు. ఆ ఒప్పుకున్న డబ్బులు 4 వాయిదాలలో చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పింది; కాని ఇప్పటికీ ఆ వాయిదా తేలలేదు. వివక్షణ ఎంత ఉందో చూడండి. ప్రభుత్వం ఇచ్చిన వివరణ చెబుతున్నాను. లిటిగెంట్స్‌కూ, నాన్–లిటిగెంట్స్‌కూ ఇచ్చే నష్టపరిహారంలో ఎంత తేడా ఉందో చూడండి; లిటిగెంట్స్ అంటే కోర్టుకు పోయినవాడు, నాన్ లిటిగెంట్ అంటే కోర్టుకు పోవడం చాతకానివాడు. మార్కెట్ ధర మెట్టభూమి రు. 700, అనధికారిక మాగాణి భూమి రు. 9 వేలు, అధికారిక మాగాణి భూమి రు. 11 వేలు, అంటే, లీగల్‌నెట్స్ అయిన మాగాణికి భూమికి రు. 11.000, స్థిరీకరించని మాగాణికి రు. 7,000 అని నిర్ణయించారు. అది ఒక భాగం. లిటిగెంట్స్‌కు భూమిపెన్న నష్టపరిహారం మొదటి సంవత్సరం ఏడాదికి 9 శాతం రేటు చొప్పున తదుపరి సంవత్సరానికి ఏడాదికి 11 శాతం చొప్పున వడ్డీ చెల్లిస్తామన్నారు; నాన్ లిటిగెంట్స్‌కు కట్టడాలు, ఇళ్ళ స్థలాలు, మార్కెట్ విలువపై 13 సంవత్సరాలకు ఏడాదికి 6 శాతం చొప్పున వడ్డీ చెల్లిస్తామని అన్నారు. ఏమిటీ ఈ వివక్షణ? చాతకానివాడు ఎవడూ కోర్టుకు పోలేదు. కోర్టుకు పోనందువల్ల ఆ రకంగా నిర్ణయించారు. ఈ అన్యాయం ఏమిటని అడుగుతున్నాను ఇప్పటికే వాళ్ళ నడుములు విరిగిపోయాయి; మీరు ఇప్పటికైనా మీరు ఇస్తామన్న, ఒక ఒడంబడికకు వచ్చిన మొత్తాన్ని చెల్లించకుండా అందులో మళ్ళీ వివక్షణ చూపిస్తున్నారని, ఇది చాలా అన్యాయమని నేను మనవిచేస్తున్నాను. వార్తలు వస్తున్నాయి; దానికి ఆధారం ఏమిటంటే మేము చెప్పలేము; 65 గ్రామాలు మునిగిన
1-20 మహబూబ్‌నగర్‌కు తక్కువ. అసలు ఇవ్వడం లేదు. కర్నూలులో ఎన్నికలు వస్తున్నాయి మరి కాబట్టి అక్కడ ఎక్కువ ఇవ్వబోతున్నారని అంటే వస్తాయో లేదో తెలీదుకానీ నేను చూడడం లేదు కానీ ఇదే వాస్తవమయితే అన్యాయం. వీరు 90 రోజులలో పరిష్కారం చేస్తామని చెప్పారు, కానీ 93 రోజులయ్యింది; అనాడు కోర్టు నిర్ణయించిన ప్రకారంగా ఇవ్వడం లేదు. లోక్‌అదాలత్ ప్రకారం ఒప్పుకున్న ప్రకారం ఒప్పుకున్నదానిలో లిటిగెంట్స్‌కు, నాన్ లిటిగెంట్స్‌కు ఒక్కొక్క రేటు. ఈ జిల్లాకు, ఆ జిల్లాకు వివక్షణ; ఇది చాలా దారుణమయిన

విషయమని మనవిచేస్తున్నాను. ఇప్పటికయినా దయనీయమయిన వారి పరిస్థితిని బయట పడేసేందుకు ఏ రకమయిన విచక్షణ లేకుండా, నిర్ణయించిన ప్రకారం వారికి ఇవ్వాలని అంటున్నారు. ఈ రోజు పదకొండు వేలకు ఎక్కడా మాగాణి రాదు. పనికి రాని భూమి ఈ నల్గొండ జిల్లాలో వెళుతూ ఉంటే దారివెంట అంతా కనపడ్తుంది. అక్కడ ఇండస్ట్రీస్ పెడ్తున్నారని దాదాపు లక్ష రూపాయలో, రెండు లక్షల రూపాయలో ఒక్కొక్క ఎకరానికి. నాడు సారవంతమయిన భూమి కోల్పోయినవారికి మాత్రం కోర్టు నిర్ణయించిన ధైర్టు కూడా ఇవ్వకుండా వారి ఖర్మకు వారిని వదిలిపెట్టిన ఈ ప్రభుత్వ వైఖరి దయనీయమయినది. ఇప్పటికయినా నిర్ణయించిన ప్రకారం ఇవ్వడానికి పూనుకోవాలనీ, లిటిగెంట్లకు ఒక వడ్డీ, నాన్ లిటిగెంట్లకు ఒక వడ్డీ అనేది చాలా అన్యాయం. ఈ జిల్లాకు కొంత, ఆ జిల్లాకు కొంత ఇచ్చేదానికి విచక్షణ మాపితే అది దారుణమని మనవిచేస్తూ, ప్రభుత్వం సరయిన పద్ధతిలో స్పందించే నష్టపరిహారం ఇచ్చే చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నాను.

శ్రీ బి. శేషశయనరెడ్డి:– అధ్యక్షా, శ్రీశైలం ముంపుకు గురైన గ్రామాల్లోని కుటుంబాల విషయం చాలా విషాదకరమయినది. నాది నంద్రికొట్కూరు నియోజకవర్గం. కె.సి. కెనాల్ క్రింద బాగా అభివృద్ధి చెందిన ఆయకట్టు మొలాల్లో ఉండే 28 గ్రామాలు ముంపుకు గురయినాయి. వెంకటేశ్వరరావుగారు ఇందాక మాట్లాడారు, వారికి కొన్ని వాస్తవాలు తెలియవు. నేను కొన్ని వెలిబుచ్చుతున్నాను. మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లో 117 గ్రామాలు మొత్తం కలిపి 27,804 కుటుంబాలు ముంపుకు గురయినాయి. రవీంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పారు. ఆ రోజులలో ల్యాండ్ అక్విజీషన్ ఆఫీసర్ మొలానికి రెండు వందలు మాత్రమే ఇచ్చారు. ఆయకట్టు మొలానికి ఐదు వేల రూపాయలు ఇచ్చారు. నా ఆయకట్టుకు రు. 2,400 ఇచ్చారు. చాలా దారుణమయిన పరిస్థితి. ఆ రోజు మేము కోర్టుకు వెళ్లాము. రిట్స్ పిటీషన్ ఫైల్ చేశాము. ఈ కేసునంతా సబ్‌కోర్టుకి రెఫర్ చేయండి.

(సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

వాస్తవం విచారించి పరిహారం నిర్ణయం చేస్తారని చెప్పి, కోర్టు తీర్మానం ఇస్తే, మేము కోర్టుకి వెళ్లాము, నా ఆస్తి పోయింది, నా ఇల్లు, మా గ్రామము ముంపుకు గురయ్యాయని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వాస్తవం ఒక రకంగా ఉంటే, ఇక్కడ జరిగే వర్యులు ఇంకో రకంగా ఉండడం చాలా బాధగా ఉంది. చాలా కాలంగా ప్రభుత్వంతో చర్యలు జరుపుతున్నాము. మాకు ఇచ్చే పరిహారం కోర్టు తీర్మానం చేసింది. ఆ ప్రకారంగా మేము డిపాజిట్ చేయమని అడిగితే, ప్రతీ సంవత్సరం రు. 4 కోట్లు, 5 కోట్లు మాత్రమే డిపాజిట్ చేసేవారు. స్టాట్యుటరీ ప్రొవిజన్ ప్రకారం మొదటి సంవత్సరం 11 శాతం, ఆ తరువాత 15 శాతం చట్టప్రకారంగా మాకు వడ్డీ వేసి ఇవ్వాలి. ఆ విధంగా అయితే

రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుక వచ్చిన విషయము : కర్నూలు, మహబూ నగర్ జిల్లాల్లో శ్రీశైలం ప్రాజెక్టు భూములకు నష్టపరిహారం గురించి

రు. 16 కోట్లు, 17 కోట్ల దాకా వడ్డీ క్రిందకు లెక్క అవుతుంది. కానీ ప్రభుత్వ రు. 4 కోట్లు, లేక 5 కోట్లు సంవత్సరానికి ఇస్తే వడ్డీ తీర్చే పరిస్థితి ఎన్ని సంవత రాలు అవుతుంది? మా బ్రతుకు ఏమవుతుంది? మా ఇబ్బందులు ఏమిటి? ఇది ఊపిం వలసిందిగా మనవిచేస్తున్నాను. ప్రధానమంత్రిగారు నంద్యాలకు పోటీ చేసినప్పుడు, మ ప్రాంతానికి వచ్చినప్పుడు వారికి చెప్పుకున్నాము. ఇన్ని సంవత్సరాలుగా ఉంది, దయచేసి తేల్చండి, కొన్ని వేల కుటుంబాలకు సంబంధించిన విషయం అని వారికి చెబితే, చాల ఆశ్చర్యపడుతున్నాను. ఆలస్యం చేయడంలో ప్రభుత్వానికి వచ్చే లాభం నాకు అర్థం కావడం లేదని అన్నారు. దయచేసి రెండు మాసాలలో దానిని పూర్తి చేయమని జనార్ధ రెడ్డిగారిని ఆశించడం జరిగింది. మొదటి నుండి ఈ సమస్య గురించి ముఖ్యమంత్రి భాస్క రెడ్డిగారికి తెలుసు. మా ఇబ్బందులూ, సాధకబాధకాలు వారికి తెలుసు, తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1988వ సం॥లో ఏప్రిల్‌లో మేమంతా 200 మంది రైతులం రామారావుగారికి విన్నవించుకున్నాము. అక్టోబర్ 29న డెలిగేషన్‌గా వెళ్లి కలిసి చెప్పాము. ఈ సమస్య తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి సమస్యే. ఇప్పుడున్నదీ కాదు. చాలాకాలంగా ఉంది. మా దయనీయమయిన పరిస్థితి ఎవరూ అర్థం చేసుకోలేదు. నిజంగా భాస్కరరెడ్డిగారికి, ప్రధాన మంత్రి నరసింహారావుగారికి తరతరాలుగా ఋణపడిఉంటామని చెప్పున్నాను. మహబూబ్‌నగర్‌కి, కర్నూలుకి తేడా ఉంది. వెంకటేశ్వర రావుగారు మాట్లాడారు, లెక్కలు మాత్రం స్మెమల్టేనియస్‌గా తయారు అవుతున్నాయి. ఒకేసారి పేమెంట్ చేయడం జరుగుతుంది. జి.వో. 100 జనార్ధనరెడ్డిగారు ఉన్నప్పుడు ఇచ్చారు, మాకు నచ్చక అంతా ప్రొజెక్ట్ చేస్తే, భాస్కరరెడ్డిగారు వచ్చిన తర్వాత రివైజ్ చేస్తూ జి.వో. 234 గా సవరించారు. ఆ రోజు లేగర్ ఎయిడ్ కమిటీ, లోక్‌అదాలత్ మా ప్రాంతాల్లో ప్రతీ గ్రామానికి పర్యటించారు. రైతులను సమావేశపరచి వారి అభిప్రాయాలను కనుక్కుంటూ కొంత ఈ కండీషన్స్‌కి ఒప్పుకున్నాము. కాకపోతే ఒక కండీషన్ ఉంది. ఇష్ట మయితే లోకదాలత్‌లో పరిష్కారం చేసుకోవచ్చు లేదా కోర్టులోనే పర్యవసానం చేసుకోవచ్చు; రవీంద్రానాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ నుండి వారి ద్వారా పేమెంట్ జరుగుతుంది. ఈ అడ్వకేట్స్ ద్వారా రైతులకు ఎంత కష్టమో, ఎంత ఇబ్బందో నాకు తెలుసు. ప్రత్యేకంగా అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ ద్వారా ఇవ్వడం అనేది చాలా దారుణం. ఇప్పటికే మేమంతా ఎంతో అన్యాయానికి గురయ్యాము. మాకు డైరెక్ట్‌గా ప్రభుత్వం పేమెంట్ చేస్తున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉంది. కావున ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. లిటిగెంట్స్, నాన్ లిటిగెంట్స్ విషయం గురించి మాట్లాడారు. కోర్టుకి వెళ్లిన మా దావాలు పెండింగ్‌లో ఉన్నాయి. నాన్ లిటిగెంట్స్ వారు అసలు అడిషనల్ పిటిషన్స్ కోరలేదు. వారు కోరకపోయినా ప్రభుత్వం వారికి పెంచి పరిహారం చెల్లిస్తోంది. కాస్త తక్కువ వడ్డీతో ఆ నాన్ లిటిగెంట్స్ విషయంలో ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించిందని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఈ వడ్డీ విషయం మేము ఒప్పు కున్నాము. మా సమ్మతం తెలిపాము. ముఖ్యమంత్రి మాతో, ప్రతినిధులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులు, అనధికారులు కలిసి మాట్లాడుకొని ఒక అభిప్రాయానికి వచ్చారు.

శ్రీ ఎమ్. ఓంకార్:– అధ్యక్షా, 1973 నుండి 1981 వరకూ స్వాధీనపరచుకొన్న భూముల విషయంలో ఈ రోజు కూడా నష్టపరిహారం చెల్లించకపోవడం ఇబ్బంది పడడం అనేది చాలా దారుణమయిన విషయం. గౌరవనీయులైన సభ్యులు అనేకం చెప్పారు. నేను సూచించేదేమిటంటే, ఇందులో లిటిగెంట్లు, నాన్ లిటిగెంట్లు అనే తేడా లేకుండా అందరికీ ఒకే రకంగా న్యాయం జరగాలి. రెండవది పట్టా భూములతోబాటు, ప్రభుత్వ భూములు ఏవయితే లావని పట్టాలు ఉన్నాయో, వారికి ఇతరంగా వారి స్వాధీనంలో ఉన్నాయో వాటికి నష్టపరిహారం ఇవ్వాలి. లేదా వారికి కొంత భూమిని వేరే చోటయినా ప్రభుత్వం చూపాలి కానీ ప్రభుత్వ భూమి లావని పట్టాలు అన్న పేరుతో నష్టపరిహారం ఇవ్వకుండా ఉండడం న్యాయం కాదు. ఎక్కడికక్కడ కోర్టులు, లోకదాశక్‌లు పెట్టి ఆ గ్రామాలలో చెల్లింపు చేస్తామని అంటున్నారు. వాటినన్నింటినీ కనీసం ఈ ఉగాది లోపల పూర్తి చేస్తామని హామీ ఇస్తారా?

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, ఆరుగురు గౌరవ సభ్యులు ఈ 304 మీద అనేక విషయాలు సభ దృష్టికి తెచ్చారు, అందులో కొన్ని వాస్తవమైన విషయాలు, కొన్ని అవాస్తవమైన విషయాలు ఉన్నాయి నేను రిప్లయి చదువుతాను.

ముఖ్యమంత్రిగారి తరఫున (శ్రీ కె. ప్రభాకరరావు):– 1973 నుండి 1981 వరకు గల కాలంలో శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టును నిర్మించడానికై కర్నూలు జిల్లాలోని 52 గ్రామాలలోను, మహబూబునగరు జిల్లాలోని 65 గ్రామాలలోను 84,755 ఎకరాల పట్టా భూమిని, 21,037 ప్రయివేటు గృహాలను సేకరించడం జరిగింది. దీనివల్ల 27,884 కుటుంబాలవారు నిర్వాసితులు అయ్యారు. భూములు కోల్పోయినవారికి అవార్డును మంజూరు చేసే సమయంలో, భూసేకరణ అధికారి 22 కోట్ల రూపాయలను చెల్లించారు. భూసేకరణ అధికారుల చెల్లించిన నష్టపరిహారంతో సంతృప్తి చెందనట్టి అవార్డుదారులు భూసేకరణ చట్టంలోని 18వ విభాగం క్రింద రిఫరెన్సును కోరారు. వారిలో కొంతమంది రెఫరెన్సును కోరుతూ హైకోర్టులో రిట్ పిటీషన్లను దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం, 38,704 కేసులను సబ్–కోర్టులకు రిఫర్ చేయడం జరిగింది. గత రెండు దశాబ్దాలలో వ్యాజ్యాలు వున్నప్పటికి, 8,452 కేసులు సబ్ కోర్టులలో పెండింగులో వున్నాయి. 7,899 అప్పీళ్లు హై కోర్టులలోను, కొన్ని కేసులు సుప్రీం కోర్టులోను పెండింగులో వున్నాయి. ఈ విధంగా మొత్తం 16 వేల, 351 కేసులు వివిధ న్యాయ స్థానాలలో వివిధ దశలలో పెండింగులో వున్నాయి. భూసేకరణ అధికారులు చెల్లించిన నష్ట పరిహారానికి అదనంగా డిక్రీ చార్జీల క్రింద అవార్డుదారులకు రూ. 48.47 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది.

నిర్వాసిత వ్యక్తులు అనుభవించిన కష్ట, నష్టాలను దృష్టిలో పెట్టుకొని, ఈ విషయాన్ని త్వరలో పరిష్కరించాలన్న ఆకాంక్షతోనూ, దీర్ఘకాలికంగా వున్న ఈ వ్యాజ్యాలను

రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయము : కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టుకు సేకరించిన భూములకు నష్టపరిహారం గురించి:

తుదముట్టించేందుకై రాష్ట్ర ప్రభుత్వం లోక్‌అదాలత్ ద్వారా పెండింగులోవున్న కేసులన్నిటిని పరిష్కరించడానికి అంగీకరించి, 14-5-91 తేదీగల ఎం.ఎస్.నెం. 100 జి.ఓ.లో ఉత్తరువులను జారీ చేసింది. ఆ జి.ఓ.లో విధించిన షరతులపై కక్షిదారులు కొన్ని అక్షేపణలు లేవనెత్తినందువల్ల ఈ విషయంలో సామరస్య పరిష్కారం కుదరడానికి వీలుపడ లేదు. అందువల్ల, కక్షిదారుల, రాష్ట్ర ప్రభుత్వ శ్రేయస్సును కూడా దృష్టిలో వుంచుకుని సామరస్య పరిష్కారాన్ని సూచించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం మరల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సహాయ మండలిని కోరింది. తదనుసారంగా రాష్ట్ర న్యాయసలహా మండలి, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల జిల్లా న్యాయ సహాయ కమిటీలద్వారా నిర్వాసితులు నివసిస్తున్న గ్రామాలను సందర్శించి, లోక్ అదాలత్ ద్వారా నష్టపరిహారం చెల్లింపుకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుకొనటానికి వారు అంగీకరిస్తున్నారా అనే విషయం గురించి తెలుసుకున్నారు. నిర్వాసితులలో అధిక సంఖ్యాకులు లోక్ అదాలత్ ద్వారా తమ కేసులన్నిటిని పరిష్కరించుకొనటానికి సుముఖంగా వున్నట్లు వారు అభిప్రాయపడటం జరిగింది. 6-3-93 నుండి ఏడు నెలలపాటు రాష్ట్ర న్యాయ సహాయ మండలితో చర్చలు జరిపి, రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకారమయ్యే విధంగా పరిష్కార పద్ధతులను రూపొందించి తదుపరి చర్చలకుగాను రాష్ట్ర న్యాయ సలహా మండలికి సంపడమయింది. ఆ విధంగా రూపొందించిన పరిష్కార షరతులను, జిల్లా న్యాయ సహాయ కమిటీల ద్వారా నిర్వాసిత వ్యక్తులను వివరించటం జరిగింది. కొన్ని మార్పులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పరిష్కార షరతుల ప్రకారం నష్టపరిహారం తీసుకోవటానికి నిర్వాసితులలో 90 శాతం మంది అంగీకరించినట్లు వెల్లడయింది. రాష్ట్ర న్యాయ సలహా మండలితో తదుపరి చర్చలు జరిపిన తరువాత, కక్షిదారుల, రాష్ట్ర ప్రభుత్వ శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని పరిష్కారం పద్ధతులను రూపొందించడమయింది. తదనుసారంగా, లోక్‌అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించాలని నిర్ణయిస్తూ ఎం.ఎస్.నె. 234 జి.ఓ.లో ఉత్తరువులు జారీ చేయడమయింది. తదనుసారంగా, లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించిన కేసులు అవార్డులకు మొదటి వాయిదా చెల్లింపు కోసం రూ. 45.77 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. రెండవ వాయిదా 1993-94కి 45.75 కోట్లు, 1994-95కి 379.72 కోట్లు, 1995-96కి 31.72కోట్లు, 1996-1997కి 11.70కోట్లు, 1997-98కి 10.26 కోట్లు పై సెటిల్మెంటు కోసం అవసరమయ్యే మొత్తం పైకం రూ. 151.19 కోట్లు వుంటుంది. సెటిల్మెంటు షరతులలోని ముఖ్యాంశాలను దిగువ మూపడమయింది.

మార్కెటు ధర మెట్ట భూమి ఎకరాకు రూ. 7000/-లు, అనధికారిక మాగాణ భూమి ఎకరాకు రూ. 9000/-లు, మాగాణి భూమి ఎకరాకు రూ. 11,000/-లు వుండాలి.

కట్టడాలు, బావులు, ఇళ్ల స్థలాల మార్కెటు విలువ భూసేకరణ అధికారుల నిర్ధారించిన విలువకు 3 రెట్లుగా వుండేట్లు నిర్ణయించాలి.

3. మార్కెటు విలువలో 30 శాతం చొప్పున సొలేషియం చెల్లించాలి.

4. 30.4.1992 తేదీ తరువాత కలెక్టరు అవార్డులను జారీ చేసిన కేసుల విషయంలో భూసేకరణ చట్టంలోని 23(1-ఎ) విభాగం క్రింది 12 శాతం అదనపు మార్కెటు విలువను చెల్లించాలి.

5. లిటిగెంట్లు, నాన్ లిటిగెంట్లకు కూడా ఈ క్రింది రేట్ల చొప్పున భూమి కోసం 14 సంవత్సరాలకు, కట్టడాల కోసం 13 సంవత్సరాలకు వడ్డీని చెల్లించాలి.

ఎ. లిటిగెంట్లకు భూమి కోసం నష్టపరిహారంపై, మొదటి సంవత్సరానికి ఏడాదికి 9 శాతం రేటు చొప్పున, తదుపరి పదమూడు సంవత్సరాలకు ఏడాదికి 11 శాతం చొప్పున వడ్డీని చెల్లించడమవుతుంది. కట్టడాలు, ఇండ్ల స్థలాల కోసం చెల్లింపదగిన నష్ట పరిహారంపై, మొదటి సంవత్సరానికి ఏడాదికి 9 శాతం రేటు చొప్పున, తదుపరి పన్నెండు సంవత్సరాలకు ఏడాదికి 11 శాతం చొప్పున కూడా వడ్డీని వారికి చెల్లించాలి.

బి. నాన్ లిటిగెంట్లకు, భూమి మార్కెటు విలువపై పద్నాలుగు సంవత్సరాలకు కట్టడాలు, ఇండ్ల స్థలాల మార్కెటు విలువపై పదమూడు సంవత్సరాలకు ఏడాదికి 6 శాతం రేటు చొప్పున వడ్డీని చెల్లించడమవుతుంది.

సి. మొదటి వాయిదా చెల్లించిన తేదీ తదుపరి కాలపరిమితికి ఎట్టి వడ్డీని చెల్లించడం జరగదు.

6. మొత్తం నష్టపరిహారం పైకాన్ని నాలుగు వార్షిక వాయిదాలలో లిటిగెంట్లకు చెల్లించమవుతుంది. క్లెయిముదారుకు చెల్లించదగిన మొత్తం నష్ట పరిహారం రూ. 10,000/-ల కంటె తక్కువగా వున్న ఎడల, ఆయనకు లేదా ఆమెకు, యావత్తు నష్టపరిహారాన్ని మొదటి వాయిదాలోనే చెల్లించడమవుతుందనే షరతులకు లోబడి, రూ. 10,000/-లు లేదా నష్టపరిహారంలో నాల్గవ వంతు పైకం వీటిలో ఏది ఎక్కువ అయితే, అది అట్టి వాయిదాలలో మొదటి వాయిదా పైకంగా వుంటుంది.

7. నాన్ లిటిగెంట్లకు మొత్తం నష్టపరిహారం పైకాన్ని అయిదు వాయిదాలలో చెల్లించడ మవుతుంది. నాన్ లిటిగెంట్లకు చెల్లించదగిన నష్టపరిహారం రూ. 5,000/-ల కంటె తక్కువగా వున్న ఎడల, ఆయనకు లేదా ఆమెకు యావత్తు నష్టపరిహారాన్ని మొదటి వాయిదాలోనే చెల్లించడమవుతుందనే షరతుకు లోబడి, అట్టి వాయిదాలలో

రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయము : "కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాల్లో శ్రీశైలం ప్రాజెక్టుకు సేకరించిన భూములకు నష్టపరిహారం గురించి".

మొదటి వాయిదా రూ. 5,000/–లు లేదా నష్టపరిహార పైకంలో అయిదవ వంతు, వీటిలో ఏది ఎక్కువ అయితే అది, అట్టి వాయిదాలలో మొదటి వాయిదా పైకంగా వుంటుంది.

8. మొదటి వాయిదాను అక్కౌంటు పేయి చెక్కు రూపంలో చెల్లించడమవుతుంది. మిగిలిన వాయిదాల చెల్లింపు, కర్నూలు, మహబూబ్‌నగరు జిల్లాల కలెక్టర్లు జారీ చేసే బాండ్ల రూపంలో వుంటుంది; ఈ బాండ్లు జప్తు చేయదగినవిగాను, బదలాయించదగినవిగాను, బదలాయించ వీలుపడనివిగాను వుంటాయి. ఈ బాండ్లును వాటిలో నిర్దిష్టపరచిన తేదీన లేదా ఆ తేదీ తర్వాత, నగదుగా మార్చుకోవచ్చును.

9. జిల్లా జడ్జి లేదా ఆయనచే అధికారం పొందిన జ్యుడిషియల్ అధికారి (ఈ పదంలో రిటైర్డు జ్యుడిషియల్ కూడా చేరి ఉండనగును (జిల్లాకలెక్టరు లేదా ఆయనచే అధికారం పొందిన, జాయింటు కలెక్టరు హోదాకు తక్కువ కాని అధికారి, జిల్లా లీగల్ ఎయిడు కమిటీ సభ్యులతో పాటు ప్రతి గ్రామంలో విచారణలు జరిపి, అసలు క్లెయిమురారు మరణించివున్నట్లయితే, ఆయనకు చెల్లించదగిన నష్టపరిహారాన్ని తీసుకోవడానికి న్యాయపరమైన వారసులను గుర్తిస్తారు.

10. జిల్లా జడ్జి లేదా ఆయనచే అధికారం పొందిన అధికారి, జిల్లా కలెక్టరు లేదా ఆయనచే అధికారం పొందిన, జాయింటు కలెక్టరు హోదాకు తక్కువకాని అధికారి, లీగల్ ఎయిడు కమిటీ సభ్యులతోపాటు, ప్రతి గ్రామాన్ని సందర్శించి, గ్రామంలోనే లిటిగెంట్లు, నాన్‌రిటిగెంట్లకు చెల్లింపు చేస్తారు.

న్యాయపరమైన వారసుల వ్యాజ్యాలను తనిఖీలను జరిపి జిల్లా లోక్ అదాలత్ బోర్డుల సహాయంతో ఆయా గ్రామాలలో లోక్ అదాలత్‌లను నిర్వహించడానికి చర్యలను తీసుకోవడమవుతున్నది. నిర్ణయం ప్రకారం, నష్టానికి గురైన వ్యక్తులకు పరిష్కార ఒప్పందం ద్వారా నిర్ణయించిన మొత్తాన్ని సాధ్యమైనంత త్వరలో, వారి వారి గ్రామాలలోనే చెల్లించడానికి ప్రభుత్వం కృషి చేయగలదు. అందువల్ల దీర్ఘకాలంగా విచారణలోవున్న వ్యాజ్యాలను పరిష్కరించడానికి, శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు క్రింద నిర్వాసితులైన వేలాదిమంది వ్యక్తులకు సహాయపడడానికి వీలవుతుంది.

అధ్యక్షా, ఈ సందర్భంలో గౌరవనీయ సభ్యులు డాక్టర్ రవీంద్రారెడ్డిగారు ఒక మాటన్నారు. మొట్టమొదట మా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నందుకు వారు తమ అప్రిసియేషన్ తెలియజేశారు. అందుకు వారికి నా ధన్యవాదాలు. ఇప్పటికి 10 మంది ముఖ్యమంత్రులయ్యారు, వారిలో ఈ ముఖ్యమంత్రి శ్రీశారన్నారు. కనీసం ఇప్పటికైనా దీర్ఘకాలికంగా వున్న ఈ వివాదం పరిష్కారానికి వచ్చి ఒక దశకు వచ్చి ఒక రూపానికి

తీసుకువచ్చినందుకు సి.యం.కు తమ ధన్యవాదాలు చెపుతున్నాం అన్నారు. వారి సంతృప్తికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే వారు యింకో మాఅన్నారు. పి.యం.గారు, సి.యం.గారు కాంపెన్సు చేశారు కాబట్టి ఇది చిత్తశుద్ధితో చేసింది కాదు అన్నారు. కాని అది మాత్రం వారు అన్ వారిబుల్ అనే అన్నారు. ఇట్ యీజ్ ప్రొజెక్టెడ్ లిటిగేషన్ ఫర్ 20 ఇయర్స్. చాలా మంది అమాయకులు ఇంజే కోర్టుకు వెళ్లగలిగే వారు వెళ్లారు, లేని వారు, ఆర్థిక స్థోమత లేని వారు వున్నారు. మధ్యదళారుల బారినుంచో పడిన వారు కొంతమంది వున్నారు. అలా చాలా మంది వున్నారు కాబట్టి వారందరికీ ప్రయోజనం చేకూర్చాలనే వుద్దేశ్యంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది. తెలుగుదేశం 1983–89లో కేవలం 35 కోట్ల రూపాయలు మాత్రమే కాంపెన్‌సేషన్ విడుదల చేశారు. కావాలంటే వివరాలు చెపుతాను. కానీ మీరే సమయంలేదంటూ అభ్యంతరం చెపుతారు. మొత్తం 35 కోట్ల రూపాయలలో ఒక ప్యాకేజీ ఆఫ్ ప్రపోజల్స్ ఇన్‌సెన్టివ్స్‌లో పెట్టి మొదట 45 కోట్ల రూపాయల మీగులును, ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్‌లో బ్యాండ్స్ రూపంలో యిచ్చారు. మిగిలిన దానిని వాయిదా పద్ధతిలో డబ్బు బాండ్స్‌లో యిచ్చారు. ఈ విషయంలో ఇంచాక నేను చెప్పినట్లు ఫస్ట్ ఇయర్ విడుదల చేశారు. కనుక మీరన్న చిత్తశుద్ధి లేకపోవడం అన్నది సత్యదూరం. అవాస్తవం. ప్రపోజల్స్ కంపెల్కింగ్ సర్కమ్‌స్టెన్సెస్ తమకు కూడా తెలుసు. తమరు కూడా రెతులను ఒప్పించారు. జిల్లా కమిటీ డిస్ట్రిక్ట్ లెగల్మెడ్ కమిటీ వారు వచ్చినప్పుడు తమరు కూడా గ్రామాలలో రెతులతో పాల్గొని ప్రొజెక్టెడ్ లిటిగేషన్‌కన్నా ఏదో ఒక అండర్‌స్టాండింగ్‌కు వస్తే మంచిదని అన్నారు. ఆ విధంగా ఏదో ఒక పరిష్కార మార్గానికి రావడం గూర్చి కూడా నా ధన్యవాదాలు చెపుతున్నాను. 13, 14 అన్నారు. ఇవి అంటే 13, 14 బాండ్స్ రూపంలో యివ్వడం జరిగింది. వుయ్ ఆర్ కమిటెడ్ టు ఆనర్‌ది బాండ్స్. ఏ ప్రభుత్వమైనా, ఎవరైనా ఆనర్ చేయవలసిన బాధ్యత వుంది. ఇంకో విషయం దీనిలో 13 సంవత్సరాలకు వాల్యూషన్ చేయడం జరిగింది. 13 సంవత్సరాలకు ఇంటెరెస్ట్ పే చేశాము. 1980 స్క్రిప్చర్ తీసుకోవడం జరిగింది.

లిటిగేషన్, నాన్ లిటిగేషన్ రాష్ట్ర ప్రభుత్వం మాగ్ననిమస్‌గా ముఖ్యమంత్రిగారు కొంత మంది కోర్టుకు వెళ్లగలవారు, కొంతమంది ఆర్థిక స్థోమతలేక కోర్టుకు వెళ్లలేని వారు, అమాయకులైన వారుంటారూ, అలాంటి వారికి కూడా న్యాయం చేకూర్చే విధంగా, వారి పరిధిలోకి వచ్చే విధంగా చేయడం జరిగింది. అలాగే అడ్వకేట్ జె పాస్ చేశారన్నారు. ప్రభుత్వం జె పాస్ చేయుటకు ఇంతకు ముందు నేను చెప్పినట్లు కష్టాషీట్ చేయడం జరిగింది. అలాగే ఇంద్రారెడ్డి అనుభవం వున్న వారు, మంత్రిగా చేశారు. వారు అంటారూ యిదేదో ఎతక్షను స్టంటు అన్నారు. ఒక విధంగా ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పొలిటికల్ పార్టీస్. అతను స్పోర్టివ్‌గా సి.యం.గారిని అభినందించారు, ఎందుకంటే అది ప్రొజెక్టెడ్ లిటిగేషను. ఇంద్రారెడ్డిగారూ మీరు మంత్రిగా వున్నప్పుడు 7 సంవత్సరాలలో కేవలం 35 కోట్ల రూపాయలు చెల్లించారు. కానీ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ఒక

సంవత్సరంలో 45 కోట్ల రూపాయలు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. నేను ఇది గొప్పనీ, తప్పనీ చెప్పడం లేదు. మీరు దీనిని సోర్స్‌వ్‌గా తీసుకోవాలి. అలాగే లోక్ అదాలత్ కాంపెన్‌సేషన్ వాస్తవం కాదన్నారు. సంబంధిత ఏరియా ఎం.ఎల్.ఏ. నియోజక వర్గం ఎం.ఎల్.ఏ. అయిన శేషన్‌రెడ్డి, జగదీష్ వాస్తవంగా జరిగిన విషయాలు చెప్పారు. అలాగే కర్నూలు, మహబూబ్‌నగర్‌ల మధ్య తారతమ్యం (విభేదాలు) మాపాదన్నారు. అది అవాస్తవమనీ, గతంలో ఏ ప్రభుత్వమూ చొరవ చేయని విధంగా చొరవ చేసి ఈ ప్రభుత్వం మానవతా దృక్పథంతో చేసిన కార్యక్రమాన్ని నిష్పక్షపాత దృష్టితో మూడవలసిందిగా కోరుతున్నాను. నిజాలు తెలియకుండా బాధ్యత గల శాసనసభ్యుడు మాట్లాడకూడదనీ, తాను వెలిబుచ్చదలచుకున్న అంశాలను అథెంటిక్ ఇన్ఫర్మేషన్ తీసుకుని మంచి వుంటే మంచి అనండి, తప్పుంటే తప్పు చెప్పండి. నిరాధారమైన విమర్శలు చేయడం బాధ్యత గల వ్యక్తులు చేసేది కాదు. అలాటి విమర్శలు రికార్డులలోకి పోవడం మంచిది కాదు, కనుక అవాస్తవికమైన అపవాదులు ప్రభుత్వంపై వేయవద్దు.

1.50 శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, నేను చెప్పాను రికార్డు చేయడం 20 సంవత్సరాల మ. నుంచి ఇన్‌వెస్టుగేషన్ తరువాత నష్టపరిహారాన్ని వాళ్లకు వాస్తవిక రూపకంగా మార్కెటింగ్ వాల్యూవరికే ఇవ్వాలనే అనేదన తప్ప రాజకీయం చేయము కాకపోతే కర్నూలు జిల్లాలో మాత్రము రాజకీయంగా తమ పార్టీని కాపాడటం కోసం నెహ్రూనగర్, మల్యాలమర, మీనవోలు, పాతికోటి, తాడిపాడు సిద్దేశ్వరం ఈ యొక్క గ్రామాల్లో పక్షపాతంతో కాంగ్రెసు పార్టీ వాళ్లకే నష్టపరిహారం చెల్లించారు. మంత్రిగారు అన్నారు, శాసనసభకు వచ్చేటప్పుడు ఫాక్ట్స్ చేస్కాలనీ, ఫాక్ట్స్‌తో వచ్చాము. కావాలంటే ఫ్యాక్ట్స్ అన్నీ ఇస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ రోజు పరిస్థితి నిర్వాసితులకు లిటిగెంట్ నాన్ లిటిగంట్ వివాదాన్ని ప్రక్కకు పెట్టి వాస్తవ రూపకంగా మార్కెటింగ్ వ్యాల్యూ ప్రకారం పూర్తిగా ఇవ్వాలని మనవిచేసుకొంటున్నాను. అదే విధంగా పర్సనల్ అకౌంట్స్ ఓపెన్ చేసి చెల్లించాలి. బాండ్స్ విషయం, బాండ్స్ 4 శాతం ఇంటరెస్టు నిర్వాసితులు నష్టపోతారు. డి.ఓ. ఎం.ఎస్.నెం. 97 ప్రకారంగా నిర్వాసితుల కుటుంబాలలోని విజ్ఞాన విద్యావంతులు అందరికి ఉపాధి చూపిస్తామని ప్రభుత్వం జి.ఓ. తీసింది. కాబట్టి జి.ఓ. ప్రకారం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి వాలుగు సంవత్సరాలలోపల 4 పేపర్లు ఇవ్వకుండా ఎమ్మికలు ముందు ఇస్తారా అది మాత్రం వాస్తవం.

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, నేను ఉద్దేశ్య పూర్వకంగా అపవాదులు వేసేటటు వంటి వాడినికాదు. దయచేసి అపవాదు వేయవద్దు. I am not making any aspertions against any Member Sir.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, డిస్ట్రిక్ట్ లీగల్ ఎయిడ్ కమిటీలు వేసినారు. మేము కొన్ని సూచనలు చెప్పడం జరిగింది. అందులో గార్మెన్ట్స్ ల్యాండ్స్

ఏమైతే ఉన్నాయో, ఫ్లాట్ ల్యాండ్స్ ఏమైతే ఉన్నాయో అవి అన్నీ ఇంతకుముందు ఏ బేసిస్‌లో ఒక్కొక్క ట్రీకి 45 పైసలు చొప్పున 15 సంవత్సరాలకు లెక్కవేసి ఇవ్వమని చెప్పడరి జరిగింది. అయితే సుప్రీంకోర్టు కూడా కన్‌ఫర్మ్ చేయడం జరిగింది. 15 సంవత్సరాల ప్రకారం లెక్కలోకి ఒక్కొక్క చెట్టుకు లెక్కవేసి ఇవ్వమని చెప్పడం జరిగింది. అయితే హైకోర్టు 10 నుంచి 11 సంవత్సరాలకు కన్‌ఫర్మ్ చేసింది మీరు ఏమి చేస్తున్నారు? వెట్ ల్యాండ్ క్రింద ఇవి ట్రీట్ చేస్తామని వెట్ ల్యాండ్ ఎవరికి ఇవ్వాలి ఎవరికి ఇస్తాము మిగతా తోటలేదు గీతాలేదు జాంతానయి అంటున్నారు. దీనిని కన్సిడర్ చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అడ్వకేట్స్ అన్ రికార్డ్స్ అనేది ***

మిస్టర్ స్పీకర్:– *** That should not go on records.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, లీగల్ ఎయిడ్ కమిటీ మీటింగు పెట్టినప్పుడు అందులో అనడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:– అట్లాపోదు రికార్డులోకి మనం శాసనసభ్యులం.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, అడ్వకేట్స్ వాళ్ళు గ్నెడెన్స్ ఇచ్చారు ల్యాండ్ ఎక్విజీషన్ యాక్ట్ 18 మీరు రిఫర్ చేయండని ఎడ్వైజ్ ఇచ్చారు. వాళ్ళను లీటిగెంటు క్రింద పెట్టినారు, నాన్‌లీటిగెంటు క్రింద ఎవర్నైతే ఉన్నారో కనీసం వాళ్ళకు బేసిస్ చట్టం, ఎవరికైతే లీగల్ పరిజ్ఞానం లేదో వాళ్ళకోసం రిఫర్ చేయలేకపోయినారు వాళ్ళను మనం సఫర్ చేస్తున్నాము, 6 శాతం వడ్డీ ఇస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టారు లీటిగెంటు ఇన్‌వాల్వ్ అయినారో వారికి 11 శాతం వడ్డీ. అసలు కోర్టు విషయం తెలియని అజ్ఞానులను మాత్రమే మనం సఫర్ చేస్తున్నాము. 6 శాతం ఇస్తున్నాము లీటిగేషన్‌తో ప్రభుత్వం నుంచి రాక ఇబ్బంది పడ్డారు. వాళ్ళకు 11 శాతం వడ్డీ వుంది.

మిస్టర్ స్పీకర్:– మీరు ఏమి చెప్పినా *** నేను ఉన్నంతవరకు *** అటువంటి రికార్డులోకి పోదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, రవీంద్రనాథ్‌రెడ్డిగారు కంగ్రాట్యులేట్ చేస్తారు మమ్మల్ను అనుకొన్నాను. ఎందుకంటే లీటిగెంటు నాన్ లీటిగెంటు అనడంతో యాక్ట్ 18 క్రింద రిఫరెన్సులోని అటువంటి వాళ్ళకు ధర్మం కూడా – I must say tha

*** Expunged as ordered by the Chair.

రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయము : "కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టుకు సేకరించిన భూములకు నష్టపరిహారం గురించి".

it is gratis – it is all the undisbursed money and they must feel happy. They must congratulate the Government. Sir, on the contrary, they are not accepting it. They should feel happy over it Sir.

Mr. Speaker:- I am saying, what all told in other way will not go into records.

(Interruptions)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఎప్పుడు అవార్డు అయినాయి. అవార్డు అయిపోయినాక ఇమిడియట్‌గా నేమెంటు అయినదా లేదా రిఫరెన్సు అయినాక దీనిలోపు 7 సంవత్సరాలు పరిపాలించిన వాళ్ళు సంవత్సరానికి 5 కోట్ల రూపాయల చొప్పున 35 కోట్ల రూపాయలు ఇస్తే మేము 4 సంవత్సరాలలో 58 కోట్ల రూపాయలు ఇచ్చాము. They should feel happy over it Sir.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, 11 శాతం ఆర్‌బిట్రరీగా నియమించారు కాని 1984లో ఒక ఎమెండుమెంటు వేశారు. ఎమెండుమెంటు ప్రకారం 15 శాతం ఒక సంవత్సరం తరువాత 9 శాతం ఇవ్వాలి. కాని మీరు ఒక సంవత్సరం 9 శాతం ఇచ్చి తరువాత సంవత్సరాలు 11 శాతం ఇస్తున్నారు. ఇది ఎక్కడ న్యాయం. కనీసం మీరు చేసిన ఎమెండుమెంటుకు...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇది లోక్‌అదాలత్‌కు సంబంధించినటువంటి అంశం ఇందులో నిబిడీకృతం అయినది. ఆ సమస్యకు we wanted to put a full stop once for all. లోక్‌అదాలత్ నుంచి లీగల్‌గా కూర్చొని లిటిగెంట్, నాన్ లిటిగెంట్ అంటూ వాళ్ళే డ్రా చేసి దాని మీద వేసిన దాంట్లో లిటిగెంటు నాన్ లిటిగెంటు మధ్య ఎమౌంటు ఇవ్వడంలో ఎలాంటి వ్యత్యాసం లేదు except payment of some interest and one instalment more – that is all –

Mr. Speaker:- Yes – that is implemented in Srisailam Project area also.

(Interruptions)

I have given more time. I have given much time to you Mr. Ravindranath Reddy – will you agree with it?

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పింది రికార్డు ఆఫ్ అడ్వకేట్సు వాళ్లు గ్రీడెన్సు ఇచ్చారు. కనీసం వాళ్లను బ్లేమ్ చేయకుండా వాళ్లను కాసిఫిడెన్సులోకి తీసుకొని చేయమని అనడంలేదు. కనీసం వాళ్లను దళారులని తీసేసారు.

మిస్టర్ స్పీకర్:- మీరు ఇంటరెస్టు పెరగాలన్నారు. దానికి ఒక ఇన్‌స్టాల్‌మెంటు ఎక్కువ చేశారని వారు చెప్పారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, గార్డెన్ ల్యాండ్సు, వెట్ ల్యాండ్సు.....

మిస్టర్ స్పీకర్:- మనకు రూల్సు ఉన్నాయి. టీఎస్ మీటింగులో ఫోర్సు లీడర్సు ఒంటిగంటకల్లా హూర్తి చేయాలంటారు. మీ లీడర్సు చెప్పరా - I have given more time - I have given one hour - Will you agree with it?

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, ఇప్పుడు ఇండ్లు కొల్పోయినటువంటి వారు సుమారు 21,032 మంది ఉన్నట్టు రికార్డులో ప్రకారం మంత్రిగారు సమాధానం చెప్పారు. వాళ్ల పునరావాస కార్యక్రమం ప్రభుత్వం ఎప్పటిలోగా హూర్తి చేయదలచుకొన్నారు ఒక వేళ మీరు టేక్ అప్ చేస్తే ఎంతమందికి పునరావాస కార్యక్రమాన్ని కల్పిస్తారు, హౌసెస్ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టదలచుకొన్నారా? మంత్రిగారు చెబుతూ ప్రభుత్వం మాకు ఎలాంటి పక్షపాత ధోరణి లేదని అన్నారు. ప్రభుత్వ యాక్షన్ అనుమానాలకు దారి తీయకూడదు. మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లో లిటిగేషన్ నాస్ లిటిగేషన్, అనేటటువంటిది ఇక్కడ లేకుండా జిల్లాల వారిగా ప్రాంతీయతత్వం లేకుండా మే బేశాలా ప్రభుత్వం వాళ్లు చేసే ప్రయత్నం చేయమని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, జిల్లాలో న్యాయ సలహా కమిటీలు నిర్ణయించాయి. ఆ నిర్ణయానికి 90 శాతం ప్రజలు అంగీకరించారని చెప్పారు. 90 శాతం మంది అంగీకరించి 10 శాతం మంది మాత్రమే న్యాయస్థానంలో ఉన్నారు. మిగతా వాళ్లు న్యాయస్థానంలో ఉండినా కూడా 90 శాతం మాత్రమే డీనికి అంగీకరించారు. 10 శాతం మాత్రం అంగీకరించలేదు. వాళ్లకి న్యాయస్థానంలో కేసులు నడిపిస్తారు. పది పర్సంటు 2-3 మంది న్యాయస్థానాల్లో కేసులు నడుపుతున్నారు. కాబట్టి వారు ఏ ముద్దేశముతో అయితే మ అ పది పర్సంటు మంది న్యాయస్థానాల్లో - కేసులు నడుపుతున్నారో - వారు గురించి కూడ ఆలోచించడానికి మీరు ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, అన్నింటికి కలిపి సమాధానం చెబుతారు అనుకుంటాను. నాది చిన్న ప్రశ్న, అందరికి తెలిసిన బహిరంగ రహస్యం. ఇందులో

రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన విషయము : "కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టుకు సేకరించిన భూములకు నష్టపరిహారం గురించి".

మంత్రిగారు చెప్పినట్టుగా, రాజకీయ మోటివ్స్ ఆపాదించడం కాదు గాని యిప్పటికైనా దీనిని రాజకీయం చేయవద్దు. వాళ్ళు 35 యిస్తే, మేము 40 అన్నారు. 18 సంవత్సరాల అయింది.

(బెల్)

దయచేసి అమలు చేయండి. పోతే నాది చిన్న దరఖాస్తు. పిటిషన్ సమర్పించాలి.

అధ్యక్షా, రాష్ట్రములో పది సంవత్సరాల నుండి మృత్తి విద్యలో ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వారి పరిస్థితి కుటుంబానికల కంటే అధ్వాన్నంగా వుంది. వారికి టెన్ స్కేల్ లేదు. నెలకు 600 రూపాయలు యిస్తున్నారు, అవి కూడా ఎనిమిది నెలలకు ఒకసారి యిస్తున్నారు. దాని కొరకు మీ ద్వారా పిటిషను కమిటీకి పంపించాలని వారు యిచ్చినటు వంటి మెమోరాండమును పంపిస్తున్నాను. ప్రభుత్వం ఇప్పటికైనా దయచేసి వారి విషయములో ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

(సభాపతికి పిటిషను అందజేశారు.)

అధ్యక్షా, ఎవరు నోటు చేసుకున్నట్లు లేదు.

మిస్టర్ స్పీకర్:– నేనే వ్రాసి పంపిస్తాను.

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, రవీంద్రనాథ్‌రెడ్డిగారు గార్డన్ ల్యాండ్స్ విషయములో అడిగారు. వాటిని వెట్ ల్యాండ్సుగా ట్రీట్ చేయడం జరిగింది ఎడిషనల్‌గా 11 వేల రూపాయలు per acre – over and above the amount paid by the Land Acquisition Officers with interest – పే చేయడం జరిగింది. రిహాబిలిటేషను యిదివరకే జరిగింది. కొన్ని యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్సు కూడ జరుగుతున్నాయి. ఇదివరకు బడ్జెటులో అప్ టు 10/93 13 కోట్ల 10 లక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. Provision in 1991-93... Rs. 9.50 crores and in whole A.P., during 88-89 and 89-90 Rs. 1.3 crores – additional scheme : Rs. 2.3 crores – total Rs. 13.10 crores upto October 1993. రిహాబిలిటేషను కొరకు సెట్‌ఏపార్ట్ చేయడం జరిగింది. This is going on – and something is already going on. All those details I will give you.

Sri T. Seetharam:– How about the payment in all places?

Sri K. Prabhakara Rao:– Sir, all those details I will give.

Sri T. Seetha Ram:- Sir, how about rehabilitation?

Sri K. Prabhakara Rao:- All those details are not available now and I will give.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్ష్, నిర్వాసితుల కుటుంబాల వారికి ఉపాధి కల్పన కొరకు చర్యలు తీసుకోవాలని జీ.ఓ. కూడా ఉంది. ఏమేమి చర్యలు తీసుకున్నారో చెప్ప మనండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్ష్, వారు ప్రత్యేకమ్మెనటువంటి ప్రశ్న వేస్తే మీరు సమాధానం చెబుతాను.

Mr. Speaker:- Now the House is adjourned to meet again at 4.30 p.m., today.

(The House then adjourned at 2.04 p.m. to meet again at 4.30 p.m.)

సభ తిరిగి సాయంత్రం 4.00 గంటలకు సమావేశమ్మెనది.

(శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ అధ్యక్ష స్థానములో వున్నారు.)

ప్రభుత్వ బిల్లులు

(1) 1993, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు.

Sri G. Venkat Reddy:- Mada, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1993 be taken into consideration."

Chairman:- Motion moved.

శ్రీ జీ. వెంకటరెడ్డి:- అధ్యక్ష్, మన్రాష్ట్రములో కొత్త ఎక్సయిజు విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం అందరికీ తెలిసినదే. దానిలో ప్రధానంగా 1:10:1993 నుంచి సారా

నిషేధాన్ని ప్రవేశపెట్టడం జరిగింది· దానిని కట్టుదిట్టంగా అమలుపరచడానికి ఆంధ్రప్రదేశ్ ఎక్సయిజు చట్టానికి మార్పులు తీసుకొని రావాలనే అభిప్రాయంతో ప్రభుత్వం చాలా మార్పులు తీసుకొని వచ్చింది· ప్రధానమైన మార్పు ఏమిటంటే – ఎక్సయిజు యాక్టులో ఏవైతే పనిష్‌మెంట్సు ఉన్నాయో వాటిని ఎన్‌హాన్సు చేయడం జరిగింది· సారా నిషేధాన్ని స్ట్రింజంటుగా, బాగా ఇంప్లిమెంటు చేయాలనే అభిప్రాయంతో ఈ పనిష్‌మెంట్సును ఎన్‌హాన్సు చేయడం జరిగిందనే విషయాన్ని మనవిచేస్తున్నాను· అలాగే సారా నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలుచేయడానికి, కల్తీ కల్లు విధానాన్ని అరికట్టడానికి మనం కొత్త సెక్షను 37–శ్రీ ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది· ఎక్సయిజు అధికారులకు తోడుగా రెవిన్యూ డిపార్టుమెంటు విధినిర్వహణ చేయడానికి సెక్షను–58–ఎ కూడా కొత్తగా ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది· అలాగే 40–ఎ సెక్షనులో ఫౌల్సు ఎవిడెన్సు ఇస్తే కూడా పినిష్‌మెంట్సు ఇవ్వడం జరిగింది· వీటిలో ముఖ్యమైన సెక్షను 37–ఎ· దానిప్రకారం కల్తీ కల్లు లేక కల్తీ సారా ఎవరైతే అమ్మారో, దానివల్ల ఎవరైతే చనిపోతారో లేక డిస్‌ఎబిలిటీ వస్తుందో దానికి రెండు సంవత్సరాలనుంచి ఎైఫ్ ఇంప్రిజన్‌మెంటు ఇవ్వడానికి నిర్ధారణ చేసారు· ఫైన్ కూడా లక్ష రూపాయలవరకు ఎన్‌హాన్సు చేయడాలనే అభిప్రాయంతో ఎన్‌హాన్సు చేయడం జరిగింది· ఈ విధంగా ఈ క్లాజులు అన్నీ ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది· I request the Hon. Members to take up the Bill for discussion.

శ్రీ జి· అప్పల సూర్యనారాయణ:– అధ్యక్షా, ఈ విషయం మీద 26·11·1993న ఆర్డినెన్సు తీసుకొని వచ్చి ఇప్పుడు దానిని అసెంబ్లీలో పెట్టడం జరిగింది· దీనిమీద నేను కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను· ఇది 26·11·1993 నుంచి ఇంప్లిమెంటేషను జరిగిన తరువాత ఎన్నో ఇన్సిడెంట్సు జరిగాయి· రంగారెడ్డి జిల్లాలోని ఆల్వాల్‌లో సుమారు 17 మంది చనిపోవడం జరిగింది· అదేవిధంగా కడప జిల్లాలోని మైదుకూరు ఇన్సిడెంటులో మీరు ఇచ్చినటువంటి లెక్కలమేరకు సుమారు 24 మంది చనిపోవడం జరిగింది· అటువంటి పరిస్థితులలో రిగరస్ పనిష్‌మెంటు ఇవ్వడమనేది చాల అవసరమని మాపార్టీ కూడా అనుకొంటున్నదని మనవిచేస్తున్నాను· సెక్షను 37కు చేసిన

వనివోవడం జరిగింది· అటువంటి పరిస్థితులలో రిగరస్ పనిష్‌మెంటు ఇవ్వడమనేది చాలా అవసరమని మాపార్టీ కూడా అనుకొంటున్నదని మనవిచేస్తున్నాను· సెక్షను 37కు చేసిన అమెండుమెంటు ప్రకారం ఎక్కడ్నైనా ప్రింటుచేసి లేబుల్సు మారిస్తే పనిష్‌మెంటు అనేది in case of first offence for a term which shall not be less than one year but which may extend upto three years and with fine which shall not be less than rupees ten thousand but which may extend upto rupees thirty thousand; అనిఇచ్చి రెండవదానిలో In case of second offence 2 సంవత్సరాలు అని పెట్టడం జరిగింది· సెక్షను 34 చూస్తే కేవలం 6 మాసాలు అని పెట్టి 3 సంవత్సరాలకు లిమిట్ చేయడం జరిగింది· 34వ సెక్షను చాలా ముఖ్యమైనది· Whoever, in contravention of this Act or of any rule, notification or order made, issued or passed thereunder or of any licence or permit granted or issued under this Act imports, exports, transports, manufactured, collects or possesses or sells any intoxicant is liable to be punished with imprisonment for a term which shall not be less than six months అని ఉంది· అటువంటి పరిస్థితులలో సెక్షను 34లో కేవలం 6 మాసాలు పెట్టడమనేది చాలా తక్కువ· ఈవేళ కాపు సారా అనేది మనం చూస్తున్నాము· ఈవేళ గ్రామాలలో కూడా ఈ సారా నిషేధాన్ని అమలు చేద్దామని కాపు సారా బట్టీలను స్త్రీలు బ్రద్దలగొడుతున్నారు· అయినప్పటికీ కాపు సారా తయారు చేయడమనేది తగ్గదు· కనుక రిగరస్ పనిష్‌మెంటు చాలా అవసరం· కనుక 6 మాసాల నుంచి 2 సంవత్సరాలు అయినా చేయాలని మనవిచేస్తున్నాను· మాగ్జిమం పనిష్‌మెంటు ఎక్కువ వేయాలని కోరుతున్నాను· అడల్టరేషను జరిగితే దానికి 2 సంవత్సరాల పనిష్‌మెంటు పెట్టారు· మాగ్జిమం పనిష్‌మెంటు లైఫ్ ఇంప్రిజన్‌మెంటు అని పెట్టారు· అల్వాల్ ఇన్సిడెంటు కాని మెదుకూరు ఇన్సిడెంటు కాని చూస్తే చాలావరకు ఇల్లిసిట్ లిక్కర్ వల్ల వనివోయారు· మెదుకూరులో ఐ·ఎమ్·ఎఫ్·ఎల్· లైసెన్సు ఉన్న షాపులో అమ్మారు· దానివల్ల 24 మంది వనివోయారు· అందులో కలిసినటువంటి డీనేచరెంట్ స్పిరిట్‌వల్ల వారు వనివోయారని చెప్పినటువంటి విషయం మనం మరచివోకూడదు· అల్కహాలులో డీనేచరెంట్ స్పిరిట్ కలుపుతున్నారు· దానివలన నెర్‌వెస్ వీక్‌నెస్ రావడం జరుగుతున్నది· కల్లులో రెజిపాం, కోరల్ వాడ్రోట్ కలుపుతున్నటువంటి సంఘటనలు మనం ఎన్నో చూస్తున్నాము· ఇటువంటి సంఘటనలు ఎన్నో చూస్తున్నాము· క్లోరల్ హైడ్రేడ్ కలపడం మనం అందరికీ తెలిసిననటువంటి సంగతే· రెజీపాం లాంటి ఫాయిజను కలుపుతున్నారు· 37 సెక్షను ప్రకారం వారికి పనిష్‌మెంటు యివ్వడం జరుగుతున్నది· మెదుకూరులో 27మంది, అల్వాల్‌లో 17 మంది వనివోవడం జరిగింది· ఈ పనిష్‌మెంటు అనేది రెండు సంవత్సరాలు కాకుండా అయిదు సంవత్సరాలు ఉండాలి· లేకపోతే యిటువంటి సంఘటనలను అరికట్టలేరు· ఈ విషయాన్ని తమద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను· యిందులో పొలిటికల్ విల్ ఉండాలి· ఎన్నో ఎమెండుమెంట్సు పాసు చేసుకుంటున్నాము· కాని ఇంప్లిమెంటేషను విషయానికి వచ్చేసరికి సరిగా ఇంప్లిమెంటు చేయలేకపోతున్నాము· పొలిటికల్ విల్ లేని కారణంగా సరిగా ఇంప్లిమెంటు చేయలేకపోతున్నాము· కాబట్టి పొలిటికల్ విల్ ఉండాలి·

పొలిటికల్ పిల్ కనుక ఉంటే ఇంప్లిమెంటేషను విషయంలో సరిగా అమలు చేయగలుగుతామని మనవిచేస్తున్నాను· ఈమధ్యన మాజీమంత్రి డి·యల్· రవీంద్రారెడ్డిగారు ఒక స్టేట్‌మెంటు చేస్తూ జుడీషియల్ ఎంక్వైరీ వేసినప్పుడు టరమ్సు ఆఫ్ డిఫరెన్సులో ఇర్రెస్పెక్టివ్ పార్టీ అనిపెట్టి అందరిమీద చర్యలు తీసుకోవలసి ఉంటుందని, లేకపోతే దాని వలన ఉపయోగం లేదని పొలిటికల్ పిల్ ఉండాలనే అభిప్రాయంతో వారు మాట్లాడడం జరిగింది· అల్వాల్‌లో 17 మంది చనిపోయారు· మెదుకూరులో 24 మంది చనిపోయారు· సెక్షను 34 క్రింద ఆరుమాసాలని పనిష్‌మెంటు పెట్టారు· ఆరు మాసాల నుంచి రెండు సంవత్సరాలకు పెంచుతూ పనిష్‌మెంటు పెట్టాలి· ఎడల్ట్రేషను విషయంలో రెండు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాలు పనిష్‌మెంటు అని పెట్టాలి· ఎడల్ట్రేషను విషయంలో రెండు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాల పనిష్‌మెంటు అని పెట్టాలి· ఎడల్ట్రేషను విషయంలోఅయిదు సంవత్సరాలకు పనిష్‌మెంటు ఇవ్వాలి· ఎడల్ట్రేషను వలన బాడీ వార్ట్ అయి నెర్‌వెస్ బ్రేక్‌డెస్ వస్తుంది· బాడీ సరిగా పనిచేయడం జరగదు· ప్రభుత్వం అంచెల అంచెలగా మధ్యపాన నిషేధం తీసుకుని వస్తామని ఒక ప్రక్కన చెబుతున్నారు· కాని ఆ విధంగా ఎరాక్ నొటిఫికేట్ చేయడానికి తగిన విధంగా మీరు ఏ విధముగానూ రూపకల్పన చేయకపోవడం అనేది చాలా విచారకరం అని మనవిచేస్తున్నాను· దీనిమీద పొలిటికల్ విూ ఉండాలి· పొలిటికల్ విూ లేనిదే ప్రయోజనం లేదు· పొలిటికల్ విూ విషయంలో అన్ని పార్టీలు సహాయ సహకారాలు అందిస్తాయని, మా పార్టీ తరఫున నుంచి కూడా సహాయ సహకారలు ఎక్స్‌టెండ్ చేస్తామని మనవిచేస్తూ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ యస్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, మధ్యపాన నిషేధం మీద ఉన్నటువంటి బిల్లు ఏద్నెతే ఉందో, మంత్రిగారి ఈ బిల్లుమీద ఉద్దేశ్యాలు రెండూ చూస్తే వారుచేసిన చాతలు చూస్తే నాకు అమమానాలు కలుగుతున్నాయి· అసలు ప్రభుత్వం దీనిని చిత్తశుద్ధితో అమలు చేస్తుందా అని అనుమానం వస్తున్నది· విశ్వాసం కలగడం లేదు· అక్టోబరు, నవంబరు, డిశంబరు నెలలు పూర్తి అయినవి· దాదాపు మూడు నెలలు అయినది· మొదటి సారాయి, కల్లు నిషేధించుతామన్నారు· తరువాత గీత కార్మికులు ఆందోళన చేస్తే మేము అంతా దిగివచ్చాము అంటూ – మొదట అయిదు కిలోమీటర్లు అన్నారు· తరువాత 20 కిలోమీటర్లు అన్నారు· అన్నీ తీసివేసి పట్టణాలతో సహా ఉన్న చెట్లతో సహా యిచ్చాము అన్నీ యిచ్చాము అన్నారు· కాని దీనికి ఒక చిన్న తెర అడ్డము పెట్టారు· హైదరాబాదులో ఉన్నటువంటి కల్లు గీత సహకార సంక్షేమ ఆర్థిక సొసైటీని పెట్టి దానికి వీరు యిచ్చినట్లు, వీరు వారికి యిచ్చేటట్లుగా చిన్న తెర ఒకటి అడ్డము పెట్టారు· ఎట్లాగ యిచ్చినా, యిచ్చినది చాలా తేలికగా యిచ్చినారు· యిట్లాగ యివ్వడానికి కారణాలు ఏమీ పనిచేశాయి అనేది వారే మాకు తెలియపరచాలి· ఈ విషయంలో అందరికి అనుమానాలు ఉన్నవి· హైదరాబాదు మునిసిపాలిటీలోను, పట్టణాలలోను గీత కార్మిక సంక్షేమ సహకార ర్థిక సొసైటీ ఉందో వారు ఆ సంఘాన్ని ఉపయోగించుకున్నట్లుగాను, ఆ సంఘము కార్మికులకు యిస్తున్నట్లుగాను ఒక చిన్న తెరను అడ్డము పెట్టుకున్నారు· ఎందుకంటే, మీరు తిన్నారని ఎవర్నైనా బదనాం చేస్తారేమోనని జరిగింది ఏమిటయ్యా అంటే మునుపు ఎవర్నైతే కంట్రాక్టర్లుగా ఉన్నారో వారికే ఈ అవకాశం యిచ్చినారు· దీనికి మంత్రిగారు

ఏమి చెబుతున్నారంటే వీరు అంతా కంట్రాక్టర్లు కాదట· రియల్ కార్మికులేనట· ఈవాళ పేపర్లో ఉదయం చూశాను· మంత్రిగారు వెళ్లి అడిగారట· మేము కంట్రాక్టర్లము కాము, రియల్ కార్మికులమే, ప్రతిపక్షాలు భాగము యివ్వమని అడిగితే యివ్వమన్నందులకు అట్లాగ చెబుతున్నారు· మేము అంతా కార్మికులమే అని వారు చెప్పినారట· నేను మంత్రిగారిని మొన్ననే అడిగాను· ఈ సభలో ఉన్న నలుగురు ప్రతిపక్ష సభ్యులను తీసుకుని వెళ్లి చూద్దాం రండి· అఫీషియల్‌గా కావాలంటే హౌసు కమిటీని వేయండి· ఏడ్నెనా ఒక పట్టణంలో మంత్రిగారితో సహా స్పీకరుగారిని – నలుగురు సభ్యులను తీసుకుని వెళ్లి చూద్దాం రండి· ఎంతమంది కార్మికులు ఉన్నారు· ఎంతమందికి ఎన్ని చెట్లు ఉన్నాయి? ఎంతమంది కార్మికులు చెట్టు ఎక్కి కల్లు గీస్తున్నారు? ఎంతమంది కార్మికులు కల్లు అమ్ముతున్నారు? మొదల్నెన విషయాలు చూద్దాం రండి అని మంత్రిగారితో చెప్పాను· పోయి చూస్తే మనకు అర్థము అవుతుంది· ఎంత చిత్తశుద్ధి ఉన్నది· ఎంత నిజాయితీ ఉన్నది అర్థము అవుతుంది· వారు చెప్పినది నిజమా? వారు చెప్పినది నిజమా? అనేది అర్థము అవుతుంది· పిలకలగూడాలో అయిదు శాతానికి ఒక శాతము కల్లే చేశారని నీలు చేశారని· చిక్కడపల్లిలో నిన్ని జరిగింది· చీఫ్ ప్రమోటరు అనంద్ కంట్రాక్టరు సుదర్శన్· సుదర్శన్ కల్లు అమ్ముతున్నాడు· ఈయన అక్కడ అయిదు సంవత్సరాల నుంచి కల్లు అమ్ముతున్నాడు· ఈయన దగ్గర పనిచేసే కార్మికులను దెబ్బలు కొట్టారు నిన్న· దెబ్బలు కొట్టినందుకు హైదరాబాదులో కార్మికులు అందరూ ఈ రోజు ఉదయం నుంచి ధర్నా చేస్తున్నారు· అసలు ఈ సుదర్శన్ ఎవరు? ఈ అనంద్ ఎవరు? వారికి చెట్లు ఎక్కడం వచ్చా? ఏ ఊరిలో తాడి ఎక్కుతారు? మోపులు తీసుకుని రమ్మనమనండి· మినిష్టరుగారు ఏమి చెప్పారు· కల్లు అమ్మేవారు· చెట్లు ఎక్కాలి· కల్లు తీయాలి, కల్లు అమ్మాలి· లొట్టి కడగాలి అని చెప్పారు· నేను మొన్ననే చెప్పాను· ఒక చెట్లు ఎక్కి కల్లు గీస్తే అతని భార్య కల్లు అమ్ముతుందనీ, లొట్లు కడుగుతుంది· ఈ విషయాలు మాకు తెలుసు· మంత్రిగారు చెప్పారు ఒక మనిషి దగ్గర నలుగురు కార్మికులు ఉంటారు· ఒకరు లొట్టి కడుగుతారు· ఒకరు అమ్ముతారు· ఒకరు తీస్తారు అని మంత్రిగారు చెప్పారు· ఊర్లలో ఎక్కడైతే చెట్లు ఎక్కి కల్లు గీస్తున్నారో వారికి ఏమీ లేదు· లైసెన్సులు ఏడాదికి వేశారు· రియల్ కార్మికులు ఎవరు? భార్యను నౌకరాని క్రింద తీసుకోవాలని యిదివరకు పోయిన సారి కమీషనరుగారిని కలిసినప్పుడు చెబితే అప్పుడు నేను చెప్పాను పెళ్లాలను నౌకరానీగా తీసుకునే కొత్త పద్ధతి మీ రాజ్యంలోనే ఉంది· భార్య మెడలో పుస్తి ఉంది· అంతకంటే నీ లైసెన్సు గొప్పదా అని అడిగాను· చెట్లు మొదలుకు పన్ను పెంచారు· చెట్లుకు పన్ను పెంచారు· లైసెన్సు ఫీ పెంచారు· పోయిన సారి యిచ్చిన లైసెన్సు మీద రెన్యూడ్ అని ముద్ర వేయండి· వారికి ఖర్చులు తగ్గుతాయి· అని నేను మంత్రిగారి దగ్గరకు పోయి చెప్పాను· అధికారులు వీరిని పీక్కుని తినేది పోతుంది అని చెప్పాను· వినినంటే వినను అన్నట్లుగా వెనుక నుంచి ఆర్డర్లు పంపించారు· ఎవరి మామూలు వారు తీసుకోండి· వారిని పీక్కు తినండి అని· టి·యఫ్·టి·లైసెన్సు చేయడానికి అని ఆర్డర్లు పంపించారు· ఏడాది మూడు నెలలు కల్లు పడుతుంది· మిగతా 9 నెలలు దీనిమీదనే బ్రతకాలి· 15 చెట్లు వారికి సొంతంగా వారు లైసెన్సులు తీసుకోవాలి· పదిరూపాయలకు ప్రభుత్వము కక్కుర్తిపడి లైసెన్సు ఫీజు పెంచారు· అలాగే బ్యాండు4·

విషయంలో కూడా పెంచార్లు· కల్లుమీద ఇష్టము వచ్చినట్లు పెంచారు· 7 వేల మందిని నెల్లూరు జిల్లాలో పట్టుకొని 3 వేల మందిని అరెస్టు చేశారు· దొంగసారా అమ్మే వాళ్లను· ఈ 3వేల మందిలో ఎందరికి శిక్షలు వేశారు? ఇప్పటివరకు ఎందరు పట్టుబట్టారు? వీరందరు ఎవరు? తెలుగుదేశం పార్టీకి చెందిన వారా? కాంగ్రెసు పార్టీకి చెందిన వాళ్లా? లేక కమ్యూనిస్టు పార్టీకి చెందిన వాళ్లా? అనేది తెలుసుకోడానికి హౌస్ కమిటీని వేసి అయినా పరిశీలన చేయించండి· లేకపోతే మీ ఇష్టము వచ్చిన జడ్జిని వేసి పరిశీలన చేయించండి· అధికార పార్టీ వాళ్లనీ తేలితే వాళ్లను పార్టీలో వుండడానికి తగరని కఠినమైన ఒక నిర్ణయం తీసుకుంటే తప్ప, సాధ్యపడదు· ఇది గనుక చేయకపోతే, హరిదాసు వుల్కిగడ్డను గురించి తనకు వర్తించదని చెప్పినట్లుగా వుంటుంది· మంత్రిగారికి చిత్తశుద్ధి వుంటే ఒక కమిటీని వేస్తారా అని అడుగుతున్నాను· సాచెట్ పొట్లాలు, లేబుల్ వరకు మార్చడం సర్వసాధారణమై పోయింది· ఏ ఇంట్లోపడితే ఆ ఇంట్లో బీఫ్ లిక్కర్ దొరుకుతున్నది· అమ్మే వాళ్లు మీ వాళ్లే, కూచే వాళ్లు మీ వాళ్లే ఎక్కువ మీవాళ్లనే కమిటీలలో వేస్తే ఎట్లా? కనుక ఆల్ పార్టీ కమిటీని వేయండి, వేయడానికి ఎందుకు అనుమానిస్తున్నారు? మహిళా సంఘాలను వేశామంటారు· మహిళా సంఘాలు ఇంటింటికి పోయే స్థితిలో లేవు· గ్రామస్థాయినుండి, మండలస్థాయి నుండి జిల్లా స్థాయివరకు పరిశీలన జరపడానికి ఆల్ పార్టీ కమిటీని వేయండి· నిజంగా సారా నిషేధాన్ని అమలు పరచాలని వుంటే,

కల్లు, గీత కార్మికుల విషయంలో, మీ ఇష్టమొచ్చిన వారితో కమిటీని వేయండి· లేదా ప్రతిపక్ష నాయకులెవరినైనా తీసుకొని పోండి· పట్టుబడిన వాళ్లు ఏ పార్టీకి చెందిన వాళ్లో చూడండి· 200 చెట్లున్నచోట 3 వేల రూపాయలు రెండవ వాళ్లూ నెలవారీగా అమ్మినందుకు పెట్టారు, కల్లు చెట్టుకు 4 లీటర్లు, కంటే ఎక్కువ రాదు· పట్టణాలలో, సిటీలలో ఎట్లా అమ్ముతారు? ఎంత కల్లు వస్తుంది? ఎంత జనాభా వుంది? ఎట్లా సరి పోతుందనేది చూడడం లేదు· అటువంటి లెక్క మీరు చెయ్యాలి కదా? అందువల్ల ఈ సమస్యను కూలంకషంగా ఆలోచన చేసి, గ్రామాల్లో వున్న వారిని అడుకోండి· గీత గీసే వారికే సభ్యత్వం ఇవ్వండి·

నల్గొండ జిల్లాలో చెట్ల కేటాయింపు ఉంది· గీత కార్మికులకు ఒకరికి కూడా సభ్యత్వము ఇవ్వలేదు· మరి ఎవరికిచ్చారు? ఇక్కడ అమ్మి కొనే వారికి సభ్యత్వము ఇచ్చారు· ఎవరు ఏమనేది పరిశీలన చేసి, పేద గీత కార్మికులకు సభ్యత్వము కల్పించండి· లంచగొండి విధానమును తీసివేయవలసిన అవసరం వుంది· పాలసీ అవకతవకలుగా ఉంది· స్పష్టంగా లేదు·

కృష్ణా జిల్లాలో ఈ విషయాన్ని కమీషనర్ దృష్టికి తెచ్చాను· పట్టణాలలో 15 శాతం పెంచాలని అంటే, పల్లెలలో 15 శాతం పెంచారు· అంటే పల్లెలో 15 శాతం వసూలు చేయడమే కాదు· రు· 3· లు రిడిస్ట్రిక్షన్ అగ్రిమెంటు బాండు మీద తక్కువలో తక్కువ, ఎక్కువలో ఎక్కువ అయితే 100 శాతం అని అందులో వ్రాసి ఉంది· రిడిస్ట్రిక్షన్ యాక్ట్

ప్రకారం దాన్ని తప్పుగా వ్యవహరించడం జరిగింది. మనిషికి వంద రూపాయలంటే కృష్ణా జిల్లా చూడండి. అక్కడ 3 వేల మంది టి.ఎఫ్.టి. మెంబర్సు ఉన్నారు. 3 వేల మంది 3 లక్షలు కట్టవలసి వస్తుంది. మీ చట్టప్రకారము 15 వేలు అయితే సరిపోతుంది. నేను దీన్ని కమీషనరుగారి దృష్టికి తెచ్చాను. మీ చట్టము, మీ రూల్సు మీ సూపరింటెండ్సుకు ఉద్యోగులకు అర్థం కావడం లేదని అన్నాను. వరంగల్, కృష్ణా జిల్లాలో మీరు ఎట్లా అమలు చేస్తున్నారని అంటే మీరు వ్రాసి ఇవ్వండని అన్నారు. నేను వ్రాసి ఇచ్చాను. క్లారిఫికేషన్ ఇమ్మని అడిగాను. క్లారిపికేషన్ ఇస్తామని అన్నారు. చివరికి ఏమీ చేయలేదు. ఇట్లాంటివి ఎన్నో ఉన్నాయి. బందరు వుంది అక్కడ గీత కార్మికులు అప్లికేషన్స్ పట్టుకొన్నారు. సొస్సెటీ ఇచ్చారు. వారికి ఏమి చెప్పారు? అంతకు ముందున్న సొస్సెటీ ఏర్పడి 3 లక్షలు బాకీ పెట్టి పోయారు ఇప్పుడు 5 లక్షల వడ్డీ, 3 లక్షల బాకీ మొత్తం 8 లక్షలు కట్టి సొస్సెటీని తీసుకోండని అంటే వాళ్లు హైకోర్టుకు వెళ్లి సే తెచ్చారు. పాత బాకీ కట్టాలని అనడంలో అర్థం లేదని కోర్టు అంది సే ఇచ్చారు. చట్టప్రకారం కట్టవలసిన డబ్బు తీసుకొని లైసెన్స్ ఇమ్మని అంటే దానికి కూడా ఒప్పుకోవడం లేదు. దీన్నిబట్టి గీతకార్మికులపై మీకు ఎంత శ్రద్ధ వుందో అర్థమవుతున్నది మీరిచ్చిన ఆర్డరును ధిక్కరించిన వారిపైన మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు? మందికి చెప్పడానికి కాగితాల మీద గీతలుంటాయి తప్ప ఆచరణలో సున్న అనేవిషయం మీరు తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇటువంటి లోసుగులు సున్న అనే విషయం మీరు తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇటువంటివి లొసుగులు వున్నప్పుడు, మీరు ఎన్ని శిక్షలు పెట్టినా లాభముండదు అని మనవిచేస్తున్నాను. ఈఅవకాశమిచ్చినందుకు ధన్య వాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. చిలమల్లయ్య:- అధ్యక్షా, నా ముందు మాట్లాడిన వారు ఎక్సయిజ్ బిల్లుపైన — ఇది ఆర్డినెన్స్ స్థానే తిరిగి బిల్లును తేసుకొని రావడం జరిగింది. ఈ ఆర్డినెన్స్ ప్రత్యేకంగా సారా నిమిత్తం తెచ్చినా, ఆర్డినెన్స్ కల్లుపైన ఏదో క్లాజులో కల్లుపైన మాట్లాడడానికి పొందుపరచి వుంటే బాగుండేది. సారా నిషేధాన్ని ఏవిధంగా పకడ్బందీగా అమలు చేస్తారో దాన్ని ప్రభుత్వ చిత్తశుద్ధికే వదలివేస్తున్నాను. కల్లును గురించి ఒకటి రెండు మాటలు మాట్లాడదలచుకొన్నాను. ఈ బిల్లుకు సంబంధించి మీరు సమయోచితంగా ఆలోచించి, గీత కార్మికులకు అనుకూలంగా న్యాయము చేసే పద్ధతిలో బిల్లును తయారుచేస్తారని ఆశించి వుంటిని. కానీ నేను ఆశించిన ఫలితం ఇందులో లేదు. అటువంటివి ఇందులో పొందుపరచి, బిల్లును తేసుకొని వచ్చివుంటే బాగుండేదని నా అభిప్రాయాన్ని వ్యక్తము చేస్తున్నాను. కల్లును కూడా కల్తీ చేయడానికి ప్రభుత్వమే కొన్ని విధాలుగా అస్కారము కలుగజేస్తున్నది. ప్రధానంగా కల్లులో ఏవిధంగా కల్తీ చేయడానికి ప్రభుత్వమే కొన్నివిధాలుగా అస్కారము కలుగజేస్తున్నది. ప్రధానంగా కల్లులో ఏవిధంగా కల్తీ చేయడానికి అస్కారము అవుతుందని అంటే ఇప్పుడే రాఘవరెడ్డిగారు చెప్పారు. ఇప్పుడు టవున్స్ మునిసిపాలిటీలను గత ఆర్థిక కార్పొరేషన్స్‌కు అప్పజెప్పారు. ఆర్థిక కార్పొరేషన్ పరిధి ఏమిటి? ఆర్థిక కార్పొరేషన్ కార్మికుల యొక్క సంక్షేమ పథకాలను, లేదా కార్మికులకు కావలసినటువంటి సదుపాయాలను కలిగించడానికి ప్రభుత్వముతో పోట్లాడి ప్రభుత్వం ఇచ్చిన డబ్బును కార్మికుల సంక్షేమానికి ఉపయోగించేటటువంటి

పద్ధతులను అన్వేషించవలసిన కార్పొరేషన్ ఉండవలసిన అవసరం ఉన్నటువంటి దానిని శిఖండిగా పెట్టుకొని దానిద్వారా కల్లుబేరం చేసేటటువంటి పద్ధతికి దిగజారడం ఈనాడు కొట్టొచ్చినట్లు కనపడుతోంది· అందువల్ల ఈ ఆర్థిక కార్పొరేషన్ యొక్క ఉన్నతమైన ఔన్నత్యం దిగజారిపోవడంతోపాటు కల్తీని ప్రోత్సహించేటందుకు, వారు మధ్యలో బేరం చేసే వాడుగా ఉపయోగపడేటటువంటి స్థితికి దిగజార్చింది· ఈ కార్పొరేషన్ యొక్క పరిస్థితి అని చెప్పడానికి ఆస్కారం అనేకంగా కనపడుతూ ఉంది· దీనికి ప్రొద్దరాబాదు నగరమునే ఉదాహరణగా చెప్పవలసి వస్తుంది· ఎందుకంటే ఇందులో ఇక్కడ ప్రొద్దరాబాదు నగరములో గోనేవారు, వాస్తవముగా ఎక్కేవారు, చెట్టుపేరున ఆధారపడి బ్రతికేటటువంటి వారికొరకు సభ్యత్వం లేదని అంటే వారు ఏమో నిజముగా బజారులో పడి అనేక పికెటింగ్స్, రిలే హంగర్ స్ట్రయిక్స్ చేస్తున్నారు· మరి గతములో నుంచి 5, 10 సంవత్సరాలనుంచి ఎవర్నెతే సొస్నెటీ నడుపుతూ యాజమాన్యం చేశారో అటువంటి వారిచేతిలో ఇప్పుడు మళ్లీ దీనిని పెట్టడం అంటే గతములో ఏవిధంగా నడిపారో, ఏవిధంగా కల్తీ కలిపారో మళ్లీ ఇప్పుడు అదేవిధంగా కల్తీ కలపకుండా ఉండే ఆస్కారం ఎక్కడ ఉంటుందో మీరు పరిశోధించ మని నేను మంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను· ఈ కార్పొరేషన్‌ను మీరు స్వయముగా కార్మికులద్వారా చేయించడం అనేది లేకుండా అది స్వయంగా అక్కడ ఉండేటటువంటి కంట్రాక్టర్స్‌కు అప్పగించి కంట్రాక్టర్లను వయా మీడియా ఉపయోగించు కొనే పద్ధతులలో కొనసాగిస్తూ ఉన్నందువల్ల అదే దశకు మళ్లీ ఇది వెడుతుందని చెప్ప డానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి· సిన్న కాక మొన్న అనంతపురం పరిస్థితి గురించి ఒక మాట చెప్పదలచుకొన్నాను· దానిని మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాను· అనంతపురంలో గతములో నడిపినటువంటి వాడు అధ్యక్షుడుగా ఉంటే దాని క్రింద 60 మంది గీత కార్మికులు ఆ సంస్థలో సభ్యులుగా ఉంటే వారిచేత ఆ పని నడపనందువల్ల అదే యజమాని మళ్లీ పనిచేస్తూ ఉన్నందువల్ల అయన అదే సారాయి దుకాణములో పెట్టి అంతకుమునుపు కలిపినటువంటి కల్తీని తిరిగి మళ్లీ కల్లులో కల్తీ కలిపినందువల్ల 60 మంది కొనసాగి నటువంటి వారి పొట్ట కొట్టి, నోళ్లు కొట్టి ఈవేళ ఆ సొస్నెటీని బంద్ చేశారు· సొస్నెటీ బంద్ అయినందువల్ల వారు తమయొక్క భార్యాబిడ్డలను పోషించుకోడానికి దిగజారి పోయారనే ఒక ఎగ్జాంపుల్ ఇదివరకు వారి దృష్టికి తీసుకువెళ్లాను· ఇప్పుడు కూడా మీద్వారా ఈ సభ దృష్టికి తేదలచుకొన్నాను· కాబట్టి మళ్లీ అదే కంట్రాక్టర్స్‌ను లేదా మరీ ఏదో రూపంలో ఆర్థిక కార్పొరేషన్‌ను ఉపయోగించి ఆ కార్యక్రమాన్ని చేపట్టినా దీనిని ఆ కార్యక్రమానికి ప్రోత్సహించేటటువంటి పద్ధతికి దిగజార్చడం అనేది ఇందులో కల్తీ కలపడానికి ముఖ్యమంత్రిగారి ఆశయానికి భిన్నముగా మనము అందరం నమ్ముకున్నటు వంటి ఆశయానికి భిన్నముగా ఈ కార్యక్రమం కొనసాగుతూ ఉంది· దీనిని వెంటనే రెక్టాఫ్ చేయడానికి అటువంటి వారిని అందరిని ఇందులో పంపివేసి వాస్తవమైనటువంటి గీత కార్మికులు, కష్టపడేవారు, శ్రమజీవులకు అనుకూలమైన వాతావరణం కలిగించాలని మనవి చేస్తున్నాను· ఆర్థిక కార్పొరేషన్ కూడా కార్పొరేషన్‌కు ఎన్నికలు జరపకుండా ఎవరో ఒకరిని నామినేటీ చేసి అందులో ఏదో కొంతమందిని మీరు మెంబర్స్‌గా మీ ఇష్టం ఉన్న వారిని వేసుకొని అసలు దీనికి సంబంధం లేనటువంటి వారిని వేసుకొని, అధ్యక్షులను వేసుకొని గుడ్డి దర్బారులాగ పరిపాలించేటటువంటి పద్ధతి– ఎన్నికలు జరిపించి కార్పొరేషన్‌లో వాస్తవమైనటువంటి కార్మికులు కూడా వారి సంఖ్యకు సరిపడే మోతాదులో ఉండేటట్లు చేసి

ఎన్నికల ద్వారా కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్‌కు మీరు 10 శాతం, 20 శాతం డబ్బు ఇచ్చి, 20 శాతం ఇచ్చిన దానివల్ల కార్పొరేషన్ ద్వారా కుటీరపరిశ్రమలను అభివృద్ధి చేయడానికి, అనేకమంది చదువుకున్నటువంటి పిల్లలు గ్రామాలలో నిరుద్యోగులుగా బాధ పడుతూ ఉన్నారు. అటువంటి వారిని అక్కడ ఉద్యోగం కలగాలంటే వారిని కుటీరపరిశ్రమ ద్వారా మనము తాటి, ఈత ముడిసరుకుల వల్ల వచ్చేటటువంటి మొత్తం పదార్థాలు అన్నిటిని కూడా కుటీర పరిశ్రమల ద్వారా అభివృద్ధి చేసి బయటకు ఎక్స్‌పోర్టు చేసి క్రిందికి డబ్బు దిగుమతి చేసుకొని వారికి ఉద్యోగావకాశాలు కలుగచేస్తారని అనుకున్నాము. అది చేయడం, దానికి చట్టం తెస్తారేమోనని అనుకున్నాము. చట్టం తేకపోగా మేము అన్ని నోట్లు ఇస్తున్నామని అంటున్నారు. నోట్లు ఇచ్చి కూడా మళ్ళీ వేలంపాటలు వేసిన దానికంటే ఎక్కువ పాట పెంచేటటువంటి చట్టం తెచ్చారు. ఇది ఎక్కడి చట్టం? నూటికి 15 శాతం పెంచేటటువంటి పద్ధతి ఉంటే మళ్ళీ కంట్రాక్టర్ విధానానికే నడుస్తున్నట్టు. కానీ నోట్లుగా వారు బ్రతకడానికి ఆస్కారం లేదు. కార్పొరేషన్ కాదు. చెట్లకు డబ్బులు పెంచారు. చెట్టు మొదళ్ళకు డబ్బులు పెంచారు. పోటీ పట్టాదారులకు పెంచినా చెట్టు గ్యారంటీ అనేటటువంటిది లేకుండా చేశారు. కొట్టకుండా నిరోధించడానికి చట్టం లేదు. కొట్టి పారేస్తూ ఉన్నారు. భూస్వాములకు గీత కార్మికులకు తగాదాలు పెంచుతూ ఉన్నారు. ఇది చట్టం ఎలా అవుతుంది? గీత కార్మికులు బ్రతకాలి. చెట్టు మొదలుకు ఆ రెండుకు ఇచ్చేటటువంటి పన్ను ఇవ్వాలనేటటువంటిది అంటే దానిని కొట్టకుండా ఉంచేటందుకు శాసనం చేస్తే బాగా ఉండేది కాని తలలు నరికేస్తున్నారు, కమ్మలు కొట్టేస్తున్నారు. వారు వారు కలహించుకుంటున్నారు. అటువంటిదానిని, వేటలో తవుడు పోసి కుక్కలను వేట పెట్టినట్లుగా ఈ చట్టములో అనేకమైన అంశాలు పొందుపరిచారు. వీటిని వెంటనే రద్దుచేసి కొత్త చట్టాన్ని తీసుకువచ్చి, కార్మికులకు ఉపయోగపడే చట్టం తెస్తారేమో అనుకుంటే దీనిని ఎటు చూసినా ఏ వైపున్నుంచి చూసినా అది కనపడడం అనేది లేకుండా పోయింది. అంతే కాదు, మీరు లైసెన్సులు 5 సంవత్సరాలు ఉన్నటువంటి దానిని ఈవేళ ఒక సంవత్సరానికి తగ్గించారు. విపరీతమైన లంచాలకు ఆలవాలమై పోయింది. ఒక సంవత్సరం అంటే వేలాది రూపాయలు అవినీతికి పాల్పడి అవినీతి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వారి దగ్గర డబ్బులు వసూలు చేసుకోడానికి అధికారులను ఎగదీసినటువంటి పద్ధతికి దిగజార్చారు. గతములో అయిదు ఏళ్ళు ఉంటే దానిని ఇప్పుడు తగ్గించారు. కాని నోట్లు బలోపేతం చేసుకోడానికి లేదు. గీత కార్మికుల క్షేమం మరి బాగా ఉండేటందుకు మీరు ఆలోచించేటటువంటి విధానములో ఎలా కనపడుతుంది. అయితే వాడి దోపిడీ జరుగుతూ ఉంటే తప్పుడు చేయడానికి ఆస్కారం కలిగించే పద్ధతి మీరు కొనసాగించే వైపు ఇది ఆలోచించడం అనేది ఈ ప్రభుత్వానికి క్షంతవ్యం కాదు. ధర్మం కాదు. వెంటనే దీనిని పునరాలోచించి కొత్త చట్టాన్ని, మార్పుచేసి గీత కార్మికుల యోగక్షేమాలకు ఉపయోగ పడేటటువంటి చట్టం తేవలసిన అధిప్రాయం ఉందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాము. శాప్‌కు, ఈదులు పెంచుకోడానికి 5 ఎకరాలు ఇచ్చారు. ఆ డి.వో. ఇంప్లిమెంటేషన్ జరగడం లేదు. రెవెన్యూ ఆఫీసర్స్ వారిమీద పడి వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అనేక సందర్భాలలో మీ దృష్టికి తెచ్చాము. దీనివల్ల ఎవరూ పట్టించుకొన్న పాపాన పోవడం లేదు. కట్టుదిట్టమైన చట్టం చేసి గీత కార్మికులకు రక్షణ జరుగుతుంది. గీత కార్మికుల పొట్ట గడుస్తుంది. అక్కడ పనం పెరుగుతుంది. మరి ఈ విషయాలన్నీ మంచి

నిషయాలన్నీ కూడా కట్టుదిట్టమైన చట్టం ద్వారా అమలుచేయడానికి ఏదైనా ఆలోచిస్తా రేమో అనుకున్నాము· కాని అది ఆలోచించకపోగా ఇప్పుడే నిజంగా చూస్తే క్లాజులో కూడా, 34వ క్లాజులో ఒక విధమైనటువంటి అభిప్రాయాన్ని పొందుపరిచారు· అది ఏమిటంటే మీరు చెట్టు అదనంగా గీయడానికి, లేదా కల్లు తీయడానికి దానిపైన నిరోధించడానికి గాను దానిని సారాయిలో ఇమిడ్చి వాడు ఒకవేళ చెట్టు గీసినా, కల్లు గీసినా ఆరు మాసాలు శిక్ష వేసి వాడికి రు· 5వేలు జుర్మానా వేసేటటువంటిది ఈ 34వ క్లాజులో పొందుపరిచారు· ఇది ఎంతవరకు సమంజసము?· ఇటువంటి అవకాశాలు అన్నీ కలిగిస్తే మీరు మళ్లీ ఆరు మాసాలు జైలు శిక్ష లేకపోతే రు· 5 వేల జుర్మానా అనేటటువంటిది ఈ చట్టములో ఎక్కువ చెట్లు గీస్తే ఈ విధానం కలిగించే పద్ధతి గీత కార్మికులకు వర్తించకూడదు· క్లాజును గీత కార్మికులకు వర్తించకుండా చెట్టు అనేటటువంటి దానిలో అందులో నుంచి తొలగించి అది సారాయి మీద మీరు పెట్టుకోండి· ఎందుకంటే చెట్టు గీయాలి అంటే తెలుసు కోవాలి· కన్నెబత్తులు తయారు చేయాలి అంటే మూడు సంవత్సరాలు ఆ చెట్టును తయారు చేస్తే తప్ప ఆ చెట్టు కల్లు పారడానికి అస్కారం ఉండదు· కాబట్టి మూడు సంవత్సరాలు అదనంగా గొలలు బయట పెట్టడం, పుట్టు కాయడం, కల్లు తీయడం దానికి అంత పని చేయవలసినటువంటి అవసరం ఉన్న దానిని ఎక్కువ గీత గీస్తే నీకు ఆరు మాసాల జైలు శిక్ష లేకపోతే రు· 5 వేల జుర్మానా అంటే కొత్తచెట్లు అభివృద్ధి కావడానికి అస్కారం ఉండదు· మీరు వెంటనే దీనిని ఆ క్లాజు నుంచి తీసివేసి చెట్లు అదనముగా గీయడానికి కన్నెబత్తు నిరోధాన్ని లేదా చెట్టు ఎక్కువ తీసుకోకుండా మీ రూలుకు భిన్నముగా పోతే అది నిజంగా పాతవి అయితే మీ రూలుకు భిన్నముగా చేసినటువంటి దానికి మీరు ఏదైనా శిక్ష విధించడానికి ఇదివరకు ఉంది· చెట్టుకు రు· 50, రు· 5రు· 2 రు· 3 జుర్మానా విధించితే అది ఎన్ని రోజులని ఎక్కుట అనే దానిని బట్టి దానికి ఇదివరకు ఉన్న క్లాజుని అది వర్తింపజేయాలి కాని ఈ క్లాజును, సారాయి క్లాజును సారాయిలో మత్తు కలుపుతున్నారనే విషయాన్ని కల్లుకి తీసుకుపోయి అదనంగా గీసిన వాటికి కూడా ఆరు నెలలు శిక్ష రు·5వేల జుర్మానా పద్ధతి ఏదయితే ఉందో దానిని ఈ క్లాజు నుంచి తీసి వేయాలని, ఇటువంటి సంక్షేమ కార్యక్రమానికి ఉపయోగపడేటటువంటి సక్రమమైన చట్టాన్ని తీసుకు రావాలని పెన్షన్ – వాడు 60 ఏళ్లు ఎక్కిన తరువాత కాళ్లు, రెక్కలు, బొమికలు గూడు కట్టుకొని పోతాయి· అటువంటి వాటికి పెన్షన్ పథకాన్ని తీసుకువచ్చి రు· 200., రు·300 పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని కలిగించి వాడు మనిషిగా బ్రతికేటటువంటి ఏర్పాటు చేయడానికి చట్టాన్ని ఇకనైనా సక్రమమైన చట్టాన్ని సుదీర్ఘంగా ఆలోచించి, చట్టాన్ని తయారు చేసి అటువంటి చట్టాన్ని ప్రవేశపెట్టడానికి ఏదైనా ఆలోచించాలి· ఇప్పుడు ఈ క్లాజులో ఈ చెట్లను అదనంగా గీస్తే అనేటటువంటి దానిపైన కూడా మీరు ఇందులో ఇచ్చిన ఆరు మాసాల శిక్ష లేదా రు· 5 వేల జరిమానా అనేటటువంటి క్లాజును గీత కార్మికులకు వర్తించకుండా చేయాలని, తరువాత సారాయి గురించి మీరు కట్టుదిట్టంగా చేసే దానికి మాకు ఏమీ అభ్యంతరం లేదని చెపుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గౌరవనీయులైన విజయభాస్కరరెడ్డిగారు, 1968 తరువాత సవరణ బిల్లును తీసుకు వచ్చినందుకు మా పార్టీ తరఫున వారిని నేను అభినందిస్తున్నాను. ఒకటి మాత్రం, ఈనాడు కాంగ్రెస్ పార్టీవారు మరి పాలించేటటువంటి సందర్భములో ఎన్నో ఉన్నప్పటికీ వారి ఎన్నికల వాగ్దానములో ఈ విషయాన్ని కూడా నిర్ణయం తీసుకుంటారా అని మీద్వారా అడుగుతున్నాను. మీరు గాంధీజీ వారసులమని చెప్పుకొంటున్నారు. వచ్చే సంవత్సరం గ్రామ సర్పంచుల పదవులకు గాని, మండల అధ్యక్షుల పదవులకు గాని, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుల పదవులకు గాని, అదేవిధంగా శాసనసభకుగాని, పార్లమెంటుకు గాని ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి గాంధీజి వారసులమనిచెప్పుకొనే కాంగ్రెస్‌వాదులు ఈపదవులకు పోటీ చేసేందుకు వీల్లేకుండా, బ్యాండ్ తాగనివాళ్లకే టికెట్స్ ఇస్తామన్న విషయాన్ని ప్రకటించాలని కోరుతున్నాను. ఈ విధమైన నిర్ణయం తీసుకొంటే సారానిషేధాన్ని అమలుచేయాలన్న నిర్ణయాన్ని చిత్తశుద్ధితో సమర్థిస్తున్నారని ప్రజలకు నమ్మకం కలుగుతుందని మనవిచేస్తున్నాను. సారానిషేధానికి మా పార్టీ తరఫున పూర్తి మద్దతును ప్రకటించాం. రాష్ట్రంలోనే మహిళలు చేపట్టిన ఉద్యమం ఫలితంగా పెద్దలు విజయభాస్కర రెడ్డిగారు 25 సంవత్సరాల తరువాత సారాపై నిషేధాన్ని విధించినందుకు అందరూ హర్షిస్తున్నారు. అయితే దీనిని అతిక్రమించిన వారిని కఠినంగా శిక్షించేందుకు చట్టంలో సవరణ తెచ్చినా దానిని అమలు పరిచేందుకు చిత్తశుద్ధి వుండాలని మీద్వారా మనవి చేస్తున్నాను. ఒక చట్టాన్ని మనం తెచ్చినప్పుడు దానిని అమలు పరచవలసిన ప్రభుత్వంలోని వారికిగాని, అధికారులకుగాని ఆలోచనలో కూడా కల్తీ వుండ కూడదని కోరుతున్నాను. చట్టాన్ని అమలుచేసే అధికారులకు కూడా కల్తీ ఆలోచన రావద్దు. కల్తీ ఎప్పుడు బంద్ అవుతుంది అంటే మన ఆలోచనలు పవిత్రంగా వున్నప్పుడే. మనం నిజంగా నీతినిజాయితీకి కట్టుబడి వున్నప్పుడే దీనిని మనం అమలుపరచడానికి ఆస్కారం వుంది. కానీ ఈనాడు ఐ.ఎం.ఎఫ్.ఎల్. పేరిట చీప్ లిక్కర్‌ను విక్రయించడం జరుగుతోంది. సిన్నబీదాకా కాయకష్టం చేసి సారాకు అలవాటుపడిన బీద ప్రజానీకం ఎక్కువ ధరపెట్టి ఐ.ఎం.ఎఫ్.ఎల్.ను కొనలేరు కాబట్టి ఏవేవో కంపెనీల పేర్లు పెట్టి నీసాపై లేబుల్స్ అతికించి అమ్ముతున్న కల్తీసారాను త్రాగే ప్రమాదాలు ఉన్నాయి. సారాను నిషేధించిన తరువాత కల్తీ సరుకును త్రాగి ప్రాణాలు కోల్పోయిన రెండు సంఘటనలు కూడా మన రాష్ట్రంలో జరిగాయి. మొదటకూరులో జరిగిన సంఘటనలో సుమారు 27 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే దీనికి కారకులు ఎవరు? కల్తీ సరుకును బాటిల్స్‌లో నింపి ఆ బాటిల్స్‌పై 'ఒమేగా' కంపెనీ అనే లేబుల్‌ను అంటించారు. అయితే ఆ కంపెనీ ఎవరిది? వారిపై చర్య తీసుకొంటున్నామన్నారు కాని నిజంగా బాధ్యులైన వారిపై చర్య తీసుకొన్నారా? వారిని కారాగారానికి పంపించారా అని అడుగుతున్నాను. ఇంకా ఎవరిపైన చర్య తీసుకోలేక పోయారు. ఎవరినీ కారాగారానికి పంపించలేకపోయారు. ఎంతసేపూ కుళ్ళాయిసెట్టి దుకాణాన్ని మూసివేశాము, అయన ఏ వర్గానికి చెందినవారనే చర్చలే జరుగుతున్నాయి తప్పించి, ఏదో ఇద్దరు మంత్రులను తప్పించి ఉపశమనం కల్పించడం జరిగింది తప్ప కల్తీ సరుకుపై లేబుల్స్ అంటించిన ఫ్యాక్టరీ యజమాని ఎవరు, ఈ సంఘటనకు కారకులు ఎవరు, ఇంతవరకూ వారిపైన చర్య ఏమిటని మీద్వారా అడుగుతున్నాను. ఇకపోతే నిటికి

దగ్గరలో ఉన్న ఆల్వాల్ ప్రాంతంలో కూడా కల్తీ సారా సేవించి 17మంది మరణించడం జరిగింది· అక్కడ పోలీసులు అధికారులు ఉన్నారు· ఎక్సయిజ్ అధికారులు ఉన్నారు· ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఉంది· ఫ్లయింగ్ స్క్వాడ్ ఉంది· అలాంటప్పుడు ఈ సంఘటనలు ఎలా జరుగుతున్నాయో మాకేమీ అర్థంకావడం లేదు·

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు·)

ఇంతవరకూ ఆ సంఘటనకు కారకులైన వ్యక్తులపై ఎలాంటి చర్యా తీసుకోలేదు· ఏదో ఒకరిద్దరి మీద కేసులు పెట్టడం జరిగింది· ఇలాంటి సంఘటనలపై సమగ్రమైన విచారణ జరిపి, నిజమైన నేరస్థులను కనిపెట్టి వారిని శిక్షించలేకపోవడం మూలంగా దొంగ సారాను తయారుచేసే ముఠాలు రోజురోజుకూ పెరిగిపోతూనే ఉన్నాయి· ఈ ముఠాలు రాష్ట్రం మొత్తంమీద వ్యాపించాయి· కుగ్రామాలలో కూడా స్థావరాలు ఏర్పడ్డాయి· హైదరాబాదు విషయం వస్తే పాతనగరంలో ధూల్‌పేట ప్రాంతం ఉంది· కొన్ని వందల సంవత్సరాలనుంచి సారాయే వారి జీవనోపాధి· నేను ఇదివరకు ఎం·ఎల్·ఏ·ను కాకపోయినా గత 15 సంవత్సరాలనుంచి, అంటే 1978 నుంచీ, ఆనాడు కాంగ్రెస్ పార్టీవారు ప్రభుత్వంలో ఉన్నా, ఆ తరువాత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్నా, ఇప్పుడు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా మేము ఆనాటినుంచీ వారికి వారి జీవనోపాధిక్కై పునరావాసం కల్పించమని చెపుతూనే ఉన్నాం· అందుక్కై జిల్లా కలక్టరుచే సోషియో ఎకనమిక్ సర్వే చేయించడం జరిగింది· ఆనాటినుంచి నేటివరకూ ఎంతోమంది ఎక్సయిజ్ మంత్రులు రావడం జరిగింది· కాంగ్రెస్ మంత్రులు వచ్చారు, తెలుగుదేశం మంత్రులు వచ్చారు· వారంతా అక్కడివారికి పునరావాసం కల్పిస్తామని హామీలు ఇస్తూనే ఉన్నారు· వారికి పునరావాసం కల్పించడం జరుగుతుంది· జీవనోపాధి కల్పించడం జరుగుతుంది అని చెప్పడంతోటే సరిపోతోంది· ఇటీవల సారాపై నిషేధం విధించిన తరువాత నిషేధాన్ని సంపూర్ణంగా అమలుచేయడానికి అక్కడక్కడా సభలు జరుపుతున్నాము· గ్రామాలలో కూడా సభలు జరుపుతున్నామని చెపుతున్నారు· కాని మా దురదృష్టం ఏమిటంటే మా జిల్లా కలెక్టరు సారా నిషేధం అమలు ప్రచారం నిమిత్తం ఎవరిని నియమించారో తెలియదు· మా నియోజకవర్గంలో కొత్తగా ఒక ఎక్సయిజ్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగితే ఎక్సయిజ్ మినిస్టరుగారు, సోషల్ వెల్ఫేర్ మినిస్టరుగారు కూడా రావడం జరిగింది· అక్కడికి స్థానిక ఎం·ఎల్·ఏ·ను అయిన నన్ను ఆహ్వానించలేదు· అక్కడి ఎక్సయిజ్ అధికారులుగాని లేక కలక్టరుచేత నియమింపబడిన అధికారి గాని చెప్పింది ఏమిటంటే ఇది బాల్‌రెడ్డిగారి ఏరియా కాదండీ· ముఖేష్‌గారి ఏరియా అంటే మహారాజ్‌గంజ్ నియోజక వర్గంలోనిది అని చెప్పారు· అధ్యక్షా, ఈ రకంగా తప్పుదోవ పట్టిస్తున్నారు· ఎంతసేపూ కాంగ్రెస్‌వారే ఉండి ఈ ప్రచారాన్ని కొనసాగిస్తామంటే సాధ్యమవుతుందా? అందుకు ప్రజలందరి మద్దతు తీసుకోవలసిన అవసరం ఉంది· అన్ని పార్టీలవారి మద్దతు తీసుకోకుండా, ఎవరి ప్రమేయం లేకుండా ఇది సాధ్యమవుతుందా అని అడుగుతున్నాను· ప్రతిపక్ష సభ్యుడిని నా నియోజకవర్గంలో ఒక ఎక్సయిజ్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించి ఆ సందర్భంగా నన్ను పిలవడం జరగలేదని నేను మంత్రిగారికి చెప్పినా సంబంధిత అధికారిపై ఇప్పటిదాకా చర్య తీసుకోలేదు· నాకు ఎలాంటి జవాబు రాలేదు· ఈ రకంగా ప్రచారం చేస్తే ఎవరు సహకరిస్తారని ప్రశ్నిస్తున్నాను· ప్రజలు సహకరించాలి· ప్రజా ప్రతినిధులు సహకరించాలి·

ఆ ఏరియాలో ఉన్నవారందరూ సహకరించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఇక మరో విషయం ఏమిటంటే కల్తీ మద్యాన్ని తయారుచేసి బాటిల్స్‌లో నింపి లేబుల్స్ అంటించే కొన్ని స్థావరాలు ఐడెంటిఫై అయ్యాయి. దీనిగురించి ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నవారికిగాని, ఎన్‌ఫోర్స్‌మెంటువారికి గాని లేక ఫ్లయింగ్ స్క్వాడ్ వారికిగాని స్థానికంగా వున్నటువంటి పోలీస్ డిపార్ట్‌మెంట్ వారికి గాని తెలియదా అని అడుగుతున్నాను. వారికి తెలుసు. కాని దీని వెనక ఎవరి హస్తం ఉందని భయపడుతున్నారు? వారు పార్టీలో హోదా కలిగిన వ్యక్తులా? వారు ఎవరు? ఎందుకు భయపడవలసి వచ్చిందని అడుగుతున్నాను. మేము ఐదు వేలు జరిమానా విధిస్తాం, 50 వేలు జరిమానా విధిస్తాం, ఐదు సంవత్సరాలు జైలుకు పంపుతాం అని చట్టాలు చేస్తున్నారు తప్ప చట్టాలు చేసినంత మాత్రాన వాటిని అమలు పరుస్తారా అని ప్రశ్నిస్తున్నాను. చట్టాన్నీ అమలుచేయడానికి మనకు ఉన్న ఫోర్స్ ఏద్దైతే ఉందో అది చిత్తశుద్ధితో పనిచేస్తే తప్ప మనం చట్టాలను అమలుచేయలేమని మనవి చేస్తున్నాను. మేము భారతీయ జనతాపార్టీకి చెందినవాళ్ళం. మొన్న మంత్రిగారు అడిగారు. అయ్యా బి.జె.పి. నాలుగు రాష్ట్రాలలో – అంటే మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్‌లలో అధికారంలో ఉండిందే – అక్కడ మధ్యపాన నిషేధాన్ని అమలుచేశారా అని అన్నారు. నేను మీద్వారా మా పార్టీ సిద్ధాంతాన్ని చెపుతున్నాను. మేము గాంధేయ సోషలిజంలో పూర్తి విశ్వాసంతో ఉన్నాం. ఈవేళ మద్యపాన నిషేధాన్ని పూర్తిగా అమలుచేయమని కూడా మేము చెపుతున్నాం. దమ్ములుంటే మీరు చేయండి. మమ్ముల్ని ఏమిటి మీరు అడిగేది? మీరు గాంధీ పేరు చెప్పుకొని 47 సంవత్సరాలు పరిపాలన చేశారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా చేశారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా చేశారు. గాంధీపేరు చెప్పుకొని 47 సంవత్సరాలు నెహ్రూ కుటుంబం పరిపాలన చేసిన తరువాత మీరు చేసింది ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, స్థూలంగా నేను యీ బిల్లును బలపరుస్తున్నాను. 5. అదే సమయంలో కొన్ని ముఖ్యమైన సూచనలు కూడా చేయదలచుకున్నాను. మంత్రిగారు సా కల్తీని నివారించడానికి కల్తీదారులను వారిపై శిక్షలు విధించడానికి అనేకరకమైన సవరణలు చేశారు. నా మొదటి సూచన ఏమిటంటే, సీరియస్ ఇంజురీస్ పొందినవారికి, మరణం సంభవించినప్పుడు రెండు సంవత్సరములకు తక్కువకాకుండా కానీ, అయితే యావజ్జీవ కారావాసము దాకా విస్తరించగల జైలు శిక్షతోను వుంటుందని అన్నారు. రెండు మరువత్సరాలు మీనిమమ్ పెట్టిన తరువాత మాగ్జిమమ్ లైఫ్ అని పెట్టిన తరువాత రెండు ఏళ్లకు లైఫ్ శిక్షకు మధ్య తేడా చెప్పడానికి వీల్లేనంత వున్నది. కాబట్టి మీరు పెట్టేది ఒక 10 సంవత్సరాలకు తగ్గకుండా మరియు యావజ్జీవ శిక్ష అని సవరించండి. దీన్ని బెనిఫిట్ ఆఫ్ డౌట్ పేరుతో శిక్షపడకుండా పోతుంది. కోర్టులు, లిటిగేషన్ స్వభావం తెలుసుకున్న మనకు తెలుసు. ఈయనకు యావజ్జీవ శిక్ష పడుతుందని లేదు. రెండవది, యావజ్జీవ శిక్ష కాదు. యిలాంటి కల్తీ కలిపి అనేకమంది ప్రాణాలు బలిగొన్నవారికి మరణ శిక్ష విధించే క్లాజును కూడా మీరు తీసుకురండి. మామూలుగా వ్యక్తి ఒకడు చంపితే సెక్షన్ 302 కింద వారికి మనం మరణశిక్ష విధిస్తున్నాము. ఒక్కరిని కాదు, అనేక మందిని చంపుతాడు. యిటువంటివారికి యావజ్జీవ శిక్ష సరిపోదు, మరణ శిక్ష విధించండి

అదికూడా యీ క్లాజులో తీసుకురావాలని కోరుతున్నాను· తరువాత, యీ కల్తీని నిరోధించడంలో డిపార్టుమెంటు యొక్క పాత్ర ఏమిటి? యిప్పుడు మీరు క్లాజు 14 కింద సెక్షన్ 53కు ఎ· ఒకటి ఒకదానిని జతచేసి యీ ఎక్సైజు డిపార్టుమెంటుకు పోలీసు, రెవిన్యూ అధికారులు సహాయం చేయాలని పెట్టారు· ఎక్సైజు అధికారుల యొక పాత్ర ఏమిటి? యిప్పటివరకు వారికి తెలిసిన ఎక్కడైనా గంజాయి, ఉత్పత్తి దొంగసారా ఉత్పత్తి అవుతుందో అక్కడ మామూలు పుచ్చుకోవడం దాంతో వదిలిపెట్టడం వీరి పని· వీరు చేసుకోవడం, యీ పద్ధతిలో జరుగుతోంది· అందుకని యిప్పుడు రెవిన్యూ, పోలీసు డిపార్టుమెంటు యొక్క సహాయం కోరడం వారి యొక్క అబ్లిగేషన్ పెట్టడం ఎంత అవసరమో అంతకంటే తీవ్రాతితీవ్రమైన అవసరం ఏమిటంటే నేరస్థులతో, ఏ ఏరియాలో నేరాలు జరుగుతాయో ఆ అధికారిని బాధ్యులు చేయవలసి ఉంటుంది· వారిమీద కూడా కఠినమైన చర్య తీసుకోవాలి· దీంట్లో కూడా ప్రత్యేకమైన క్లాజును చేర్చాలనీ కోరుతున్నాను· యిప్పుడు, ఒక్క సారాను నిషేధించాం· దీంట్లో మధ్యపానం మనం అంతా సాధిస్తున్నామని, ఆ వైపు పోతున్నారని అన్నారు· కాని చర్యలు కూడా దానికి అనుగుణంగా ఉండాలి· ఏదీ అయినా, నేను మాత్రం సంపూర్ణ మధ్యపాన నిషేధం కావాలని, విధించాలని బలంగా కోరుతున్నాను· అదే సమయంలో యిది ఏదో చట్టాలతో అవుతుంది· ఒకటి రెండు సంవత్సరాలలో వస్తుందని కాదు· మానసికమైన సామాజిక పరమైన మార్పు రావాలని దీనికి చాలా తీవ్రమైన కృషి జరగాలి· ప్రచారం టీవీలో ఎడ్వర్టయిజ్‌మెంట్లు, బోర్డులమీద వ్రాయిస్తున్నారు· పోస్టర్స్ వేయిస్తున్నారు· ఇతర కార్యక్రమాలు చెప్పారు· చాలా మంచిపని, దీనిని ఉధృతం చేయాలి· పెద్ద ఎత్తున చేయాలి· ధనవంతులు అదే సమయంలో త్యాగంచేస్తున్నారు· దానికి ఏదో ఇన్సెన్సులు యిచ్చారు· బీరు, బ్రాందీ, చీఫ్ లిక్కర్ అని పేర్లు పెట్టడం వల్ల యిప్పుడు జరుగబోయేది ఏమిటండీ? మొత్తానికి ఏదీ లేకుండా చేస్తే ఎవరూ తాగరు· ఒక కంట మూసివేసి, రెండోకంట కనిపిస్తుంటే త్యాగంకుండా ఎలా వూరుకుంటాడు? ఊరుకోలేడు, సాధ్యం కాదు· పాక్షికంగా అమలు జరిపే పద్ధతి ఏవిధంగానూ, కొన్ని నెలలోనే యిది ప్రయోజనకారి కాదని మీ అనుభవంలో తెలుస్తుంది· ఇప్పుడు మనం అనేకరకాలైన యిబ్బందుల పాలు కావలసి వుంటుంది· ఆ దృష్టితో చూస్తే గవర్నమెంటు సమగ్రమైన విధానాన్ని ఆలోచించి చేస్తే అదీ కూడా చేపట్టడం మంచిగా వుంటుంది· కల్తీ విషయానికి వస్తే, మేము యీత కార్మికుల సంక్షేమంకోసం బాగా పాటుపడుతున్నాము· గీసేవానికి చెట్టు, కల్లుగీత సహకార సంఘాలు ఏర్పాటు కావాలని, ఎక్స్‌గ్రేషియా పెరగాలని ఇంకా అనేకరకాలైన సంక్షేమ పథకాలు కోసం పోరాడినవారము· అది కూడా యదార్థమని చెప్పకతప్పదు· కల్లు గీత కార్మికులు కూడా కల్తీచేయడంలో సిద్ధహస్తులు అయి కూర్చున్నారు· ఊళ్లలో చెట్టు తక్కువ ఉన్నాయి· కల్లు తక్కువ ఉంది· త్యాగేవారు ఎక్కువ అయ్యారు· దానికోసం వీరు తిప్పకుండా క్లోరోఫాడ్రోల్, డైజీఫామ్, నాక్సిన్ వగైరా, వగైరా అంతా కలిపివేస్తున్నారు· దీంతోకూడా గీత కార్మికులు ఏదీ కల్తీ చేయడం లేదని సమర్థించుకోవడం చాలా పొరపాటు· అదీ కాదు, పెద్ద పెద్ద నగరాల్లో హైదరాబాదు, వరంగల్లులాంటి నగరాలలో ఆ చెట్లు తక్కువ ఉన్నాయి· సుమారు 30 కి·మీ· దూరంనుంచి కల్లు తెప్పిస్తున్నారు· మూడు రోజులు, నాలుగు రోజులు తీసినది తెప్పించుకుని యవన్నీ కలిపి అమ్ముతున్నారు· కాబట్టి,

కల్లు విషయంలో గీత కార్మికులు బాధ్యత కూడా మనం విస్మరించకూడదు. అందులో తీవ్రమైన లోపాలు జరుగుతాయని మనవిచేస్తున్నాను. యీ సందర్భంలో గీత కార్మికుల గురించి కూడా ఒక మాట చెప్పాలి. వారికి నిర్మయించిన ఎక్స్‌గ్రేషియా, చచ్చినా, గాయ పడిన యిచ్చే డబ్బు వరంగల్లు జిల్లాలో సంవత్సరాల కాలం నుంచి మొదట్లో డబ్బులేదని ఆపారు. చచ్చినవారికి డబ్బు యివ్వకుంటే ఎట్లా? యీ రకంగా చేయడం మంచిదికాదు. నానా గందరగోళం జరుగుతుంది. వాటిని గురించి ఎవర్నైనా చెప్పినా పట్టించుకునే నాధుడు లేడు. ఎక్సైజు సూపరింటెండెంటు టూటా, బీర్లాలు చెందిన వారికన్నా, ఐ.పి.ఎస్. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ జీతం కాదు కదా. వారి భూమూళ్లలో ఒక నూటిలో ఒక 10వ వంతు కూడా వుండదు. ఆ రకమైన వారు తయారు అయ్యారు అంటే ఎట్లా తయారు అయ్యారు. యీ రకమైన కల్లుని ప్రోత్సహించి, వారి ప్రాణాల మీద కూర్చుని వారు ఆ విధంగా లాభపడుతున్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని కాస్త దీన్ని సవరించాలని కోరుతున్నాను. ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, యీ క్లాజు 4ను తీసుకొని వచ్చి యింతకు ముందున్న 36ను ఎమెండు చేస్తున్నారు. దానిలో ఏమి వుందంటే, పిల్లలు 18 సంవత్సరాలు వున్నవారు ఇన్‌టాక్సికెంటు అమ్మితే పనిషబుల్. యిప్పుడు ఎమెండుమెంటు ద్వారా పిల్లలు 21 సంవత్సరాలు ఉన్నవారు అమ్మితే పనిషబుల్. బాగానే వున్నది. కాని, షాపువారు, షాపులోకి 21 సంవత్సరాలు తక్కువ వున్నవారు వస్తే షాపువారు పనిషబుల్. యిది నాకు ఏమీ అర్థం కాలేదు. 21 సంవత్సరాలవారు అమ్మకూడదు బాగానే వున్నది. 21 సంవత్సరాలవారు షాపులోకి వస్తే కూడా షాపువారు పనిషబుల్. ఊరికే వచ్చినా కూడా, ఒక ఫామిలీ మెంబర్సు వుంటారు; తన కుటుంబంలోని పిల్లలు కూడా రావచ్చు.

21 సంవత్సరాలకు తక్కువ వున్నవారు అలాగే తన కుటుంబంలోని పిల్లలు 21 సంవత్సరాలకు తక్కువ వున్నవారు కూడా షాపుకు రావచ్చు. దానికే కూడా షాపువాడిని ఫనిష్ చేశారు. లేకపోతే 21 సంవత్సరాలకు తక్కువ వున్న వాడిని ఉద్యోగంలో పెట్టుకుంటే కూడా తప్పు అవుతుంది. వాడు ఫనిషబుల్ అవుతాడు. దానిని గురించి కొద్దిగా ఆలోచించాలి. 'పర్మిట్స్ ఆర్‌డి' సఫర్స్ అనేది ఈ అమెండ్‌మెంట్ యాక్ట్‌లో కానీ లేకపోతే ప్రిన్సిపల్ యాక్ట్‌లో కానీ ఉన్నదాని అర్థం ఏమిటి? కొంచెము ఆలోచించాలి. 'పర్మిట్స్ ఆర్ సఫర్' అనే దాని దగ్గర 'పర్మిట్స్ అండ్ సేల్స్' అంటే ఈ క్లాజ్ అవసరం లేదు. ఎందుకంటే పై క్లాజ్‌లోనే కవర్ అయింది. 21 సంవత్సరాలకు తక్కువ వున్నవాళ్ళకు అమ్మితే పనిషబుల్ అవుతుంది. అందుకని 21 సంవత్సరాలు వున్నవాడు వెళ్ళి కొంటే షాప్ వాడిని లయబుల్ చేయవచ్చు. అందుకని పై క్లాజ్ సరిపోతుంది. సెకండ్ క్లాజ్ అవసరం లేదు. ఒకవేళ వారు సెకండ్ క్లాజ్ కావాలనే ఇష్టం వుంటే 'పర్మిట్స్ ఆర్ సేల్స్' ఎందుకంటే పర్మిట్స్ ఆర్ సఫర్ అనేదానికి డిస్‌కషన్ క్లాజ్ లేదు గనుక ప్రిన్సిపల్ యాక్ట్‌లో ఎక్స్‌ప్లెయిన్ చేయలేదు. ఈ అమెండ్‌మెంట్ యాక్ట్‌లో కూడా ఎక్స్‌ప్లెయిన్ చేయలేదు. కనుక గమనించ వలసిందిగా కోరుతున్నాను. 'పర్మిట్స్ ఆర్ సఫర్స్' అనే దానికి బదులు 'పర్మిట్స్ ఆర్ సేల్స్' అని పెట్టుకుంటే మంచిది అని సజస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎ. మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు సారా నిషేధం అనే సాహసోపేతమైన నిర్ణయాన్ని మన ముఖ్యమంత్రిగారు ఎక్సైజ్ మంత్రిగారు తీసుకుని సభలో ప్రవేశపెట్టిన చట్టాన్ని నేను బలపరుస్తున్నాను. ఇది ఒక సాంఘిక దురాచారం కాదు. జూదం, వేశ్య వృత్తి వీటిని చట్టాలతోనే గాకుండా మానసికంగా మనుషులలో పరివర్తన రావాలి. మనం చట్టం చేశాముగదా అని వుంటే సరిపోదు. జూదం, వేశ్యవృత్తి చట్టాలనే ప్రవేశపెట్టాము. ఈ సభ్యసమాజం మొత్తం ఈ దురాచారం పోవాలని ఏక కంఠంతో మనస్ఫూర్తిగా అనుకోవాలి. ఈ వృత్తులు వేసేముందు కాంగ్రెస్ అనో, బి.జె.పి. అనో, కమ్యూనిస్ట్ అనో, తెలుగుదేశం అనో రాజకీయమైన లబ్ధిపొందాలని అనుకోవడం శుద్ధ పొరబాటు. ఈ అభిప్రాయం సభ్యులు మరవిపోవాలి. అప్పుడే మనం న్యాయం చేకూర్చిన వాళ్ళం అవుతాము. ఈ రోజు ఈరకమైన కఠినమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం వలన తప్పక సారా నిషేధం అమలుజరుగుతుందని ఆశిస్తూ ఈ బిల్లును సపోర్టు చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటరెడ్డి:- అధ్యక్షా, సారా నిషేధం అని మన ముఖ్యమంత్రి విజయ భాస్కరరెడ్డిగారు తీసుకున్న చారిత్రాత్మకమైన, సాహసోపేతమైన, విషయం అనేది అందరికి తెలిసినదే. కల్లుకు సంబంధించినంతవరకు సబ్ కమిటీ రెకమెండ్ చేసిన మున్సిపల్ పట్టణాలలో ఇది నిషేధించాలని, అలాగే గ్రామానికి 5 కిలో మీటర్ల దూరంలో చెట్టు లేకపోతే అక్కడ కూడా కల్లు దుకాణాలను రద్దు చేయాలని సిఫారస్ చేసిన మాట వాస్తవం. కానీ నేను మనవిచేసేది తరతరాలుగా ఈ వృత్తిమీద ఆధారపడిన వేలాది కుటుంబాలు ఈ రాష్ట్రంలో వున్నాయి. ఈ విధంగా కల్లును నిషేధించినట్లయితే వేలాది కుటుంబాలు, లక్షలాది ప్రజానీకం జీవనోపాధిని కోల్పోయి బజారున పడవలసిన పరిస్థితి వస్తుందనే పద్ధతిలో రాష్ట్రంలో వున్న అన్ని రాజకీయ పక్షాలవారు, అన్ని సహకార సంఘాలకు సంబంధించిన వారు ఏ పార్టీవారు అయినప్పటికి కూడా కల్లుమీద నిషేధాన్ని ఎత్తివేయాలన్నారు. ఈ నిషేధాన్ని ఎత్తివేయాలనే ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విషయం గుర్తు చేస్తున్నాను. అందుకని ముఖ్యమంత్రి విజయభాస్కరెడ్డిగారు Keeping in view the Welfare of the tappers. అంతకుముందు రాష్ట్రంలో ఈ కల్లు అంతా కూడా ఆక్షన్ ద్వారా జరిగేది. దీనివలన మధ్యదళారీలు, భూస్వాములు, ధనవంతులు, వ్యాపారస్థులు తమ స్వంతం చేసుకుని అనుభవిస్తున్నారు. కాబట్టి దీనిని రద్దుచేయాలి. ఆక్షన్ సిస్టంను తీసివేయాలి. ఈ వృత్తిమీద ఆధారపడేవారికి సహకార సంఘాలద్వారా ఈ కల్లు దుకాణాలు యివ్వాలనేది చారిత్రాత్మకమైన నిర్ణయం. విజయభాస్కరరెడ్డిగారి నాయకత్వంలో వేసిన నిర్ణయాన్ని అన్ని రాజకీయ పక్షాలు సమర్థించాయి. సంతోషం వ్యక్తం చేశాయి. నేను వారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెండవది దీనికి సంబంధం లేకపోయినా రాఘవరెడ్డిగారు చినమల్లయ్యగారు ఆప్కాబ్‌కు సంబంధించిన వ్యవహారం చెప్పారు. నేను ఆప్కాబ్ సమావేశానికి కూడా వెళ్ళాను. డైరెక్టర్‌ను కలిసాను. ఈ సంఘాలకు సంబంధించిన బేఫ్ ప్రామెటర్స్‌ను కొన్ని ప్రశ్నలు వేయడం జరిగింది. ప్రధానమైన ఎలిగేషన్ ఏమిటంటే చెట్టు ఎక్కి గీస్తున్నవాళ్ళకు సభ్యత్వం లేదనే మాట ఈనాడు వినబడుతున్నది. ఈ కల్లు గీసే వాళ్ళు హైదరాబాద్ వంటి మున్సిపల్ పట్టణాలలో లేరు. 8 డిస్ట్రిక్ట్స్‌లో 4 లక్షల 50 వేల 35 చెట్లు ఎలాట్ చేయడం జరిగింది. సభ్యత్వానికి సంబంధించినంతవరకు చెట్టు ఎక్కి గీత గీస్తున్న 2,928 మందికి

సభ్యత్వం కలిగించడం జరిగింది. రిస్ట్రిక్టెడ్ ట్యాపర్స్‌కు సంబంధించిన 136 మందికి ప్రవేశం కల్పించడం జరిగింది. కానీ ఒక్కటి మాత్రం స్పష్టం చేయదలచుకున్నాను. ఇంత వరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ దగ్గర కానీ, డెప్యూటీ కమీషనర్ దగ్గర కానీ, కమీషనర్ దగ్గర కానీ, లేకపోతే ఆఫ్‌కాట్‌కు సంబంధించిన ఎం.డి. దగ్గర కానీ, సహకార సంఘాల దగ్గరకానీ రిస్ట్రిక్టెడ్ ట్యాపర్స్ దరఖాస్తులు కానీ, ఐడెంటిఫికేషన్ వార్డ్స్ వున్న వారి దరఖాస్తులు కానీ పెండింగ్‌లో లేవని మనవిచేస్తున్నాను. దరఖాస్తులు గనుక పెండింగ్‌లో వుంటే వారు ఎలిజబుల్ పర్సన్స్ అయితే ఈ సంఘాలలో చేర్చుకోడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా నిర్వహించాలంటే అన్ని పక్షాల సహకారం కావాలి. పొలిటికల్ పార్టీల సహకారం కావాలి. వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన రు.2 కోట్ల 50 లక్షలు ఖర్చు పెట్టి ప్రచారానికి వినియోగిస్తున్నాము. గ్రామ సంఘాలను ఏర్పాటు చేస్తున్నాము. డివిజనల్ సంఘాలు, రాష్ట్ర సంఘాలు, జిల్లా సంఘాలను ఏర్పాటు చేస్తున్నాము. వాల్ పోస్టర్లు అతికిస్తున్నాం. గోడల మీద వ్రాయిస్తున్నాం. సినిమాలో స్లైడ్స్ చూపిస్తున్నాము. ప్రచార కార్యక్రమాలకు సంబంధించి నంతవరకు ఎలాంటి లోపం లేకుండా సారా నిషేధాన్ని జయప్రదం చేయాలనే తలంపుతో చేస్తున్నాము. ఇంకొక విషయం రాఘవరెడ్డిగారికి మనవిచేస్తున్నాను. మీరు వస్తే ఇటువంటి మేము చాలా చూపిస్తాము అని రాఘవరెడ్డిగారు అంటున్నారు. నేను రెడీగా వున్నాను. ఫలానా సొసైటీలో దొంగ సభ్యత్వం ఉన్నవారున్నారని గానీ, ఫలానా సొసైటీలో కల్లు పద్ధతి ప్రకారం లేదనిగానీ, స్పెసిఫిక్‌గా మీరు రాసి ఇవ్వండి. ఇద్దరం పోదాము. ఏదన్నా పొరబాటు జరిగితే ఆ సంఘాలను రద్దుచేయడానికి ప్రభుత్వం వెనుకాడదు అని మాటి ఇస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మన ఇద్దరమే కాకుండా మరో ఇద్దరిని తీసుకొని పోదాము. అప్పుడు మీకు వాస్తవం అర్థం అవుతుంది. దీని విషయంలో ఒక కమిటీ వేయండి. రేపు పోదామంటే రేపు పోదాము. ఇబ్బంది లేదు. మన ఇద్దరం పోయినా ఫరవాలేదు.

మిస్టర్ స్పీకర్:– ఇద్దరూ ఎక్కడికి పోతారు?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– కల్లు దుకాణానికి పోయి ఇక్కడ మీరు చెప్పేదానికి భిన్నంగా వుందా అనేది అక్కడకు పోయి చూడాలి. అక్కడ కల్లు అమ్మేవాళ్లు ఎవరు? సారా అమ్మేవాళ్లు ఎవరు? ఏ పార్టీకి సంబంధించిన వారు అనేది చూడాలి ఏ పార్టీ వారిని కంట్రోల్‌లో పెట్టుకోవాలో మీకు అర్థం అవుతుంది.

శ్రీ జి. వెంకటరెడ్డి:– రాఘవరెడ్డిగారు కాదు. ఈ రాష్ట్రంలో ఏ రాజకీయ పక్ష నాయకుడయినా సరే, శాసనసభ్యుడయినా సరే ఎవరి విషయంలో గానీ, అవకతవకలు జరుగుతున్నాయని నిందారోపణ వస్తే స్పెసిఫిక్‌గా కాగితం మీద పెడితే వారి సమక్షంలోనే ఎంక్వయిరీ చేస్తాను. నలుగురు రండి, పదిమంది రండి, ఇరవైమంది రండి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ముంజేతి కంకణానికి అద్దం ఎందుకండీ? కనిపిస్తున్న దానిని మీరు అర్థం చేసుకోవాలి.

స్పీకర్:– ఈ విషయం అన్ని సారా కల్లు దుకాణాలకు సంబంధించిన సమస్య కాబట్టి నా భావన ఏమిటంటే, ఈ బిల్లును అందరూ సపోర్టు యవలసిన అవసరం ఉంది· అందరూకలిసి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దీనిని నిషేధించి, అవకతవకలు జరగకుండా చూడాలని నా భావన· వారి భావన·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– బిల్ సపోర్ట్ చేస్తాము· కనీసం వారిని శిక్షించండి· మూడు వేల మంది పట్టుబడ్డారు అని అన్నారు· కనీసం బెయిల్ రాకుండా చేయండి· కల్తీసారా అమ్మినందుకు, కల్లు అమ్మినందుకు బెయిల్ రాకుండా చూడండి· ఇప్పుడు పట్టుబడతారు· ఇంకో రెండు మూడు గంటలలో బయటకు వస్తారు· మళ్ళీ ఎప్పటిలాగానే అమ్ముకుంటుంటారు· మొదుకూరులో జరిగితే వనిపోయారు· వెంకటాపురంలో జరిగింది· ఇక్కడ ఆగితే ఇంకొకచోట మొదలవుతోంది· పట్టుబడ్డవారు వీడుదల కాలేదంటే భయం వుంటుంది· ఆ పని చేయండి·

శ్రీ డి· వెంకటరెడ్డి:– అధ్యక్ష, రాఘవరెడ్డిగారు సీనియర్ మనిషి· 1968 నుండి శాసనసభ్యునిగా వున్నారు· వారు సూచనలను తప్పక స్వీకరిస్తాను· విచారిస్తాను· ఆలోచన చేస్తాను· ఇదివరలో ఒకసారి సూచించారు· కమీషనర్‌గారు డైరెక్షన్స్ ఇచ్చారు· వారు ఏదయితే చెప్పారో దానికి సంబంధించినంతవరకు క్లారిఫికేషన్స్ ఇవ్వడం జరిగింది· ఒక విషయం మనవిచేస్తున్నాను· ఈ కల్లు గీతకు సంబంధించి ఎవరయినా సరే, ఏపార్టీ అయినాసరే, కల్తీ కల్లుకు గానీ, సారాకు సంబంధించి గానీ ఇన్‌వాల్వ్ అయితే, కనీసం కల్తీ సారా ప్యాకెట్లు అమ్మేవాళ్ళు గానే వుంటే అని క్లియర్‌గా మేముచెప్పాము· మేము సపోర్ట్ చేయము· రాష్ట్రంలో ఇప్పటివరకు 30 మందిని పి·డి· యాక్ట్ క్రింద అరెస్ట్ చేశారు· ఇంతవరకు ఈ దేశంలో ఎవరు చేశారు? ఏ ప్రభుత్వం చేసింది అని అడుగుతున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఈ ప్రభుత్వం నిషేధించింది· ఇంకా ఏ ప్రభుత్వం నిషేధించలేదు· నిషేధించింది మీరు కాబట్టి చేయాలి·

శ్రీ డి· వెంకటరెడ్డి:– ప్రభుత్వం చిత్తశుద్ధితో చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఎమెండ్‌మెంట్ పెట్టాము· దీనిని యునానిమస్‌గా అంగీకరించవలసిందిగా కోరుతున్నాను· ఇందులో బెయిలబుల్, నాన్ బెయిల్ కండిషన్స్ ఉన్నాయి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– వారి ఎమెండ్‌మెంట్ ఎట్లాగూ ఒప్పుకుంటాము· బెయిల్ దొరకకుండా పెట్టమని అడిగాము· ఇప్పుడు మంత్రిగారి దృష్టికి రావలసింది మెదక్ జిల్లాలోని సూపరింటెండెంట్ ఇంట్లో 22 లక్షలు పట్టుకున్నారు· ఇంకా ఎవరు ఎంత తిన్నారో తెలియదు· ఈ విధంగా ఒకరొకరు లక్షల రూపాయలు తినడానికి అవకాశం ఉంది· కాబట్టి మంత్రిగారు ఒక రేంజ్ ఆఫీసర్ లెవెల్లో, రేంజ్ ఆఫీసర్‌తో సహా ఆల్‌పార్టీ కమిటీ వేయండి· కనీసం ఎత్తి చూపిస్తారు·

శ్రీ చిక్కాల రామచంద్రరావు:– అధ్యక్షా, సెక్షన్ 34 ప్రకారం ఎమెండ్‌మెంట్ చేయడం వల్ల 6 నెలలు శిక్ష వేయడానికి అవకాశం ఉంటుందని మంత్రిగారు అంటున్నారు. తూర్పుగోదావరి జిల్లా యానాం నుండి సరుకు దిగుమతి సారా నిషేధించామని మంత్రిగారు గొప్పగా చెబుతున్నారు గానీ తూర్పుగోదావరి జిల్లాలో ఇంప్లిమెంట్ అవుతుందా? మీరు పెట్టిన సెక్షన్ ప్రకారం 6 నెలలు జైలు వేయవచ్చు అని చెప్పారు. కేసుపెట్టినా ఈరు.500 ఫైన్ వేసేది కూడా సరిగా ఇంప్లిమెంట్ కావడం లేదు. అక్కడ గోదావరి, సముద్రం ఉన్నాయి. సరుకు వెళ్లిపోతోంది. అక్కడ నిషేధం జరిగే అవకాశం కనిపించడం లేదు.

మిస్టర్ స్పీకర్:– నేను మీకు క్లారిఫికేషన్ యిచ్చాను. కూర్చోండి. ఇది క్లారిఫికేషన్ కాదు. క్లారిఫికేషన్ అంటే క్వశ్చన్, కథలు చెబుతారండీ? క్లారిఫికేషన్ అంటే క్లారిఫికేషన్ అడగాలి.

శ్రీ సిపెచ్. రామచంద్రరావు:– మంత్రిగారు వినాలి యానాం అనేది పాండిచేరి గవర్నమెంటుకు సంబంధించిన చిన్న గ్రామం. అక్కడ 15 వేల నుండి 20 వేల వరకు జనాభా వుంటుంది. దానికి మీరు ఎంత ఇంప్లిమెంట్ చేసినా లాభం లేదు. చిన్న గ్రామం కాబట్టి అక్కడ ఇన్‌కం పోయినా ఫరవాలేదని మీరు పాండిచ్చేరి గవర్నమెంట్‌తో మాట్లాడి, ఈ సారా నిషేధంపై పూర్తి చర్యలు తీసుకుంటారా అని తమద్వారా అడుగుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– ఈ ప్రొహిబిషన్ ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేయాలని విలేజ్ లెవెల్లో కమిటీలు నామినల్‌గా వేశారు. మా వద్ద విలేజ్ లెవెల్ కమిటీలు వేశారు. 5 మంది పేర్లు ఇవ్వమన్నారు. కమిటీ ఏ విధంగా ఫంక్షన్ చేస్తుంది అంటే అందులో భాగస్వాములే. ఈ సారా సప్లయి చేసేవారే అందులో సభ్యులుగా వున్నారు. సారా వచ్చేది చూస్తున్నారు. తాగేది చూస్తున్నారు. ఎవరూ సప్లయి చేసేది చూస్తున్నారు. పేక్షకులుగా మిగిలిపోతున్నారు. కాబట్టి అఖిలపక్ష కమిటీ వేసే స్టాట్యుటరీ పవర్స్ దానికి ఇచ్చినట్లయితే అటువంటి కమిటీలమీద చర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుంది. It is a step towards total prohibition. The main question is: By what time, will the Government bring about total prohibition? Without that, there will always be loopholes.

శ్రీ టి. వెంకటరెడ్డి:– స్పీకర్ సర్ నేను ఇదివరకే చెప్పాను. అన్ని సజెషన్స్ ఏవయితే సభ్యులు చేశారో అవన్ని దృష్టితో పెట్టుకుని ఈ చట్టాన్ని సక్రమంగా అమలుపరచడానికి సారా నిషేధం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో త్రికరణ శుద్ధిగా పని చేస్తుందని మనవి చేస్తున్నాను. సభ్యులు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకుని తగిన టైంలో తగిన పద్ధతి ప్రకారం నడుస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– కమిటీల విషయం ఏం చేశారు?

మిస్టర్ స్పీకర్:– అది కూడా సూచనే. వారు ఆలోచిస్తారు.

Mr. Speaker:- Now the question is:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1993 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Speaker:- Now the question is:

"That clauses 2 to 19, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 19, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Gade Venkat Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1993 be passed."

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Excise (Amendment) Bil be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(2) 1993, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి, సుంకం (సవరణ) బిల్లు.

Minister for Power (Sri S. Chandrasekhar):- Sir, I beg to move:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1993 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– అధ్యక్షా, ఈ బిల్లులో ఏవయితే సంస్థలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎ్సెన్సులు [illegible] విద్యుత్తును ఉత్పత్తి చేసి ఒక యూనిట్‌కు 12 పైసల కంటే ఎక్కువ అ[illegible]తున్నప్పుడు ఈ డ్యూటీని వాళ్లమీద వేయడం జరుగుతుంది. 1985 కంటే ముందు మ[illegible] మూడు పైసలు మాత్రం పర్ యూనిట్‌కు ఉండేది. 1985 జూన్‌లో దానిని 4 పైస[illegible] పెంచడం జరిగింది. తరువాత ఒక్క పైసాని కూడా అదనంగా సుంకాన్ని పెంచలేదు. ఇప్పుడు అవసరం అని భావించి 4 పైసల నుంచి 6 పైసలకు పెంచడం జరిగింది. సభ్యులు దీనిని గమనించి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– ఈ బిల్లు ఒకటో క్లాజు మీద అంటున్నారు. బెల్లం మీద పైసా, బెల్లం బాపతు మీద పైసా అన్నట్లుంది. కరెంటాయన రెండు పైసలు పెంచారు. జనం మీద అది వసూలయిపోతోంది. ఒక నా వంతు మిగిలి ఉంది అన్నట్లుగా ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వేస్తున్నారు. ఇప్పుడు ఆబ్కారీ మంత్రిగారు లక్షలాది గీతకార్మికుల మీద పెంచి వాళ్లను వ్యతిరేకం చేసుకున్నారు. ఈ విధంగా పెంచి జనాన్ని పదే పదే తొందరగా మమ్ములను పంపించండి అనే పద్ధతిలో బాదుతున్నారు మోదుతున్నారు అన్నది గుర్తుంచుకోండి. ఇప్పుడు మీకు అర్థం కాకపోతే తరువాత అర్థం అవుతుంది. ఈ సంవత్సరం రెండుసార్లు పెంచారు. కరెంటు ఛార్జీలు ఇదివరకే పెంచారు. మళ్లీ రెండు పైసలు పెంచారు. బెల్లం ధర బెల్లం బాపతు ధర అన్నట్లు ఉంది. దీనికి అర్థం లేదు. అందుకని రెండు పైసలు అదనపు భారం వేయడం మంచిది కాదని కోరుతున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:– Sir, as far as my understanding goes, this piece of legislation is about the enhancement of taxation. All indirect taxes have a tendency to land up on the consumer. After this Government has into power, the tax burden, particularly the indirect tax burden, has tremendously increased on the consumer. Our electricity tariff itself has been enhanced, if I am not wrong, three times. This has resulted in negative growth in industry, fall in agricultural production in our State and so many other consequences.

Sir, I want one assurance from the Hon'. Minister that this burden will not be passed on to the consumer. This is an important assurance which the Minister has to give, otherwise at any rate this Bill has to be opposed.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– గౌరవసభ్యులు చెప్పినట్లు ఇతర రాష్ట్రాలను పోల్చితే ఈ సుంకం చాలా తక్కువ. సభ్యులు చెప్పినట్లుగా అదనంగా కన్స్యూమర్ మీద పడదు.

ముఖ్యంగా సన్నకారు రైతులకు అమ్మేది పర్ యూనిట్ 12 పైసల కంటే తక్కువ ఉంటుంది కాబట్టి అసలు భారం పడదు· టారిఫ్ రెండుసార్లు పెంచినా ఎక్సయిజ్ డ్యూటీ గత 8 సంవత్సరాలుగా పెరగలేదు కాబట్టి దీనివల్ల ఏమీ పెరగదు కాబట్టి దీనిని ఆమోదించ వలసిందిగా కోరుతున్నాను·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, it is not mentioned as to whether this is going to be passed on to the consumer or not.

Mr. Speaker:- On whom should this burden be placed? ఎవరిమీద పడాలి?

Sri P. Ashoka Gajapathi Raju:- If this is the case, it is ridiculous.

శ్రీ ఎస్· చంద్రశేఖర్:- అదనపు భారం పడదు·

మిస్టర్ స్పీకర్:- ఈ బర్డెన్ కన్స్యూమర్‌మీద పడదు అన్నప్పుడు ఇంకా ఎవరిమీద పడాలని మీరు కోరుతున్నారు·

Sri P. Ashoka Gajapathi Raju:- Then, your whole economy is going in reverse - the turnover tax, multi point tax, etc. We oppose it.

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:- కన్స్యూమర్ మీద పడదు· ఎవరిమీద పడుతుంది· పరిశ్రమల మీద పడుతుందని అంటున్నారు· ఎవరిమీద వేసినా చివరకు జనం మీదే పడుతుంది·

మిస్టర్ స్పీకర్:- తాగే వానిమీద తాళ్ల పన్ను అని·

శ్రీ ఎస్· చంద్రశేఖర్:- టారిఫ్ పెంచేది ఏమీ లేదు· ఈ డ్యూటీ గవర్నమెంటుకు వచ్చేది·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:- టారిఫ్ పెంచడం అని కాదు· డబ్బులు లేవని ఒక కారణం చెప్పి ఇవన్నీ వేస్తున్నారు· శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బెండర్స్ పిలిస్తే రు· 100 కోట్లది రెండు వందల కోట్లు పడుతోంది· రు· 200కోట్లది 400 వందల పైన పడుతున్నది· శ్రీశైలం కుడి కాలువ అలాగే పోతున్నది· వాటికి అసలు లేదు· జనం మీద మాత్రం కొసరి కొసరి మోదేదానికి ఎందుకు సిద్ధపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు· ఈ బిల్లును ఏ మాత్రం ఆమోదించడానికి సిద్ధంగా లేము·

శ్రీ డి. వినమల్లయ్య:– అధ్యక్షా, కరువు కాటకాలప్పుడు మళ్ళీ వేస్తారు. కాబట్టి ఈ పరిస్థితిలో ఈ బిల్లును అంగీకరించడానికి వీలు లేదు ఈ బిల్లును వాపసు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అదనంగా ఆదాయం ఏదీ లేదంటున్నారు. ఒకసారి ఫైనాన్షియల్ వివరణ చూడండి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– అది గవర్నమెంటుకి వచ్చేది.

డాక్టర్ ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి:– మరి ఎక్కడి నుంచి వస్తుంది? ఫైనాన్షియల్ మెమో రాండంలో క్లియర్‌గా చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– మీరు కొద్దిగా ఫాలోకండి. You might not have read the objects. Please go through them thoroughly.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– ఫైనాన్షియల్ ఆదాయం లేదంటున్నారు. ఇందులో చాలా ఫిల్ఫరేజ్ జరుగుతోంది. కోట్లాది రూపాయలు బకాయిలున్నాయి. వాటిని వసూలు చేయకుండా వాటిమీద సరయిన మెషినరీ ఉపయోగించకుండా ఈ విధంగా పెంచుతూ పోతున్నారు. కొన్ని ఇండస్ట్రీస్ తిరిగి రివైజ్ చేయడానికి పూర్తిగా ఎలక్ట్రిసిటీ బిల్స్ మాపు చేశారు. కట్టుదిట్టం చేయండి. డ్యూటీ అనేది మాకు అర్థం అవుతోంది. 4 పైసల నుంచి 6 పైసలు పెంచడం వల్ల భారం పడుతుంది కనుక ఆలోచించండి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– కన్‌స్యూమర్ మీద భారం లేదు.

మిస్టర్ స్పీకర్:– లైసెన్సీమీద భారం పడుతుంది. దీనిమీద అని మనం అనుకుంటే ఎట్లా?

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– ఓన్లీ లైసెన్సీలు పే చేస్తారు. ఏ.పి.ఎస్.ఎ.బి. వాళ్ళు ఇతర కరెంటు ఉత్పత్తి చేసే వాళ్లమీద పడుతుంది. కన్‌స్యూమర్ మీద ఏమీ పడదు.

Mr. Speaker:- Now the question is:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1993 be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Speaker:- Now the question is:

"That clauses 2 and 3 clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 and 3, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri S. Chandrasekhar:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1993 be passed."

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1993 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(3) 1993, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) బిల్లు·

Dr. M.V. Mysoora Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1993 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

డా· ఎం·వి· మైసూరారెడ్డి:- ఇది మోటారు వాహనాల పన్ను చట్టంకు అమెండ్ మెంట్ ప్రస్తుతం వున్న విధానం ప్రకారం మోటారు వాహనాల మీద పన్ను Based on the nature of service such as ordinary, express, seating capacity of vehicles, total distance travelled in a day, nature of routes such as town service routes, mofusil service routes, fair weather routes. It has been the experience of the Department that the mode of assessment and collection proved to be cumbersome. అందువలన ఈ బిల్లుకు అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది· ఇందుకోసం ఒక కమిటీని కూడా నియమించడం జరిగింది· ఈ కమిటీలో డెప్యూటీ సెక్రటరీ, ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ఆయన ఛైర్మన్‌గాను, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ మెంబర్‌గాను, ఎ·పి·ఎస్·ఆర్·టి·సి· జాయింట్ జనరల్ మేనేజర్ మెంబర్‌గాను, ఉన్నారు· వీరందరు కలిసి ఏమి చెప్పారంటే After careful examination, it has been recommended that the RTC Vehicles may be excluded from the purview of Section 3V A iv and V.

The Motor Vehicles Tax be collected on the basis of gross traffic earnings derived by the RTC in respect of their vehicles used for hire or reward. ఈ కమిటీ నివేదికను కూడా ప్రభుత్వం అంగీకరించింది. దీనివలన ఈ పన్ను వసూలు చేసే విధానం గ్రాస్ ట్రాఫిక్ రెవిన్యూ ఎర్నింగ్స్ మీద రెండువేలు అంతకంటే ఎక్కువ వాహనాలు వున్న ఫ్లీడ్ ఓనర్స్ మీద ఈ టాక్స్‌విధానం అమలుజరుపబడుతుంది. ఈవిధానం ఏవిధంగా ఉంటుందంటే Tax Collected for the preceeding year, changes in the rates of tax during the current year, if any and the approximate growth in the traffic during the current year would be provisional assessment of tax for the year. The amount of tax provisionally assessed is to be paid by the registered owners in four quarterly instalments. The advantages are: Issues of tax tokens for 15,200 stage carriers and accounting can be dispensed with; Enormous paper work in the preparation of lengthy statements and scrutiny thereof and accounting of demand drafts received for tax payments and their adjustment can be avoided; It also eliminates verification of records, subsequent audit; Inspection of vehicles for verification of tax payment by the executive staff will not be there. ఈ సౌలభ్యం వున్నది. ఇది వీన్ని అమెండ్‌మెంట్. ఈ గ్రాస్ రెవిన్యూమీద 15 శాతం కంటే మించరాదని ఫిక్స్ చేశాము. దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇప్పుడు మంత్రిగారు బిల్లు ప్రవేశపెట్టారు. ఇది కేవలం ఆర్.టి.సి.ని ఉద్దేశించి ప్రవేశపెట్టిన బిల్లు. ఆర్.టి.సి. సంస్థమీద పడి దివాలా తీసివదని చెప్పి ఆఖరు నిమిషంలో ప్రయివేట్‌వారికి అమ్మాలని చేస్తున్నారు.

డాక్టర్. ఎం.వి. మైసూరారెడ్డి:– ఆర్.టి.సి. మీద కానీ, ప్రజలమీద కానీ ఎలాంటి భారం పడదని ఎస్యూరెన్స్ ఇస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మరి ప్రజలమీద ఆర్.టి.సి. మీద భారం పడకపోతే ఈ బిల్లు ఎందుకు?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్ కొరకు ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ట్యాక్స్ విధానాన్ని మార్చినామే కానీ ఇంతకుముందు వున్న సిటింగ్ కెపాసిటీ మీద, డిస్కౌన్స్ మీద వేయకుండా గ్రాస్ రెవిన్యూ మీద వేస్తున్నాము.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి:–ఆర్.టి.సి. కొన్ని ఆబ్లిగేషన్స్‌ను ప్రభుత్వం చెప్పినవి నిర్వహిస్తూ వున్నది. విద్యార్థులకు, ఉద్యోగులకు వికలాంగులకు, శాసనసభ్యులకు కన్సెషన్స్ ఇస్తూ ఉన్నది. ప్రభుత్వం కొరిన వాళ్ళందరికి కన్సెషన్స్ ఇస్తూ ఉంటే ఆ కన్సెషన్స్ రాదాపు

ము· 100కోట్ల వరకు వస్తుంది· అడ్జస్టుమెంట్స్ పాటించడమే గాకుండా ఏ ప్రయివేట్ సంస్థలు నిర్వహించని విధంగా రు· 100కోట్ల మేరకు పిలువ బేసే ఆస్తులు – బస్సులు, బస్సు డిపోల పేరు మీద, బస్సు స్టేషన్ల పేరుమీద నిర్వహిస్తూ వస్తున్నారు· అలాగే టాక్స్ ఇతరులలాగానే ప్రజలమీద వేశారు· ఇదిగాక ఇంకా అదనంగా వేసే పరిస్థితి ఎందుకు రావాలి? ఇది ప్రభుత్వ సంస్థ· ఈ సంస్థలో వచ్చిన లాభనష్టాలు ప్రభుత్వానికి చెందుతాయనే ఆలోచన వుండి దానిని పెంపుచేసుకునే దానికి బదులుగా అదేపనిగా వేధించే కార్యక్రమం ఎందుకు జరుగుతుందో నాకు అర్థం కావడం లేదు· ఆదాయం పెరగలేదు· తరగలేదని అంటున్నారు· పెరగకుండా, తరగకుండా వుంటే ఈ బిల్లు ఎందుకు వచ్చింది? ఇది వరకు వున్న క్లాజును ఎత్తివేయమని సబ్‌కమిటీ చెప్పింది· 'ఎడమ చెయ్యి తీసివేసి, పుర్ర చెయ్యి పెడుతున్నట్లు' వున్నది· ఏదీ ఎత్తి వేయను, దీనికి బదులుగా పెట్టాలనే అర్థం తప్ప మరోవిధంగా కాదు· అందుకొరకు ఆర్·టి·సి· పన్ను విధింపులో రాయితీ వుండాలి· ఇతర వాహనాలకు ఎంత ఇస్తున్నారో, గ్యాస్ ఇన్‌కంలో ఏమీ తీసుకుంటున్నారో దానికి, వీనికి కంపేర్ చేసి చూడాలి· ఈ టాక్స్‌ను తగ్గించవలసిన అవసరం ఉన్నది·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– ఇందులో అదనంగా ఆర్·టి·సి· మీద పన్ను విధించడం లేదు· ప్రస్తుతం ఉన్న విధానం సీటింగ్ కెపాసిటీని బట్టి, బస్సు ఎంతదూరం ప్రయాణం చేస్తుంది· అది ఎక్స్‌ప్రెస్ బస్సా, డీలక్స్ బస్సా, మఫ్సల్ సర్వీసా, టౌన్ సర్వీస్ బస్సా వీటన్నిటిని ఆధారం చేసుకుని కాలిక్యులేట్ చేసి గ్యాస్ రెవిన్యూ మీద వేస్తే ఏ రూటులో అయినా బస్సులు నడుపుకోవచ్చు· తరువాత అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియెన్స్ కొరకు టాక్స్ విధింపు విధానం మార్చినాము· అంతకు తప్ప అదనంగా టాక్స్ వేయలేదు·

శ్రీ జి· అప్పలసూర్యనారాయణ:– అధ్యక్షా, This Bill applies only to registered owners who own or keep in their possession or control more than two thousand motor vehicles. That is only RTC. దీనిని సింప్లిఫై చేస్తే మాకు అభ్యంతరం లేదు· పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ మెంబర్‌గా వున్నప్పుడు చాలాసార్లు ఆర్·టి·సి·ని రెవ్యూ చేసినప్పుడు తెలిసిందేమంటే స్టూడెంట్స్‌కు, ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వారికి, ఇలా ప్రతిదానికి ఇచ్చే కన్‌సెషన్స్ విషయంలో గవర్నమెంట్ తిరిగి ఆర్·టి·సి·కి రీఎంబర్స్ చేయడం లేదు· రెండవది ఇల్లీసిట్ అఫరేషన్ విధానం అని మనవిచేస్తున్నాను· మొదట 25 శాతం అని మరల అఫీషియల్‌గా 15 శాంత ఎమాల్యుమెంట్ తీసుకువచ్చారు· వీటన్నిటిని తీసుకువచ్చి, మరల ఎక్కువ భారం వుండదని అంటున్నారు· ప్రభుత్వం చెప్పిన అనేక కన్‌సెషన్స్‌ను ఆర్·టి·సి· ఇస్తున్నది కాబట్టి గ్యాస్ ఇన్‌కంలో 15 శాతం కన్నా తగ్గించి ఆర్·టి·సి·ని సేఫ్‌గార్డ్ చేయవలసిన అవసరం వున్నది· ఎందుకంటే రవాణా ఛార్జీలు చాలాసార్లు పెంచాము· విద్యార్థులకు ఇచ్చే కన్‌షెషన్స్ వీటన్నిటికి గవర్నమెంట్ డబ్బు ఇవ్వడం లేదు· గ్యాస్ ఇన్‌కంలో 15 శాతం తగ్గిస్తూ ఫర్‌దర్‌గా అమెండ్‌మెంట్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ మహమ్మద్ రఫీ అలీ:– ఈ బిల్లులో ప్రధానమైనది రీ ఎంబర్స్‌మెంట్ తీసుకుని దీనిలో వచ్చిన సాధకబాధకాలు సరిదిద్దడానికి ఉద్దేశించిన బిల్లుగా ఉన్నదనేది యధార్థం·

అయితే ఈ సర్దుబాటు జరగడం లేదు. ఇందులో డబ్బు సర్దుబాటు అనేది జరగడం లేదు అందువల్ల ఓవర్‌డ్యూస్ ఎక్కువయిపోతున్నాయి. పన్ను రావడంలో నష్టమయిపోతున్నది. అందువల్ల ఏమీటంటే, ముందుగానే ఎవరిమీద వేయకున్నా, గవర్నమెంట్‌కు పన్ను రూపంలో రావలసిన 15 శాతం డబ్బును అయినా అడ్వాన్స్‌గా కలెక్టుచేసేదానికి ఈ అమెండ్‌మెంట్ ఉద్దేశించబడిందా; లేక సులభతరం చేయడానికా?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– లేదు సార్. క్వార్టర్లీగా ఇన్‌స్టాల్‌మెంట్‌లోగ ఇస్తాము వే ఆఫ్ టాక్సేషన్‌లో ఏవిధమైన మార్పు లేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– ఇప్పుడు శాసనసభలో ఒక సవరణ తేవడం వల్ల పబ్లిక్ మిస్–యూజ్ కాకుండా ఉండాలి. దీనిని మనం పెద్దగా అంటించుకోకపోయినా, ముట్టుకోకపోయినా ఏదైనా ఒక ప్రమాదం లార్జర్ ఇంటరెస్ట్‌తో ఉంది ఏమిటంటే, మిస్–యూజ్ కాకుండా ఉంటే, ఈ సవరణ నిజంగా, అందరికీ సులభతరంగా, సంసార పక్షంగా ఉండటానికి వీలుంది. ఆ మేరకు అటువంటి ఆశ నాలో కనిపించడం లేదు. మాపార్టీ కూడా భావించడం లేదు. కాబట్టి పవర్స్ మిస్–యూజ్ అయ్యే ప్రమాదాన్ని చాల జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉంది. అని నేను మనవిచేస్తున్నాను.

Sri Virasat Rasool Khan:- Mr. Speaker, Sir, The Minister seems to be in a hurry to rush through this Bill. He is not clear in the matter. This Bill, if passed, would benefit the bus authorities. I would like to ask how this Bill is going to benefit the common man, and howmuch benefit would accrue to the R.T.C. authorities. The R.T.C. is going from bad to worse.

Is there going to be any improvement in the service because benefit would mainly go to the R.T.C. authorities. Will the service conditions of the RTC employees improve or not? Will the Hon'ble Minister assure that for the bus passengers prompt service will be available? Will the RTC increase number of buses at the earliest? The Hon'ble Minister may give clarification.

డా. టి గాజేశ్వరరావు:– సార్ అమెండ్‌మెంట్‌లో రెండువేల వాహనాల కంటే ఎక్కువ ఉన్న ఏ ఆర్గనైజేషన్ అయినా అని అన్నారు. స్పెసిఫిక్‌గా ఆర్.టి.సి. అని మెన్షన్ చేయలేదు. రెండవది, ప్రీసీడింగ్ ఇయర్‌లో వచ్చిన ఆదాయాన్ని బట్టి విస్తరణ చేస్తామని చెప్పారు. కొన్ని రూట్లలో గత సంవత్సరం ఆదాయం ఎక్కువ ఉండవచ్చు. తరువాత తగ్గిపోవచ్చు. అదేవిధంగా గత సంవత్సరం ఉన్న రూట్లలో అధికారంలో ఉన్న వాళ్ళు గాని, అధికారాన్ని దుర్వినియోగం చేసేవారు గాని ప్రయివేట్ వాహనాలు యధేచ్ఛగా నడిపించే

అవకాశం ఉండి ఉండవచ్చు· కాబట్టి ఈ పర్మిక్యులర్ రూట్‌లో సర్వీసుకు నష్టంవచ్చే అవకాశం ఉంటుంది· కాబట్టి ప్రిసీడింగు ఇయర్ ఆదాయం అనే రూలును సడలించేందుకు మీరు ఏమైనా ప్రొవిజన్ పెడతారా? ఒకవేళ గత సంవత్సరం ఒక రూట్‌లో సర్వీసు నడవక పోవడంవల్ల నష్టంవచ్చి ఉండవచ్చు· లేకపోతే ఏ కారణం చేతనైనా సర్వీసు రద్దు అయితే, అటువంటి పరిస్థితులలో మీరు మళ్ళీ నిర్ధారణ చేసేటప్పుడు ఏ రకమైన విధానాన్ని అవలంభిస్తారు? రెండవది, రెండువేల వాహనాలు కంటే ఎక్కువ అన్నారు కాని, స్పెసిఫిక్‌గా ఆర్·టి·సి· అని మెన్షన్ చేయలేదు· ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్‌లో ఒకవేళ రెండువేల వాహనాలకంటే ఎక్కువ ఉంటే అటువంటి సంస్థలకు ఈరూల్ అప్లై చేసేదానికి మీకు ఎలాగు అధికారం ఉంది కాబట్టి, ఆర్·టి·సి· పేరును మీరు ఖచ్చితంగా మెన్షన్ చేస్తూ అమెండ్‌మెంట్ తీసుకొని వస్తారా?

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:— ఈ అమెండ్‌మెంట్ ఏ సంస్థకు అయినా వర్తిస్తుంది·

శ్రీ ఎం· ఓంకార్:— ఏడ్ ఇట్ ఈజ్‌గా ఈ బిల్లును వ్యతిరేకించవలసిన అవసరం లేదు· కాని, ఒకవిషయం చెప్పదలచుకొన్నాను· అది ఏమిటంటే, ఆర్·టి·సి· నష్టాల్లో కూరుకుపోయింది· దానికి గల కారణాలను పరిశీలన చేసినప్పుడు, ఆర్టీసి వారు సంవత్సరానికి సుమారు 80 కోట్ల రూ·ల దాకా ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తున్నారు· ఇప్పుడు ఆ 80 కోట్ల రూ·ల్లో ఏమైనా తగ్గుతుందా? వాళ్లకు తగ్గే మార్గం మీరు చేయకుండా, వారికి వెసులుబాటు ఇవ్వడం కష్టమవుతుంది· రాయితీల మీద మరో 40కోట్ల రూపాయల వరకు వెళ్లిపోతున్నది· ఓ 40 కోట్ల రూ·ల దాకా దొంగ బస్సులను పడపడం మూలాన నష్టం వస్తున్నది· ఆ విధంగా 160 కోట్ల రూ·ల వరకు ఆర్·టి·సి· నష్టాల భారంతో నడుస్తున్నది· దానికోసం మీరు ప్రయాణికుల ఛార్జీలు పెంచారు· అది ముఖ్యం కాదు· ఆర్టీసి పబ్లిక్ సంస్థ· దానిమీద ఈ నష్టాన్ని రుద్దవలసిన అవసరం లేదు· దానిని తగ్గించే మార్గం ఏమిటి? రెండవది ఏమిటంటే, ఇందాక మిత్రులు రాఘవరెడ్డిగారు ఎం·ఎల్·ఏ·లకు ఇస్తున్న రాయితీల గురించి చెప్పారు· కాని దానివల్ల ఆర్టీసికేమి నష్టం రావడం లేదు· ఎం·ఎల్·ఏ·లు ఉపయోగించుకొన్న రాయితీల కన్నా ఎక్కువే ముట్టుతున్నది ఆర్·టి·సి·కి· కాని వికలాంగులకు విద్యార్థులకు, ఎంప్లాయీస్‌కు ఇస్తున్న రాయితీల వల్ల 40 కోట్ల రూ·ల వరకు ఆర్·టి·సి·కి నష్టం వస్తున్నది· నేను కోరేది ఒకటే··ఆర్·టి·సి·కి సులభతరమైన విధంగా సవరణ తెస్తే సమర్థిస్తాం కాని, బేసిక్‌గా ఆర్·టి·సి·ని మూతపడే ప్రమాదం నుండి రక్షిస్తారా? ఢిల్లీ నుండి ప్లానింగ్ కమీషన్ వాళ్లు ప్రయివేట్ రంగానికి అప్పజెప్పమని వ్రాస్తూ ఉన్నారు· ఇక్కడ ఎదిరిస్తూ ఉన్నారు· నష్టాలు పెరిగితే దానిని తట్టుకోవడానికి మీకు కష్టమవుతుంది· ఆర్టీసీని నష్టాల ఊబిలో నుండి బయటపడవేయడానికి భారం తగ్గించాలి· రెండవది, ఆర్టీసిని ప్రయివేట్‌పరం చేయమని వాదీ ఇవ్వాలి·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:— ఆర్టీసీని డీ–నేషనలైజేషన్ చేసే ప్రసక్తే లేదు· రెండవది, 1993–94 సంవత్సరానికిగాను మోటార్ వెహికల్స్ టాక్స్ కలెక్షను అంచనా

ప్రకారం 136కోట్ల రూ.ల వరకు ఉంటుంది. గ్యాస్ ట్రాఫిక్ ఎర్నింగ్స్ ఆఫ్ ది ఆర్టీసి వచ్చేసి 1294 కోట్ల రూ.లు అని అంచనా వేస్తున్నాం. దీనిని బట్టి పర్సెంటేజ్ ఆఫ్ మోటార్ వెహికల్స్ టాక్స్ ఆన్ గ్యాస్ ట్రాఫిక్ ఎర్నింగ్స్ వీల్ బీ 10.51 పర్సెంట్. దీనిని దృష్టిలో పెట్టుకొని, ఆర్టీసీకి నష్టం, ప్రభుత్వానికి ఆదాయం వచ్చే దానికి ఆలోచన చేయకుండా, పర్సెంటేజ్ ఫిక్స్‌అప్ చేయడం జరిగింది. దీనివల్ల ఆర్టీసి మీద ఎటువంటి అదనపుభారం ఉండదు. రాఘవరెడ్డిగారు చెప్పినట్లు, గ్యాస్ ట్రాఫిక్ ఎర్నింగ్స్ తీసుకొనే ముందు, వివిధ వర్గాల వారికి ఇస్తున్న రాయితీలను కూడ దృష్టిలో పెట్టుకొంటున్నాం. ఇకపోతే, రజబ్ అలీగారు అడిగినప్రకారం టాక్స్‌ను అడ్వాన్స్‌గానే వే చేస్తున్నాం. ఇప్పుడు కూడ అదే ఉంటుంది. తరువాత ఇల్లీసిట్ ఆపరేషన్స గురించి చాల చర్యలు తీసుకొంటున్నాం. దాదాపు 317 బస్‌లను ఆపివేయడం జరిగింది. 46 మంది పర్మిట్లను సరెండర్ చేశారు. ఈ సంవత్సరం ఇప్పటికే పెనాల్టీల క్రింద 41 లక్షల, 12 వేల రూ.లను కలెక్టు చేయడం జరిగింది. టాక్స్ పెనాల్టీ వచ్చి, 16 లక్షల, 75 వేల రూ.లు, సి.ఎఫ్. కలెక్టు చేసింది 24 లక్షల 37వేల రూపాయలు. ఇప్పటివరకు మొత్తం 6195 కేసులు బుక్ చేశాం. ఇంత వరకు రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధారిటీ వాళ్లు 1003 కాంట్రాక్టు క్యారేజీల పర్మిట్లను రద్దు చేయడం జరిగింది. అయినా గాని వాళ్లు ట్రిబ్యునళ్లకు వెళ్లి స్టే తెచ్చుకొన్నారు. ఇల్లిసిట్ ఆపరేషన్స్ మీద మేము తీసుకోవలసిన చర్యలన్నింటిని తీసుకొంటూ, ఆర్.టి.సి.ని సమర్థవంతంగా, మంచిగా నడిచే దానికి చర్యలు తీసుకొంటున్నాము. ఆర్.టి.సి. కూడ ఒక ప్రభుత్వరంగ సంస్థ కాబట్టి దానిని ఇబ్బంది పెట్టాలనే దుర్బుద్ధి, ఆశయం మాకు లేదు. దానిని డి-నేషనలైజేషన్ చేసే ప్రశ్నే లేదు. ఈ సవరణ కేవలం టాక్స్ విధానంలో మార్పును తీసుకొని రావడం కోసమే. అదనంగా ఎవరిమీద టాక్స్ విధించడం లేదు. కాబట్టి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సార్ దీంట్లో ఏమి చెప్పారు చూడండి. రిజిష్టరీకృత యజమానికి ఉన్న మోటారు వాహనాల విషయంలో మొత్తం ట్రాఫిక్ ఎర్నింగ్స్‌లో 25 శాతం మించకుండా...

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- 15 శాతానికి ఆల్‌రెడీ అమెండ్‌మెంట్ మీకు ఇచ్చాను సార్ (గౌరవ సభాపతి నుద్దేశించి).

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, 15 శాతం అన్నారు వారు. 15 శాతమే 6 అనుకుందాం. అలా చెప్పినా రూ.1200 కోట్లమ్మేన ఆదాయం అని వారే చెప్పారు. సా

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- 15 శాతానికి మించకుండా అన్నాను. మేము గత సంత్సరం ఎకౌంట్సు, పన్నుల వసూళ్లు అన్నీ దృష్టిలో వుంచుకుని, ఆర్.టి.సి. గవర్నమెంటు మాట్లాడుకుని వారిమీద అదనపు భారం పడకుండా చూస్తామని హామీ ఇచ్చాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- 15 శాతం అంటే 200 కోట్ల రూపాయలు. యిదివరకు 120 కోట్లు వచ్చేదని వారన్నారు.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– 15 శాతం మించకుండా అని అన్నాము· గత సంవత్సరంలో వచ్చిన ఆదాయాన్ని దృష్టిలో వుంచుకుని ఆర్·టి·సి· యాజమాన్యంతో మాట్లాడి తరువాతనే పర్సంటేజి ఫిక్సు చేస్తారు· 2:0:51 పర్సంట్ వస్తుంది· దానిని దృష్టిలో ఉంచుకుని ఆర్·టి·సి·మీద అదనపుభారం పడకుండా చేస్తాం·

Dr. M.V. Mysoora Reddy:- Sir, I beg to move:

"The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1993; be taken into consideration."

Mr. Speaker:- Motion moved. The Question is that:

"The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1993, be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE 2

Mr. Speaker:- There is one official amendment to Clause(2).

Dr. M.V. Mysoora Reddy:- Sir, I beg to move:

"In sub-clause (1) of Clause 2, for the words, "twenty five percentum", substitute the words, "fifteen percentum".

Mr. Speaker:- Motion moved: The Question is that:

"In sub-clause (1) of Clause 2, for the words, "twenty five percentum", substitute the words, "fifteen percentum".

(Pause)

The amendment was adopted.

Mr. Speaker:- The question is:

"Clause (2) as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, as amended was added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker:- The question is:

"Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Dr. M.V. Mysoora Reddy:- Sir, I beg to move:

"The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1993, be passed."

Mr. Speaker:- The question is:

"The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1993 be passed."

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker:- Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 6.23 p.m. to meet again at 8.30 A.M. on Tuesday, the 28th December, 1993.)